శ్రీ [illegible]

నాగరఖండము.

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

1925.

[illegible]

పీఠిక.

ఇయ్యది కేవల నాగరఖండమనియే కాక హాటకేశ్వరక్షేత్రమనికూడఁ బ్రత్యధ్యాయాంతమందును జేర్కొనఁబడియున్నయది-హాటకేశ్వరక్షేత్రమాహాత్మ్య శబ్దార్థము సుగమమగుచున్నను నాక్షేత్ర మెచ్చోటనున్నది నాగరఖండశబ్దార్థముఁ దెలిసికొనవలసియున్నది-హాటకేశ్వరక్షేత్రమునకుఁ జమత్కారపురమనియు స్కాందపురమనియు మఱికొన్ని నామము లీపురాణమున వాడఁబడియున్నవి-అందుఁ గేవల నగరనామంబును నొక్కటి. ఈఖండమంతయుఁ దాదృఙ్నగరసంబంధిచరిత్రమును మాహాత్మ్యమునే ద్యై నాగరఖండాఖ్యను సార్థకము గావించెను-పురాణములలోని విభాగంబులకు ఖండాద్యభిధానంబులుండుట సుప్రసిద్ధము-ఇఁక నీక్షేత్ర మెచ్చటిదను నంశమునుగూర్చి విచారింతము. ప్రథమసంపుటపీఠికయం దానర్తదేశస్థమని మాత్రమే యుదాహృతము. క్షేమరాజ శ్రీకృష్ణదాసశ్రేష్ఠిచే ముంబయిలోని స్వకీయ శ్రీవేంకటేశ్వరముద్రణాలయమున ముద్రితంబగు నీస్కాందమహాపురాణాంతర్గత నాగరఖండపు టంత్యభాగంబున "ఏకస్మిక్ పుస్తకే 'ఇతి శ్రీస్కాందే మహాపురాణే శ్రీహాటకేశ్వరక్షేత్రమాహాత్మ్యే వృద్ధనగరమాహాత్మ్యం సంపూర్ణం" ఇతి లిఖితమస్తి, ఇదం వృద్ధనగరమేవేదానీం గుర్జరప్రాంతే "వడనగర" ఇతి లౌకికభాషాయాం ప్రసిద్ధమస్తి, తదేవ హాటకేశ్వరక్షేత్రస్థం ముఖ్యం నగరమస్తి" యను పంక్తులవలన నీహాటకేశ్వరక్షేత్రపు ముఖ్యస్థానము ప్రకృతము గుజరాతిదేశమున వడనగరమను పేరఁ బరఁగునదియై యున్నయది- అయ్యది యహమ్మదాబాదునకు మూఁడునాలుగు గంటల రైలుప్రయాణములో నుండుచున్నట్లును దఱచు యాత్రికుల రాకపోకలు గలిగియున్నట్లును నచ్చటి బ్రాహ్మణులు నాగరబ్రాహ్మణులని వ్యవహరింపఁబడుచు విపులాగ్రహారంబులతో శ్రీమంతులై యలరారుచున్నట్లును గుజరాతిదేశస్థులవలన వినవయ్యెడు. చమత్కారభూపతి తనపేరఁ బురమొకటిగట్టించి యం దష్టషష్ట్యగ్రహారదానపురస్సరంబుగా నరువదెనిమిదిగోత్రాల యవనీసురులం గాఁపురముంచుటయు వారు శ్రాద్ధభోజనముసహింప మొల్లక ధనగర్వితులై యుండుటయు మొదలగు నేతద్గ్రంథస్థచరిత్రమును బ్రకృతపు వడనగరబ్రాహ్మణుల స్థితికిని సరిపోవుచున్నది.

నాకవిత్వమందలి మంచిచెడ్డలు రసజ్ఞులగు చదువరులే గ్రహింపఁగలరనియు మోమోటపెట్టి పదిమంది సదభిప్రాయములఁ దీసికొని ప్రచురించుకొన్నమాత్రమున లేని స్వారస్యము కలుగనేరదనియు నందులకై ప్రయత్నించి వారిని వారి నాశ్రయింపఁ జాలనైతిని-కొందఱు తమయంతటఁదామే యీగ్రంథమును గొనియాడుచు వ్రాసియున్న వారు-వాని బ్రచురించుటకుఁగూడ మన్ననం బియ్యకొనదు-కాని ప్రచురింపఁ

దని పలుమారులు వ్రాయుచున్న యొక్కరి కొన్నిపద్యములమాత్ర మిక్రిందఁ బొందు పఱచెద.

గ్రంథకర్త.

... ...

తే॥ జానపాటికులాంభోధిచంద్ర! సుగుణసాంద్ర! పట్టాభిరామయశాస్త్రిచంద్ర!
నీవు నాగరఖండాన నీతినిప్పు పూతచరితుండవైతివి పుణ్యమహిమ,

ఉ॥ సాధుకులంబునం బొడమి సాగముగిల్లు వచోవిభూతిచే
గాథలు పెక్కు నీతిరసముగా రచియించి జగంబు మెచ్చ భూ
సాధుల మెప్పులందితి కవివ్రాతములలో గణనంబుగాంచి ధీ
మాధవు సత్కృపన్ విబుధమాన్యుఁడవైతివి శాస్త్రిసత్తమా!

ఉ॥ ఖ్యాతివహించినట్టి యనఘా! మహాకావ్యవిధానసమాసకీ
నేతవు, పత్రికాఖనిని నింపినదాతవు, పూర్ణపాండితీ
పూతకవిత్వమల్లి సుమపుష్టిగఁ జేసితి భావసృష్టిలో,
ధాతవు నీవటంచు, మహాధామచియించఁగ నేఁడు కర్తగా!

ఉ॥ నారులకుఁ జూపినట్టి నడవడులను స్తుతి చేసి సన్నుతా
కారమునింపు శంకరుని సాగిత్రమెంక్కి సుధామయంపువా
గ్ధారల నొప్పు వ్యాసముపదంబుల కంజలిచేసి వ్రాసినా
వారయ నీదు గ్రంథముల నాయ్యలకెల్లఁ బ్రమాణమయ్యెడున్.

ఇట్లు, పిసుపాటి సుబ్రహ్మణ్యశాస్త్రి
వైయ్యాకరణశేఖరః.




విషయసూచిక.

ప్రథమాశ్వాసము.

చతుర్థాశ్వాసము.

పంచమాశ్వాసము.



గ్రంథకర్త,

జానపాటి పట్టాభిరామశాస్త్రి,

అష్టావధాని,

జానపాడు, పల్నాడు తాలూకా.



నాగరఖండము.

—♦ తృతీయాశ్వాసము ♦—

క. ఆత్రేయనామమునివరగోత్రాలంకారభూషా! గురుజనశరణా.
  పాత్రీ! పవిత్రచరిత్రీ! త్రినేత్రపదాబ్జాతయుగళనిహితశరణా! ౧

—♦ భ్రూణగర్తమాహాత్మ్యము. ♦—

వ. అవధరింపు మక్కథకుండు శౌనకాదిమహామునులంగూర్చి "విపులాకారంబు సర్వపాతకనాశకంబు నగు భ్రూణగర్తంబు ప్రదేశంబున విరాజిల్లెడి, నందు సౌదాస భూపతి బ్రహ్మహత్యనుండియు సుషేణమహీపతి స్త్రీహత్యనుండియు విముక్తులైరి" యని వచించుటయు నమ్మహర్షులు. ౨

ఆ. "బ్రహ్మహత్య యేల ప్రాప్తించె నతనికిఁ? బ్రథమ మెందుకయ్యె బ్రహ్మహంత?
  భ్రూణగర్త మెటులఁబోఁగొట్టె నద్దానిగర్త మేరుపడినకత మదెద్ది?" 3

వ. అనియిట్లు ప్రశ్నించుటయు సూతుండిట్లనియె, "దేవదేవుండగుశూలి కెప్పుడు లింగపాతంబయ్యెనో యప్పు డతండు లజ్జావిష్టుండై పెద్ద గర్తంబొకడు త్రివ్వికొని యెవ్వరికిని గానరాకుండున ట్లందుఁ బ్రవేశించియుండె, నీవిధంబున నం దా గర్తం బేరుపడినయది, దాన సౌదాసభూపతి పాపరహితుం డెట్లయ్యెనో యదియును వదియించెద వినుఁడు. ౪

క. పరఁగను మిత్రసహుండను ధరణీపతి రవికులమునఁ, దద్ధార్మిక భూ
  వరునకు సౌదాసుండను సురుచిరగుణుఁడైనయొక్క సూనుండుండెన్, ౫

చం. అతఁడు సువర్ణదక్షిణములైనమఖంబు లనేకము ల్ప్రమూ
  న్నతి నొనరించి బ్రాహ్మణజనంబుల నెన్నశక్యమౌ విహీ

పితములఁ దృప్తులం జలిపి పెట్టెను ద్వాదశవార్షికంపు స
త్క్రతువొక డాగమోక్తమగు కర్మముతోడ నొకప్పు, డయ్యెడన్ ౬

శా॥ క్రూరాత్ముండును గ్రూరబుద్ధియును రక్షోనాయకద్వంద్వ మిం
ద్రారు ల్భూతములుం బిశాచములు సాహాయ్యంబు గావింప న
ట్లారబ్ధంబయి సాగుచున్న మఖమం దత్యల్పకాలావధి న్మే
దోరాఁ దక్షణ మంద లోకపరి యం దుచ్చైర్మహానాదంబులన్ ౭

కం॥ చొచ్చినవారై యటునిటు విచ్చలవిడిఁ బరువులిడుచు విప్రుల నెల్లన్
జెచ్చెరఁ బొట్టం బెట్టిరి యచ్చటి హవిరాదికముల హరియించి రొగిన్, ౮

క॥ ఆయ్యెడల నొక్కపెట్టునఁ గుయ్యో మొఱ్ఱో యటన్న ఘోరనినాదం
బయ్యజ్ఞవాటిని సగుటయు నయ్యవదీక్షం ద్యజించి యాగాసనుఁడు తాన్ ౯

ఆ॥ బాణమొక్కటెత్తి భటునిచేనుండ్డ విల్లుగొని సివంగిపిల్లినోటి
నసురనాయకునిపైకి నట్టె విలంఘించి చంపె వరుసఁగొట్టి కాలమంది, ౧౦

పృథ్వి॥ వశిష్ఠముని పల్లెనో వలసినంత రక్షావిధిన్
నిశాచరసమూహమున్ నిరవశేషముం జేయుచున్
సుశీలుఁడగు సమ్మహీపతుఁడు వర్తింపఁ గ్రూరాత్ముఁ డా,
వశిష్ఠ మొసి మౌనిరా డుపవనమున్న భూమీశునికిన్. ౧౧

ఆ॥ క్రూరబుద్ధిఁ గూడెఁ గ్రోధతామ్రాక్షుఁడై భిన్నదేహుఁడయ్యు భీతి నతఁడు
బ్రహ్మతేజమైన పతి నెదుర్కొనలేక పారిపోయి మిగిలియున్న బలముఁ గూడి, ౧౨

కం॥ పసపడి యావేళ విరోధను మదినిడుకొని రాక్షసుండు మహాధ్యానాసన్
దుదముట్టింపఁగ దగు నద నరయుచు దవార్నిశంబు నలజడి గుసవన్

చ॥ దొరక దొకింతయేనియును దోషము వానికి, నవ్వసిష్ఠు స
త్క్రతువు నిరంతరాయముగ ద్వాదశవార్షికమైనసుత మం
నరపతి పూర్తిచేసి యభినందితుఁడౌచును బ్రాహ్మణాళి స
త్వరముగఁ బంపె దక్షిణఖదక్షుల పూర్ణముగాఁగ నింద్దనున్, ౧౪

వ॥ అట్లుపంచి వసిష్ఠునికిమ్మొగంబు దోసిలొగ్గి ౧౫

కం॥ ఘనాచెలినిరాడుగా నీ కావరితంబగును నేఁటి యాతిథ్యం బో
యాచార్య! కరుణ నిచ్చట బోచేసి యనంతరమునఁ బొమ్మటకేనిన్,” ౧౬

ఆ॥ అనవిని యమ్మునీశ్వరుఁడు “నట్టుగ యాత” మటంచు నందునన్

జనపతియాజ్ఞఁ బాచకులు చయ్యనఁ బాక ముపక్రమించి, రా
యనువు నెటో గ్రహించి నిశపాత్మజవర్యుఁడు క్రూరబుద్ధి య
ల్లన: జను వెంచె నచ్చటి కిలావిభు ప్రాఁబగ దీర్చికొంటకున్, ౧౭

క॥ చనఁ దెంచి మునినిమిత్తంబని శ్రద్ధను బచ్యమానమగు మాంసపుఁ గుం
డను లేనెఁ దత్సమంబగు మనుజామిషమొకటియు నునిచి మతియొక డచటన్,

తే॥ అంత మధ్యాహ్నమగుటయు నవనివిభుఁడు సంయమిశ్రేష్ఠు పదకమలములు గడిగి
యథావిధి భోజనము వెట్టి యతఁడు తినిరొ వండినడ్డించు నన్నాని వలసినన్ని, ౧౮

క॥ తినినపదార్థంబులలో మనుజామిషమును నెఱిఁగి మనమున నుదయిం
చిన కినలు నణఁచుకొనలే కనియెను జననాథుఁ గాంచి యమ్మౌని యిట్లన్,

క॥ "నరమాంసము తినిపించితి నరపాల! నరాదుఁడటుల నాచేతను
పరువెల్లఁ దెలిసిపోయెను, చరియించు నరాదుఁడగుచు క్ష్మాస్థలి నింకన్"

చం॥ అనిశపియించఁగాఁబడి యిలాధిపుఁ డమ్మనుజామిషంబుగా
కను గనుగొనఁగ నాకొక్కకని గాంచను బిల్వఁగఁబంచి వంటవా
రిని నడుగంగ వారలును రాజనికృష్టమి యిట్లు వచించి "రా
జనకుల! మేముఁ వండినది కాదిది యెవ్విధమోఁ జూచితిన్,

ఉ॥ కాదు మహోక్తమానవుని కార్యముగాఁ దలంపనిద్ది మ
ద్భాగ్యముని చెయ్యెఁ గావలయునన్యుఁ డిదేగాని యుక్తమైన దయ్యపుం
బైదము చేనికావలయు, సత్యము నారసి నన్నసంతరం
బెది సమగ్రమైన నది యాపోసరింపు ధరాపురందరా!"

చం॥ అనియిటు పల్కుచుండఁగ నె యంబరమార్గముసుండి సంగ్రహ
గాళనముచెవచ్చి యయ్యది నిశాచరుకృత్యమయాటఁ దెల్పుడున్
జనపతి యాన్యసిష్టుఁ బ్రతిశాపవినూతమహాత్ముఁ జేయఁగన్
దనము కరాంజలిం గొనియెఁ దన్ముని మచ్ఛజలంబు క్రుద్ధతన్,

క॥ శాపోద్యతు సౌదాసమహీపతిఁ గోడఁ గాంచి యంత నెంతయుఁ గలహా
ప్రియుండయ్యును ధర్మస్థాపనమతి నారదుండు తగ నిట్లనియెన్,

క॥ కొట్టినను దిట్టినను బగపట్టినను దురాగ్రహమున బాధిష్టాను చేసెడిన్
జెట్టపలంపక దండము పెట్టుఁగవలె క్షేమకామి పృథివీస్థలిలోన్,

కం॥ గురుఁ డితఁడు నీకు,మఱియుం బరివ్రాజ్యం,డట్లుగానఁ బ్రతిశాపముచేఁ
బరిభూతుఁ జేఁతనర్హమ్ము,మగలుచుకొను మింక నీదుమతి క్షితినాథా!"

కం॥ అనియిట్లునిషేధించుచు దినసాధపవిత్రజననదీపకుఁడగు న
జననాథుం డుదకాంజలి తనదుపదాబ్జముల నేకధారగ విడిచెన్,

కం॥ తత్ప్రశాపజలములు మొత్తముగం బడినమాత్రమున నా భూపా
లోత్తము పాదాబ్జము లుసురత్తి కదాన్ వల్లనయ్యె నేనందు నికన్,

ఆ॥ అవిధంబుగాఁగ నాతండు కల్మాషపాదుఁడనుచుఁ జేసి పాఱుగారఁ!
బట్టి మేఁ నదాది కల్మాషపాదుఁడన్ పేరఁగూడఁ దలఁచి పిల్వఁబడియె, ౨౬

ఆ॥ సత్యసుగయి కట్లు శాపమిమ్ముటకుఁగా సిగ్గుపడుచు వసిష్ఠుఁ డప్పుడు
శరణిపాలుతోడఁ గరమువశ్యాత్తాపమునను విట్టుబనియె మునివరుండు, ౨౭

కం॥ "వ్యర్థము గాశించియుంచి యనర్థముచూర్చెసినాఁడ నక్కటా! వినుమ నో
పార్థివ! యెప్పటికిని వయు ఘార్థముగా దస్మదుక్తి, యా హేతువునన్ ౨౮

ఉ॥ ఉండుము కొంతకాలమిటు లుగ్రనరాదుఁడవై ధరిత్రి, న
న్నుం దల బ్రహ్మహత్య మరణంబునుగాంచు నను యుద్ధమందు నీ
వుండియు నన్న ద్రోంచెదు నృపోత్తము! నీవగ తొంటిరూపమున్
బొందియుం" డంచు నిట్లు కరుణించి వసిష్ఠుఁడు పల్కుచుండఁగన్ ౨౯

ఆ॥ గర్వకేశుఁడనఁ, నత్తుంగగమనుఁడౌగా వరిభయంకరుఁడుగ వయ్యె నౌర!
చిటికవేయువంతసేపటిలో నేందు నాటలంత చూచుచుండుగలిగి, ౩౦

ఆ॥ అట్లు లవిలగనవు నాసురముగుటాయు జన్మములను గాంచి వంద ద్విజుల,
వసురభావ మూను నట్టిరేయిట్టుగా నసురదేహధారు లగుట యరుదె, ౩౧

కం॥ మునిపల్లె లన్నియును గొనకొని తగులం బెట్టు చాటులఁ గాల్చి బుధిన్
జననాథుఁ డుంగాఁ రక్కసుఁడై వనభూములందుఁ జరియించుటయున్ ౩౨

చం॥ వినితొలుకొన్ని నాళ్ళుఁద పెన్కటివైరము సంస్మరించి దు
ర్మనుఁడగు బ్రహ్మరాక్షసియు మంది సురాయులతోఁడఁగూడి యా
ఘనుఁడగు నరాధునందయి యొకానొక కాన వసించుపట్టునన్
జనిదయుఁ దమంతికంబునకుఁ జయ్యన నొక్కరిఁ జేసి చంపఁగన్, ౩౩

కం॥ చని రక్కసికుంపులతోడను నాతని జుట్టుకొని హాహాత్తుగ దెసలన్
నినదముచేఁ బూరింపుచు నొసరించుచు నట్టహాస మొగి నిట్లనియెన్, ౩౪

పంచచామరము. "వశిష్ఠు సంగతిం జెందియున్న వాఁడనై మదగ్రజా
విశాఖరేంగురి బల్కినట్టి నేలఁ గాల్చియుంటి నుజ్,
నృపా! నాని కష్టగలము నీకు ప్రాప్తమయ్యె, నీ
యశక్తమున్నవత్ప్రమోల్ల కన్గనయ్యె నెట్టికన్'

వ॥ అనవిని "కారణాంధ్రరవమట్టులు నిమ్మంస్సైమాట లే
లనియెదు, నోటఁబల్కినది యాచరణంబుగఁ జూపునాతని
గ్గనవ!" యటంచు నొక్క వెనుకాళ్ళి సమూలనుగాఁ గదిసి యా
దనుజాగ్రణికి కట్టురికేఁ గస్పిని శిరదగక్రంబుఁ గన్, ౩౬

క॥ వా కిసుపు గొంకొక మూఁకను గోడన సెకలించి నృపసెతో శిరోనఁగన్
గ్రిడమెయి నెనురు వడనెను బాదైన యునుర్మ మాత్ర గాఢింపంగన్, ౩౭

క॥ ఈవిన్నము నతిబలులౌ నాగీగలు కసినుసంగి యత్యంతగామన్
గావించిరి బహువృక్షులయావమానుగు ఘనోరయుద్ధ మర్వాభూమిన్, ౩౮

ఆ॥ అంతఁ గొంతకడికి క్రూరసుంగూత్రా నాఁడు ఱంక ఖాళ్ళుకట్టి కోఁడు వేగఁ
బ్రిప్పి గిరగిరం బృథివిమీఁదఁ బడ్డవైచెఁ గరము పిండిపిండిగాఁగ నొడలు, ౩౯

క॥ శూరుండగు భద్రశ్రీపీరుఁడు వరణంబుఁ జెందు వెంటనె దనుజా
కారమును వీడి మహీపతి సారుని గౌర మొనర శాపమ్ముతుఁడై, ౪౦

తే॥ అంత మిగిలిన రక్కసులందఱుం దదవనినాయకుఁ జుట్టును గవిసి రయమ
వృక్షపాషాణముయుషుగు వృష్టిఁ గరియ వృక్షహస్తుండయగుచు నవీరవరయంతా

క॥ యమునగరికి నిపి వాలఁ దమనగరికిఁ దానుబోయెఁ ద్వరితము గానీ
సముపేతబ్రహ్మహత్యా స్వనమాస్పనుగొలుపోయె శ్మశ్రుతి కడకున్, ౪౧

క॥ ఒడలున నెలకొనియుండి ... ఘోరావాసన వెంపలుగాఁగఁ దీర్మాము లెల్లన్
గొడఁగాంచి యతని వెగడలుఁ గొనుకొలు నవ్వారి యనంగు గొడుకులు గూడన్

ఆ॥ సూరదూరమునకుఁ జేటినవారలై యిట్టులనిరి యమ్మహీశుఁ గూర్చి
"తొంకత యశ్యమున్మఁ స్వాత్మనప్పృష్మై నలఘుకలుష మొలయఁగలదు మాకు,

ఆ॥ బ్రహ్మహత్యపట్టి బాధించెడిని నిన్నుఁ గాన నర్వసిద్ధమానిఁ గలిచి
జనుపుకొనుము రాజ! సరవిఁ బ్రాయశ్చిత్త, మందువలన శుద్ధినందఁగలవు,,

చం॥ అనుటయు నస్మహీరమణుఁ డమ్మునిఁ బిల్చి కుమారగుండనై
వినయముతోడ నిట్టులను "విన్ము మహాత్మ త్వదీయ సుపుత్రపన్

బురిహారుఁడయ్యె గాకుండు, పిడితి శాపముగాదఁ గాని నా
తనువు కళావిహీనమయి తాఁగనుపట్టెఁ గదేమిహేతువో, ౪౫

కం॥ మెయియంతట దుర్గంధము బయలువెడలె, నరయువములు బయనకుచుండెన్
బ్రియమందఁదగిఁ బుట్టి తనయుడె యుసహ్యంబుకొనుచు నను విడనాడన్"

నా యనిన విని వశిష్ఠుండిట్లనియె, ౪౬

కం॥ "తెలిచితి వెన్నో గన్నియ, లనఘ కుట్టికలు కాటికి యునిసుపుటన్
బలిహాల్చితి, వసుమఁదర్థై జరిపిన నీ పర్బ లివియ క్షాత్రపాలమణీ! ౪౭

ఆ॥ బ్రహ్మహత్య నిన్ను బాధించుచుండుట కిదియ హేతువుగాన నిందుకొఱకు
నిర్మలుండవగుము నిరహంకృతిం దీర్థయాత్రలాచరించు మవనినాథ!" ౪౮

చ॥ అనుటయు సంయతాత్ముఁడయి యయ్యెడ యందు ప్రయాగముఖ్య సా
వనతమతీర్థరాజముల వారిఁ భక్తిమునింగెఁ గాని యా
తని తనుభారము మింపకయుఁ దగ్గదు, సప్పను గాదు మాంద్యమున్
వినుకటికిగ్రధ రోగ్యపదు భీకర సంహాననస్థపాగ గర్భన్, ౪౯

కం॥ ఆయాతీర్థములందున స్నానము చేసినము నిర్వాణమున సౌదాసమహీ
నాయకుఁడు సమ్రయంబుగఁ బోయెఁ జమత్కారనామపురమున కొంచెమో, ౫౦

కం॥ పోయి పిశాచయూథన మార్గాయాసముఁ జెప్పబెరిఁగి వ్యాకుల పెట్టన్
దయిం జేకటివేళను బోయి గదించినాఁగ కంచుఁ గూడెం దదవన్, ౫౧

కం॥ జలపరిప్లావితమగు నబ్బలుగర్తం గూలి యటఁడు బల్త్రమమున నీ
కల కేగదెంచి యొకపరి తిలకించుటయును స్వకీయదేహము నెల్లన్ ౫౨

తే॥ గాలు సేతులు మొదలుగాఁ గలిగినట్టి యవయవము లన్నియుం జాల సలకనయ్యె,
నడఁగ దుర్గంధమంతయు, నోడలినిండఁ గాంతియొప్పెడె, నలసత యంతమందె, ౫౩

ఆ॥ ఇట్టివనుదేహ మిాక్షించి యాశ్చర్య కోలకోలంగనుచుఁ దలఁచుచుండ
హర్షవార్థి నోలలాడించు సతలో పేల గగనవాణి యిట్టులనియె, ౫౪

కం॥ "ఏతత్తీర్థ మహాత్మ్యముచేతను నీ బ్రహ్మహత్య క్షీణించెను నో
భూతలనాయక! కావున నీ తొంటినివాసమునకు నీవు గమింకన్, ౫౫

ఆ॥ ఇచట భూమినూప మెసి యెల్లప్పుడు శంకరుఁ బరసించు క్షాత్రేంద్ర!
తన్నివాసమునకుఁ దగ మాసశివరాత్రి యందు ముఖ్యమైనయహము మఱియు, ౫౬

ఉ॥ ఏసమయంబునందున మహీసురశాపమునన్ స్వకీయమౌ
భాసురపూర్వ పాకృతికి భంగమువాటిలి సిగ్గుగూర్చెనో
యాసమయంబునందున నిజాంగన రెక్కఁబాటుండియా
యాసముఁ జెందు చంద్రశిరుఁ డంగము సంఘటితంబు వర్చ్యముల్ ౫౮

ఆ॥ భూరిశాపమునను బోయియుండఁగాఁ గర్తమేసనది బెంగావ నిద్ది
సర్వపాపహరము క్ష్మాపాల! యద్దియే కతముగాఁగ భ్రూణగర్తమయ్యె" ౫౯

చం॥ అనియిటు లత్రిభిక్షిని వినవాటకము సంతసమంది కోఁకు స్త్రీ
యనగరిఁ జేరఁగాఁ గరిగె, వశ్యానముక్తి ద్విజాంగపటుత్వథిన్
గనుగొని హర్షనాగ్నములఁ గాయ్చము పావ్రితిపుష్కరిలుం బట్టిన్,
మునివరుఁ డా వశిష్ఠుఁ డును మోదముతో గమించి యుత్కనన్, ౬౦

ఉత్సాహము. శాస్త్రరీతిఁ జేసినీవు బ్రహ్మహత్య వదలె, యథా
శౌర్యమైన కాంతిగల్గి యొడలు దీప్తమయ్యె, వై
రాగ్యమని నీవు పాప్తరాజ్యమూర్తి! వేడ్కటన్
ద్రోగ్యతాభవెల్ల నిప్పుఁ బొందఁగలిరిఁ జెప్పుమా, ౬౧

చం॥ అనుటయుఁ భ్రూణగర్తపు టుదంతము సాంతము స్వానుభూతమౌ
ననుభవఁ జెప్పె వృద్ధులయినట్టి యమాత్యులతోడ గౌరవం
బొనరిచి యప్పుమౌనియుఁ యుక్తమవంగఁ బ్రాగ్గనాహ్వయుం
డనతనుగాతు రాజ్యమున స్థాపనఁ జేసెను బట్టణంబునన్, ౬౨

తే॥ అట్లు స్థాపనచేసి యయ్యవనివిభుఁడు పూర్వమంత్రులతోడ నా భ్రూణగర్త
మునకుఁ జని భ్రూణహాపాప్తమూర్తి గుఱిచి తపము చేసి ముక్తిగాంచెఁ ద్వరితముగనె,

ఆ॥ నాటనుండి యెన్ని వరలోకమందున భ్రూణగర్తమనఁగఁ బొగడఁబడుచు
స్నానదానముఖర సత్కర్మకృత్యజన కల్పములఁ జెందఁగలిగి యుండె, ౬౩

క॥ అటుఁ గృష్ణచతుర్దశి నాపట శ్రాద్ధము పెట్టునెడలఁ దద్దినమునఁ దే
యిటుపదితరముల పితరుల కటుపదితరముల పితాళ్ల కబ్బును సుగతుల్, ౬౪

—♦ నలనిర్మితచర్మముండ మాహాత్మ్యము. ♦—

ఆ॥ చర్మముండ నలుఁడు స్థాపించెనప్పుడు, నష్టహేశ్వరిని మహోత్సవమిని
భక్తిఁ బూజసేయు ప్రజ కభీష్టములు శాశ్వతంపుఁబదవి సంఘటిలెడి, ౬౫

ఆ॥ వీరసేనసుతుఁడు విమలకులోద్భవుం డంచితగుణయుతుండు నలుఁడనంగఁ,
దగ్నతిమతల్లి దమయంతినా ఖ్యాత పత్నిగఁ బ్రాణదయిత, పరమపూత, ౧౬

క॥ ఆవసుధాపతి కలిచే నావిష్టుండై సహించుఁడగు పుష్కరుతోఁ
గావలయునని జూదము ప్రావీణ్యం బొప్ప నాడెఁ బవలును రేయిన్, ౧౭

ఆ॥ వ్యసనసక్తుఁడగుచు వలదని బోధించు సాధుజనులసుహృల్ల సరకుగొనక
సక్రమంబుగాఁగ సప్తాంగసహితమౌ రాజ్యమెల్ల నోడె, రమణి వీడె, ౧౮

వ॥ అట్లు సకలరాజ్యంబును నోటుపడి శ్రీదానవతివదనుండగుచుం జని నిర్జా
రణ్యంబునం బ్రవేశించి దుఃఖవ్యాకులితేంద్రియుండయి యాత్మగతంబున ౧౯

సీ॥ అకటయకట భీమభూమిపతి వేశ్మముఁ జేరినదో వరణ్యసా
స్థితిశాశ్వతమైన కష్టములు నిఘ్నము యీపాటు సేతఁ బోలంగు, న
స్మతిమెయి ధారుణిఁ జనిన నా కది యుక్తము కాదుగాన నీ
యవివేక నిర్జనంగిరిన నంతఁ దవంత్యనుక్ష విదర్భసుతన్" ౨౦

గీ॥ అనియిట్లు నిశ్చయించుకొని యక్కడ నిర్గమింపుచున్న భూ
మిని విడనాడి సేయుటయు మేల్కని యాపె స్వభాగ్య భూమిన్
సస్యస్థ నవరామ సమితంబుగ నగరి మెల్లమెల్లగన్
ఒక నొక తోఁ పట్టుకొని చక్కఁగ జంద్రికగృహంబు సేరెన్, ౨౧

సీ॥ నలుఁడును వొంటిఁ దద్వనమునఁగల గట్టులు చెట్టులుం బొదల్
కలయఁగఁ జరి మనం ప్రమముగా బహుపాదపసంకులంబులై
ఫలులసమాక్రిముల్లలిగి పోల్పడి కానలు మెక్కు దాటి ధా
య్యలసుమహత్వసంయుతము హాటకనాథుని క్షేత్రమొయ్యెన్ ౨౨

క॥ తనదైవము మహానవమీదినమయ్యెను నద్ది, వసుమతీదేవులు భ
క్తిని వచ్చి సురేశ్వరి పూజనమొనరుచు మండిరపు పంగతులగునున్, ౨౩

ఆ॥ అంతనతఁడు ముణ్యయుఁ బయియొప్పెడి చండముండధరను జక్కఁజేసి
విధివశంబ్రదగుట వివిధంబులౌ ఫలమూలములను దృప్తిముం గానర్చి ౨౪

వ॥ తద్గ్రతిలంబున శ్రద్ధాయుక్తుండును గృతాంజలిపుటుండును నై నిల్వంబడి
పలువిధంబుల స్తోత్రంబుచేయుచుండు భక్తవత్సలయగు శ్రీదేవి దర్శనంబొసంగి ౨౫

తే॥ "వత్స! నీచేయుస్తోత్రంబువలన నేను సంతసించినదాన నిసమత్కముగ,
గాన నీమానసంబునఁ గలిగినట్టి కోర్కె యెదో చెప్పి నావల్లఁ గొనుము దాని" ౨౬

వ॥ అని యిట్లు వాక్రుచ్చుటయు ౪౭

పంచచామరము.

"అఖండశీల దోషముక్త యస్మదీయ దైన యా
సఖీలలామఁ గూడి వేండ్ర సౌఖ్యమందునట్లుగన్
మహేశ్వరీ! యనుగ్రహింపుమా" యటం చిటుల్లలిం
దఖండమైనయట్టి స్తోత్రమాచరించి వేఁడినన్ ౪౮

తే॥ అమ్మహేశ్వరి "యట్టులే యౌత" మని ప్రతిజ్ఞఁ జేయుచు నాతని దృష్టిపథము
దాఁటె, నమ్మహిజానియుఁ దత్ప్రశస్తభంగి దమయంతిఁగూడి సంపదలఁ బొదలె, ౪౯

—: నలేశ్వర మాహాత్మ్యము :—

ఆ॥ తత్సమీపమందు తనరు నలేశ్వరు దర్శనమునఁ బాపతతి తొలంగు,
మాఘశుక్లషష్ఠి మానక కనువాని పర్శ్వగదము లడఁగు, సౌఖ్యమబ్బు ౫౦

వ॥ మఱియును బరమపదంబుం బ్రాప్తించెడి, నన్నలేశ్వరలింగంబుముందర స్వ
చ్ఛోదకపూరితంబును మత్స్యకూర్మసమాకీర్ణంబును బద్ధనీఖండమండపంబును నగు నొ
క్క కుండంబునుం గల, దందు సోమవాసరప్రత్యూషంబునవచ్చి నీరాడినజనంబు కు
ష్ఠామయగ్రస్తంబయ్యును మరలఁ జక్కంబడుఁ, దన్నుఁ బ్రతిష్ఠించునపుడ యీశ్వరుండు
పరితుష్టుండై నీకేమికావలెనని యడుగుటయు నలుండు ౫౧

తే॥ "ఇచట సన్నిహితుండవై యెపుడు నీవు సర్వలోకహితార్థము సర్వరోగ
నాశనార్థము నుండుము మోసగనివాస!" యనుటయును శంకరుం డిట్టులనియె మరల,

ఉ॥ "ఏను వ్వదుక్తవిధిఁ దిట నిందుదినంపు టహర్ముఖంబునన్
మానక యింక మాఘమున మాసపు టష్టమిలన్ సమస్తరు
గ్ఘానికిఁగా వసింతు నృప! యయ్యెడ నీపరిశుద్ధకుండికన్
స్నానము చేసి నన్నుఁ గడుశ్రద్ధఁ గనుంగొనువాని మేనునన్ ౫౩

చ॥ కలిగిన యెల్లరోగములు గ్రక్కునఁబాయు, హిమాంశువాసరం
బుల నరుణుండు పొడ్చునెడఁ బూనిక నీ యమలంపుఁగుండమం
దొలసెడివృత్తికం దనదునొల్లువిలిప్తము చేయువానికిన్
దొలఁగు సమస్తజాడ్యములుఁ, దోడన పుష్టిగలాఁడుగూడనౌ, ౫౪ ౫౪

క॥ మఱియును నిష్కాముఁడయి నగుఁడయ్యెడ నాదుపూజనముఁ జేయుచుగా
కలుమఱలే కివ్వాఁడును బరిహృతదుష్క్రియతఁ బరమపదముం బడయున్" ౫౫

వ॥ అని యిట్లువక్కాణించి త్రైలోక్యదీపకుండును భగవంతుండును నగు నా హారుండు దీపంబువోలెఁ దత్క్షణంబ యంతర్ధానంబునొందుటయు నలుండును సంతుష్టుండై పెద్దకాలంబు తద్దేవుం బూజించి చమత్కారపురస్థితులగు బ్రాహ్మణులనెల్లరను రావించి ౮౬

తే॥ "ఈసదాశివు మాహోత్రిసెనయు నేన సుప్రతిష్ఠించియున్నాఁడ విప్రులార!
యేతదీక్షణ మొనరించి యేగుజనుల రోగఁ బీడాపిశాచముల్ దీఱు నండ్రు, ౮౭

చం॥ ఇపుడ స్వరాజ్యమేలుటకు నే నిషధాపురి కేగుచుంటి, నీ
త్రిపురహరుక్ సమాహితమతిం గొలువుం"డన వారలెల్ల, "నో
నృప! భవదీయదేవునకు నిత్యనివేదన దీపదానముల్
విపులముగాఁగఁ జేయుదుము వేమఱు నుత్సవముల్ రచింపుచున్, ౮౮

క॥ మాకొడుకులు మనుమలు మును మాకులమునఁబుట్టినట్టి మహితులుసహితం
బీకార్యమునఁ బ్రమత్తులు గాకుండెదరేల భయముగలిగెడి నీకున్" ౮౯

వ॥ అని యిట్లువాక్రుచ్చుటయు నలుండు పరమహర్షంబునొంది పేర్మిం గున వారలకుఁ బ్రణామంబులు నివేదించి ప్రశంసితుండై పయనంబు సలిపె"నని వచించి సూతుండు మఱియునిట్లనియె, ౯౦

—♦ సాంబాదిత్య మాహాత్మ్యము ♦—

ఆ॥ "తత్సమీపమంద తనరు సాంబాదిత్యు దర్శనము సమస్తశ్రేష్ఠదంబు,
మాఘశుక్లసప్తమీ ఖరకరవాసరమున నైన నారకము దొలంగు, ౯౧

సీ॥ సంతతస్వాధ్యాయసక్తిమై వర్తించి వేదవేదాంగముల్ వే పఠించి,
నిత్యసత్యవ్రతనియతినధిష్ఠించి శాంతినిజేకూర్చి స్వాంతమునకు,
ద్విజదైవతముల సంతృప్తులంగావించి వఱలెఁ గృతజ్ఞుఁడై వారివల్ల,
అత్యంతసౌశీల్య మధిగమించి యొనర్చెఁ బరకృత్యములు దాఁ బ్రీతితోడ,
అటుల గాలవమునివరుఁ డపవయసువచ్చువఱకును సంతానవాంఛదీఱ
కదఁ గరంబు విచారించి యిచటఁ గొల్చి సూర్యునారాధనముసేసె నార్యులార! ౯౨

సీ॥ వానకాలములలోన వర్షించునెడఁగూడ వ్యోమమధ్యంబునం దుండియుండి
చలికాలములలోన వలికోర్చి హేమమై సలిలాశయములందు నిలిచి నిలిచి
వేసవినెలలలో వెనుదీయ కొక్కంత కాలు పంచాగ్నులం గాగి కాగి
సకలేంద్రియములను స్వాధీనమై పడియుండ నిట్టుపవాసముల్ సలిపి సలిపి
కల్గు తక్కటిపనులెల్లఁ గట్టిపెట్టి యొక్క పెనుమక్కువమాఁకున గోరఁ జేరి
సాంబునాదిత్యుఁ గొలిచి తత్సమ్ముఖమున నరుతపంబును నతఁడిట్లుబరుపుటయును ౯౩

కం॥ పదునేనవవర్షంబున సదయుండయి మత్తినుండి సరసిజమిత్రుం
“డెది నీకోరిక చెప్పు, మయ్యది దుర్లభమైన నిత్తు”నని వచియించెన్, ౯౪

ఉ॥ నావుడు గాలవుండు “గ్రహనాథ! యపుత్రుండ నేను, బశ్చిమం
బౌ వయసేగుదెంచె, నటులౌటను వంశవివృద్ధికారకుం
డై సలలంగలట్టి యొకయాత్మజు వే దయసేయవే” యటం
జివిధ వేడుకొంటయు దినేశ్వరుఁ డాతనితోడ నిట్లనున్, ౯౫

సీ॥ “పక్షదనమునందుఁ బక్షిగపిలు కానివాని కొక్కింతయుం దీసిపోఁడు,
ఆత్మయశశ్చంద్రికావతంసములచేఁ గైసేయు దిగ్వధూకర్ణములను,
ప్రతివాదిపండితప్రజ నోళ్లుమూయించు శాస్త్రీయవాదము ల్పలుకుపట్ల,
తుదముట్టఁగాదువు నెఱుఁగును దప్పకౌవుండుమాదిరి సుసాంత మామ్నాయములను,
పితనయుఁడు గాక నితనయుం డిట్టిఁడగుచు నుద్ధరించు నన్వయంబు,
అపనిఁ జెల్లునతని కాఖ్య సాంబాదిత్యుఁడని మదర్చ నొల్చి కనినకతన” ౯౬

తే॥ భక్తిసేపఁడేని యగుఁగాక పదియురెండుసప్తమీయుక్తభానువాసరము లుపవ
సించి యేనిష్టదర్చఁ బూజించు నెడలఁ దప్పక న్వయవృద్ధికృత్తనయుఁ గాంచు” ౯౭

వ॥ అని యిట్లు వరకాంక్షితు జేసి దివాకరుండు విరమించుటయు గాలవుండు ప్రహృష్టాంతరంగుండై నిజమందిరంబునకుం జని నాతిదీర్ఘంబగు కాలంబున నయ్యాదేవుండు చెప్పిన చొప్పున సర్వలక్షణలక్షితుండగు తనయుంగని వటవృక్షగతుండగు దేవు ననుగ్రహంబున జనించినవాఁడగుట వటేశ్వరుండని పేరిడి క్రమంబునఁ దత్పుత్రులం బౌత్రులం గూడఁ బడసి గాంచి మహాతపశ్చరణంబున సూర్యుం గలసె, వటేశ్వరుండును బిత్రుప్రతిష్ఠితుండగు సాంబాదిత్యున కతిమనోహరంబగు నాలయంబొకటి కట్టించి పూజించుటయు నది మొదలా దేవుండు సాంబాదిత్యసంజ్ఞ నపుత్రికులకుఁ బుత్రులనొసంగుచు భువనత్రయంబున విఖ్యాతుండయ్యె, మఱియును ౯౮

కం॥ అగుఁగాక వర్షశతముల, దగుగాక భగాప్తతామయవ్రజమతి, తా
నగుఁగాక గొడ్డురాలును, నగు గర్భిణి సాంబసూర్యననుకంపమెయిన్, ౯౯

ఆ॥ సుతులనీయు సాంబసూర్యుండు కలుగంగ దానమేల, యింక ధ్యానమేల,
నుపవసించి యెవ్వె యుత్తమవ్రతముల సలుపుటేల, మఱియు జపములేల, ౧౦౦

—• గాంగేయ యాత్ర •—

క॥ ఆపుణ్యక్షేత్రంబుననే పృథివీసురగణంబు లిడియుత్తమసన్
శ్రీపతిభక్తుఁడు భీష్ముఁడు స్థాపించెను సూర్యదేవుఁ దద్విధమునఁ దాన్, ౧౦౧

తే॥ శంతను క్షితిపతివల్ల జహ్నుతనయ కొదవినట్టి(డు భీష్ముఁ, డూర్ధ్వరేతుఁ,
దతనికిని జామదగ్న్యున కయ్యె యుద్ధ మస్త్రశస్త్రంబులను ఘోరమగుచుఁ దొల్లి"
క॥ ఇరువదియొకదినంబులు విరమింపక యంబరమునఁ బోరిరిరువురు న
ట్లురవడి దుర మొనరించుచు సురవిబుధవముఖ్యసురులు చనుదెంచి వడిన్ ౧౦౩
క॥ వారింపఁ జేసి త్రిదివముఁ జేరిరి, యంబయు నతంతుచేయు నవజ్ఞా
భారమునఁ గనుల నీరము గారఁగఁ జని మంతునగ్ని గ్రక్కునఁబడియెన్, ౧౦౪
వ॥ అట్లుపడి క్రోధతామ్రాక్షియగుచు నదీపుత్రుం బొడగాంచి యిట్లనియె, ౧౦౫
క॥ "కామాతురాలనగుననుఁ బ్రేమింపక యిట్లు వదలిపెట్టితి కాన
నీమరణార్థము క్రిష్ణ నే మహిఁ జనియింతు: జాహ్నవీ గాంగేయా! ౧౦౬
ఆ॥ స్మృతుల శాస్త్రములను జెప్పఁగాఁబడు ధర్మమే సంపూర్ణమయ్యె నేని నిప్పుఁ
జెందుఁ దప్పకుండ స్త్రీహత్య పాపమ్ము త్రిపథగాతనూజ! యనఘుతేజ!" ౧౦౭
వ॥ అని యిట్లు శపియించి భస్మీభూతయగుటయుఁ గురువరుల హృదయంబు కరుణా
విష్టంబై మార్కండేయుఁ డనుమాని సవినయంబుగ నిట్లనియె, ౧౦౮
ఆ॥ "ఆర్య! కాశిరాజునాత్మజ తనచాపుకలవి యానరు నాడుఁ గలుగుననియుఁ
అదివచించురీతి నగునో కాయనుశంక వొదమె,తున్న గూఢు నుడువుమయ్య" ౧౦౯
వ॥ అనినవిని మార్కండేయుం డిట్లనియె, ౧౧౦
చ॥ "ఎవనియక్షమూలమున నింతియు బ్రాహ్మణుఁడున్ గతాసులై
యవనికిఁ బాసిపోయెదరొ యయ్యది మాతనిఁజేసెఁగాన నీ
వివరమెఱింగి లెస్స నిజవృద్ధినిగోరుజనుండు తిట్టుఁగా
కవమతిసేయుఁగాక ద్విజు నంగనఁ గోపము సేయరా దిలన్, ౧౧౧
క॥ అందును వరాకి యిది, నీయం దనురక్తయును, మఱి స్వయంవరమున నీ
పొందినది, కానఁ దత్స్మృతి నెందులకిఁక నీకుఁ బాప మేర్పడకుండున్?" ౧౧౨
చ॥ అనవుడు జాహ్నవీతనయుఁ "డార్య! యిదే నిజమైన శుద్ధికై
ఘనమగు దానమో వ్రతమొ కాతక పంబొ మఱొండొ నిష్కృతిన్
వినిచి కృతార్థుఁ జేయు"మని వేఁడ మృకండుని యాత్మజాతుఁ డి
ట్లనుఁ "బదిమంది బ్రాహ్మణులు వంగనయొక్కతె సాటియయ్యెడిన్, ౧౧౩
క॥ కావున స్త్రీవధ యతిపాపావహ,మద్దానిఁ దీర్థయాత్రయ పాపం
గావలయుఁ గానియన్యము లేవియు దక్షములుగా, విఁకేమనవలయున్" ౧౧౪

వ॥ అనియిట్లు వాక్రుచ్చుటయు గాంగేయుండు తీర్థయాత్రాపరుండై ధరణీమండలంబు పరిభ్రమింపుచుం గ్రమంబుగఁ జమత్కారపురంబునకుం జని యందలి గయాశిరంబుం గని సుస్నాతుండై విధియుతంబుగ శ్రాద్ధంబొనరించుసమయంబునకు నభోమార్గంబున ౧౧౫

ఆ॥ "పేరుపేరువరుసఁ బితరులం బిలుదుముఁ బిండములను నేల పెట్టెదయ్య? ముట్టరేవరునవ్వి పుత్రిక ! స్త్రీహత్యతోడఁ గూడియున్నవాఁడవగుట, ౧౧౬

క॥ కల దిచ్చటికి సమీపస్థలిఁ బడమటిదెసను భీష్మ! శరిస్థాఖ్యం బొలిచెడి తీర్థం, బట మంగళవాసరకృష్ణపక్షస్నానుఁడ వగుమీ, ౧౧౭

క॥ ఇది యామవష్టిదివసము, సుదినము సంప్రాప్తమయ్యెఁ జూడకుమిఁక, నేపని, యట స్నానమొనర్పను, వదలును స్త్రీహత్య, తొంటిహాని లభించున్ ౧౧౮

ఆ॥ నేను నీదుతండ్రి నాముగా గాంగేయ! శంతనుక్షితీశచంద్రముండ, నీకుఁ బ్రాప్తమైన నీచపు స్త్రీహత్య వదలుపందలంచి వచ్చినాఁడ" ౧౧౯

వ॥ అని వినవచ్చుటయు భీష్ముండు తత్తీర్థంబునకరిగి సమాహితమతిని సమాచరితస్నానుండై శ్రాద్ధంబు నిర్వర్తించె, నంత శంతనుండు మగుడఁ జనుదెంచి యాకాశపథంబుననుండియు "యుష్మత్ప్రసాదాత్ స్వర్గలోకంబునకరిగి రాజ్యముం గైకొమ్ము నా" యని చెప్పుటయు నప్పుడు శ్రీభీష్ముండు తత్తీర్థమహిమంబున కచ్చెరుపడి వాసుదేవాత్మకంబగు నచ్యుతు బొరిజాతమయంబును బంకజహితలక్షణలక్షితంబును సుప్రమాణంబును సురూపంబునగు మూర్తిని శివలింగంబును దుర్గను విధిదృష్టంబగుక్రమంబున సుప్రతిష్ఠించి తత్పూర్వసంభవులగు భూసురులనెల్లరను రావించి వినయవినమితోత్తమాంగుండగుచు నిట్లనియె, ౧౨౦

ఉ॥ "స్వర్గమునకైన నాదు పితృసంతతిచేతను బ్రేరితుండనై భర్గము భీష్మదేవముల భక్తిఁ బ్రతిష్ఠయొనర్చి యిచ్చటన్ దుర్గములట్లు కోవెలల నూత్నముగన్ రచియించినాఁడ న, న్నారులువిారు, వానిఁ గరుణామతిఁ బాలనసేయుఁ డొద్విజుల్ !" ౧౨౧

వ॥ అనినవిని వుడమివేల్పు లిట్లనిరి, ౧౨౨

చం॥ "చనుచనుభీష్మ! నీయెడలఁ జాలననుగ్రహముంచి యిందు నీ వునిచినదేవతాశిలల నుత్సవపూజలఁ జేతుమేము, నీ వినయవిధేయగ్గనిన చేమకయయ్యెడుఁ గానఁ దృప్తిమై ఘనవగ మీయనుంటి, మెదికావలెనో వివరింపు చెచ్చెరన్, ౧౨౩

చం॥ అనుటయు భీష్ముఁ డిట్టులను "నార్యులు మీరు ప్రమోదమందుచే
ఘనవర, మైన మీదునది కాదనఁగూడ, దిటన్ స్ఫుటార్థ నే
నునిచిన దేవతాశిలల కోజను బూజనము ల్బొనర్చు స
జ్జనుల మనోగథంబులు వెసన్ సమకూరఁగఁ జేయుఁడీ దయన్" ౧౨౪

వ॥ అని నవిని బ్రాహ్మణులయ్యా భాద్రపదసప్తమీభానువాసరంబున భాస్కరు నకును చైత్రశుద్ధాష్టమీచతుర్దశీతిథుల శంకరునకును శయనబోధనద్వాదశీదినంబుల జనార్దనునకును నాశ్వయుజశుద్ధనవమిని దుర్గకును సర్వదా సమాహితులమై మీయందఱి స్నేహంబున గీతవాదిత్రనిస్వనంబులతోడను జిత్రంబులును వేలువేలువిధంబులును నగు హాస్యలాస్యంబులతోడను మహోత్సవం బాచరించెద, మేమునవ్వుండచట నిత్యంబును శ్రద్ధాయుతుండై గీతాదికం బొనరించు వాఁడు సమపదంబుఁ బడయంగలఁడు, మేమును వానియెడఁ బ్రీతమానసులమై మనోరథంబులఁ బూరించుచుండెద" మని వారు చ్చుటయు శివలింగంబునకుఁ బ్రాగ్భాగంబునందుండు కూపికం ద్రిపథగామినియగు గంగ నంతకుమున్న స్థాపించియున్న గాంగేయుండా ద్విజసత్తములం బూజించి మఱియు నిట్లనియె, ౧౨౫

— త్రి న గం గా మా హా త్మ్య ము —

శా॥ మేనన్ స్నానముచేసి దీన నను స్వస్త్యర్థ్యమున్ జేర్చువాఁ
డౌ నేనఁపరిముక్తుఁ, డూర్ధ్వగతులం బ్రాప్తించు నవ్వాని,
స్థానంబందున నవ్వటాలకయినం దక్ష్యోగం బాడు న
వ్వానిం గాలునిమూఁత లీన్చుకొని పోవంజాలుఁ గంతంబునన్" ౧౨౬

వ॥ అని యిట్లువక్కాణించి కురుపితామహుండగు నాభీష్ముండు ప్రమోద వార్థిం దేలుచు స్వపురంబునకుఁ జనియె"నని చెప్పి సూతుండు వెండియు నిట్లనియె, ౧౨౭

ఉ॥ "అచ్చటఁ గౌండ్రిన్యాఖ్య నొకయంఘ్రిజుఁ డర్భకతాప్రసక్తిమై
నిచ్చలు నాటలాడుచును నెచ్చెలి పుస్తకమున్ హరించి" యీ
వెచ్చటొ దాఁచితి"న్నను నిట్లనుగం బడికూడ గాటపుం
బొచ్చెములోఁ "డ నేనెఱుఁగఁబో"యని బాసలుచేసె నేమనన్, ౧౨౮

కం॥ "అనయము మీరు పఠించెడి యనపుస్తకమును హరింపఁగడఁగుదునే నేన్,
గనుగొనుఁ డిచటనోయుండెను"నని పెద్దయు బొద్దు వారి నలజడిగుడిపెన్, ౧౨౯

ఆ॥ హాస్యభావమునన హరియించియుండుటఁ గొంతకాలమిటుల గోడుగుడిపి
తుదకొసంగ నతఁడు దుష్టమనస్కుఁడై దీయావస్తు వెవ్వఁ డీయకుండు? ౧౩౦

ఆ॥ అంతఁ దక్షిణంబ యాతండు తుష్టియై స్వజనమెల్లఁ బాసి చనఁగనయ్యె,
బంధుజనులె కాక భార్యయుఁ జెంతకురాక యునికికిని విరాగమూనె, ౧౩౧

ఉ॥ "పక్కలఁ బక్కలన్ మెదలు భార్యకె యేమనుకూర్చునట్టి యీ
పాకులదేహ మేటి"కని పోయి తదంఘ్రిభవాత్మజుండు తా
నెక్కను రత్నశృంగగిరి, యెంతయు సాహసమూని యంతటన్
గ్రక్కున భూమిపైదుమికెఁ గాయము సైఁగల యాసవీడుచున్, ౧౩౨

ఉ॥ అప్పుడు గొండసత్తరకర మక్కజమౌటను వానికిన్ వ్రతిన్
దప్పఁగఁ జేసి దుష్టము నడంచెను, శాస్త్రహారత్వరూపమా
తప్పున మూకభావము దాల్పఁగనయ్యె నతండు గాన నం
దెప్పుడు దబ్బరాడఁ జన దిష్టతమార్థికి నవ్వుటాలకేన్, ౧౩౩

—* విదురుండు హాటకేశ్వర క్షేత్రంబున దేవాలయములు కట్టించుట *—

కం॥ ఆ క్షేత్రంబునఁ బూర్వము పక్షీడ్వాహనుని శివుని భానుని విదురుం
డక్షీణభక్తి జనసంఘార్థము నిలిపె భూసురవ్యాసమునన్, ౧౩౪

కం॥ ఏమనుజుండు దాసులను గామించి యాచించువాఁడు క్రతువులచేతన్
సామాన్యముగ లభింపని ధామమునకుఁ జని వసించుఁ దద్దయు సుఖియై, ౧౩౫

తే॥ హస్తినాపురిఁ బూర్వము విప్రుఁడొకఁడు తనకు నింటికి వచ్చిన మునిపరేణ్యుఁ
గాలవుంగని "పుత్రులఁగనని వారికి కెట్టిగతిగల్గు"నన నాతఁ డిట్టులనియె, ౧౩౬

వ॥ కన్యావస్థయంద కృతవివాహసంస్కారుఁడగు తనభార్యయందుఁ దన కుదయించినవాఁడును మృతుఁడయినమీఁదనో నపుంసకుఁడగుటవలననో ప్రసవవిరోధివ్యాధ్యుపేతుఁడగుటనో స్మృతాక్తత్వాదినియోగపద్ధతిని గురుని యుక్తయగు స్వభార్యయందుఁ గలిగినవాఁడును గ్రయక్రీతుఁడును నూగిక పోషింపఁబడినవాఁడును భర్తచేఁ బరిత్యజింపఁబడికాని మృతభర్తృకయైకాని స్వేచ్ఛమై మరలఁ దన్ను వివాహమాడిన దానియందుఁ గన్నవాఁడును బిత్రులగు తలిదండ్రులచే విధ్యుక్తోదకప్రదానాదిపూర్వకంబుగ నొసఁగఁబడినవాఁడును దా బ్రతికియుండఁగనే యన్యబీజమున స్వభార్యయందు జనించినవాఁడును నిజమరణానంతరమున పతివలన నొలసినవాఁడును దాను పెండ్లాడుటకుఁ బూర్వంబ పితృగృహంబున నక్కన్య కుద్భవించినవాఁడును పెండ్లాడునాఁటికే

గర్భవతియైయున్న దానియందుఁ బడసినవాఁడును రావితూను గంగరావియును బురుషునకుఁ బుత్రులుగాఁ బరిగణింపఁబడియెవ,, రీద్వాదశవిధపుత్రులకుం దొక్కఁడేని లేనివానికిఁ బున్నామనరకమందు వాసంబుదప్పదు,స్వర్గతి దుర్లభం,,బని యిట్లు వక్కాణించి యపుత్రుఁడగుటకై దురపిల్లు విదురు "నశ్వత్థతరుస్థాపనంబునఁ బుత్రసముద్భవంబగు పూర్ణఫలంబుఁ బొందెదుగావున రత్నశృంగగిరిమూర్ధంబున సర్వవృద్ధిశుభోదయంబగు కోటకేశ్వరక్షేత్రంబునం దప్పని దప్పక యొనర్పు,,మని యోాదార్యుటయుఁ దత్క్షణంబ తత్స్థానంబునకరిగి వైవాహికవిధిం గృతాశ్వత్థప్రతిష్ఠుండై పుత్రస్థానమం దభిషేకించి తీర్థయాత్రాపరాయణతం దత్క్షేత్రంబెల్లఁ గ్రుమ్మఱుచు నందలి విచిత్రంబుల కచ్చెరువందుచు మహాత్ములగు రాజర్షుల స్థానంబులఁ జొచ్చి విశ్రమించుచు భీష్మవినిర్మితదేవాలయసందర్శనంబున దివ్యప్రాసాదకర్తృఁబున నుద్యతుండై శివకేశవాదిత్యులఁ బ్రతిష్ఠించి భీష్మాదులుంబోలె బ్రాహ్మణాధీనంబుచేయ వారు ౧౩౭

క॥ నలభీష్మ ప్రముఖులరుంబ లెను సదుత్తరమునొసఁగి పనిచి తదార్యున్
పలికినవిధమున సకలము సలుపుచుమని, రుందె యిట్టిసాధులు పుడమిన్, ౧౩౮

క॥ ఆయాయుక్తదినంబులఁ జేయందగు నుత్సవములఁ జేయించుచుఁ దద్
దాయాదులుం గ్రమంబుగ సాయపడిరి విదురకృతముజగదుపకృతికిన్, ౧౩౯

ఆ॥ తత్ప్రతిష్ఠితములఁ దద్దయుఁ బూజించి భూజను ల్దివంబు పొందుచుండ
నోర్వలేక యిందుఁ డొక్కఁట నవ్వానిఁ బాంసుపటలినింపి పాడువెట్టె, ౧౪౦

చ॥ "విదురుఁడు కొన్నినాళులకు వెండియువచ్చి విశోధనంబునన్
దివిదివపతిప్రయత్నమును దీప్పునకుఁ బూర్వవిధంబునం బ్రజల్
తదభయదామరత్రయముఁ దద్దయుభక్తి భజించుచుండి, రి
య్యదొ యొక విఘ్నమబ్బుఁ బరమార్థపుఁగార్యముపట్ల నెప్పుడున్, ౧౪౧

వ॥ మఱియును నవ్విదురుండు ౧౪౨

క॥ కరిపురమునుండి కురుపతి బరువకు శావళ్లిమీఁదఁ బనుపఁగ ధనముల్
గిరులకుసరియగు గుడులను బురలందీర్పించి మదులు మాన్యము లిడియున్ ౧౪౩

తే॥ బ్రాహ్మణాధీన మొనరింప భక్తి వారలెలమి నన పాలనంబును సలుపుచుండి,
రందఱో వాని సేవించి యిష్టములను బడయుచుండి రిబ్రాహ్మణప్రవరులార! ౧౪౪

—* నరాదిత్యమాహాత్మ్యము *—

వ॥ అనినవిని ఋషులిట్లనిరి, ౧౪౫

క॥ "మాహిత్థయనెడిదేవత యా హాటకనాథు క్షేత్రమందునఁ గలదం,
టీహితమునఁ బడయ సేవఁడటఁ దా హితమతి మున్ను నిలిపెఁ దద్దైవతమున్" ౧౪౬

క॥ అనుటయు సూతుండిట్లను, "మునులార! యథర్వమంత్రమూలమునను దా
మును శోషణీసమాహ్వయఘనవిద్య నగస్త్యమౌని గడియించుటయున్ ౧౪౭

క॥ ఆవిద్యవలనఁ దాబారావార స్ముదకపూర రహితముగాఁగన్
గావింపఁబడుటయును మును సావధిగను మీరువినిన యాఖ్యానము యా, ౧౪౮

వ॥ పరమేశ్వరియగు శోషణి యట్లు సముద్రంబునంతయు శోషింపఁజేసి మిత్రావరుణపుత్రుండగు నగస్త్యమౌనిచే నిల్పఁబడుటయు నమ్మహాముని "మాహిత్థంబగు మదీయ సకలశుభంబును సాధించితి కావున మాహిత్థయనుదేవతవై చమత్కారపుర క్షేత్రంబునఁ బూజింపంబడియెదవు. అందున్నని న్నెవండు భక్తియుక్తుండై యాథర్వణమంత్రంబులం బూజించు వాఁడు మనిసంతకాలమ్మును మంగళంబులం బడయంగలిగెడిఁ గావున రయంబ యప్పురంబున కరుదెంచి ద్విజసంరక్షణార్థమై నాకు సన్నిహితవగుచుండు"మని వానిప్పుటంజేసి యాయమ యాస్థలంబున వరదేవతయై యున్నయది. అట్టిపుణ్య క్షేత్రంబున కాకరంబయ్యు రత్నశృంగగిరి కదల మొదలిడుటయు స్కందుండు స్వశక్తిచే దాని నణంచివైచె. మఱియును. ౧౪౯

క॥ నరుఁడు ప్రతిష్ఠించిన భాస్కరుఁడు నరాదిత్యసంజ్ఞఁ గ్రాలెడి నటఁ, ద
ద్వారదైవతమును రవివాసరమష్ఠిం గన్నఁ బాపచయము లడంగున్ ౧౫౦

ఆ॥ ఒలయు దరులవలని యలజడి, జాడ్యము ల్లొలఁగు, ధనముగూడఁ దోనకలుగు,
ఆదివాసరము నరాదిత్యుదర్శనం బెంత కేనిచాలు, నేమిగలదు? ౧౫౧

వ॥ అవ్విధంబున నందు గోవర్ధనధరుండగు జనార్దనఁ గార్తికశుక్లప్రతిపత్తిథిని దరిసించినవారి నిలయంబున నాలమందలు నీరోగంబులై వర్తిల్లెడి, సాక్షాన్నరసింహ శరీరుండగు హరియు సర్వకామప్రదాయకంబును సర్వవిఘ్నహరుండును నగు వినాయకుండును నజ్జునచేఁ బ్రతిష్ఠింపఁబడి యందు యలరారుచుందురు, చతుర్థిని మోదకాశనంబుల నవ్వినాయకుఁ బూజించిన సర్వవిఘ్నవినిర్ముక్తుండై వాంఛితఫలంబుఁ బొందఁగలిగెడి, భూదేవపృథ్వాగంబుగా నాదేవుఁ డందున్నవాఁడు, కార్తికశుక్లద్వాదశీదినంబునం దాథర్వణమంత్రంబుల నాదేవుం బూజించినఁ బరమపదంబు సంప్రాప్తించు. అచటి

పరమతేజస్వులగు నరనారాయణుల నుభయులను ద్వాదశీదివసంబున దరిశించి సేవించిన జరామరణరహితంబగు పదంబు లభియించెడి, ౧౫౨

ఆ॥ తీర్థయాత్రకు వెడలి తిరుగుచు విజయుండు హాటకేశ్వరమున కరిగి వేడ్క
అఖిలతీర్థమహితమై యుండుటను గాంచి తృప్తుఁడగుచు రవి ప్రతిష్ఠ చేసి, ౧౫౩

క॥ నరనారాయణమూర్తుల వరుసఁ బ్రతిష్ఠించి మఱియు వారలయెదుటన్
నరసింహుని గోవర్ధనధరుని బ్రతిష్ఠించి మించె దన్నరుఁడచటన్, ౧౫౪

క॥ ఈవిధమునఁ గౌంతేయుఁడు దైవతపంచకము నిలిపి తత్పరగతులౌ
భూవిబుధుల రావించి యథావిధిగ నమస్కరించి ధనమిడి భక్తిన్ ౧౫౫

క॥ "ఏనిటఁ దెగులులఁ బాపెడి భానుఁ బ్రతిష్ఠించినాఁడ, పైపని మీచేఁ
గానున్నది, యోజింపుఁడు" నా నాతనితోడ బ్రాహ్మణవ్రజ మెల్లన్ ౧౫౬

ఉ॥ "నెమ్మకమెంచి మాపయి ధనంజయ! పొమ్ము పురమ్ముఁజేర, ని
త్యమ్మును నీదు శ్రేయమునకై ప్రియతింతుము" నాఁగ వెండి వి
త్తమ్మధికమ్ముగాఁగ నిడి తద్ద్విజవర్యుల వీడికోలు ల
గ్నమ్ముగ స్వీకరించిచనె నర్జునుఁ డెంతయు సంతసమ్మునన్, ౧౫౭

—♦ విషకన్యకోత్పత్తి ♦—

క॥ అనవుడు "శర్మిష్ఠాఖ్యను ఘనమగుతీర్థం బొకండు గలదంటివి మున్,
మ్మనఘా! యొకతులకెయొద వెనొ వినుదుము తన్మహిమమును సవిస్తరముగ" నాన్
వ॥ రోమహర్షణి యిట్లనియె,

క॥ అలరారెడి వృకుఁడను నొక యిలాంతరేశుఁడు, శరణ్యుఁ, డెల్లరయందున్
బలుకూర్మిగలఁడు, బ్రాహ్మణ్యులలో గణుతింపఁదగిన యోగ్యతముండున్,

చం॥ అతఁడు సమస్తలక్షణసమన్విత పాణిగృహీతి గాఁగ నా
పతివ్రతమీఁది కూర్మి తన ప్రాణములందును లేక యుండుడున్
సుతఁగనె నాపె పెత్తనముచొప్పడుమీఁదట సర్వశాస్త్రగ
ర్హితమగు వాసరంబున మహీసురులార! యదృష్టవైఖరిన్, ౧౬౧

వ॥ అంత నయ్యనంతాకాంతుండు జ్యోతిశ్శాస్త్రవిదులగు భూవిబుధులఁ బిలిచి
యీకన్యక యెటువంటిదయ్యెనొ చెప్పుఁ"డనుటయు వారలిట్లనిరి, ౧౬౨

తే॥ "చిత్రయందున భానుఁడో శీతకరుఁడో సంచరింపఁ జతుర్దశి జననమందు
కన్యకను విషకన్యకఁగా గణింత్రు వృకమహీపాల! యాగమవిహితశీల! ౧౬౩

తే॥ ఎవ్వఁడీవిషకన్యక నెలమిఁ బెండ్లియాడు వర్షాగమముల కంతమందు వాఁడు,

ధనదుర్గ్రహమైన నద్దానిజననమైన యాలునెలలను వైభవహానిఁగాంచు, ౧౬౪

కం॥ పుట్టినయిలు మెట్టినయిలు నెట్టన హరియించుఁగాన నీ వీపట్టిన్
జట్టనవిడు, మాయమ్ములు చుట్టములహితోక్తులుగను జూచెదవేనిన్" ౧౬౫

వ॥ అనినవిని యమ్మహీనాథుం డిట్లనియె, ౧౬౬

చం॥ "విడిచిన నింటనుంచినను వెన్కటికర్మ మెటులున్ ఫలించు, మేల్
నెడుగులు క్రొత్తగా మనకుఁ జెందవశక్యము, లట్లుగాన ముం
దిడుకొని కర్మమున్ బుధుత నెట్లు త్యజింతును? మున్ను చేయఁగాఁ
బడినది పోదు, చేయనిది ప్రాప్తముగాదు, భయంబి కేటికిన్, ౧౬౭

తే॥ ఆయువుం గర్మమును విత్తమర్థమంత మైన గర్భస్థదేహికే యజుఁడు గూర్చు,
పుష్పఫలములు చెట్లమైఁబోలెఁ బూర్వకర్మము ఫలించుచుండు సకాలమునను, ౧౬౮

కం॥ ఎవఁడు శుభాశుభములఁ బ్రాగ్భవమున నెవ్విధముగాను గావించెనో
అవియన్నియు నతఁ డేతద్భవమందున ననుభవించుఁ దప్పక సతమున్, ౧౬౯

కం॥ ఎటు లాలమందలోపలఁ దటుకునఁ దనతల్లి నెఱుఁగుఁ దప్పక వత్సం
బటు కోటిజనులలోపల నెటులో కర్మంబు కర్త నెఱుఁగంగలుగున్, ౧౭౦

తే॥ పూర్వకృతమున కన్యథా పౌనరుషంగఁ జాలఁ డెంతటి తనుబలశాలియైన,
ధీరుఁడై బుద్ధిబలమున వేఱుచేయఁదలఁపఁ బ్రభువట్లు కర్మమద్దాని నాఁగు, ౧౭౧

ఆ॥ స్వకృతకర్మమునకు ఫలములై సుఖదుఃఖములు శరీరధరులఁ దొలఁగకుండు,
కలదె వానిమీఁదిశర్వత్త్వ మొకరి, కహంకృతిని వహింతు రంతెకాని, ౧౭౨

ఆ॥ పరువులెత్తఁ దోన పరువెత్తుఁ గర్మంబు, పండుకొనినఁ దాను బండుకొనును,
నిలువఁ దానుగూడ నిలుచుండునేకాని కదల దొంటుకడకుఁ గర్తవిడిచి, ౧౭౩

ఆ॥ ఎటుల నెండనీడ లెడఁబాయకుండెడు నటులఁ గర్మకర్త లండఁబాయ,
రవని క్షేత్రలమున నెది భోజ్యమట కీడ్వఁబడును దాఁటఁబోలె బలిమి నతఁడు, ౧౭౪

భుజంగప్రయాతము॥ ప్రమాణంబు కర్మంబ ప్రాణ్యాళికిన్ సౌ
ఖ్యమున్ దుఃఖముం జెప్పన ద్దెంచుచోఁ, దై
లముం బాయమై దివ్వెలంబోలె నిర్వా
ణముం గల్గుఁ గర్మంబునన్ ముక్తుఁడౌనైన్, ౧౭౫

సీ॥ జపియింపఁబడఁగాక సంప్రీయమాణమై మహిత బాలాముఖ్య మంత్రసమితి
సలుపంగఁబడఁగాక లలి నిరాహారతఁ ద్రిణయవాదులఁగూర్చి తీవ్రతపము
ఈయంగఁబడఁగాక యింటనుండు సమస్తవస్తువు లూర్ధ్వదేశవర్గమునకు

సేవింపఁబడుఁగాక పావనతమములై దిగ్దేశములయందు తీర్థరాజి
ఆ॥ తీర్పఁబడునుగాక దేహాశ్రయమునోర్చి సకలవిధములైన సంయమములు
పూర్వకర్మమునకుఁ బూర్తిగా వశమైన జంతువులను మనుపఁజాల వెవియు ౧౭౬

క॥ ఋతుకాలకృత రతిని గృహపతిచే సతికుక్షినునుపఁబడు వీర్యంబుల్
ధృతమై వృద్ధింబొందెడు క్షితిఁ గర్భవశంబునన యచేతనమయ్యున్, ౧౭౭

తే॥ అన్నపానాదికములైన యఖిలభక్ష్యములును గ్రమముగ జీర్ణమైపోవఁగలుగు
నుదరమున నేల జీర్ణింపకుండు గర్భ మవనిసురులార! పండితప్రవరులార! ౧౭౮

క॥ కావునఁ గర్మకృతములై జీవులకు శుభాశుభములు సేకురునని నా
భావమునంగల నిశ్చయమేవిధమున మీరు నిశ్చయింతురొ యెఱుఁగన్, ౧౭౯

ఉ॥ దైవము రక్షసేయ భువిఁ దా మనుచుండు నరక్షితంబు, త
ద్దైవహతంబు నష్టమగుఁ దద్దయు రక్షితమై, యనాథుఁడున్
జీవములన్ ధరించును వనిన్ విడువంబడికూడఁ, బల్వురున్
సేవలు సేయుచుండినను జెల్లియతీరు గృహంబులోపలన్, ౧౮౦

—* శర్మిష్ఠామాహాత్మ్యము *—

చ॥ అనియిటు నిశ్చయించి విభుఁ, డవ్విమకన్యక వీడ కర్మిలిన్
బెనుచుచుఁ బెద్దఁజేసి యొగిఁ బెండిలికిం బ్రయతించెఁగాని య
వ్వనిత వివాహమాడుటకు వాంఛ జనింపకపోయె భూమి నె
వ్వనికిని, భూసురుల్నుడువు వాక్కులనుండి; యిఁకేమనన్వలెన్, ౧౮౧

వ॥ అంత నక్కన్నియ జనకశర్మిష్ఠవనంబొనరించుకతంబున శర్మిష్ఠనాఁ బ్రఖ్యాత యయ్యె, నంతలోన నమ్మహీపతిశత్రువులు వృద్ధులగుచు వచ్చి రాష్ట్రంబు నెల్లెడం జుట్టుకొనుటయు నతండును గ్రోధావిష్టుండై నివర్తనమందు మృత్యువు నిడికొని ససైన్యంబుగ నెదుర్కొనియె. ఇరుపక్షంబులవారికిని యమరాష్ట్రవివర్ధనంబగు మహాహవంబు జరుగుటయు దశమదినంబునం దందఱు నొక్కపెట్టున నాజగజెట్టిం జుట్టుకొని జీవంబులకుం బాపిరి. హతశేషులగు తత్సైనికులు దుఃఖించుచు స్వపురంబునకుం బొఱిరి. అరిసమూహం బంతటంబోక తత్పుత్త్రులం బరిమార్పఁ బట్టణంబుఁ బరివేష్టించుచుఁ బౌరులెల్లరుం గూడుకొని ౧౮౨

క॥ "ఈపాప జననమందియు భూపాలుం బొలియఁజేసెఁ, బురరాష్ట్రములున్
వే పాడుగాఁగనున్నవి, కాపాడంబడుట యెట్లొకొ యిఁకమీఁదన్, ౧౮౩

ఆ॥ బిడ్డమీఁదనున్న ప్రేమమ్మునను కోఁడు విడకపోయెఁగాని వీరినడుము
జననికుక్షినుండి క్షమపైనఁ బడునాఁడె యనిరి దోమయూత్రయనుచు వ్యిజులు, ౧౭౪

ఆ॥ కాన వీడు పాపుగాకపూర్వంబ యీకుటిలుఁ బురము వెడలఁగొట్టుఁ,, డనియు
"వలదుఁ"డనియు మఱియుఁ బరిపరివిధములఁ "గట్టుకొట్టు,"మనుచుఁ దిట్టుటయును,

క॥ ఆవిమలకన్యకయును దను వేవిధములఁ దిట్టుకొనుచు వెఱయును మొఱయుఁ
వావిరిగా నడురేయిని జావునకుఁ దెగించి సరవిఁ జనె వనభువికిన్, ౧౭౬

చ॥ చనియట నొక్కచోఁ గనియె సంయమివర్యసహస్రసంకులం
బనఘము హాటకేశ్వరము, నయ్యెడ జ్ఞప్తికివచ్చెఁ దాను బ్రా
గ్జననమునందు మాదిగదిగాను వసించుచు దప్పిగొన్న యా
వునకు జలంబువోసి యసువుల్దగ నిల్పుట యామె యాత్మకున్, ౧౭౭

క॥ "గోసంరక్షణమే ఘన, మీసంరక్షణము హాటకేశ్వరమున నై
వాసి మఱింత గడించుటఁజేసియ నే జననమైతి క్షితిపతి యింటన్,, ౧౭౮

ఆ॥ అని యెఱుంగ[illegible] నవ్విమలకన్యక పాఠులార! పూర్వభవ విధంబు,
సత్యముగను నా[illegible]చాండాలియే పూర్వ, మతిదరిద్ర రాలు, నన్నహీన, ౧౭౯

క॥ దారిద్ర్యంబున సంతతి భూరితరంబగుటఁజేసి పుట్టం బెరుఁగన్
బ్రారంభించిరి బిడ్డలు, పోరుం బెట్టం గడఁగిరి "బువ్వో,, యనుచున్, ౧౮౦

ఉ॥ పిల్లల వెంటవేసికొని బిచ్చమునెత్తుచుఁ బల్లెపల్లెయి
ల్లిల్లుఁ జరించు వన్నెలఁత జ్యేష్ఠపుటెండఁ బిపాసనెల్లుతో
నల్లన హాటకేశ్వరము నందకుఁ జేరుడు నల్పనీరగా
రోల్లసితంబు గానఁబడె నొక్కటి సూక్ష్మజలాశయుం బటన్, ౧౮౧

తే॥ దానిచేరువ నొకయావు దప్పిగొన్నదై "యెవండిట నీర్గ్రోయునా,, యటన్న
యాశ నాశలుదిలకింప నామెయెడఁద కరఁగి నీరయ్యె, నయ్యనుకంప యేమొ! ౧౮౨

ఆ॥ బిడ్డలకును దనకుఁ బేరెండధాటికి నాల్క లెండుచుండినను సహించి
ఉన్ననీరమంతయును గోవునకుఁబోసి దప్పిఁదీర్చె; దానిదయ గనుండు, ౧౮౩

ఆ॥ తనకుఁ బిల్లలకును దాగ్రవ నీర్లేమిని బుడమినైనవారలి పొలిసి రోజ,
తద్విశేషమునన తెచ్చగర్భనృపాస్తరి ప్రభవమందె రాజభవనమందు, ౧౮౪

ఆ॥ పూర్వకర్మమునను బుట్టెను విమలకన్యగాఁగ"నను కుఁ"ద తుక్కకర్మ మెద్ది?
స్వాపలనాపకర్మ మకట! యుల్లేర్పడె నుడువు"మనుచు మౌను లడుగుటయును;

క౦॥ ప్రీతాత్ముండై యంతట సూతాత్మజుఁడనియె, “నపరిశుద్ధాత్మక గా
నాతెఱవ తిరుగుచును గలధౌతమయంబైనగౌరిఁదాఁగనె నొకటన్, ౧౯౬

మ॥ జనసంచారములేకయున్నతటి నాచాండాలి యాస్వర్ణగౌ
రిని బల్మిన్ హరియించి వేగముగఁ జేరన్ దూరదేశంబు, దా
న్వనితో యమ్ముగ ముక్కలన్ సలిపె, నావార్తన్ మహీభృద్భటుల్
విని వెన్వెంటనవచ్చి పట్టికొని గవ్విశ్వస్త భర్త్సించుచున్ ౧౯౭

క౦॥ వడిఱువ్వి మట్టిపెడ్డల బడితలఁ బ్రహరించి వీపు బ్రద్దలు గాఁగన్
పిడికిళ్లఁబొడిచి నెత్తుటఁ దడిపిరి యాబిడను భూమిధవభటవర్యుల్ ౧౯౮

ఉ॥ స్త్రీవధ గూడదంచుఁ బరితృప్తిని జెంది కృతంబుతోన రా
ట్సేవకు లంత్యజాతిసతిచే హృతమైన పసిండి గొంచు నెం
తే వడి నేగి, రీకలువమే విషకన్యకయాటకుం గతం,
బావిధ మన్యజన్మవిధ మామె యెఱింగి యనంతరంబునన్ ౧౯౯

క౦॥ ఆవునకుం దాఁబోసిన జీవనమే క్షత్రియత్వసిద్ధినిగూర్చెన్
గావున నాజీవనపుం దావలమున నొక్క చెఱువు త్రవ్వించె వెసన్, ౨౦౦

సీ॥ నిర్మల మధుర పానీయసంపూర్ణంబు ద్వీపవతీనాయకోపమంబు
చారుసరోజినీ సముదాయకలితంబు సోపానరచనాతిసుందరంబు
మత్స్యకచ్ఛప శింశుమారసంబాధంబు హంససారసబకాద్యన్వితంబు
బహుళతీర్థస్నానఫలదానదక్షంబు పాతాళపర్యంతభాసురంబు
అగుచుఁ దత్తటాక మలరారుటయు దాని సవిధమందు రజతశైలసమము
కనకశిఖరి గుడియుఁగట్టించి యద్దాన గౌరి నాగమోక్తగతిని నిలిపి, ౨౦౧

క౦॥ ఆయమసామీప్యంబునఁ బాయనిపృథుభక్తితోడఁ బ్రభుపుత్రిక దా
కాయము శోషిలఁజేయుచుఁ జేయను మొదలిడియెఁ దపము క్షితిసురులారా! ౨౦౨

ఆ॥ అవ్విధమున దేవి నారాధనముఁజేయ నరిగెఁ బెద్దకాల మంతెకాని
అభిమతార్థసిద్ధి యారాచకన్నియ లేశమేని బడయలేకపోయె, ౨౦౩

క౦॥ కన్నెతికమునన పెన్నెఱు లన్నియు నరయందొడంగ, నాస్యము వళులన్
వన్నెదొఱంగెను, శివ యాకన్నను సాక్షాత్కరింపఁగదఁగ దదేమో, ౨౦౪

ఆ॥ అట్లు చాలకాల మరుగుటయును గౌరి తత్పరీక్షసేయఁ దలఁచి యెడఁద
అవరనాథపత్ని యాకారమునవచ్చి యిచ్చి దర్శనంబు నిట్టులనియె, ౨౦౫

చం॥ "వరము నొసంగెదం దనయ! వాంఛితమెయ్యది చెప్పవేగ, నీ
జరుపుతపంబునుండి మది సంతసమందిన దాన, నేను ద
త్సురపతిముద్రియన్ శచిని, దుర్గను గూర్చి చేయుచుంటివి
పురుతప, మాపె దీన మది నొందదు తృప్తి, శ్రమం బిఁకేటికిన్ ౨౦౬

కం॥ అనియిటు వాక్రుచ్చుటయును జననాథతనూజ యామె చరణంబులకున్
బ్రణతుల నొనరిచి వెస నిట్లనియె మహావినయమునఁ గృతాంజలిపుటయై ౨౦౭

కం॥ "కోరను నీవలనను వర, మీరీతిన కోరఁబోను నితరదివౌకో
వారులవలననుగూడను, స్వాగాక్షీ! యేటికిట్లుపలికెను నాతోన్, ౨౦౮

కం॥ ముక్కంటివెలఁదియానతి నక్కుంభీపాకనరకమం దుండుటకున్
గ్రక్కునఁ జనిరెదఁగానీ, యక్కట తే దీవొసంగునట్టి దివంబున్, ౨౦౯

ఉ॥ ఏయమ యాది యంతమును నెవ్వరుగూడ నెఱుంగ లేకయుం
దేయమ బ్రహ్మవిష్ణుముఖు లీప్సితసిద్ధికి భక్తిమై భజిం
తేయమ స్త్రీలరూపమున నెల్లజగంబుల నిండియుండుఁ దా
నాయమయిచ్చు సద్వరము నర్థి గ్రహింతు శచీపురంధ్రిరో!" ౨౧౦

వ॥ అనినవిని యింద్రాణి యిట్లనియె, ౨౧౧

చ॥ "సురపతి కేను బ్రాణసమఁజూడు మదాజ్ఞ సురాసురాహి కి
న్నరముఖులెల్ల మస్తకమునన్ ధరియింతురు, మర్త్యవయ్య నీ
వరయక నేనొసంగు వరమక్కట లేదనుచుంటి కావునన్
శిరమును వజ్రఘాతమున ఛిన్నముఁజేయుదుఁ బో కుతాపసీ!" ౨౧౨

చ॥ అనవుడు ధైర్యమూని నృపునాత్మజ పల్కె, "సురాళికీవు స్వా
మినివన లేదు సంశయము, మిథ్య యొకింతయు లేదు కాని యీ
ఘనవిభవంబు నీకిడిన గౌరి నె తోషితఁ జేయుచుంటి, నే
నోరిచియుండ నీ యెడల నో యమరేశ్వరి! తప్పొకింతయున్, ౨౧౩

కం॥ వినను నన్ను యధార్థంగా నే మది నెంచితేని కల్యాణిరో! నీ
వ్రాసిన కార్యము కాని, స్మేషను సంసిద్ధురాలనే యయియుంటిన్, ౨౧౪

కం॥ మఱియొక విజ్ఞాపనమును జరిపెద నింద్రాణి! దాని శ్రద్ధను విని యా
తరువాత నీయెడందను వరమని లోఁచిన దిచేయు, వలదని రేవరున్, ౨౧౫

ఆ॥ నీకుఁ గాదు, మఱియు నీ పెన్మిటికిఁ గాదు, నిన్ను మించు నితరనిర్జరులకుఁ
గాదు శక్య మంబ! గౌరిసచ్చరణంబు శరణమొందు నన్నుఁ జంపుటకును; ౨౧౬

ఆ॥ కావ ధాతమునకు గ్రిక్కునఁ జనుమింక, నిరపరాధ నేను నీదుపట్ల,
వ్యర్థముగను గోపపడకుము నామీఁద, మంచిమార్గమునను మనుదుఁగాన" ౨౧౭

శా॥ ఈమాడ్కిన్ శచి నీసడించి మనమం దెంతేని దుఃఖించుచున్
భూమీశాత్మజ యగ్గి మ్రగ్గటకుఁగాఁ బో నభ్రిమాతంగమే
తా మాతెన్ వృషభంబుగాను, శచియున్ దాక్షాయణీదేవియై
స్వామింగూడి తదూర్ధ్వభాగమున దివ్యస్ఫూర్తిఁ గానంబడెన్, ౨౧౮

ఆ॥ సుప్రసన్నవదనఁ జూచిచూచి తదార్యఁ బెక్కుదండములను బెట్టిపెట్టి
భక్తిపారవశ్యభరితయౌ విప్రకన్య తృప్తిసనఁగ సంస్తుతించుటయును; ౨౧౯

తే॥ గట్లరాయనిపట్టి యక్కటికమొలయ "నెలమిఁజెందితిఁ బుత్రిరో! యేమివరము
కోరెదవొ కోరు" మన శేనికూఁతురంత నిలను సాష్టాంగపడి భక్తి నిట్టులనియె,

మ॥ "పతిలాభార్థము చేయుచుంటిఁ దప మిద్ధంగిన్ శివా! నేను, నీ
వతిసంతోషముతోడ నాకు వరమీయన్ వచ్చితీనాఁడు, కా
ని తలన్ నల్లనివెండ్రుకొక్కటియు నెనికన్ లేని యీయీడునన్
బతిచేకూరిన నేమిచేయవలె నంబా! చెప్పు నీవే దయన్ ౨౨౧

కం॥ కావున నీయాశ్రమమున నీవును నాతోడ సకలనీరజనయనా
భావము లుల్లసిలం దమి నావాసముచేయు" మనుడు నయ్యుమ యనియెన్, ౨౨౨

తే॥ "అటులె వసియింతు, నీచెర్వునందు మాఘసితతృతీయను స్నానంబు సేయుజనులు
కలుషనిర్ముక్తులై పుణ్యగరిమఁజేసి సకలశ్రేయంబులను గాంచఁజాలియుందు్రు, ౨౨౩

కం॥ అవివాహిత యీచెఱువున నవగాహనమాచరింప నతిరయమున నే
సువివాహితయై కోరినధవుకౌఁగిటమంచు, మంచితనయులఁ గాంచున్" ౨౨౪

కం॥ అనియిట్లుపలికి యాయుమతనువుఁ జెయిపైచుటయును దక్షిణమున యా
వనము ధరియించి సుందరిగను మాకె మహర్షులార! కనుఁ డీవింతన్, ౨౨౫

కం॥ తమ సన్నిధికింకరిఁగా నుమ యామె స్వీకరించి యొగిఁ జనెఁ గైలా
సమునకు, శర్మిష్ఠాతీర్థమునా నది మొదలు చెఱువు ధరఁ బేర్వడసెన్, ౨౨౬

వ॥ కావున ౨౨౭

ఆ॥ మానులార! యచట మాఘశుక్లతృతీయ నధిక నిష్ఠ జలకమాడవలెను,
ఏతదస్తుక్త మేనోవినాశక, మాకుఁరీప్సితప్రదాయకమును; ౨౨౮

కం॥ పర్వదినంబులయం దీయుదాఖ్యానంబుఁ జదువు నుత్తమజనుఁడే కా
గర్వితుఁడుగాక వినియెడి పూర్వాచారుఁడును భుక్తిముక్తులఁ బడయున్, ౨౨౯

* సోమనాథోత్పత్తి *

శా॥ ఇంకన్ సోమునిచే స్వయంకృతము సోమేశాఖ్యలింగంబు ప్ర
ఖ్యాంకం బొప్పఁ ద్రిలోకవిశ్రుతము దా నచ్చోట, నద్దాని స
త్సంకల్పంబుగ సోమవాసరము పూజన్ జేయు నొక్కండు ని
ష్పంకుండౌటయ కాక సర్వరుజలం బాయున్ జనుం డిమ్మహిన్, ౨౩౦

మ॥ క్షయమే పోయెడి, తెక్కు రేమి యిఁకఁ గుష్ఠవ్యాధి, కాఁబట్టి యా
మయసంపీడితు లాస్థలంబుఁ జని నేమంబొప్పఁ దల్లింగమున్
స్వయమర్చింపఁగ నౌను, సోముఁడును బూర్వంబాదుఁ బొందుండటుల్
క్షయరోగంబును బాసి రేతదుతులింగంబున్ సమర్చించుటన్ ౨౩౧

మ॥ అనినన్ భూసురు "లోషధీశుఁడుగదా యాసోముఁ, డెబ్భంగి నా
యనమేనన్ క్షయ మంతరించె? నెటు తద్వ్యాధిక్షయంబయ్యెఁ? బాం
డ్యునిచారిత్రము కీదృశంబు? మఱి యెందుండుం దదుర్వ్యామయుం?"
డనిప్రశ్నింపుడు సూతసూతి స్వగురున్ ధ్యానించి తా నిట్లనెన్, ౨౩౨

క॥ నక్షత్రసంజ్ఞ విప్రులచే క్షితిఁగీర్తింపఁ బడుచుఁ జెలువారెడి యా
దక్షాత్మజల సురూపల బుక్షాధీశుం డిరువదియేడ్వురఁ గూడన్ ౨౩౩

క॥ దేవాగ్ని గురులసన్నిధిఁ గావలెనని పెండ్లియాడి క్రమముగ రోహి
ణ్యావిష్టచిత్తుఁడగుచుం బోవిడిచె నతండు తక్కుఁ బూవుంబోండ్లన్, ౨౩౪

మ॥ పవలున్ రేయియు నాపెతోన యటు లప్పద్మారి క్రీడింపుచున్
బువిలోఁ గాని కడింది రాయిడికిఁ దత్ఫుల్లారవిందాననా
నివహం బశ్రుపరిప్లుతాంగముగఁ దన్నిద్రన్ డాయఁగాఁ బోయి శో
కవిరావంబునఁ బూసగ్రుచ్చినటు వక్కాణించి రాత్మస్థితిన్, ౨౩౫

క॥ "పద్ములనంపఱ నన్యాయమ్ముగఁ గొనిపోయి కుంతకర్పించితి, రే
ద్రిమ్మరియైయుండిన యాతమ్ములపగవాఁడు మమ్ముఁ దానెటు వలచున్? ౨౩౬

క॥ ఋతుకాలమ్ముల నేనియుఁ బతితో రతమెఱుఁగనట్టి పాపిష్ఠలమై
బ్రతుకుచునుండినమా కతిహితమగు నగ్నిప్రవేశమేయిటు పైనన్" ౨౩౭

క॥ అనియిటు శోకించుటయును గనుఁగొని దక్షుండు మనము కలఁచినయటు కాఁ
దన కూఁతుల ముందర నిడికొని చనియె నిశానాథుకడకుఁ, జని యిట్లనియెన్, ౨౩౮

క॥ "ఏమిపనియిది దురాగత! నీమీఁదను తాయి వసిత, నిందితచరితా!
కామార్తల విడనాడితి, నీమొగముం జూడఁదగునె నీతివిహీనా! ౨౩౯

తే॥ బుధదినంబులఁగూడ నాసుతలతోడ నొంటిమై లీల మాటాడకుంటివంట,
నీకుఁదెలియకయున్నను నీతిపథము నొరు లిఁకేరనియును జెప్పకుండిరొక్కొ,

భుజంగప్రయాతము॥ బుధుస్నాతయాభార్య రేతఃప్రపూర్యన్
రతిందేల్వనా గేస్తు రాత్రిన్ సులీలన్,
మతిభ్రష్టతన్ భిన్నమర్యాదుఁడైన
న్దతభ్రూణహత్యాసనాథుండగుం దాఁ ” ౨౪౧

ఉ॥ ఇవ్విధి రాకువాక్యముల హృద్గతమాప్రధ వెళ్ళఁగ్రక్కుచున్
రవ్వయొనర్చుచుండుటయు రాజరమానభరప్రవృద్ధమా
నెవ్వగఁ గ్రిందఁజూచుచునుఁ నీనుడి వమ్మొనరింపఁ బో”ష్టటం
చవ్వడి నెవ్విధంబునను యాచెఱఁ బాపుకొనన్ వినమ్రతన్, ౨౪౨

తే॥ మామమాటకు బద్ధుఁడౌ మాడ్కిఁ జందమామ యటు పల్కుటయు హృష్టమనసుఁడగుచు
నాత్మజాతల నల్లున కప్పగించి చనియె వీడ్కొని దక్షుండు స్వగృహమునకు, ౨౪౩

ఉ॥ ఇందుఁడు పూర్వపద్ధతి నొకింతయు మాఱుమనోజ్ఞ రోహిణీ
సుందరితోడికూటములఁ జొక్కుచు రేబవలున్ జరింప న
య్యిందుసమానచారుముఖు లిర్వదియార్గురు కొండియుం గడు
న్వేఁదురు చశ్రుపూర్ణనయనంబులతోడను దండ్రిమ్రోలకున్ ౨౪౪

కం॥ చనియిట్లని, “గోనాయక! విను మాదౌర్భాగ్యవిధము, విధు దుష్కృతముం,
గనఁగొంటిమె జగతిని మా కెనయగు వనజాక్షు లెవట నేనియు నుండన్, ౨౪౫

చ॥ శ్రిమమన కంతమార్గమును జయ్యునవచ్చితి, వగ్వేతి న్యా
య్యములను బోధచేసితివి, యంతయు వ్యర్థమ యయ్యెఁ దండ్రి! యా
సమయముఁబట్టి నీయెదుర సత్యబుభాషిం దలఁపించెఁగాని యా
శ్రిమస్మృతి పీడఁ డించుకయుఁ గల్వలరాయఁ డిఁకేమియుండెడిన్, ౨౪౬

ఉ॥ మా మొగమేనిచూడ కవమానముగూర్చు చజస్రమున్ మహా
కాముకుఁడై యతండు తమకంబున రోహిణి పక్కఁబండ నిం
కేమనియుండు మంద, యిటు లీయవమానము సైతుమాజ్ఞయి
ష్టేమిటి కింక మొండిబ్రదు, కట్లొ త్యజింతుము మేము ప్రాణముల్. ౨౪౭

కం॥ ఇటులన్ వాక్రుచ్చుటయును బెటపెట దంతములుగీటి బిరబిర నత్యా
గ్రభటి నటకేఁబోయి దక్షుఁడు పటులభ్రూకుటి ఘటించి శశి కిట్లనియెన్ ౨౪౮

ఆ॥ ధర్మకార్యక్రమముఁ దగియున్న నామాటఁ జెవినిబెట్టవైతి నీ కుశీల!
అతికఠోరమౌ క్షయవ్యాధి నినుఁబట్టి గ్రసనసేయుఁబొమ్మిఁకం గృశింప. ౨౪౯

క॥ అనియిటు శపించి దక్షుఁడు చనియె నిజావాసమునకు, శశలాంఛనుఁ డ
ల్లన ఘనయక్ష్మామయమున దినదినముఁ గృశించుటయును దిగులునకెగవై, ౨౫౦

చం॥ స్మరపరిచర్యసల్పుటకు శక్తుఁడుగాక త్యజించి రోహిణిన్
భరమగు యక్ష్మముం గుదురుపంగల వైద్యుల వద్దనున్ మహా
త్తరమగు నౌషధమ్ములను దాల్చి భుజింపుచు బ్రహ్మచర్యమున్
జరుపుచు దేశమంతయును సంచరణంబొనరించె నెంతయున్ ౨౫౧

ఉ॥ కాని ఫలంబొకింతయును గానఁగరాకయ దక్షశాపమూ
లానను నాఁడునాఁటికిఁ గళల్ క్షయియించుటయున్ విరాగమున్
బూని సుతీర్థసేవనము ముఖ్యముగాఁ గొని చేయువైద్యముల్
మాని చరించుచుత్తమమంబుఁ బ్రభాసముఁ జేరనొక్కఁడన్. ౨౫౨

ఉ॥ చేరి కృతాభిషేకుఁడయి శీఘ్రము వేలోకతీర్థరాజమున్
గూరిచి పైనమౌటయును ఘోరతపంబును జేయుమన్ నిరా
హారతనున్న రోమశమహామునిని భూతదయాపరీతుఁ డా
చేరువఁ గానఁగాఁబడియె శీతమయూఖునకుం దటుక్కునన్, ౨౫౩

వ॥ అంత నిశానాథుం డమ్మునినాథునకుం గేలుమోడ్చి క్షయవ్యాధిమూలంబగు
నిర్వేదంబున నుచ్చైస్స్వరంబుతో నిట్లనియె॥ ౨౫౪

ఆ॥ క్షయప్రభావమునను సగమైతి పెప్రిందరి యత్నముగు చికిత్స నాచరింపు
కన్న వైద్యులెల్లఁ గడుపులోఁ దలదూర్చి యనుగుకొంటిఁ, దింటి నౌషధముల. ౨౫౫

క॥ బహువిధముల క్షీణించుచు గహిపీడి వసించుచుంటి రక్షింపుము నన్
మహనీయ! శరణుఁజొచ్చితి రహితప్రాణుండనగుదు రక్షింపవిచోన్ ౨౫౬

వ॥ అనినవిని రోమశుఁడిట్లనియె. ౨౫౭

క॥ ఇతరులొసంగిన శాపమె వితథముగా, దందు లోకవిశ్రుతుఁడు ప్రజా
పతి దక్షుఁ, డతనిశాపము వితిసేయఁగ నెవనికశమె వివరింప మిఁకన్, ౨౫౮

తే॥ కాని యఘటనఘటకుండు గట్టువిల్తుఁ, డతని కీరానిదని యొక్కఁడైన నుండ,
దట్లుగావున సేవింపు మమ్మహేశు, క్షయ క్షయంబును జెందు నిస్సంశయముగ॥

వ॥ అనుటయుఁ దత్ప్రభాసమున నర్వదియెన్మిది క్షేత్రసీమలం
దునను స్వనామచిహ్నయుక్త స్ఫాటికలింగములం బ్రతిష్ఠితం

బొవరించి భక్తియుక్తముగ నోషధినాథుఁడు పూజచేసినన్
దనికి మహేశ్వరుండు వెస దర్శనమిచ్చెఁ దదబ్జవైరికిన్ ౨౬౦

తే॥ అంత సంతుష్టహృదయుఁడై యాసుధాంశుఁ డున్న సంగతియంతయు విన్నవింప
దక్షు రావించి తత్క్షణ మతివాహుఁ డెంతయును నాదరంబున నిట్టులనియె, ౨౬౧

తే॥ ఈతఁ డల్లుఁడటంచేని యెంచకీవు శాపమిచ్చితి వియ్యది చనునటయ్య!
కృతమునకు నేల వగవంగ నింకనైన మనుపు మాతని నామాటవిని రయంబు॥ ౨౬౨

వ॥ అనినవిని దక్షుండిట్లనియె, ౨౬౩

ఆ॥ అస్మదుక్తవాక్య మతిధర్మ్యమైనను నడపఁ జూడఁ డీప్రణష్టబుద్ధి,
మును మదుక్తరీతిఁ జన నొప్పుకొనియును మాటదప్పె దుష్టమార్గుఁ డగుచు, ౨౬౪

కం॥ అదికారణముగఁ గ్రోధం బొదవుటయును నేను శాపమొసఁగితి, సుతలన్
సదయత నేలకపోయిన పిదప నిఁకెట్లల్లుమీఁదఁ బ్రేమములుండున్? ౨౬౫

ఆ॥ నవ్వుటాలకైన నానోటిమీఁదుగా నన్నృతమాడి యెఱుఁగ నఘము పెరుఁగ,
ఇట్టిచో నిటులిచ్చిన శాపంబు క్రమ్మరింతు గరళకంఠ! చెపుము॥ ౨౬౬

వ॥ అనవుడు దేవదేవుండు ౨౬౭

తే॥ ఏను వచియించితిని గాన నింక నీవు సుతల నందఱ నొకరీతిఁ జూచు నిరతిఁ,
గావఁ బతుకు క్షీణించి కడమపక్ష వృద్ధిఁ బొందుత, భవముక్తి బుతమగుత॥

చం॥ అనుటయు దక్షుఁ 'డట్ల' యని యాత్మనికేతనముల్ గుఱించి చ
య్యనఁ జనియెన్, గిరీశుఁ డపు డబ్జుఁ గనుంగొని వెండి నిట్లు "భవ
న్మనమున నున్న కోర్కులను మానక యిచ్చెదఁ గోరుకొ" మ్మన
న్వినమితమూర్ధుఁడౌచు రజనీపతి దోసిలియొగ్గి యిట్లనున్, ౨౬౯

ఆ॥ "తుష్టిఁ జెందితేని, యిష్టమ్ము లిడదేని, భువనహితము జరుపఁబూనెదేని,
ఏను నిలిపియున్న యెల్లలింగములలో నెల్లకాల ముండ నిచ్చగింపు" ౨౭౦

చ॥ అనవుడు "సోమవారముల యందున మాత్రము వచ్చి నీవు ని
ల్పిన లసదష్టషష్టితమలింగములందు వసించుచుందు" నం
చనుచు నదృశ్యుఁడయ్యె శివుఁ, డమ్మహనీయునివాక్యముల్ సదా
మనమున సంస్మరించు చనుమానము దక్కి హిమాంశుఁ డంతటన్ ౨౭౧

కం॥ దక్షునిబిడ్డల నందఱ వీక్షణ యుంజేసె నొకటె విధమున, నిటులా
సుక్షేత్రంబున వెలసిరి యీరీతి సోమేశ్వరులు మహీసురులారా! ౨౭౨

—* చమత్కారీ దుర్గామాహాత్మ్యము. *—

భుజంగప్రయాతము॥ చమత్కారభూభర్త సంపన్మహా వీ
డమర్పించి తద్రక్షణార్థం బటన్ ము
న్చమత్కారిదుర్గం బ్రిణష్టారివర్గన్
సమీచీనమార్గన్ వెసన్ నిల్పె భక్తిన్॥ ౨౭౩

ఉ॥ ఏమనుజుల్ మహానవమి నిమ్మహిషాసురమర్దనీలస
త్కోమలపాదపద్మములు శోభ భజింతురు వారు ప్రీతభూ
తామిమభోజి తస్కర రుగాదులనుండి యొకేఁటిదాఁకఁ దా
మేమిభయంబులేక సుఖియింపఁగఁగల్గు మనుందుర్ తత్కృపన్, ౨౭౪

కం॥ ఏయేకోర్కులుగోరిన నాయమ శుక్లాష్టమిని సమర్చితపదయై
ఆయాకోర్కులఁదీరుచు, నేయదియుంగోరకున్న నిచ్చును ముక్తిన్, ౨౭౫

ఉ॥ ఆపరమేశ్వరీపదము లర్చనఁజేసి మహీసురర్ధి
త్రిపరిపాలకుల్ మునివరేణ్యులు పూర్వ మహాప్రసిద్ధులై,
రేపురమందు శ్రద్ధ నొకరయేఁ డనవాసరముం బ్రదక్షిణం
బోపికఁజేయు వాఁడు పశుయోనులఁ బుట్టువునొందఁ డెన్నఁడున్, ౨౭౬

కం॥ ఆవరదాత్రి ఘనంబగు దేవళమున జరిగియున్న తీరది చూడం
గావలయుఁగాని చెప్పిన భావంబుఁ దృప్తియగునె బ్రాహ్మణులారా! ౨౭౭

సీ॥ అవనీస్థలస్థులౌ యఖిలరాజన్యుల కవతంసమైయున్న యలఘుభాగ్యుఁ
డల్ల దశార్ణదేశాధిపత్యముఁబూని జనులఁ బుత్రులఁబోలె మనిచినట్టి
డాశాంతవిస్ఫూర్జితాఖండయశముచేఁ జాల దీపించిన సచ్చరిత్రుఁ
డరితిరస్కారమం దారితేజీనయట్టి చండవిక్రమకళాసంయుతుండు
చిత్రరథుఁడు సితాష్టమి సేనతోడ మాసమాసముఁ జని నిరాయాసముగను
నూటయెనిమిదిమాఱు లన్యూనభక్తి నమ్మహేశ్వరి వలగొను టభ్యసించె, ౨౭౮

కం॥ ఈవిధమున బహుకాలము దేవికి వలగొనుచు నొక్కదివసంబున నా
తావున గుమిగూడిన సద్భావిబుధులఁ గాంచి యువ్విభుం డతిభక్తిన్ ౨౭౯

శా॥ కేలుల్ మోడిచి పేరుపేరువరుసన్ క్షేమంబు ప్రశ్నించియుఁ
మోలం దానను గూరుచుండుటయుఁ దత్పూర్వాంబ యారబ్ధమై
లోలత్వంబునఁ గీర్త్యమానసుగుణ త్రిల్లోకాభిరామాయణం
బోలిన్ సాంతముఁజేసి విప్రతతి యయ్యుర్వీశుతో నిట్లనన్, ౨౮౦

తే॥ "వసుమతీనాథ! నిన్నొకవాక్యమడుగఁ దొందరించెను డెందంబు లందఱికిని,
గాన నయ్యది గోప్యంబుగాకయున్న నడుగుమీ ప్రార్థింతుము నడవఁగలదు ౨౮౧
క౦॥ ప్రతిమాసము శుక్లాష్టమి నతిదూరమునుండి యిచటి కరుదెంతువు, స
మ్మతితో భగవతివలనఁగాని కుతుకంబునఁబోయెదు, దేమిగొప్పరయు దీనన్? ౨౮౨
తే॥ అలఘు పూజాపురస్కారములును లేవు, స్నానసంధ్యాది నియమము ల్సరిగలేవు,
బిరబిరను దేవిగుడిచుట్టు తిరిగి, పదయు ఫల మదెట్టిదో తెలియంగఁ బలుకవయ్య"
వ॥ అనియిట్లు ప్రశ్నించుటయు మహీరమణుండిట్లనియె, ౨౮౪
క॥ "మీమాటలయం దనృతం బేమాత్రము లేదు, గోప్యమేమైనను న
న్నీమాడ్కి నడుగు మీకది యేమనిదాతును? వచింతు నింక వినుఁడార్యుల్! ౨౮౫
ఆ॥ ఏను జిలుకనగుచు నిటఁ దొలిజన్మమున గాలివెనుక గూడుగట్టుకొంటి,
ప్రొద్దు వోడఁ గ్రుంకఁ బోవుచు వచ్చుచుం బెద్దకాల మందుఁ బ్రీతినుంటి,
ఆ॥ అట్లు రానుబోను యాదృచ్ఛికముగఁ బ్రదక్షిణము ఘటిల్లెఁ దన్మహిమ,
కంతఁ గాంచెవడిక నచ్చోట నే మృతి యొలసె నాకుఁ బుణ్యయోగులార! ౨౮౬
తే॥ తత్ప్రదక్షిణమహిమచేతను మహీశ్వరుండనై పుట్టి జాతిస్మరుండనైతి,
ఈకతంబున బహుదూర మేగుదెంచి చేతు నీదేవతకుఁ బ్రదక్షిణము లిట్లు ౨౮౭
ఆ॥ "ప్రాగ్భవంబునందు భక్తివిహీనత గూటనుంచు మేఁతకొఱకునైన
రాకపోకలందు రచియించినాఁడ దేవికిఁ బ్రదక్షిణములు విప్రులార! ౨౮౮
ఉ॥ దానను రాజనైతిఁ, బ్రకృతంబున నో బహుభక్తిపూర్వకం
బైన ప్రదక్షిణంబులు సమాచరితంబులు, దీననుండి యే
మౌనో యెఱుంగ"నంచు నిటు లాడుటయున్ ద్విజులబ్బురంది భూ
జానిని "బాగుబా" గనుచుఁ జాలనుతించిరి సంతసంబునన్, ౨౯౦
తే॥ అంత భూకాంతుఁ డవ్వారి కందఱికిని మ్రొక్కి వీడ్కొని యింటికిం బోయెఁగావ
నెవఁడు కలఁగొను నాదేవి కిప్పటికిని వాఁడు కోరినకోర్కులు వడయఁగలుగు, ౨౯౧
వ॥ నాఁటఁగోలె నప్పౌరులందఱును మఱికొందఱును భక్తిపురస్సరులగుచు
మోక్షాపేక్ష నద్దేవతవలనఁగాని తత్ప్రభావంబున వాంఛితంబగు పరమసిద్ధిం బడయఁగలి
గిరి. కావున జనంబులకు సర్వకామప్రదయగుచు నాక్షేత్రంబున సుస్థితయగు దేవిని
సమ్యక్ప్రయత్నంబున సమాశ్రయించునది" యనిచెప్పి సూతుండు మఱియు నిట్లనియె. ౨౯౨

—♦ ఆనర్తకేశ్వర శూద్రకేశ్వర మాహాత్మ్యము ♦—

క॥ సునిర్మితమై యట నొక చెలువుండెడు, దానిప్రక్క సిద్ధుఁడొకండున్
బరఁగెడుఁ గాపాలికవ్రతధరుఁడై యానర్తకేశు దండనుఁ దేచ్ఛన్ ౨౯౩

వ॥ ఆనర్తభూపతి సహాయుండనువాఁడు కాలకర్మవశంబున శత్రువంచితుండై యరణ్యంబునం బడి పోవుచుండుటయుఁ గాపాలికుం డవ్వీరవంశసంభవు కపాలంబు గ్రహించి దేవతాలయంబను తటాకతోయంబునం బూరించి రాత్రులందు నిజకర్మంబు నిర్వర్తించుకొనుచుండ నంత నొక్కనాఁడు ౨౯౪

ఆ॥ సిద్ధసేనుఁడనఁగఁ జెలఁగుచుండిన బేరి యక్కుబేరు సాటియైనవాఁడు
బేరమునకుఁజనుచు భృత్యయుతంబుగా విడిసెఁ దత్సమీపవిపులయందు. ౨౯౫

ఆ॥ త్రావనీరులేని తత్స్థలంబున రాత్రి గడపి యెటులొ ప్రొద్దుపొడుచువేళ
కాఁపుభృత్యులొకని లేపక పయనమై చనె మఱొక్కకడకు సార్థ మకట! ౨౯౬

చం॥ పదపడి కొంతసేపటికి భానుకరంబుల వీఁపు చుఱ్ఱనన్
బదఁడు మేలుకాంచి యిరుపార్శ్వములుం గని సార్థ మెచ్చటన్
మెదలమి కంతయున్ వగచి “మీఁదటికార్య మిఁకెట్లొకో” యటం
చొదవెడి తృష్ణపాభరము నూఁగఁజాలక యుండుచున్నెడన్ ౨౯౭

చ॥ ఇనుఁ డపరాద్రిఁజేరుటయు నించుక తెల్వినిబొంది యాతఁ డ
మ్మనుజవిహీనమైన మరుమార్గమునంబడి కొట్టుకొం “చెటుల్
చనుదును? నాకిఁకేమిగతి? చచ్చుట సత్యమ యీదినంబునం”
దని యిటు చింతసేయ వినవచ్చెఁ గలధ్వని యొక్క డచ్చటన్, ౨౯౮

చం॥ కడుమనుగంబుగాఁగనగు గానరవం బతఁ డాలకించి న
ల్గడలను దృష్టిపెట్టుటయు లాస్యమొనర్చు పిశాచబృంద మ
య్యెడఁ గనవయ్యె నొక్కఁడట నీశుఁడుగా, నపు డేగుదెంచి య
య్యెడయఁడు శూద్రభృత్యు స్తవనోక్తుల సంతసపెట్టి యిట్లనున్. ౨౯౯

ఆ॥ “అతిథి! నాకు శ్రేయమబ్బెడి తెఱఁగున భోజనంబొనర్చి పోఁగదయ్య!
వలసినంత మధురవారి యిచ్చుచునుంటిఁ ద్రావుమయ్య నీదుదప్పిదీఱ” ౩౦౦

వ॥ అనియిట్లు వక్కాణించుటయుఁ దచ్ఛూద్రుండు భయంబుదక్కి ప్రేతరాజోక్తుల విశ్వసించుచు భుజియించె. ప్రేతలందఱుం బెద్దపిన్నవరుసను బోచేసిరి. పార్థివోచితంబులగు విలాసంబుల నప్పిశాచంబు లిట్లు రాత్రియంతయును గడపి యరుణోదయంబునం దదృశ్యంబులగుటయు నతండు. ౩౦౧

కం॥ "ఏమిటిది స్వప్నమా? మతి నామది నేర్పడినయట్టి సవ్యాధిమమా?
ఏమేమి యింద్రజాలమ? ఈమాడ్కి నదృశ్యమౌట కేమికతంబా? ౩౦౨

కం॥ ఆఁకలిదప్పికలం గన మాకులవతినైననాకు నాప్యాయనముల్
వేకావించినకతమున నీకార్యశ్రీమము సత్యమే యగునో యిఁకన్?" ౩౦౩

కం॥ అని యిట్లు చింతసేయుచు నినమండల మభ్రమధ్య మెనయుడుఁ దాపం
బునఁ జొక్కి యొక్క నూత్నభవనిజాధస్థలమునందు వసమానుండై ౩౦౪

కం॥ మూర్ఛను స్వప్నయు మిక్కిలి యొత్తుక గలుగంగఁ జేయ నుసుసురనుకొం
చెట్టెఁగుకన్నో రాత్రి చోత్తెం చెడిదనక నతిఁకొ శోకించుచుండగాయుల్ ౩౦౫

తే॥ సపరివారంబుగం బిశాచపతి వచ్చి తిరిగి దర్శనమిచ్చి యాతిథ్య మొసఁగె,
గతభయభ్రాంతులను జూచి దభ్రుతకవరుఁడు శ్రీమపులుగాను గంధపుష్టిగను పెసఁగె,

కం॥ ఈ తెఱఁగున దినదినమును రాత్రి వచ్చెంచి పెత్తిరాజు గినడు న
న్నాతిథ్య మొసఁగుచుంటయుఁ బ్రీతుండై యొకపు డతఁడు ప్రియవచనముల౯ ౩౦౬

కం॥ "పరగల్ల నేమియుండదు, తగునిగ్గవంబ్లఁగలిగి తనకరదు రాత్రిఁక్,
సుగుణ! ఇది యేమిచిత్రి, మొఱఁగఁ జెప్ప మనోవ్యథుగ వహనకది నాకు౯" ౩౦౭

ఉ॥ నావుడు "మాటకీర్త్యగమనం గల దొక్కటి క్షేత్రరాజ, మ
త్పావన సంగయుక్ జనముఁ దారు సుసంగమమాచరించుఁ, ద
త్పావనభూమి సన్నిధిఁ దపస్వి మహావ్రతధారి యుండె, నా
కోవిదుఁ డగ్రశాచవిధికోసము నాలుపుట్టి నెట్టులన్ ౩౦౮

ఆ॥ సంగ్రహించి రేలు శయనంబునం జేర్ప నేరుపడి యెనాదు నిష్ఠభూతి,
దానిఁ బాముముచేసి తద్వారిఁ గలిపిన నా పిశాచతనువు నంతె మొదవు"॥ ౩౧౦

కం॥ అనియిట్లు పిశాచరాజై మనుజాఁడు వచించుటయును "మంచిదిసరి" యం
చని యటుపోవని కపాలముఁ గొని చూర్ణముచేసి సైశ్యనదియందు త్రిప్పె ౩౧౧

కం॥ గంగాయమునాసంగమునఁ గలుపుట సుహాయభూమినాథునిచే వెసది
వ్యాంగుఁడయి రాత్రిఁగనఁగొని మంగళమని దివిఁజనె విమానమునెక్క౯॥ ౩౧౨

వ॥ అగ్రగంపాను దత్తాత్రేయమహిమచే నిట్లు తత్పావనంబైన లింగంబుం బ్రతిష్ఠిం చెను. గంగాయమునాసంగమంబున మునింగి సూర్యేంద్రకేశ్వర లింగంబును సమర్చింప సర్వపాపవినిర్ముక్తుం డై ... నంబు సగతిఁ బడయెడి నని చెప్పి సూతుండు చెంచెయనిట్లనియె॥

—♦ జమదగ్నివధ ♦—

క॥ ఆరీతి రామహ్రదమను పేరం గడును దత్స్థలమున విఖ్యాతము, ము
న్నా రాముఁడు రుధిరంబున ధీరుండై యటఁ బితాళ్లఁ దృప్తులఁ జేసెన్, ౩౧౪

ఆ॥ అందు భాద్రపదపు టమవసఁ బితృతర్పణంబు సేసినట్టి నరవరునకు
అశ్వమేధయాగ మతిభక్తిఁ జేయుటవలన నొలయుఫలము గలిగితీరు" ౩౧౫

చం॥ అనిన మునీంద్రు లందఱును "నద్భుత మెయ్యది యాలకించినన్,
ఘనులు పితాళ్ల కేమి, యొసకంబునఁ దర్పణమేమి నెత్తుటన్?
కనఁబడదొక్క భార్గవుని కంటికిఁ బావనమౌ పదార్థ మో
యనఘ! సురద్విడర్హమగు నచ్చపు నెత్తుటఁ దర్పణంబిడన్, ౩౧౬

క॥ శ్రుతికిని స్మృతికి విరుద్ధము నతిగర్హ్యము నైనచేత నవలంబింపన్
గృతియగు భార్గవరాముని మతి యెవ్విధినొప్పెఁ జెపుము మహనీయ!" యనన్

క॥ సూతుండిట్లను, రాముని చేతఁ బ్రతిజ్ఞ నెఱవేర్పఁ జేయఁబడె నా
రీతిం బితృతర్పణము క్రియాతిశయంబున నుజేసి యస్రముతోడన్, ౩౧౭

వ॥ తొల్లి నీ... జమదగ్ని తన యాశ్రమంబునఁ దానుండుచు నిర్దోషంబుగనే యొక క్షత్రియునిచే వధింపఁబడుటయు నమ్మహాత్ముం డప్డు "క్షత్రియరక్తంబునఁ గాని పితృతర్పణంబుఁ జేయు"మని ప్రతిజ్ఞ నట్టె. అధికతంబు గాఁ జలసంమిశ్రితరుధిరంబునం బితృతర్పణంబు గావించియున్నవాఁ"డని యిట్లు వచించుటయు నమ్మునీంద్రులు. ౩౧౮

క॥ "జమదగ్ని యెందుకని యక్రమముగఁ జంపంగఁబడియె క్షత్రియుచే, సం
భ్రమమూని యట్లు చంపిన యమహీపతి నాఁడు మేమి? కోవిద! చెపుమా" ౩౨౦

క॥ అనుటయు సూతుండిట్లను, "ఘనఘూర్ణుండగు బుధీకు నసఁగుంగాడు కా
ఘనుఁడు జమదగ్ని, యాయన తనయచతుష్టయముతోడఁ దాఁ భార్యయునన్

ఆ॥ హాటకేశ్వరమున కతిసమీపస్థమౌ కాన యాశ్రమంబుగాఁగ నుండె
సుగుణవంతులైన సూనులు నల్వురుం బరమభక్తిఁ దన్నుఁ బరిచరింప, ౩౨౨

ఆ॥ ఆకుమారవరులయందున రాముండు వయసుచేతఁ జిన్నవాఁడయ్యుఁ
గరము పెద్దవాఁడుగాఁ గనంబడియెఁ దా సుగుణగణముచేతఁ జూచుప్రజకు, ౩౨౩

ఆ॥ అటు స్వధర్మనిరతుఁ డగుచుఁ దజ్జమదగ్ని యుండుచుండుటయును నొక్కనాఁడు
కందమూలములకుఁ గాఁ దత్కుమారకు ల్నలుగురును వనంబునకును జనిరి, ౩౨౪

ఆ॥ అట్టిసమయమంద హైహయపతి సహస్రార్జునాఖ్యుఁ డెయ్యనతఁడు వేట
లాడి వృషభసూర్యుఁ డభ్రమధ్యగుఁ డగునటుకు వచ్చెఁ గడు శ్రమాన్వితుఁడగుచు ౩౨౫

చం॥ పదపడి తన్మహీశ్వరుఁడు పత్నిపురోగచమూయుతంబుగన్
దదవనిదైవతాశ్రమము తాను బ్రవేశముచేసి స్నాతుఁడై
కుదురుగఁ గూరుచున్న మునికుంజరుఁ గాంచె సమర్చ్యమాణవాః
పదముఖదేవతావిసరు భస్మవిలిప్తశరీరు భార్గవున్.

వ॥ అంత నమ్మునిశార్దూలుండు మహీకాంతుం గనుంగొని సంతుష్టాంతరంగుండై యథాన్యాయంబుగ నర్ఘ్యం బొసంగి స్వాగతంబున నభినందించుటయు 326

కం॥ అతఁడును బెద్దయెలుంగున నతు లర్పణచేసి మానినాథునితోడన్
బ్రతిసంభాషణకుందిగి యతివినయము దోఁపఁ గుశల మడుగం దొడఁగెన్, 327

ఉ॥ "సేమ మెనీకు? నీదు సుతశిష్యపరంపరకున్? ద్వితీయభా
ర్యామణి కగ్నిహోత్రినకు నందఱకుం గుశలంబె? తాపస
గ్రామణి! లోకపూజ్యపదకంజుఁడవౌనినుఁ గాంచఁగల్గుటన్
మామకమైన జీవనము మజ్జని సార్థకమయ్యె నియ్యెడన్" 328

వ॥ అనియిట్లు ప్రశ్నించి యారాజర్షి పెద్దయుంబొద్దు విశ్రమించి సలిలంబులం గ్రోలి ముహూర్తమాత్రావరితప్రిణాముండై 330

కం॥ "సెలవిమ్ము చనెద మామకనిలయమ్మున కోమహాత్మ! నీ కిదియేనిన్
బలుపందగు పనియుండినఁ దెలుపుము సకలంబు నిపుడ తీర్చెదఁగానన్" 330

వ॥ అనినవిని జమదగ్ని యిట్లనియె. 332

తే॥ దేవతార్చనవేళయం దీవు నాదు నింటికరుదెంచి యేరీతి నేగదయ్య?
అఖిలదేవమయుండగు నతిథిగాన గమన ధ్యానింతు మన్మనోరథముఁబోలె. 333

ఆ॥ కనుక మిగుల భక్తిగలిగియున్నీవిట ప్రీతిగూడఁ దద్దఁ బద్ధపెరిగ,
లెమ్ము, మడుగుగట్టుకొ స్మానవడ్డింతు భోజనంబొసర్చి పోదుగాని. 334

తే॥ బ్రాహ్మణుండో క్షత్రియుండో శూద్రుఁడో పంచముండో యొకఁడాయగుఁగాక దానితో నేమియగును,
వైశ్వదేవాంతమందునవచ్చినట్టి డతిథియగు, నాతిథేయుల ననుపు దివికి" 335

వ॥ అనవుడు నమ్మహీపురందరుం డిట్లనియె, 336

కం॥ "వందలకొలఁదిగమను నీయందఱు నాసైనికు ల్ధరామరవర! యి
ట్లందఱు నోరులుతెఱచి కనం దగునని యొకఁడ భోజనం బొసరింతున్" 337

వ॥ అనినవిని వెండియు నద్ధరాబ్బృందారకుం డిట్లనియె, 338

క॥ "వందలుకాదు సహస్రము లుందుఁగాక పదివేలై, యోహో నృప! య
య్యందఱకుం దగురీతిని విందునుగావించువాఁడ వేంచేయుఁడిఁకన్, ౩౩౯

ఉ॥ దమ్మిడియొద్దలేని నెఱతాపసుఁడెక్కడ, నింతమందికిన్
గమ్మనివంటకంబు లిడఁగల్గుటయెక్కడ, నంచు నెంచఁబో,
కిమ్మెదవేను గోరినదియెల్ల నొసంగనె యున్నదిం" దటం
చమ్ముని స్వాగ్రబద్ధమగు నావుమజూపెఁ దదుర్విభర్తకున్, ౩౪౦

శా॥ అంతన్ సంతసమొప్ప "వల్లె,, యని స్నానాదిక్రియల్ దీర్చి సు
స్వాంతత్వంబున దైవతర్షి పితృరా ట్సంతృప్తిగావించి భూ
కాంతుం దర్పితహవ్యవాహధరణీక్రత్వాసి కూర్చుండెఁ దా
బంతుల్దీర్చి బుభుక్షితాత్మసుభట వ్రాతంబుతో నొక్కఁడన్, ౩౪౧

ఉ॥ నివ్వెరపాటుతోడ ధరణీధవసేనలు మోరలెత్తి త
న్నవ్విధిఁ జూచుచుండ ముని యావును దగ్గఱి పూర్ణభక్తిమై
"యెవ్వరి కేపదార్థము లభీష్టములయ్యెడు, వారి కవ్వి యి
మ్మవ్వ!" యంచు వేడుటయు నమ్మొదవొక్క క్షణంబులోపలన్ ౩౪౨

ఆ॥ పప్పుఁ బులుసుఁ జేరుఁ బచ్చళ్లుఁ గూరలు దండిదండివైన పిండివంట
లావరించి చుట్టునలర శాకములో రాజనాలయన్న రాసులీనె, ౩౪౩

కం॥ ఈనిన యన్నపురాసులు తానును దనసేవకులును దనివిసనఁగ బ
హ్వానందమునఁ బసాపడి భూనాథుం డావుపైన బుద్ధిం బెట్టెన్, ౩౪౪

కం॥ పెట్టి జమదగ్నిమునిఁ గని యిట్టనియె, "మునిప్రకాండ! యీధేనువు మీ
యట్టి క్షమానిగులుండెడి కట్టడికానల వసింపఁగాఁదగ దరయన్, ౩౪౫

ఆ॥ కాన నాకొసంగు, దీనిమహత్తచే సంస్కరించుకొందుఁ జట్టములను,
బన్నగట్టుపనిని బ్రజలకుఁ దప్పింతు, గెలుతు దుర్గగాతిబలవదరుల, ౩౪౬

ఉ॥ ఈవిధిఁజేయ వచ్చు యశ మిందును నందును నీకు, శ్రేయమా"
నావుడు "హోమధేనువిది, నా కిది యొక్కఁడె యుండె, నందు నా
జీవసమాన, మెల్లపుడుఁ జేయుచునుందుదుఁ బూజదీని కే
ట్లీవలె, నద్ద" కంచుముని యిట్లు వచింప మహీశ్వరుం డనున్ ౩౪౭

తే॥ "ఏను దీనికిఁగాను నీకిత్తుఁ బట్టు శతసహస్రము లావు లో క్షితిసురేంద్ర!
అదియునుంగాక యరసి నీవడిగినంత విత్తమొసఁగుటయుంగూడ వెనుకదీయ" ౩౪౮

వ॥ అనినవిని జమదగ్ని మరల నిట్లనియె, ౩౪౯

ఆ॥ "తనదు విక్రయింప సామాన్యమాగోవె, అగును హోమధేను వందునిద్ది
ఇట్టిమహిమతోడ నెసఁగుచుండినయది, అట్టిదాని నెట్టు లమ్మికొందు? ౩౫౦

క॥ మోహితుఁడై యేద్విజుఁడు ధనేహమెయిన్ గోవు విక్రయించెడినో యా
సాహసికుండు కరం బుత్సాహంబున నమ్ముఁజూచు జననిని గూడన్, ౩౫౧

క॥ కలుదాప్రవు బ్రాహ్మణునకున్ బలుపాప్రాయశ్చిత్తముండు, బ్రహ్మఘ్నునకున్
గలదది, గోవిక్రేతకు నొలయ దదేధర్మశాస్త్ర మొగిఁ గనుఁగొనినన్" ౩౫౨

వ॥ అనవుడు సహస్రార్జునుండు వెండియునిట్లనియె. ౩౫౩

ఆ॥ "మంచిమాటతోడ మదధీనఁ జేయవేని బలిమిమై హరింపఁ గలిగియుంటి,
కాన నెందుకంతకష్టంబు మంచితనంబుతోన యిమ్ము నాకు దీని" ౩౫౪

చ॥ అనిన మునీంద్రుఁ డాగ్రహము నాఁగక "యస్త్రము తెండు తెండు తెం"
డనుచుఁ దటాలునం దనదు నాస్తరణంబుననుండి లేచుచున్
జనపతి చిత్తవేదులగు సైనికు లాయుధహీనుఁడైన య
మ్ముని నిశితాయుధంబులను మొత్తి గతాసువుఁజేసి రక్కటా! ౩౫౫

ఉ॥ ఆయన యట్లు చంపఁబడ నంగన సైఁబడి యేడ్చుచున్ సుతీ
క్ష్ణాయుధసంహతాంగయయి యాయువుచెల్లమి నెట్లుఁ బ్రాణముల్
పాయనిదయ్యె, నంతటను బార్థివుఁ డావును ద్రోళ్ళఁగట్టి యా
త్మీయపురంబుఁ జేర్పఁ బ్రయతించుడు నయ్యది క్రోధయుక్తయై ౩౫౬

క॥ హాతుఁడగు జమదగ్నింగని యతికరుణముగాను పారఁ 'కంభా'యనుచున్
గుతికొత్తి యఱచుటయుఁ దద్వితతాస్యబిలంబునుండి వేలును లక్షల్ ౩౫౭

తే॥ అపరయమకింకరులు నాఁగ హస్తసంధృత వివిధాయుధులగు పుళిందయవనాదు
లుద్భవంబంది "యేమాజ్ఞయొసఁగె"దనుచు నాదరంబున నయ్యావు నడుగుటయును

చం॥ అదియనె "హైహయేశుబల మంతము సేయుఁ"డటంచు, నంత వా
రౌదవెడియాగ్రహంబుమెయి నుక్తవిధంబున నాచరింపఁగా
మొదలిడి, రప్ప తద్భటులముందర నిల్వనె లేకపోయె న
య్యెదిరిబలంబు, లింక రణమేమియొనర్చెద రట్టిభీరువుల్, ౩౫౯

ఆ॥ అట్లు బలము భగ్నమగుటయు నాహైహయేశుఁగూర్చి మంత్రు లిట్టులనిరి,
"బ్రహ్మఋషినిద్రుంచి పాపానకొడిగట్టి, తదికతముగఁ దేజ మంతరించె, ౩౬౦

ఉ॥ కావునఁ దత్కుమారకుఁడు గండరగండఁడు రాముఁ, డాతఁ డీ
క్రోవకురాకమున్న చని గీమునుజేరుము, వచ్చెనేని నిన్

దా వధియింపఁజూచు, నిది తథ్యము, గిడ్డిని బల్మిమైని గొం
పోవఁగ నెంతు కాని యది బొత్తిగ సాధ్యముగాని చెయ్వగుట్, ౩౬౧

ఆ॥ సృష్టిగూడ స్వయము చేసెడిఁగావున నద్ది శక్తిరూప యగును భూప!"
అనుటయును నతండు హతసైన్యుఁడును నౌటఁ గరము భీతుఁడగుచు నరిగెఁబురికి.

—* సహస్రార్జునవధ. *—

తే॥ అంతలోపలఁ గందమూలాదికములఁ దీసికొని రాముఁ డగ్రజతిగ్రితయసహితుఁ
డగుచు నరుదెంచి సరవి పర్యాశ్రమమున కెదుటఁబడినట్టిమునులతో నిట్టులనియె,

సీ॥ "పాసుగొట్టాడు చిప్పగిదినున్నది యస్మదావాస మేలొకో యార్యులార!
తుగకదూదేను లెందులకు రావలసె నీపావనభూమి భూదేవులార!
బొలుఁ ఉప్పలు వైచి తూలఁజేసిరి దేను వెవరిదీచేత మునీంద్రులార!
మునులుఁ దత్కాంతలు మొగములువాయంగ వాపోవఁ గతమేమి బాపలార?
ఎచటనున్నాఁడు మాతండ్రి! ఏదితల్లి? ఎంతయును బ్రేము నేనురా నెదురువచ్చు
నామె యేమిటికీదినం బాలసించె! అాతయును వేగ నాజ్ఞయిం డనఘులార!" ౩౬౪

కం॥ అనవుడు నాజడదారులు కనులక్ బాష్పములు గ్రమ్మఁగా వందురుచున్
కనినది కనినటు నుడివిరి వెనఁటి సహస్రార్జునాఖ్యు చేష్టితమెల్లన్, ౩౬౫

కం॥ అంతం దద్వృత్తాంతం బంతయుఁ భిడుగట్లు వీనులందునఁ బడుచున్
గొంతవడి చేష్టలుడిగి యనంతంబగువంత రాము నగ్రజులెల్లన్ ౩౬౬

తే॥ శస్త్రఖండితదేహుఁడై క్ష్మాతలమున పడిసిపడియున్న జనకు నక్కడ నెయున్న
క్షతసమస్తాంగిఁ బ్రాణశేషను వ్యథార్తజననిఁ గనఁగొని సుచిరంబుఁ బనివిపనివి ౩౬౬

కం॥ వేదోదితవిధి శవదహనాదిక్రియలెల్ల జరిపి యటుతరువాతన్
మేదిని గుంటం దీసి తిలోదకములువిడిచిరగచట నొగి నిజపితకున్. ౩౬౭

చం॥ అటనొకకొంతమందిమును లస్త్రభృదగ్రణి రాముఁ గాంచి "యే
మిటికనియీవు పేర్చియగు మీపత కీవు జలాంజలిన్ నయో
త్కట!" యని మాటిమాటికనఁ దల్లిమెయింగల కత్తిదెబ్బల
న్నిటి గణియించి యాతఁడను నిశ్వసనం బొకమాఱుతీసి తాన్, ౩౬౮

కం॥ "సలిలాంజలి యీ కుండుట కొలసినకత మెద్దియనిన నూకొట్టుఁడు నేఁ
డెలియంబఱతు నిరాబారులు! నిశ్చయపఱచుకొనినరూపున మీకున్, ౩౬౯

కం॥ అపరాధంబువినా నిష్కృప మత్పిత శత్రియుం డిసీయనఁ దుగ్రించెన్,
విపరీతముగ మదంబావపు విసువదియొక్కటి కత్తివాటులు గాంచెన్. ౩౭౦

క॥ అకారణంబునం జేసి 320

క॥ ఇరువదియొకపరు లేతద్ధర నిఃక్షత్త్రియముఁ జేయుఁ దలఁపడ నేనిట్
గురుపితృమాతృవధాదుల దొరసెడి యపాపమొందుదును నిక్కముగన్. 321

ఉ॥ కావున వాని నెత్తుఁ బెరక్షత్త్రియవంశ్యుల నెత్తుఁ దెచ్చి నే
వావిరి నింపువాఁడఁ బితృవార్యుచితంబగు నీఘునావటం,
బీవిధి రక్తధారలన యేఁ బితృతర్పణ మాచరింతుఁ గా
నీ విడుచన్ జలాంజలుల నేమియు నేని యనుండు మీరిఁకన్" 323

వ॥ అని యిట్లు వక్కాణించుటయు భయంకరంబగు తత్ప్రతిజ్ఞ నాకర్ణించి విస్మయంబందుచుఁ దపోధను లోకించుకయుం బలుక నేరక యూరకుండిరి. సూతకనివృత్త్యనంతరంబున రాముం డమగ్రసహితుండై కటికుగొడ్డంట భుజం బలంకరించి ధనుర్బాణధరులును బద్ధగోధాంగుళిత్రాణులునునగు శబరపుళిందతురుష్కబలంబులతో మాహిష్మతీపురంబున కభిముఖుండై చనుటయుఁ దత్సమాచారంబువిని యర్జునుండును బరమసంతోషంబున దేవాసురోపములగు నానావిధయోధులతో నెదురునడచె. అంత న య్యుభయసైన్యంబులకును బలుకయ్యంబు ప్రవర్తించుటయు, 324

క॥ ఆహైహయసైన్యంబుల నాహవదోహలతఁ బట్టి యపరబలంబుల్
వే హరియించెను, బ్రహ్మద్రోహంబున వారి తేజ తొలఁగ నిఁకేమా. 325

ఉ॥ చాలఁ దొకండుగూడ రిపుసమ్ముఖమందున నిల్చి పౌరుష
శ్రీలనుజూప, నంపగమి ఛిన్నకళేబరులౌచుఁ బెక్కురయ్యాలముఁ బాసిపోఁదొడఁగి, రయ్యాదికాంచి సహస్రబాహుఁ డు
ద్వేలరుడన్వితుండగుచు వేగ స్వచాపము నెక్కువెట్టఁగన్ 326

ఆ॥ తలఁచి యెంతసేపు కింటాలుపడినను నలవిగాకపోయె నకట! యతని,
కూరకుండకంత నొరనుండి ఖడ్గంబుఁ బెలుకుటకును బూనిక జరిపె మరల, 322

చ॥ అదియు నశక్యమయ్యెను వదాస్యము వెల్వెలఁబాఱుచుండఁ గా,
నిదియునుగాక రావణు జయింపఁగ నాతని కూఁతయైన పెట్
గదయును గాటి నేలఁబడె, న ర్థద పెద్దప్రివాహ మాపి ముక్
ముదమును గూర్చియున్న కరము ల్పదినూఱులుగూడ నెంతయున్ 32౮

క॥ గడగడ వడఁకం దొడఁగుచు నడిచ ముదాల్పఁగ నశక్తమయ్యెను, నటుల
యొద్దయని దివ్యాస్త్రములును పెడఁదను స్ఫురియింపవ, విధి నేమనవలయున్,

ఆ॥ ఇంతలోనరాముఁ డెంతయుఁ గినుకమై నమ్మహీశుఁ గదియనరుగుదెంచి
బుజమునుండి పరశువును లేవనెత్తుచు బిట్టునిష్ఠురముగఁ దిట్టితిట్టి ౩౭౦

తే॥ "హైహయాధిప! యేవిరా యస్మదీయ జనకునఅకినహ స్తంబు" లనుచు నడుగ
బ్రహ్మతేజోహతుండౌటఁ బలుకఁడయ్యెఁ జిత్తరువులోని ప్రతిమనా నుత్తరంబు,

క॥ పదపడి తద్భుజకానన మదయుండై మాటిమాటి కదలించుమఁ ద
త్ప్రదరప్రయోగదక్షుఁడు మొదలంటఁగనఱికి తలయు మొగి ఖండించెన్, ౩౭౨

క॥ ఖండించి యమ్మెయిం బ్రతిఖండనమునఁనుండి పెచ్చు కాఱెడి నెత్రున్
గుండలకుఁబట్టె దనచెయినుండియ యావీరుఁ డెంతయుంగ్రుఁడౌ కనుఁడీ, ౩౭౩

తే॥ పట్టి యా కుండలన్నింటి పదిలముగను మ్లేచ్ఛలుబ్ధక శిరములమీఁదఁ బెట్టి
తనదునాజ్ఞ ప్రతీక్షించు తద్భటాళి నీక్షణముచేసి వేర్వేఱ నిట్టులనియె, ౩౭౪

తే॥ "హాటకేశ్వరమున నస్మదగ్రజనులు త్రివ్విరాకగ్తముం బిత్రుతిగ్వణార్థ,
మప్పరిప్లుతమైయున్న యట్టిదానఁ బోయుఁ డీగక్తముం గొనిపోయి మీరు, ౩౭౫

తే॥ దీనితోడను మాతండ్రి కేసు స్వయము తర్పణముచేయవలయును దద్భక్తి,
దీనితోడన మత్పితృదేవతల ఋణంబు తీర్పంగవలయు నిజంబుగాను" ౩౭౬

—♦ పరశురామకృత మహీదానపూర్వక సముద్రాపసరణము. ♦—

క॥ అనియిటు లాజ్ఞాపించుడుఁ గొని హైహయరక్తపూర్ణకుంభంబుల వా
రనఘుంబగు పితృగర్తకుఁ జని యటఁ బడఁబోసి రధికసంభ్రమయుతులై, ౩౭౮

ఆ॥ పరశురాముఁడంతఁ బనివిని యూరూరు చంపమొదలుపెట్టె క్షత్రియులను,
తరుణజనులఁబట్టి తఱుగుటయేకాక విడువఁడయ్యె బాలు వృద్ధుఁగూడ, ౩౭౭

తే॥ పట్టణంబులు గ్రామము ల్పల్లియలును సందుగొందులు శోధించి సరిగనతఁడు
కుక్షినున్నట్టి శిశువులంగూడఁబట్టి పరశుధారకు బలిసేయఁ బాలుపడియె,

ఉ॥ క్షత్రియవంశజాతులను సాహసమూని స్వయంబ చంపుచున్
క్షత్రియపార్శ్వవర్తులను సైన్యముచే సమయింపఁజేయుచున్
బాత్రలునిండ రక్తమును బట్టి యదేవిధిఁ బట్టఁజేసి నిః
క్షత్రియముంబొనర్చెఁ దనక్షాత్రము ధాత్రిజను ల్నుతింపఁగన్, ౩౮౦

ఆ॥ అట్లుచంపఁబడిన యావ్వారినెత్తుటఁ బైతృకావటంబు భరితమగుడు
దానమునిఁగి సతిలదర్భాపసవ్యుఁడై స్వపితృతర్పణంబు సల్పెనతఁడు, ౩౮౧

ఆ॥ అంత నశ్వమేధయాగముం గావించి యొసఁగెఁ బుడమియంతయును ద్విజాళి,
"కొకఁడె యధిపుఁడగుట యుత్తిమ, మటుగాన నస్మదవని నుండ"కనిరి వారు,

క॥ ఆయనయును "మంచిది"యని వేయంబుధిఁ జేరఁబోయి వినిచి సమస్తం
"బోయబ్ధి! జరుగు మవలకు, నాయునికికిఁ దగినభూమి నాకిడి వేగన్, ౩౯౩
వ॥ మదుక్తప్రకారం బొనరింపవేని యాగ్నేయాస్త్రంబున నిన్ను శోషింపఁ
జేతు"ననుటయు సముద్రుండు భయసంకులుండై యమ్మహాత్మునికి వలసినంత నేలయొసంగి యవలకు జరిగె. అంత నాతం డందు వసించి పితృవధ ననుస్మరించుచుం దపంబు చేసె. మ్లేచ్ఛశబరపుళిందులు తదాజ్ఞం బర్వతంబు లాశ్రయించిరి. ౩౯౪

—: రామహ్రదోత్పత్తి. :—

తే॥ అంత నిఃక్షత్రియంబగు నవనిమనెడి క్షత్రిణా ల్బ్రాహ్మణులవల్ల సంతుగనుడు
క్షేత్రజు ల్క్షత్రియులువోలె క్షితిని మగల నేలఁ బోడఁగిరి బాపల యేపడంచి, ౩౯౫
చ॥ తదుపరి బ్రాహ్మణు ల్పని యుదంతము సాంతముఁ జెప్పి రాముతో
రుదితముసేయుచున్ "ద్విషదరుంతుద! పౌరుషమున్నఁ గ్రిస్తలన్
జదుపుము క్షత్రియాఘముల, క్ష్మాస్థలి నస్మదధీనఁ జేయు" నా
నుదితమహాక్రుధుండయి భృగూద్వహుఁ డప్డు పుళిందసేనతోన్ ౩౯౬
వ॥ కదలి పుడమియెల్లం గలయం దిరిగి సకలక్షత్రియులను సంహరించి తద్రక్తంబున గుంటం బూరించి వాజిమేధంబున మగుడ భూమి యంతయు బ్రాహ్మణుల కర్పించి వారిచే నిర్వాసితుండై యుదధిసన్నిధి వసియించె. అట్లు త్రిస్సప్తవారంబులు ధాత్రియంత యునిఃక్షత్రియం బొనరించి బ్రాహ్మణులవశంబుచేసి రుధిరంబునం బితరుల సంతృప్తిపఱచి ప్రతిజ్ఞ నెఱవేర్చుకొనుటయు నాకాశమార్గంబునుండి ౩౯౭
ఉ॥ "రామ! విరామమూనుమిఁక, రక్తమునన్ మముఁ దృప్తిచేసితీ,
వీమెయిఁ జేసియుండరెవ,రీ పితృగర్త మరక్తదోషమై
రామహ్రదంబునాఁగ భువి రాణవహించుచు శ్రాద్ధకృజ్జన
స్తోమము నశ్వమేధఫలధూర్వహులం బొనరింపఁగల్గెడిన్" ౩౯౮
క॥ అనియిటు పితరులు వలుకుడు వినిరాముఁడు తొంటియలుక విడిచినవాఁడై
ఘనమగు తపమొనరించుచు మనెఁ దద్ధ్రదతీరమంద మహిమాన్వితుఁడై. ౩౯౯
ఆ॥ కాన శస్త్రవహ్నిగరళాదికములచే మరణమొందినట్టి మానవులకు
యత్నపూర్వకముగ నాత్మజు ల్పని భక్తి శ్రాద్ధకర్మమచట సలుపవలయు. ౪౦౦
క॥ ఎవఁడటఁ బితృపక్షంబునఁ భువనంబుల నేని తృప్తిఁపొందించును వాఁ
డవు నాపితరుల కనృణుఁడు, నివసించును వారలుండు నిలయంబునఁ దాన్. ౪౦౧

—। కార్తికేయోత్పత్తి ।—

ఆ॥ ఈప్రకారముగ నటుల కార్తికేయుచే వదలఁబడినశక్తి వఱలుచుండు,
అది [illegible] మునఁ [illegible] తారకాభిధాన దైత్యవరుని, ౪౦౨

ఉ॥ అదియెవిధంబుగా [illegible] జలావృతమై [illegible]
[illegible] యుయుండు, [illegible] నిర్మిత, [illegible] స్వామిత్రై
[illegible] కాలభూమిపై
[illegible] ౪౦౩

క॥ అనియిట్లు వచింగుటయును మహాత్ములు ౪౦౪

కం॥ 'ఎక్కాలంబునవచ్చెను [illegible] స్వామి [illegible]
[illegible] వదలుగ [illegible] కిం ప్రభావ యది?' యని యడుగఁగ ౪౦౫

వ॥ [illegible] ౪౦౬

కం॥ '[illegible] సర్వలోకక్షయకారుఁడు [illegible]
[illegible] నిల బడ్డుండై ౪౦౭

సీ॥ వాఁడు ప్రభవిష్ణుఁడగు [illegible] హాయుండగు [illegible] పెద్ద కాల
ము గ్రతపమాచరించె నయ్యుగ్రుఁ గూర్చి పద్మములఁ [illegible] నోకద్గపద్వతమున, ౪౦౮

తే॥ మదిని వానిన్ గడు ధ్యాయమానుఁడగుచు [illegible] లంబగు పూజోపహారములను
వివిధనైవేద్యములను [illegible] పరిచరించి లింగి [illegible] పరమశివుని ౪౦౯

కం॥ సంతోషముపడకుంటకు [illegible] నీరుపులను మేల్
[illegible] శంకింప [illegible] ౪౧౦

ఆ॥ త్రైలోక్యోద్దగుటయును [illegible] నఖిలగణనాథుఁడగుచు [illegible]
దర్శనంబొసంగి తారకాదం [illegible] చిట్టులనియె, ౪౧౧

శా॥ ఓహో తారక! సంతసించితిని నీయుద్యోగ [illegible]
దేహం [illegible] ధర్మసాధనము, [illegible]
'స్వాహా' యంచిటు [illegible] నీస్వాంతంబు [illegible] య
య్యూహం జెప్పు [illegible] ౪౧౨

చం॥ అనియిటు లుచ్చరించుటయు నద్దనుజుండు 'మహాప్రభూ! [illegible]
[illegible] నను యుష్మదన్యసురపుంగవులెవ్వరు [illegible]

ద్భువనము నను గ్రహింపు' మనఁ "బొమ్మటులయ్యెడు" వంచు దేవుఁ డో
య్యనఁ జనె, నంతరక్కసుఁడు హర్షము నొందుచు నేగి యింటికిన్ ౪౧౩

తే॥ పొలసుదిండిబలంబులఁ బ్రోగుచేసి దురముజరుపుటకై సురపురికి నరిగె
వేయిరేఁడులగడువుతో వేలుపులకు వారలకు ఘోరమైనట్టి పోరుజరిగె ౪౧౪

తే॥ అయ్యనిని జేసి కస్వల్ప నక్కటికమునను సురద్విషులకు జయమును సురాళి
కపజయంబును సంసిద్ధమయ్యె నిత్య ... యమునకై యుపాయముల నెపుకి ౪౧౫

సీ॥ కోటకొమ్మలమీఁదఁ బాటించి రెత్తించి రక్కసురంగు లమ్మక్క! యనఁగఁ
గుదెలిన్పకట్లుఁగుదేలు ... దలును సంసిద్ధపఱచి ... లన్ని
బల్లెంబు ... లుం బ్రాసకుంతంబులు నిర్మించి రెన్ని యేనియును మఱియు,
శకటకుంజరపద్మసంజ్ఞలం జెలువారు వ్యూహంబులం బన్ని మహామేయిని
నాలుకోల్పిరి యంత్రము ల్నూతనముగ, జెట్టి ... లేక యుండంగ భీషికలను
బనరిచిరి ... సములు కోటయోధములును, ... యింద్రజాలములును

తే॥ క్రొత్తసామగ్రులఁ గూడ నాయత్తపఱచి, రధికసాంకేతికవిధియింప నాత్మరక్ష
జేసి యసురులనయించు చిత్రకృతుల నన్నిటిందారు జరిపిరి యమరవరులు ౪౧౬

తే॥ అట్టులయ్యును విజయమ్ము నందలేక ... కృతులైరి ... సులవలన
అంత భయభీతుఁడగుచు నయ్యసురనాథుఁ డేగి ... తోనిట్టులనిగు

కం॥ "దినదినమును నాదన్నతి! దనుజాలచే విజితుఁడనయి తలఁకుచు నున్నా
నని నెట్టెటు సదుపాయము లొనరించుచునుండెదె నట్టి యోగము మనుటకున్ ౪౧౮

ఆ॥ కాన దేవ జయముగల్గెడినో నాకు దాని నీదుబుద్ధిఁ దగినరీతి
యోజనం బొనర్చు మోసురాచార్య! నీయశె మనిందితంబు భ్రాతముజగతి" ౪౨౦

కం॥ అనవుడు గీష్పతి సుచిరము మనమున యోజించి గెలుపుమార్గము నరిగన్
దనకుం బొడకట్టుటయును సునహర్షముతోడ నింద్రుఁ గని యిట్లనియెన్ ౪౨౧

కం॥ "నేనొకసదుపాయంబును మానసమునఁ గంటి వినుము మనపగతుర న
ద్దానం జేసి జయింపఁగనౌ నాహవభూమిలోన నవలీల నెయిన్ ౪౨౨

ఉ॥ ఎప్పుడు తారకుండు ప్రమథేశుభజించి వరంబు వేఁడెనో
యప్పుడు పల్కె నాదరుఁ డదంఘ్రిలగ్రాలి శివా! "త్వదన్యులై
యెప్పుడి వాసవాదిసురయోధులు గూడ నను న్రణోర్విఁ దా
నెప్పటికిన్ జయింపనటు నీవు విధింపు,, మటంచుఁ గావునన్ ౪౨౩

క॥ తనశిష్యుని దానెన్నఁడు నని దునుమఁడు శూలపాణి యంభోధరవా
హన! విషవృక్షమ్మైనను దనపెట్టినదానె వేఁడు తా ఖండించున్ ౪౨౪

వ॥ "సోవై పితా సపుత్ర"యని శ్రుతికలదు కావున వలిమలయల్లుండ వానివధింపఁ గలపుత్రుం బుట్టించెడి, నాతని సేనాధిపత్యంబున దైత్యులతో సమరంబునకు దిగితిమేని జయంబునొందెద, మియ్యదియ యుపాయంబు నాలోచించితి, దీనికిమించినది వేఱొండు గానంబడ" దని యిట్లుపన్యసించుటయు సర్వదేవగణంబులతోడను సమవేతుండై పాకశాసనుండు తురంగహాస్తు కుఱంగటకుంజని వినయావనతుండగుచు నిట్లనియె, ౪౨౫

క॥ "కొడుకుం బడయుటకుం గాఁ గడఁగు మ్మృడానీప్రియా! సుఖంబుగ నేనా
బడుతిం బడవాలుంగా నిడుకొని దానవులమీఁది కేఁగి జయింతున్ ౪౨౬

చం॥ విజయమునొందఁజాలవిఁక వేఱువిధంబున రాక్షసాళితో
నిజముగ, నంచు నూత్నకరతీక్ష్ణరమంత్రి వచించె" నాన్ వృష
ధ్వజుఁడు "త్వదీప్సితార్థమును దప్పక తీర్చెదఁ బో" యటంచుఁ దా
నజితగిరీంద్రమూర్ధమున నాణ గిరీంద్రతనూజ నెంతయున్ ౪౨౭

క॥ కనుసన్నల లేనగవుల నోరచూపుల మృదువుల గొలిపించి తగన్
గనవిల్తునికి డిగి నగపతియంతయు గుఱిచె దానిపగ్గ యదేమో, ౪౨౮

ఉ॥ దివ్యసహస్రవర్షములు దివ్వనుండు మేను పట్టులన్
సేవ్యపథాభినాదులను దృప్తినిజెందుచునుంటయూన్ సురల
క్రవ్యభుగంగ్రిగల్యుఁడయి క్రాలెడి తారకువల్లనుండి గా
హవ్యభనొందె యుండ నొక్కటస గుమిగూడినవారలు వేసన్ ౪౨౯

క॥ "తనివిసనంగ మహామైథునసంకల్పం జేసె ఘనుండెట, సనవిన్
మనపని యొనరుపఁ దలఁపఁడు, నుదముపదు దేటుకె యున్నశ్రమ మెఱిఁగింపన్

మ॥ చనికైలాసము మంటపంబున సతాంచయుమ్ముఁడై యున్న యా ౪౩౦
యనసామీప్యములోన నేపనుద" నం గాతియోజించి త
య్యన దేవత్తు మహేంద్రులించు నటకున్ వ్యగ్రాత్ముతింబోవ వ
ద్దని వారించెను వారి "రాకుఁ" డనుచున్ దృష్టపాతంబుగన్, ౪౩౧

శా॥ "ఏకాంతంబున నున్నవాఁడు ప్రమథాధీశుండు శర్వాణితో,
మాకే యిమ్మ్యెడఁ బోవశక్య" మని యుమాద్రిన్ వారింపఁగా

" నేకార్యంబున నున్నవాఁడో హరుఁ డీక్షించిర " మ్మంచుఁ ద
న్నాకివ్యూహము వాఁడయి సంతిపురికి న్పంపించె నత్యాదరతన్, ౪౩౨

ఆ॥ అంతగంధవాహుఁ డరిగెను రాజశేఖరుఁడు హైమవతిని గలసి మలసి
అతిగభీరమైన యానందవార్ధిలో నోలలాడు చుండె నున్నకడకు, ౪౩౩

వ॥ అబ్బాంగినరిగి ౪౩౪

క॥ స్థానచ్యుతమగు వీర్యము తానిఁబడకపూర్వమునన యొక్కించుక దూ
రానను దత్పవమానుఁడు కానంబడుటయు శివుండు కడులజ్జితుఁడై, ౪౩౫

ఆ॥ తత్క్షణంబునందు తలిమంబుపైనుండి లేచెఁ బ్రియ యత్ప్రు " దేవ " యనఁగ
లేచి, విస్మితాంగుఁడై చొక్కి మాధ్వి నున్న పవనుఁ జూచి యుచితభంగి, ౪౩౬

ఉ॥ "ఏలరుదెంచితయ్య యిట ! కల్గెకుం గుశలంబె" యనన్
గాలియు నిట్లనుం "గుశల కాలము నోయిన, దేల సద్గవో
కాలగళా ! పుర ందరముఖ త్రిదివాలయు లందఱుగ్ నిజ
శ్రీలను దార కాముని చేతులఁ బెట్టి త్వదీయపద్మ్యగన్
వ్రాలఁగ నేగుదెంచి తలవాకిటనుండిరి ప్రస్తుతంబునన్ ౪౩౭

తే॥ నంది లోనికి రానిక యడ్డగింప నివారణము సేసినందున వారు నట్టు
చెలియలం బడియున్నారు, చనఁగ నేగి పలుకరించుము వారలఁ బరమపురుష! ౪౩౮

ఆ॥ ఊరడించి పంపు మారాజశేఖర ! " యనిచెప్పి చనుటయును గిరిజ
వదనుఁడగుచు హరుఁడు వాకిటనున్నట్టి దేవతలను బిలిచి యిట్టులనియె, ౪౩౯

ఆ॥ " తావకార్యకరణదక్షుఁడైన కుమారు నేనయంద లతను నాదు నింద్రియంబు
తావకలనుండి తెరఁజరియించుచు వ్యర్థముగనొనర్చె వాయుదేవుఁడు, ౪౪౦

క॥ లింగమునఁజుతుపచ్చి యుండు యీ యింద్రియంబు స్తంభనము
యంగలిగితి దృష్టిచిత్రత, ఫంగిపడి ఎదుటఁదుపగిదిని దీనిన్, ౪౪౧

ఉ॥ ఎక్కడమంచుఁ జెప్పుఁడు సురేంద్రులు ! మీ ధనద్భవులిట్టి
దెక్కడు శత్రునిపలకు నేని యడయ్యెడ విజ్ఞానమైపటు
నొక్కలుఁడైనయట్టిసుతుఁ జెప్పనుందెనె, భావకుల్ యెనా
పెక్కగ సీనిఁ ల్బుటుఁ వాలుఁడు వేడ్కఁ, దట్టుగా వునన్, ౪౪౨

ఆ॥ ప్రళయ కాలమహేశ్వతుంతంబు ద్వాదశార్కప్రభం బావహించు సుప్రతిగర్భ
నధికతీవ్రమైన యస్మద్వీర్యంబు నిపుడు 'దాల్చ' రనుచు నిటపోర్చు" ౪౪౩

వ॥ అనియిట్లువక్కాణించుచుండి సురనాథుం డగ్నిం బరికించి "యియ్యది ధరింపు" మనియాజ్ఞాపించె, నంత నతం డాస్యంబున జాచుకొనుచు హరుండసంగబాణ పరిపీడితుండై భగవతియగు పార్వతిం దలంచుకొనుచుం బరమానందంబున నింద్రియం బందువదలె, నయ్యగ్ని కల్పాగ్నిసదృశంబగు నట్టిచే దివ్యమానుండై నవిస్తారంబుగ శరస్తంబంబున మునుంగుచుండుటయు నంతలోన నటునిటు భ్రమించుచుం గృత్తికాభిధానలైన మునులభార్యలాగ్గుపును నచటికి తెంచుటయు వారలంగనుంగొని యింద్రుండు ౪౪౪

ఆ॥ ఇది త్రినేత్రువీర్య మిది యాననంబున [illegible] మనుపవలయుఁ
దపనయోఁ డొక్కండొంతు ద్వాదశాక్షప్రభుం డొట్టె మీరు కౌఁ దల్లులట్టుమాకు"

— • స్కందప్రాపితశక్తి మాహాత్మ్యము • —

ఉ॥ అనియిటులానతిచ్చుటయు నవ్వనజాస్యలు [illegible]
[illegible] దరింపనగుఁ [illegible] నయ్యగ్ని [illegible]
[illegible] తెచ్చి వేంచరియును [illegible]
దినమున ద్వాదశాక్షు [illegible] కుమారుడు [illegible] ౪౪౬

ఆ॥ కలిగె [illegible] కాపుకాపు [illegible]
[illegible] ౪౪౭

ఆ॥ [illegible] ద్వాదశభుజనేత్రుఁ
[illegible] ౪౪౮

వ॥ అనన్యవసరంబున ౪౪౯

సీ॥ [illegible] మునుమున్న [illegible] సభాగృహమున
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] ౪౫౦

వ॥ అట్లు [illegible] ౪౫౧

సీ॥ చిత్రాంగదుం [illegible] శ్రేష్ఠ [illegible]
[illegible]
[illegible]

"శివ! శివ మొసఁగు మీ శిశువున" కనిభక్తి వేఁడిరి పరమేశు విబుధవరులు
సవిధిం గీతవాద్యనాట్యాభినయన మంగళాశీఃప్రదానసంప్రార్థనముల
శరవణస్థానమందున జరిగెనార యాశ్రితంబాచు నపుడు పుత్త్రోత్సవంబు. ౪౫౨

వ॥ అంత ౪౫౩

ఆ॥ అమరవర్యులందఱాలోచనముఁ జేసి పేరువెట్టిరవుడు పిల్ల కకిని
శంభువీర్యమవని స్కందనమగుపైన జననమగుటఁ జేసి స్కందుఁడనుచు. ౪౫౪

క॥ తదనంతరమున సకలత్రిదశచమూపత్యమున ధరిత్రీవిభుఁ డ
భ్యుదయంబుఁ జెప్పుచును మద్వేదమున నభిషేచనంబు వాసి నొనర్చెన్ ౪౫౫

వ॥ అట్లభిషేకించి ౪౫౬

సీ॥ నెమిలివాహనమందు నీ వెక్కి తిరుగుము చిచ్చె సంప్రీతి నయ్యాశ్వయుండు
ధాతయిడెం జిత్రదర్శనంబగుశక్తి తారకుం దునుమాడి మీఱుమనుచు
ఇంద్రుం డుపేంద్రుండు నెలమి దివ్యాస్త్రంబు లర్పించి రసురుల నడఁచుమనుచుఁ
దక్కటి తేజగంబ్లు సక్కృత్తికలుఁ గొన్ని యొసంగి రజేయత నొందుమనుచు
నస్త్రసంగఁబడిన యూరూయి యుద్ధోపకరణముల ధరించి క్రౌంచభేది
యనిమిషులకుఁ గరము కనులపండువు సేసెఁ గనినయంత వారికడుపు నిండ, ౪౫౭

క॥ పదపడి యా సేనాని మురమునఁ దమయగ్రభాగమున నిడుకొని త
త్త్రిదివాలయవరులంతఁ గదలిరి సహాసైన్యముగను గదనంబునకున్, ౪౫౮

క॥ కదలిచనఁ దారకాసురుఁ డదివిని ముదితాంతరంగుఁడై త్వరితముగన్
సుదినం బిదియని యెంచుచు నెదురుపసెంద్రదిదోశాలయను [illegible]ద్ధబలమునన్, ౪౫౯

ఆ॥ అంతఁ గోపవశత నారక్తనయనుడై సురవరులకు నసురవరులతోడ
జరిగె ఘోరమైనసంగ్రామ మచ్చోటు, [illegible]మనసె రందు నిందుఁ జాలమంది, ౪౬౦

చ॥ తదుపరి గెల్లుమాలు కడువిఘ్ననమొందిన తారకాసురుని
'గదనమునందు నీకు సరిగానఁగరాఁడు పిందు, నెందఱున్
జడవెదో రాఁగదోయి' యని చక్కఁగఁబిల్చి మహోరయంబునన్
నదలెనుశక్తి వానియెద వ్రియ్యలుచేసి చనం దఱాలుచన్, ౪౬౧

తే॥ వ్రయ్యలొరరించు నయ్యది వడిగఁబోయి పడెఁ జముత్కారపురవరపరిసరమున
వడియు నెత్తుటు నది యందుఁ డినతోన గడసిపడెఁ దారకుండును బుడమిపైన, ౪౬౨

క॥ పదపడి త్రిదశగణంబులు ముదితహృదయులై చు బంటుము మోగ్గముల వే
శ్నైదమిచ్చఁ జొరశ్శ రేగిరి త్రిదివంబునకును శచీపతిం గూడి వడిన్, ౪౬౩

ఉ॥ స్కందుఁడు రక్తసిక్తమగు తత్పృనుశక్తిని విసి తత్పురం
బందుననిల్పె నొక్కయెడ, నమ్మెయి వెండియు రత్నశృంగముక్
దందనఁ బెల్లఁ బ్రాయుఁగతి స్థాపనచేసెను" నాఁగఁ దాపసుల్
సందియమంది డెందముల సత్వరమిట్లు రమ్మనీషికిన్, ౪౬౪

మత్తకోకిల॥ "రత్నశృంగ మచంచలంబయి దాణసుండియు వెండియున్
యాత్న పూర్వముగా దృఢీకృతహాటకుం గల మేమిటో
నాత్మ సంస్కృతిచేయుచుండ ననిన్ నోదకుండయినట్టిపుం
రత్న మెవ్వరొ విస్తరించి త్వరన్ వచింపు మహామతీ!" ౪౬౫

వ॥ అనియిట్లు వాకుప్చుటయు సూతుండిట్లనియె, ౪౬౬

కం॥ ఎప్పుడు భూకంపము కడుఁ గొప్పగఁ బ్రభవించెఁ దారకుని పాతముచే
నప్పుడలరత్నశృంగము చప్పనఁ జలియించెఁ దనదుస్థానమువలనన్, ౪౬౭

మ॥ అచలేంద్రంబటు సంచలించుటయు హాహాకారముల్వుట్ట న
ష్ట చమత్కారపురీవరస్థనగు నింట్లన్ సంచలించెన్, మహా
రుచికీర్తింబగు మేడలెల్లఁ బడెహో రూపక్షయంబయ్యెఁ జె
క్కచలాదేవుల, కింకఁ గొంద ఱుపమూర్ఛాక్రాంతులై కప్పురిన్ ౪౬౮

మ॥ హాతశేషులైరు వెత్తివచ్చి కిన్కన్ హాసాప! నేఁడుమనీ
కృతిగావించితో బుద్ధిమాలి చెప్పగా, నేము ల్పయింగూలుటన్
సుతపత్నీపశుబంధుసంయుతముగా శోభించుచున్నారు, మ
కృతనన్ శాపమొసంగుచుంటి మిదిగో క్షీణా మిమ్మనీదుర్మతీ!" ౪౬౯

వ॥ అనినవిని కందుండిట్లనియె, ౪౭౦

ఆ॥ "రౌద్రమూర్తియైన రాక్షసాధముఁబట్టి జగము మేలుకొఱక చంపినాఁడఁ,
గాని వేఱుధరణిఁగా, దట్లుగాన నన్ గదుఁ బ్రసన్నదృష్టిఁ గాంచవలయు, ౪౭౧

ఉ॥ మాన్యులు నాకు బ్రాహ్మణులు, మానుఁడు శోకము, సల్లియున్న యీ
ధన్యులనెల్ల వెండియు సుధాపరిషిక్తత మన్పుకుండ సా
మాన్యముగం దృజింప, నను మానముదక్కవసింపుఁ, డేచు ఈ
కన్యుఁడఁ గాను, నేలనను నాఱడెపుచ్చెద రీ విధంబునన్, ౪౭౨

కం॥ అదిరె విధంబునఁ గుధరముఁ గదలకయుండంగ నిలుపఁగలవాఁడ నటం
చుదయించు భక్తిశక్తిని గదలిచి యారత్నశృంగఘనమూర్ధమునన్ ౪౭౩

తే॥ స్థాపనముచేసె [illegible] వృద్ధ [illegible] వరాశ్రమము మాహిత్థ శ్రీతి నిలిచి
ప్రళయకాలంబునను [illegible] పదమునుండి కదలకుండగ నిల్పు [illegible] [illegible]

సీ॥ మూడవ బ్రాహ్మణు [illegible] కాలమును [illegible]
[illegible]
[illegible] దగ్గర నాల్గుదెప్పుల [illegible]
[illegible] [illegible]

ఆ॥ అంత [illegible]
[illegible] [illegible]

వ॥ తదనంతరము [illegible]

తే॥ అమ్మహిం [illegible]
[illegible]

కం॥ నా [illegible]
[illegible] [illegible]

తే॥ [illegible]
[illegible]

సీ॥ [illegible]
[illegible]
[illegible]
[illegible]

ఆ॥ [illegible] ! [illegible] ! [illegible]

కం॥ [illegible]
[illegible] [illegible]

ఆ॥ [illegible]
[illegible] [illegible]

ఆ॥ [illegible]
[illegible] ! [illegible] [illegible]

వ॥ అని యిట్లు [illegible] [illegible]

ధృతరాష్ట్రుఁడు మున్నగువారు హాటకేశ్వర క్షేత్రంబును దర్శించుట.

ఆ॥ ఆస్థలంబునాఁడ యల ధృతరాష్ట్రుచే నిలుపఁబడియె నొక్క లలితలింగ
మది సమీక్ష్యమాణమగుచో నఘంబులు గూఁపుమాయుఁ బ్రజకు రూఢముగను."

వ॥ అనియిట్లు వేణుఁకలింగంబుఁ జేరఁ గ్రానటయు ౪౮౮

ఉ॥ "ఏసమయంబునన్ వసుమతీశ్వరుఁడౌ ధృతరాష్ట్రుఁ డచ్చటన్
భాసురలింగమున్ నిలిపె బాగుగఁజెప్పు మహాత్మ!" యనుచుఁద
ద్భాసురవర్యు లడ్గుటయు బుద్ధి బృహస్పతికిన్ సమానుఁడై
భాసిలు రౌమహర్షణి యపారముదంబునఁ బొందు చిట్లనెన్. ౪౮౯

చం॥ "పరఁగెను బూర్వమందు బలభద్రున కొక్కతనూజ, యెంతయున్
సురుచిరమైన రూపమును శోభనలక్షణము ధరించి యా
హరివరమధ్య భానుమతియన్ శుభనామముతోఁ గ్రమంబుగన్
బెరిఁగి వివాహయోగ్యయయి ప్రీతిజనింపఁగఁజేసెఁ దండ్రికిన్. ౪౯౦

ఆ॥ పద్మనాభుతోడ బాగుగా రోజించి యాదవాగ్రిగణ్యుఁ డక్కుమారి
నల సుయోధనునకు నర్థిసంగఁదా వాంఛఁజేసి యటకు వార్తఁ బంపె. ౪౯౧

తే॥ అంత హస్తిననుండి ప్రయాణమయ్యె ద్వారవతి కల భీష్మాదికౌరవాళి
పంచపాండవులుంగూడఁ బయనమైరి సపరివారంబుగా భ్రాతృసఖ్యమునను. ౪౯౨

మ॥ అటఁ బోవన్ ధనధాన్యరాశియుతమౌ నానర్తదేశంబు నా
దట సర్వాఘహరంబు పుణ్యము జగత్త్రయ్యార్జితఖ్యాతియౌ
నిటలాక్షీకము హాటకేశ్వరముఁ దన్నిష్ఠాఖిలంబుం దగం
తటఁదాఁ గానఁగనయ్యె నొయ్యనను వర్త్మంబందునన్ వారికిన్. ౪౯౩

వ॥ అంత ౪౯౪

కం॥ పరిశుద్ధాంతఃకరణుఁడు కురువృద్ధుఁడు భీష్ముఁ డెల్లకౌరవులతోడన్
బరివేష్టితుఁడైయుండిన నరపతి ధృతరాష్ట్రుఁ గాంచి నగు చిట్లనియెన్. ౪౯౫

కం॥ "ఈయుత్తమప్రదేశం బోయాత్మజ! నేను జూచియుంటిని బూర్వం
బేయుగమేనియు దీనిని డాయఁగ నశియించుఁ బ్రజకుఁ దప్పక పత్సా! ౪౯౬

తే॥ ఇచట స్త్రీవధపాతకం బెడలినాఁడఁ గాన నొక యైదుదినము లిక్కడవసించి
యఖిలతీర్థంబులును మునీంద్రాశ్రమములుఁ గనఁగొనంగల మీహేతువునను జేసి." ౪౯౭

వ॥ అనియిట్లు వక్కాణించుటయు దుర్యోధనాది సుతశతంబులతోడం బోయి,

సీ॥ వాతాంబుపర్ణ నీవారభక్షకులైన జడదారిపిండుచే సంకులంబు
బహుకుటుంబికులైన బ్రాహ్మణప్రవరుల మందిరంబుల చేత మండితంబు
నుచ్చైస్స్వరంబుతో నొనరింపఁబడియెడి వేదఘోషములతోడ విలసితంబు
హోమధూమవ్యాప్తి శ్యామలీకృతములౌ నవనీరుహములతో నన్వితంబుఁ
బరుగులెత్తుచుండు బహువిధ క్రీడామృగములగముల చేఁ బ్రకాశితంబు
నై యొసంగునట్టి యాక్షేత్రమందున విడిసె నంధనృపతి వేడ్క మీఱ, ౪౯౯

వ॥ పదపడి యుపప్రవధయంబున స్వాస్థ్యంబు నివారింపఁజేసి ౫౦౦

సీ॥ దుర్యోధనుఁడొట్టి దోర్వీర్యకలితులై శోభించు నూర్వురు సుతులతోడ
ధర్మజ భీమ పార్థ నకుల సహదేవ నాములౌ పంచపాండవులతోడ
భీష్మ బాహ్లీకులాది పృథుకీర్తులైనట్టి గణనీయ కురువృద్ధగణముతోడ
సహజకర్ణకృత సాహాయ్యమొనరించు శకునిరాధేయాది సఖులతోడ
రహితపరివారముగఁ దన్నుఁ గమణఁగొలుచు నితరసామంతనృప బంధుహితులతోడ
లలిని దత్తీర్థమంతయుం గలయఁదిరిగె రాజరాజగు నా ధృతరాష్ట్రనృపతి. ౫౦౧

ఆ॥ ప్రథితులైన యా నృపాలకులందఱా క్షేత్రమునఁ జరించి చేసిరంత
సకలధర్మకృతులు శ్రద్ధాతిశయభూతహృదయములను సంయమీంద్రులార! ౫౦౨

కం॥ స్నానమొనర్చిరి తగినవిధానమునం దీర్థములను ధరణీదేవా
నానోక్తుల వినివినియును దేనినివిడ కెల్లకడలఁ దిరిగితిరిగియుఁగా. ౫౦౩

సీ॥ దీనాంధపంగు బధిరుల కన్నము బెట్టఁ గొల్లవెట్టించిరి కొంతమంది
గోభూహిరణ్యాదు లాభూసురులకిచ్చి సంతోషపెట్టిరి కొంతమంది
పిండప్రదానము ల్పితృతర్పణంబులు గోరియొనర్చిరి కొంతమంది
దేవాలయా ల్నగదేవాలయా ల్గాంచి గురుతఁ బూజించిరి కొంతమంది
ఘోరముగఁ దపముండిరి కొంతమంది యెంతయును వేల్వఁదొడఁగిరి కొంతమంది
వేదపారాయణంబు గావించి రీశునంతికంబునఁ గూర్చుండి కొంతమంది. ౫౦౪

తే॥ ఇట్టు లాయావిశేషంబు లెల్లఁగాంచి శిబిరములకేగి రందఱా క్షితిపుతోడ
దేవతాయతనంబులం దీర్థములను భూసురులను దపస్వులం బొగడుకొనుచు. ౫౦౫

ధృతరాష్ట్రుఁడు మొదలగువారు దేవాలయములు గట్టింపఁ బ్రయత్నించుట.

కం॥ ఇప్పగిదిం గురుపాండవు లప్పురవనమునుండి కౌశలి యరిగిరి నరుసక్కా
గొప్పదగు ద్వారవతిపురి కప్పుడ వైవాహికప్రయత్నము జరిగెన్. ౫౦౬

సీ॥ అనవరతానేక ఘనవాద్యములపైన మృదుమధురధ్వను లిన్నుముట్ట
నాశీర్నయంబులో నవనీసురేంద్రుల యామ్నాయఘోషంబు లతిశయింప
వేణువీణాగానవిధు లవ్యాహంబును వినువారి వీనులవిందు సేయ
వందిమాగధుల కైవారంపురుదులతో మాటిమాటికి వెను ల్లాబులు మ్రోయఁ
గలసి యాదవవీరులుం గౌరవులును సరససల్లాపములఁ జాల సందడింప
నొకరేఁ బెండిలి దుర్యోధనునకు భానుమతికి దివసాష్టకంబు సమ్మదముగదుర, ౫౦౭

ఆ॥ అపుడు భూమిసురులు నల వందిమాగధుల్ చారణులును దర్కశాస్త్రవిదులు
నన్యజనములును గృతార్థులు గాఁజాలి రర్థధనము లబ్ధమైనకతనఁ ౫౦౮

వ॥ అంత నవమదినంబునఁ గురుపాండవులు పుండరీకాక్షుం బోఁడఁగాంచి సహా
హ్లాదంబుగ నిట్లనిరి, ౫౦౯

తే॥ "విడిచిపోఁజాలమో యదువీర! నిన్ను స్నేహపటుపాశమున నియంత్రితులరగుట,
కాని యేఁగక తప్పదెక్లైననింక నాజ్ఞ గయ సేయుఁడయ్య మా యానములకు" ౫౧౦

వ॥ అనవుడుఁ గృష్ణుండిట్లనియె, ౫౧౧

కం॥ "అయివత్తుండదు సంవత్సర, మయివత్తుండదు నెలయుం, బక్కమైనను గా, దీ
రయమేటికి? కింతలోనన యయినప్రమోదం బదెద్ది యాయ్యాఁగ మీకుఁజ్," ౫౧౨

వ॥ కావున, ౫౧౩

సీ॥ దని వనభూములం జరియించుసత్వాళి వేఁటాడవలదె వేడ్కతోడఁ,
నెగలుగాఁ గూర్చుండి తిగసతదుగయంచు నక్షంబు లపుడప్డు డాడవలదె,
మనమనయెఱిఁగిన ఘనశాస్త్రచర్చము లొప్పరి నొండొరు లెన్నఁగాఁ బూనవలదె,
మత్తదంతులనెక్కి మొత్తు చందురులం బ్రీతి నందంద జరింపవలదె,
యిష్టవర్తనముల నీరు మేమును గొంతకాల ముండవలదె కలసిమెలసి,
కరుణయున్నయెడలఁ గురుపాండవులు! వినోదముగ నింద యుండుఁడులఁపుడయ్య"

వ॥ అనినవిని భీష్ముండిట్లనియె, ౫౧౫

కం॥ "ఈపపన్నంబగు నీ యీ కృపతో వచియించుమాట కృష్ణ! యథార్థం
బిపుడే ముత్సరులైతిమి సపరివారముగ నదియు శ్రద్ధను వినరా" ౫౧౬

కం॥ నీసముఖంబునకు నిరాయాసంబుగ వచ్చుచేళ నానర్తంబన్
భాసురదేశము గాంచితి మోసరసిజనేత్ర! సన్మహోత్సవలమితాత్రి! ౫౧౭

వ॥ అపట హాటకేశ్వరంబను నొక్క యుత్తమక్షేత్రంబు గనంబడుటయు నందు

కం॥ రవిసోమవంశముల సంభవులగు మహనీయామనుజపాలకులయుం దా
నవులయు సురలయు మునులయుఁ బవిత్రలింగములు దేవ! ప్రతివీధి రహిఁ ౫౧౯

ఉ॥ సాకారములై మిక్కిలి ప్రకాశమునఁ గనఁబడుటయుఁ బ్రసాదములం
దో కారుణ్యనిధీ! యిట మాకును లింగములు నిలుప మది జనియించెన్, ౫౨౦

క॥ ఆ మేమ చటికిఁ జనివడి మా మా లింగాల్యథాభిమతి వేర్వేఱన్
నేమంబున స్థాపింతుము దామోదర! శక్తికొలఁది, తద్ధేతువునన్, ౫౨౧

చ॥ తొరఁగఁ బ్రయాణమైతిమి యదూత్తమ! నీ సముఖంబునందు వ
త్సరశతము ల్వసించినను జాలదు మాకు, ననుజ్ఞయిమ్ము, క్రి
మ్మఱ భవదంతికంబునకు మానక వచ్చెద"మంచుఁ బల్కుడున్
సరసిజపత్రనేత్రుఁ డలశాంతనవాదులతోడ నిట్లనున్, ౫౨౨

తే॥ 'ఏనెఱుంగుదు నా క్షేత్ర మిద్ధపుణ్య మనువి నాశముఁ దాపసయాత్రకాలి
వర్ణ్యమానముఁ' గావున వచ్చువార మేముగూడను మీతోడ నిపుడ కదలి, ౫౨౩

చ॥ అనఁ గురుపాండవాదు లతిహర్షము నొందుచు వారిఁ గూడి స్యం
దనగజఘోటకాళిపయినం బయనంబయి పోయిపోయి యొ
య్యనఁ గని హాటకేశ్వరము నంతికభూస్థలి సన్నివేశన
మ్మొనరిచి కొంతసుంది యటనుండి పురంబునకుం బ్రయాతులై, ౫౨౪

శా॥ అచ్చోటం గల పౌరులందఱిని వే యాహ్వానముం జేయుచున్
మెచ్చన్ వారు వినేయులౌచుఁ గర మేమ్మెం బుట్టముల్గప్పి "మా
కిచ్చెల్వొప్పెను లింగముల్నిలుపఁగా నిం దో బుధేంద్రుల్! వినుం,
డచ్ఛంపుం గృప మమ్ముఁగాంచి కరణీయం బాజ్ఞయిం డిందులన్, ౫౨౫

ఆ॥ కంతు మీర సర్వకర్మంబులను హోత, లొల్ల మన్య వేల్పుటొజ్జయైన,
నాలకింప మొక్కి యుల పురాతనగాథ కీర్తిపంబుగాఁగఁ గృతులలోన,, ౫౨౬

వ॥ అనియిట్లు యింద్రసేను వృత్తాంతంబంతయుం బ్రస్తావించి మఱియును ౫౨౭

క॥ "ఏతత్క్షేత్రమిచ్చట సాధింపంబడుచునుండు జనసంఘము చే
నాధర్మకర్త వల్లభనాథనంబయ్యె నిచటి యమనిసురులకున్, ౫౨౮

క॥ వెలిగాకుండ నెయ్యుండఁగవలయునని యు నైనయెడల వ్యర్థమనియును
దెలియును మాకును స్ఫుటముగఁ, బలుమాటలిఁకేల వినుఁడు బ్రాహ్మణవర్యుల్! ౫౨౯

ఆ॥ కాన దైన్యమూని కడు వేడుచుంటిమి, కరుణయుంచి గుళ్లుగట్టుపొంటెఁ
నగినస్థలము మాకు తదుపరికరణీయ మానతిందు శీఘ్ర మాన్యులార!" ౫౩౦

వ॥ అనియిట్లు సంప్రార్థించుటయు నమ్మహీసురు "లిందేమి చేసిన బాగుగానుండు"
నని యోజింప నందుఁ గొందఱిట్లనిరి, ౫౩౧

ఆ॥ ‘ఈయవలదుభూమి నించుకయేనియుఁ గోవెలలురచించుకొనుటకు వీరి
కైదుకోరిసులున్న దనుమాటయే కాని పురము గుడులతోనె పూరితంబు’ ౫౩౨

వ॥ మఱికొందరిట్లనిరి, ౫౩౩

ఆ॥ ‘ధనమదాంధులగుచు దారిద్ర్యమెఱుఁగక విపులసౌఖ్య మనుభవించుమీర
లేమియేనియందు నేలమీతోడమా’ కిడుదుమేము వారలకు గుడమి. ౫౩౪

ఆ॥ అర్థసిద్ధిలేని నగుటట్టులుండంగఁ బురికినగునుజాల భూషణంబు
సరకుసేయకుండఁ జనుఁడనంగను మీకుఁజెల్లుఁగాని మాకుఁ జేతగాదు’ ౫౩౫

వ॥ ధనవంతులును దరిద్రులును గాని మధ్యమప్రకారులగు మఱికొందఱిట్లనిరి,

సీ॥ ‘అసురసంహారణార్థ మవతరించినయట్టి వైకుంఠధాముఁ డీవాసుదేవుఁ
డతిబలోపేతు లీయాదవాగ్రేసరుల్ వరులు పాండవనృపాలకునిసుతులును
లోకపావనియైన నాకతరంగిణి ముద్దులబిడ్డఁ డీసుదక భీష్ముఁ
డఖిలసర్వంసహాధ్యక్షతవహించు రాజరాజధృతరాష్ట్రనృపతి
యిట్టివారలెల్ల నేతెంచి స్వయముగా లింగములనునిలిపి లీలఁ బైన
దేవళములుగట్ట దీనతంబ్రార్థింప స్థలముసంగకుంట తగదుమనకు’ ౫౩౬

వ॥ అనినవిని సధనులును నిర్ధనులును సస్పృహులును నిస్పృహులును నందులకియ్య
కొని యాదవకౌరవపాండవులతో నంద ఱేకగ్రీవంబుగ నిట్లనిరి, ౫౩౭

క॥ “ఈక్షేత్రము కరమల్పం బో క్షత్రియులార! యిపుడ యొప్పారెడిఁ బూ
ర్వక్షేత్రప్రాసాదము వీక్షించుఁడు తెలియఁబడెడి నిందలివిధముల్ ౫౩౮

తే॥ కాన మీలోనఁ బ్రముఖులుగాఁగనుండువార లెవ్వరో యోజించి నమునమీఱఁ
గట్టుకొనుఁడు మనోహరాకారములయి యొసఁగుప్రాసాదములు యథాభ్యర్థముగను”.

తే॥ అనుడు సంప్రీతులగుచు నయ్యాంబికేయుఁడాదికురువులుఁ బాండవుల్ యాదవులును
నట యథాశాస్త్రముగనుండ నమరించి రర్థభంగిని దమతమ హర్మ్యములను ౫౪౧

—♦ కౌరవపాండవయాదవులు లింగంబులఁ బ్రతిష్ఠించుట ♦—

కం॥ సుతశతయుతుఁడగుక్షితిపతి ధృతరాష్ట్రుఁడు నూటయొక్కధృష్టలింగము లు
న్నతినిలిపెను బాండవసంప్రతిష్ఠితంబయ్యె లింగపంచక మంతన్. ౫౪౨

తే॥ ద్రౌపదియుఁ గుంతి గాంధారి తత్స్నుషయగు భానుమతి యును వేర్వేఱఁ బరమభక్తి
నపుడు గౌరీప్రతిష్ఠయ మర్థభంగి స్థాపనముచేసి రెంతయో సంతసమున. ౫౪౩

కం॥ కృపుఁడును ద్రోణుఁడు ద్రౌణియు సపుత్రుఁడగు బాహ్లికుండు శల్యకళింగా
ధిపులును శకుని యుయుత్సుఁడు తపనసుతుఁడు లింగములను స్థాపించి రొగిన్ ౫౪౪

వ॥ అవ్విధంబునఁ బ్రభవిష్ణుండగు విష్ణుండును నుత్తుంగశిఖరాన్వితంబగు ప్రాసాదంబున లింగంబుం బ్రతిష్ఠింపుమటయుఁ దదగ్రజుండగు బలభద్రుండును సాత్వతుండును సంస్థాపించిరి, సాంబప్రద్యుమ్నానిరుద్ధులును నట్లు ముఖ్యులైన యితరయాదవులును దమతమ పేళ్ల లింగంబుల నెలకొల్పిరి, చారుదేష్ణాదులగు రుక్మిణీతనూజులు పదుగురును బదిలింగంబులఁ బరమశ్రద్ధాన్వితులై స్థాపించిరి, ౧౪౫

తే॥ ఇట్లు స్థాపించిలింగంబు లెల్లవారు హర్షజలధినిమునిఁగి కృతార్థులైరి,
పెద్దకాలమువసియించి పేర్మినచట దానములఁ దత్పురస్థులం దనిపిరహహ! ౧౪౬

కం॥ ఏనుఁగులును గుఱ్ఱంబు లనూనక్షేత్రములు నూర్లు నూతనవసనాల్
ధేనువులును వృషభంబులు దానంబొనరించి రాయదాగతయేమొ, ౧౪౭

కం॥ గృహదానంబులఁగొందఱు సహిరణ్యము గాఁగనీయ సహాభూషణులై
గృహిణులకన్నిమిన్నలసహితము మఱికొందఱిడిరి సద్ద్విజతతికిన్, ౧౪౮

తే॥ అంత నామేదినీసుతు లందఱికిని వేఱులుఁ గాలుమోడ్చి వీడుకొనుచు
స్వస్థలంబుల కంతయు సంతసమున నరిగెఁ గౌరవపాండవయాదవాళి, ౧౪౯

కం॥ ఏవాఁడు తత్ప్రతిష్ఠితమై వెలసెడి లింగసమితి నర్చించెడునో
యావాఁడు హృదయమందునఁ దావాంఛించినఫలంబు తప్పక పొందున్, ౧౫౦

—* యజ్ఞభూమి మాహాత్మ్యము *—

కం॥ తొల్లింటికల్పమందున నుల్లము గడుఁబల్లవింప నాసఁ దనుఁబుఁ డీ
సల్లక్షణమగు క్షేత్రం బల్ల పితామహుని కొంఘరామరులారా! ౧౫౧

తే॥ ఎపుడు సంస్థాపితము హాటకేశలింగ మపుడు దత్త మిదం క్షేత్ర మబ్జజునకిఁ,
గలిమలమునుండి పాయులం గాచుపొంతె దక్షదక్షిణ యపుడె యాస్కందునికిని,

వ॥ తండ్రియానతి తలధరించి కార్తికేయుండంత నా క్షేత్రంబు నిజనివాసంబుగా నుండెఁగావున ౧౫౩

తే॥ కృత్తికాబుక్తయుత కార్తికిని జనుండు స్వామిదర్శనమొనరింప శ్రద్ధతోడ
సప్తజన్మంబులందున శ్మాసుఖుండు ధనికుఁడాగమవిదుఁడయి తాజనించు. ౧౫౪

ఆ॥ కొమరుసామిదైన గుడి కమనీయమై యుప్పరంబుగాను నూహనాఁగఁ
బెచ్చుపెరిఁగిపెరిఁగి యుచ్ఛ్రితంబయ్యెఁ జూడ్కి నరిగఁబలుప నాడరాక ౧౫౫

వ॥ అదివిని వేల్పులందఱును నత్యధికంబగు సంతసంబునన్
బొదలుచుఁ దత్పితామహపూర్వగముల్ వడిఁ జేరఁబోయి వ.

ద్వదనునిలయాలయంబునకుఁ బ్రోచి నడిచి మహాధ్వరక్రియల్
మొదలిడి యర్వదైవతసమూహము చక్కవచింపుచాప్పనన్ . ౫౫౬

చం॥ యజన మొగిన్ ముగించి త్రిదశాలయులెల్లరు నప్డు భూసుర
వ్రజమున కగ్రదక్షిణ లవారిగనిచ్చియుఁ స్వాస్థల
ప్రజనితమైనసత్ఫలము బాగుగఁబొంది పదంబులన్ వృష
ధ్వజు భజియించుచుం జనిరి స్వర్గపురంబునకున్ ముదంబునన్, ౫౫౭

వ॥ అంత ౫౫౮

ఆ॥ దేవయజనమనుచు దీమజ్జనంబులచేతఁ జెప్పఁబడుచుఁ జెలఁగె నద్రి,
దివమునుండి మేటిదేవతలేవచ్చి పవనమునలనొనర్చి పనిన కతన, ౫౫౯

ఉ॥ కైలోకచోటఁజేయఁబడు విశ్రుతయజ్ఞశతంబునుండి యే
భూరిఫలంబునుం బడయుఁ గాయమన్, డెందు సమగ్రదక్షిణం
జైరహింపించు నొక్కక్రతు నక్షనొనర్చెఁ జాలు దక్షిల
శ్రీనవతిరుఁగొట, కిఁకఁ జెప్పఁగ నేటికిఁ దన్మహాత్మ్యమున్ ౫౬౦

—: ముండీరకాలప్రియ మూలస్థాన ప్రతిష్ఠ :—

వ॥ అట్లు ముండీరకాలప్రియ మూలస్థానాహ్వయంబుల భాస్కరత్రితయంబందు విరాజిల్లెడిఁ; దన్మాహాత్మ్యంబు వినుండు, ౫౬౧

తే॥ ఉదధిదరిని విటంకాఖ్యనొప్పుపురిని నుండెనొక బ్రాహ్మణుండు సద్వృత్తుఁడగుచుఁ
సాధ్వి తాన్పత్ని, తత్పుత్రసంతతియను గర్వితనా నందులిప్పించె, నెమలదదియు

తే॥ అంతనొక నాఁడు ప్రోయంపుటవనిసుతుండు మార్గవశమున వచ్చెఁ దన్మందిరమున,
కతిథిపూజల నగ్గలంబాదరించి కుడిచి యూర్చున్నయతనిదిక్కునకుఁ దిరిగి

వ॥ తద్వృద్ధిగి "మీదికేయూరు"రనిప్రశ్నించుటయు నప్పాంథుండిట్లనియె, ౫౬౨

ఆ॥ "ఒలయుఁ గాంతినాఁగ నొకపురి, యది నా నావాస, మటఁ గుష్ఠవశుఁడనగుచు
నడ్డమైనగడ్డి యద్దానిశోకకై మొసవిమొసవి తుదకు విసువుగొంటి, ౫౬౩

తే॥ అంత స్కాందపురాణంబునం దొకప్రుడు భాస్కరత్రయ మద్దానిఁ బాపునని
గాథగనఁగొని బహ్వర్థకలితముగను వనితి ముండీరదేవుని సవిధమునకు, ౫౬౪

వ॥ అట్లు చని నిరాహారుండను నిర్జితేంద్రియుండను నిశాజాగరణుండనునై నిశాత్యయంబున ముండీరుని మధ్యాహ్నంబునఁ గాలప్రియుని సంధ్యాకాలంబున మూలస్థానుని షోడశోపచారవిధులం బూజింప సంవత్సరాంతంబున స్వప్నంబునసన్నిధసేసి సవితృదేవుండిట్లనియె, ౫౬౫

తే॥ "ముదముఁ జెందితి నీ దేవపూజనములఁ గాన నీకుష్ఠ మెడలిపోఁగలదు పొమ్ము,
పాపుపసిఁడి హరించితి ప్రాగ్భవమున దాన నీకీపృథువ్యాధి తగులుకొనియె, ౫౬౬

తే॥ కుష్ఠమునఁ బీడ్యమానులౌ కుమతులెల్లఁ గనకమును హరియించిన ఘనులె యగుటఁ
గలిగియున్నంతలో నీయవలయుఁ గాని కనకహరణంబు జనులకుఁ జనదు చనదు", ౫౬౭

క॥ అనియె ట్లదృశ్యుఁ డగుటయుఁ గనుఁగొని మేల్కాంచి నేను గనుఁగొనఁ దనున్
య్యినబింబసముఁడవై యున్నని నింకేమని వచింతు నీకు ద్విజన్మా! ౫౬౮

ఉ॥ కావున నీవుగూడఁ జని క్రిక్కిఱఁ గొల్వుము భాస్కరత్రయిన్,
బోవు నీదు జాడ్య"మని భూసురుఁ డేగుడుఁ గుష్ఠరోగి భా
ర్యావదనంబుఁ జూచె, నపు డామె ప్రభూతధనంబు గట్టి త
జ్జ్యావిబుధాన్వితంబుగఁ బ్రయాణము సేసెను సత్వరంబుగన్, ౫౬౯

వ॥ అట్లు కతిపయప్రయాణంబుల హాటకేశ్వరక్షేత్రంబునకుం జేరంబోయి మార్గాయాసంబునను క్షుధాతిశయంబునను నేర్పడిన దుర్బలత్వంబునఁ గుష్ఠి కదలమెదల నేరక "నేనింద కాయంబు వదలెద; నీ వింటికిం జను" మనుటయుఁ బెండ్లమిట్లనియె,

ఆ॥ "నీవు రుగ్ణవపుండ నేఁ గుడ్చియుండఁగన, నీవు నిద్రవోక నిద్రవోవఁ,
గాన నిట్టిక్షేత్ర మేనిన్నుఁ జేరిచి సమయుమన్న నెట్లు చనుదు విడిచి? ౫౭౦

తే॥ ఎటులఁ జూపుదు మన్ముఖ మేము బోయి చుట్టపక్కాలకో నాథ! మూఁడుఁ డమును,
స్నేహపాశనిబద్ధనై చిమ్మురుకుదు నేను నతోడ, నాతోడు నిన్ను వీడ ౫౭౧

తే॥ ఎన్నియుపవాసములు చేసితీవు నేను నన్ని చేసితి నిఁక నెట్టు లరుగఁగలను"
నాఁగఁ దన్నతి యెఱిఁగి యారోగియంతఁ జెలువతోడ నచితిఁ బ్రవేశించె నకట! ౫౭౨

తే॥ సూర్యు మనమున ధ్యానించుచుం దదగ్ని సంప్రవేశించుటయుఁ బూరుషత్రయంబు
నెదుటఁ గనఁబడెనది చూచి "యెవరు మీ" రటంచు నిర్వేగపడి ద్విజుండడుగుటయును

వ॥ "ఏము ముండీరకాలప్రియమూలస్థానాభిధులగు సూర్యులము, నీభక్తికి మెచ్చి వచ్చితిమి, నీవు జీవంబుల వగలవలవదు, నీ కుష్ఠంబు నష్టంబయ్యెడిఁ బొ"మ్మని యదృశ్యులగుటయుఁ దత్క్షణంబుననె కుష్ఠవ్యాధి వినాశంబునొందె, నంత నా సూర్యత్రయంబున కాలయంబులు రచియించి పూజించుచు నతం డందె వాసంబుఁ జేసె" నని మును లిట్లనిరి. ౫౭౪

—* హారిశ్చంద్రీయవేదికా మాహాత్మ్యము *—

తే॥ "మును హరిశ్చంద్రనాయకు జనవిభుండు తాఁ జమత్కారపురమునఁ దద్దభక్తి
 నమరు మహేశ్వరు నొక వేది నుండఁజేసి యర్చనాచరించెనని చెప్ప ధన్య! మాకు ౫౬౦

కం॥ ఆ వేదిపైఁ దనిలిపిన దేవతి లక్ష్మలొ తపోమహాప్రస్థపురికెౕ
 వైవాహికమై యుండిన దేవతలే హరో శంకరితీక యుండెకౕ, ౫౬౧

ఆ॥ తావకోక్తి నచ్చుఁ దనదగ్గుయినను నాదవ సంశయుంబు మదిని మాకుఁ,
 వినుటలోన మాకు విధ్రియు నుదివెనొ, చెప్పటంము నీవె చెందియుంటూ" ౫౬౨

వ॥ అని యిట్లు ఋషులు ప్రశ్నించుటయు సూతుండిట్లనియె, ౫౬౩

కం॥ కలుగిదు నాము సంభ్రము, ములయందు మీ కును వినుండు యోగిప్రవరుల్!,
 తెలి నుంగఁబఱతు మీమదిఁ గలిగిన విచికిత్సపైఁ గల కారణముల్, ౫౬౪

తే॥ ఓ మహాప్రస్థపురమున నొనరుపఁబడె మీ రడిగిన పెండ్లి యోహోత్తములార!
 యయ్యు సప్తమవైవస్వతాంతరమున సకలదేవప్రమోదంబు సలుపఁగలెగ, ౫౬౫

తే॥ హాటకేశ్వరమున సైన యట్టి పెండ్లి మొదటి స్వాయంభువుని కాలమున" నటంచు
 నిట్లు వారు ప్రశ్నించుటయుఁ దన్మహేశ్వరాలి యుండి నొకయుక్తి యతనితో నిట్టులనియె

తే॥ "ఓ మహాప్రస్థనగరమం ముచితభంగనైన పెండ్లి మేము కన్నదియు నన్ను
 హాటకేశ్వరమున నైన యట్టి పెండ్లి యట్టిభంగిదో కనిపింపవే మహాత్మ?" ౫౬౭

వ॥ అనినవిని సూతుండు ౫౬౮

శా॥ "ఇద్దరిం గద్దంతు వినుఁడు మునీంద్రులార! యఖిలపాపహరంబగు నవ్వివాహ,
 మాత్మభూపదతుష్టంగుఃస్వయందుఁ జరమ దిక్కుఁ దనారుమంద యాపస్యలఁ గనియు

కం॥ వాలలోపల సతిమాను పేరఁ సావ్వలలామ సెప్పదియగుముకెౕ
 నారసముచిలె సములంకారంబు లన్నియుని నిలిగ గలితక నక్రెౕ, ౫౭౦

సీ॥ ప్రకటితకాంతోపశల్లులుండున నని మాపద్దియుండట్టి సంసారాంగి,
 యసురాంగనా నినపాంబుజ నంగునఁ గనుపట్టు పట్టి వాల్గంటమిన్న,
 గంధర్వ కామినీ గణమునసహితయు వర్ణింప దట్టి లావణ్యరాశి,
 నాగకన్యకలందునను గానుకంపు దామ్యగ సత్రిసాధ్యయా మృములదేహ,
 యట్టిచక్కనమ్మ హాయిఁ డెందమునఁబడి తనదు సుందమునను దన్మహేశుఁ
 గొరుటయును వాంఛితోరకమరుపందలఁచి పంతెసగున దత్తుఁ బెం, ౫౭౧

కం॥ పావనముగ నొక క్షేత్రము కావలయును నిశ్చయముగఁ గన్యాదాన
 ప్రావీణ్యము బడయుటకని భావించి యమాత్యబంధు పరిజనయుతుఁడై॥ ౫౭౨

వ॥ హాటకేశ్వరస్థానంబగు నానర్తదేశంబునకుం జని ౫౭౩

తే॥ పాణిపీడనసముచిత భవ్యదాయి సకలసంభారములుఁ గూర్చి సత్వరముగఁ
జైత్రశుక్లత్రయోదశి సవితృవాసరంబు భగదైవతర్క్షమై రాజిలుటకు ॥ ౫౭౪

వ॥ సంతసించి శుభముహూర్తంబు నిశ్చయించుటయు ౫౭౫

సీ॥ వరశ్రీపాణిం దొట్టి సర్వనిలింపులు రాజబంధువులయి రహివసింప
సహాయుఁడగు ధనస్వామియే తాఁ గొట్టుపెత్తనగాఁడౌచుఁ బ్రీతినింప
సిద్ధసాధ్యాది విశిష్టసంఘములెల్ల వర్గ్యాపదస్థులై యధివసింప
రమణ గంధర్వాప్సరఃప్రభృతులు గీతనృత్యాదికృత్యము ల్నిర్వహింపఁ
బ్రేతభూతవితతి ప్రియమందు చనయుంబు భక్తి సకలవిధులఁ బరిచరింప
ధవళగిరినివాసి తాఁ బెండ్లికొడుకౌచు దక్షునింటికట్లు తరలిపోయె, ॥ ౫౭౬

వ॥ అట్లుతరలివచ్చుటయు దక్షప్రజాపతి ౫౭౭

సీ॥ బ్రహ్మాండభాండంబు పరియలువాఱిన బహువిధవాద్య సంపదలతోడ
మృదుమధురధ్వానమిళితమై యొప్పారు నానాప్రకారగానములతోడ
భరతశాస్త్రాభిజ్ఞ పణ్యాంగనాగణ సవిలాసనృత్యవిలాసములతోడ
ఛందోనిబద్ధమౌ సద్వృత్తములఁ జేయు వందిమాగధసంస్తవములతోడఁ
బుత్రపుత్రికాకళత్రాది సకలబాంధవులతోడఁ గూడఁ దన్నహేతు
నెదురుకొని ప్రమోద మెసఁగంగ వసుధాజనులిపి తోడితెచ్చె సదనమునకు, ॥ ౫౭౮

వ॥ పదపడి సకలదేవతలను సమర్చించుటయు వారు మండపాంతరవర్తినియగు వేదియందయ్యుం బరివేష్టించి యథాశాస్త్రంబుగం గూరుచుండిరి, యంత దక్షుం డంత్రికిం బ్రణమిల్లి ౫౭౯

సీ॥ "పతిసేవయే తొంటిపనిగ వర్తింపుము సంచిదియును పేర్గడించుటయును
గొమరుల మనుమలం గూడఁ గాంచఁగఁగల్గి యగ్గలంబగు పెంపు నందుటకును
వ॥ అంతఁ గొంత కాలంబున కతంపు వృద్ధుండగుటయుఁ దజ్జ్యేష్ఠకుమారుం డగు దేవాపి తపంబునకుఁ జనియెఁ, గనిష్ఠుండగు శంతనుండు మంత్రివర్యులచేఁ బిత్రనంతరంబున రాజ్యంబున నభిషిక్తుండగుటయు శక్రుండు సక్రోధుండై వర్షింపమి ద్వాదశవర్షకాలంబు కీర్పడి సర్వజనంబులకును సంక్షయకారణంబయ్యె, నట్టిసమయంబున విశ్వామిత్రుండు చరాస్థిశేషగాత్రుండై బుభుక్షార్తి నిటు నటుం బరిభ్రమించుచు జనశూన్యంబును గవాస్థిసంకీర్ణంబును, దుర్గంధభూయిష్ఠంబును నగు చండాలగృహాభ్యంతరంబున గంధవినిర్ముక్తంబై యెండిపడియున్న యొక శ్వానకళేబరంబుం బరిగ్రహించి యాపద్ధర్మపరాయణత్వంబున నంబువులంగడిగి ఖండించి వండి భక్షింపఁ గృతనిశ్చయుండై పితృసంతృప్తికిఁగాఁ బాకాగ్రంబును హోమంబుచేయుటయు నగ్ని యింద్రుపై నెంతయుం గోపించి యదృశ్యుండయ్యె, నట్లు దేవుం డంతర్ధానంబునొందుటయు నవశిష్టజనంబు లతిపీడితులైరి, యంత హరిహరహిరణ్యగర్భాదు లతని నన్వేషించుచు నటునిటుం దిరుగుచుండ నద్రిసంకాశంబగు నొక్క యనేకపం బగ్నితాపపరిపీడితంబై యావనింబడి యుండి యాగపడి "యాశ్రయాశుం డవేక్షితుండయ్యెనో", యని యడుగంబడి యవ్వారల కిట్లనియె, ౨౧౯

తే॥ "మెలుచుకొనియున్న యీ వేణువులను నడుమ నున్నవాఁడు హుతాశనుఁ డొక
టఁ డాఁగి,
యతని శైత్య్యాతిశయమునే యాఁగలేక యొడలు కాలి యెటో యిటు వెడలి
తాను,, ౨౨౦

వ॥ అని యిట్లువచించుటయు వారందఱు అగ్నిదురపాదం జుట్టుకొనుటకుం గినిసి వైశ్వానరుండు ౨౨౧

తే॥ "ఎందొ తలదాచుకొని యున్న రెఱుంగకుండ నున్న నన్నిటుల్ దైవతోత్త
ములకుం
జూపితివి కాన నీనాల్క వైపరీత్యమునయుం బొమ్ము గజాధమ! యిదియ
మొదలు,, ౨౨౨

వ॥ అని శపియించి గరుడ నదృశ్యుండగుడు దేవతలు వెంబడించి కనుం గొననేరక యందందు బరిభ్రమించి చిలుకపిట్ట నొకశుకంబు గనంబడ "వహ్నిం జూచితే,, యని యడిగిన నయ్యది యిట్లనియె, ౨౨౩

తే॥ "తచ్ఛమీగర్భగాశ్వత్థపరమశాఖ నున్నవాం డగ్నిదేవుండు తాపభయమున
దానిపైనున్న నాగూడు తగులంబడదు స్రుగ్గినః పిల్ల, లేనెట్లొ యిపలంబడితి,,

వ॥ అనియిట్లుపలికిన వారు శమీగర్భంబుం జుట్టుముట్టుటయుం బావకుండు

కం॥ "గుట్టుగ నెచటనొ పట్టులఁబట్టి నసఁ బ్రేలపెట్టి యమరులకుం జూ
పెట్టితి కావున నీనాకు లట్టిట్టని పలుకరానిదగుం బొమ్ము కన్,, ౨౨౪

వ॥ అని శపియించి యచటనుండి వెడలి నిలుపులఁ గనం జను వంక నుండుట కై హాటకేశ్వర క్షేత్రోత్తర దిగ్భాగంబున నగాధమై యుండు పరమేష్ఠి జలాశయం బునం బ్రవిష్టుండగుటయు మూల్యంబులై యుటనిలిచిన పద్మకచ్ఛపదర్దురంబులు తదుష్ణతాతిశయంబున దగ్ధంబులయ్యె, నందొక మండూకం బాయుశ్శేషంబున నర్ధదగ్ధంబయ్యె జలాధారంబు వెలుపలి వచ్చుచు విబుధగణంబుచే వీక్షించి "హుతా శనుండగునగ్నిం జెప్పుమాయని యడుగంబడి, ౨౨౫

కం॥ ఈ నీటిలోంకిలోపలం గానగును నీపాప క్రతుభుజు లరయుం,
దే నెట్లొ యిపలంబడితిని నరించిరి పదియుకాంశయుం గిల్లన్,, ౨౨౬

వ॥ అని బదులు చెప్పిన నమరులెల్లరును బ్రహ్మదంబుం జుట్టివేసిరి, "నంతటి నీకు నాలుకలేకుండుంగాక'' యని భేకంబుంగూడ శపియించి యగ్ని యాస్థానంబు నుండి యుత్పత్తి యరుగుచుండ నంబుజాసనుం డిట్లనియె, ౨౨౭

తే॥ "ఉరగ సుంత సహింపుమి వీతిహోత్ర యేటికరిగెద దమకులపతన్నాడి యక్రమ
ముగ,

నాద్యుండవు నీవు వీరలయందుంగనం, సుఖమ్మైయున్నవాండవు మనుష్యులగను,,

సీ॥ భక్తి నింగి వేల్పుఁబడెడి యోగమాత్రయెల్లం దప్పక యద్రిబాంధవుని కేరు,
నాయనవలన నీ యఖిలసర్వంసహా ధారాశవర్షపాతమునం బొదలు,

నావృష్టివలనఁ బ్రాణాధారమైనట్టి వివిధభోజ్యపదార్థవితతి యొదవుఁ,
దత్ప్రభావంబునఁ దనిసి పెంపొందును సకలవిధప్రజాసముదయంబు,
గాన ధాతవు నీవు లోకమునకెల్ల, నీవు సంతుష్టిఁ జెందిన నిఖిలజనము
సంతసముఁ జెందుఁ, గోపింప క్షయము గాంచు, నిఖిలసుఖములు నీయంద నిలిచి
యుండు, ౨౩౧

ఆ॥ నిఖిలభూతములును నీసంశ్రయమునన బ్రదుకు, వానిలోనఁ బరఁగు దీవు,
నందువలన గర్భగాన్నపానంబులు పచనమగుచునుండు బాగుగాను, ౨౩౨

కం॥ కావున నీదుకృపాంగన విూ వేల్పులపైనఁ జిలుక వే మహనీయా!
యీ విషమున దౌదవ్వులఁ బోవఁగఁ గతమేమి? యేల పూనితి కినుకన్,, ౨౩౩

వ॥ అనిన విని జోహారొనర్చి హవ్యవాహనుండు హంసవాహనున కిట్లనియె,

సీ॥ "మేఘవాహనుఁ డేలకో మేదినిపయి వానఁ గురియక యున్నాఁడు, దానఁ జేసి
సంతరించిన దోసము, లంత నాకుఁ గుక్షిమాంద్యంబు వెట్టె నక్షీణశక్తి సుతుఁడు,

ఉ॥ ఇందున నిందు్రపై నలిగి యేనిటు సంకుచితుండనౌచు విూ
రెం దరదేర నావలని సేగితిఁ గాని యసన్మతిన్ శతా
నంద! ముకుందకేశినుమానంబున భీతిలి కాని సంభ్రమ
మొంద్బనిని కాని కాదు విను ముందున వాస్తవమున్ వచించితిన్,, ౨౩౬

వ॥ అనిన విని "సూత్రశయానుండు పల్కినదంతయు యథార్థంబ, నీవు
వర్షలోపంబునకుఁ జింతించెదవేమి,, యని లోకేశుండు సురేశు నరసినటయు నతం
డిట్లనియె, ౨౩౭

కం॥ "జ్యేష్ఠుడు బ్రతికియుండఁ గనిష్ఠుండగు శంతనుండు నేలకు రాజై
శ్రేష్ఠంబగు స్వర్గము నే, బరమేష్ఠీ! యిమ్ము వరియించువాఁడ నేనిఁక వృష్టిన్,, ౨౩౮

వ॥ అనుటయు పితామహుండు ౨౩౯

కం॥ "ఆ దుష్క్రియమున నిందఁ దగు దాయను బ్రాప్తించె నసుము శంతనునకు, నిం
కేమది గావల ద్వాదశహాయనములకటువు వచ్చి యలజడి గుడిసెన్, ౨౪౦

ఉ॥ కావున నాదుమాట విని గ్రక్కున వర్షసమృద్ధిఁ జేయుమో
దేవపతీ! యకాలమున దీఱు జగత్త్రయ మట్లు కానిచో,
జీవము లెట్లు నిల్చుఁ బ్రజ చెప్పను నీవ ధరిత్రి ధాన్యపుం
బ్రోవులు లేనియప్పుడు బుభుక్షు వినాశముఁ జెంద కెత్తఱిన్,, ౨౪౧

వ॥ అనినవిని యింద్రుండు పుష్కలావర్తకమేఘంబుల కాజ్ఞాపించినఁ దత్క్షణంబ యవి యుఱుములమెఱుములచేతం బృథ్వీతలంబంతయుం బూరించుటయు సుపర్వపురస్సరంబుగం జతుర్ముఖుండు హుతాశనుం గనుంగొని ౨౪౨

తే॥ ఒగిని విప్రుల శ్రౌతాగ్నిహోత్రములను సరవిఁ బ్రత్యక్షమగు హుతాశనుఁడ! యింక,
మఱియునుం గోరుకొనుము నీమానసముననుండియుండిన కోరిక యొసఁగువాఁడ,

వ॥ అనివక్కాణించుటయు నగ్నిదేవుం డిట్లనియె, ౨౪౪

కం॥ "ఈపుణ్యజలాశయమిఁక నా పేరట భూతలమ్మునను ఖ్యాతంబై
దీపింపఁజేయుము మోహాతీశతి! నామీఁదఁ గరుణ నీకుండినచోన్, ౨౪౫

చం॥ పదపడి యగ్నితీర్థమున భాసిలు దీన సహస్రముఖంబునన్
ముదమున నేగి నిష్ఠమెయి మున్గి యనంతర మగ్నిసూక్తముల్
మదిని జపించి నిన్ను బహుమానముగా దరిసించునట్టి స
ద్విదయుని హర్షవారినిధిఁ దేలఁగఁజేయఁగదయ్య మ్రొక్కెదన్,, ౨౪౬

వ॥ అనినవిని బ్రహ్మదేవుండు ౨౪౭

శా॥ "ప్రాతఃకాలమునందువచ్చియొకఁ డీ భావత్కతీర్థంబునన్
స్నాతుండై యట నగ్నిసూక్తముల నిష్ఠం బాఠముంజేయు నా
నీతిస్థితునకబ్బు శాస్త్రవిహితాగ్నిష్టోమ యజ్ఞంపుఁ బ్ర
ఖ్యాతంబౌఫల, మంతెమొందు మఱి ప్రాజ్ఞాత్మకుపంకంబులన్,, ౨౪౮

వ॥ అనియిట్లువక్కాణించె, మహాద్భుతంబగు నగ్నితీర్థ మచ్చట నిబ్భంగి నేర్పడినది, మఱియు నప్పావకుం హిరణ్యగర్భుం గూర్చి

—* వసోర్ధారామాహాత్మ్యము *—

కం॥ "ద్వాదశవర్షము మేదిని సంప్రాప్తమైనమీఁదట దుర్భరచే
వేదనబొంది జను ల్హావిరాదిక మీరైరి యించుకైనను నాకున్, ౨౫౦

తే॥ యజ్ఞములు చేయఁబడుటయు నట హవిస్సులొసఁగఁబడుటయు నెన్నాళ్లకో యొఱుఁగఁ,
బసులు క్రిమ్మఱ నుదయించి పైరుమేసి కంపపెట్టినఁనాటికిఁగద యిదంత,,

వ॥ అనియిట్లు వాక్రుచ్చిన ద్రుహిణుండు మరలనిట్లనియె ౨౫౧

తే॥ "ఈజగంబునఁగలవిప్రు లెప్పుడు భక్తిఁ దమప్రదుసునిన్నుఁ గడువ సోర్ధారచేత,
నంతఁ దుష్టినిజెందెద, వభిమతార్థసిద్ధియగు వారలకుఁగూడఁ జింతిలక్షము

క॥ ఏవంవిధమ్ముగఁ బ్రజచే నీ వాప్యాయితుఁడవగుదు నిల శిబియనురా
జావిర్భవించి యవనముఁ గావించు నుశీనరాఖ్యు గాదిలికొడుకై ౨౫౯

తే॥ అతఁడు శ్రద్ధాసమేతుఁడై యాచరించు క్రతును ద్వాదశవార్షికసత్రమొకటి,
కలశవక్త్రంబునుండి యాక్రతువునందు బలువసోర్ధారగురియు రేబవలొకేడు,

తే॥ దాన సంతుష్టిఁజెంది యొంతయును నీవు కండవెట్టెదు సకలాంగకమునయందు,
వేదవిదులగు బ్రాహ్మణవితతిచేతఁ బూజ్యమానుండవగుచును బొదలగలవు,

తే॥ ఈదినంబాది భక్తిమై నిల నొనర్పఁబడెడి శాంతికపౌష్టికప్రభృతి కర్మ
ములు వసోర్ధారతోఁగూడి విలసిలుచును నిన్ను సంతృప్తిపఱచెడి నిశ్చయముగ,

తే॥ ప్రత్యహాక్రియమాణమౌ స్వల్పకర్మమేయగుంగాక వైశ్వదేవీయ మనల!
దానఁగూడ వసోర్ధార తప్పకీయవలయును, నటుగానియెడల నిష్ఫలము కృతము,

తే॥ క్రతుముఖాఖిల వేదోక్తకర్మములును, భువి వసోర్ధారవలన సంపూర్ణమగును,
అందుచేనది యచటఁ బూర్ణాహుతియని వాడఁబడియెడు వేదవిద్వరులచేత,

తే॥ ఎక్కువిశ్వసట్టిశ్రద్ధచే నేద్విజోత్తముఁడు వసోర్ధార నర్పింపబూను నీకు
నతఁడు మదిలోనఁగోరిన యఖిలకాంక్షితములఁ బడయంగఁగలఁడు నిక్కముగ
దహన! ౨౬౦

వ॥ అనియిట్లు పావకు సంతోషపెట్టి పితామహుండు నిజలోకంబున కరుగు
టయు నతండు ద్విజేంద్రుల యగ్నిహోత్రంబులయందు సంస్థితుండై హవిస్సులు
గ్రహియింప మొదలిడెగాని, నంత సాత్మీయమందిరంబుల కరుగఁ బ్రయాణంబగు
హరిహరేంద్రాద్యఖిలామరుల నవ్వీక్షించి గజేంద్రుకమండూకంబులు వందురుము

—— * దేవతలు గజశుకమండూకంబుల నను గ్రహించుట * ——

క॥ "మీమూలంబుగ ననలుఁడు మాముగురకు శాపమొసఁగె, మహనీయులు మీ,
రోముందు మాదుజిహ్వల నేమెయినో చక్కఁజేసి యీశానాదుల్.,, ౨౬౨

వ॥ అనినవిని వారలిట్లనిరి, ౨౬౩

తే॥ "గజకులోత్తమ! నీదు నాలుక విపరీతమయియుఁ గార్యతమమ్ము సంశయము
లేదు,
భూమిపాలురు సమ్మానపూర్వకముగ మేపఁగాఁగలరిఁక లెస్స మిమ్మునెపుడు,

ఉ॥ నాలుక మందమౌటకు మనంబునఁ జింతిల కోశుకంబ! భూ
పాలుర మందిరంబులను భాగ్యవదన్యులయిండ్లఁగూడ నె
క్కాలముఁ బెంపఁగాఁబడుచుఁ గమ్మనిపల్కులఁ దన్మనంబులన్
హేలమెయిన్ హరింపఁగల, వింతకుమిక్కిలి యేమికావలెన్, ౨౬౫

కం॥ నీవును మండూకము! జిహ్వావిరహితమైనదాన, నైన మతేమఁ,
దావకశబ్దము దీర్ఘగమై వినసిలు, సంతసిల్లు మా హృదయమునన్,, ౨౬౬

వ॥ అనియిట్లు గజశుకమండూకంబుల ననుగ్రహించి నిలింపులు నిజనివాసం
బులకరిగిరి, ౨౬౭

—* బ్రహ్మతీర్థమాహాత్మ్యము *—

ఆ॥ అగ్నితీర్థమహిమ సుపుంతయును మీకు నేఁ జెప్పినాఁడ మానిసింహులార!
బ్రహ్మకుండమహిమ పదపడి యొతిఁగింతు వినుఁడు సావధానమనసులగుచు,

వ॥ మహాత్ముండగు మార్కండేయమహాముని బ్రహ్మదేవుం బ్రతిష్ఠించినపుడు
పరిశుద్ధజలంబగు కుండంబొకటి నిర్మించి ౨౬౯

ఉ॥ "కార్తికమాసమందున నుదారవమితుర్దశి ప్రీతిఁ గృత్తికన్
వర్త్రల నిస్తృతంబగునకుండు వచ్చి మునింగినయట్టి మానన
స్తూర్ణత్వ భీష్మసద్వ్రతము బూని విధిన్ భజియించునట్టి స
ద్వర్తనుఁ డంఘ్రిఖండయియు వచ్చుజనిన్ ద్విజుఁడై రహించెడిన్; ౨౭౦

కం॥ పృథివీసురుఁడాను నేతత్ప్రథుతీర్థములోన నాడి భీష్మవ్రతమున్
గథితవిధంబున జరిపినఁ బ్రథితంబగు బ్రహ్మపదము ప్రాప్తించు వెసన్,, ౨౭౧

వ॥ అనియిట్లు వచియించుచుండఁ బశుపాలకుం డొకండు విని కార్తికపౌర్ణ
మాసియందు భక్తిశ్రద్ధలతో యథావిధి భీష్మవ్రత మ్మాచరించి బ్రహ్మం బూజించి
పదంపడి పంచత్వంబునొంది యుప్పురంబునన బ్రాహ్మణసదనంబున జనియించి పూ
ర్వజన్మజ్ఞానంబునం బొలుపారుచున్న వాఁడు, ప్రిభాయుక్తుండును పితృభక్తిపరా
యణుండును నై యట్టిపురంబునం బెరుగుచు నిప్పటితండ్రి పయి నెంతభక్తిగలో
వెనుకటితండ్రియందును నంతభక్తిగలిగి యథాప్రదానా ద్యర్హసత్కారంబున సంతృ
ప్తుంజేయుచు నొక్కరొడ నతండు మృతుండగుటయుఁ గడుంగడు శోకించి ప్రే
తకార్యంబులు నిర్వర్తించుచుండఁ బితృమాతృసుతాదులందఱు నతనిం గనుంగొని

కం॥ "వానికి నీపై నించుకయేనియుఁ గానంబడదు ప్రేమ, యెంతయు నీవీ
దీనునిపట్లఁ గృపాసక్తిఁ బూని యొవారొయొసఁగుచుందు భుక్తికి జరుగన్, ౨౭౩

కం॥ మృతుఁడగు పితపంగూడను గృతము యథావిధిగఁ బ్రేతకృత్యము నీచేఁ,
గతమేమియొ వచియింపుము సుత! పిత! గోప్యంబుగాని చోఁ బూర్ణముగన్,,

వ॥ అనినవిని యతం డించుక లజ్జపడుచు ౨౭౪

చ॥ "వినుఁడు వచియింతుఁ, బూర్వమున వీనికి నేను దనూభవుండనై
పెనుపగఁ బడ్డవాఁడఁ బెనుపేరిమిడి కాస్పదమైనవాఁడఁ గా
వున నిటు శూద్రవర్ణమున బుట్టినవాఁడనికూడఁ జూడ కీ
తనియెడఁ బ్రేమఁ జూపుచుఁ గృతజ్ఞుఁడనై చరియించుచుండితిన్," ౧౭౮

తే॥ అట్టి లితనికి సుతుఁడనై యపుడు నేను బసులఁ గాయుచునుంటి నభాగ్యవశతఁ,
గుండ మొక డేగుపఱచి మార్కండమౌనిపలుకుపలుకుల నింటి నా ప్రక్కనుండి,

తే॥ "కార్తికిం గృత్తికాయోగకాలమందు స్నానమొనరించి యీకుండజలములందు
భీష్మపంచకమొనరించి విధివిధులను గొలుచు శూద్రుఁడు విప్రుఁడై యిలజనించు,,

క॥ అనిపలికెను మార్కండేయుఁడు, విని నే నటులాచరించి విప్రుఁడ నగుచున్
జనియించితి, నిది కత మీ తనియెడఁ గనికరము గలిగి తగవర్తిలఁగన్, ౧౭౯

క॥ జాతిస్మరుండ నగుటకు నేతద్భవ మ్రవితంబ హేతువుగానన్
బ్రీతిం జేయుచునుండుదు ఖ్యాతంబగు తద్వ్రతంబు ననవరతంబున్,, ౧౮౦

వ॥ అని వచించుటయుఁ బితృమాతృసుతాదులును నన్యులును భక్తిశ్రద్ధానమ
న్వితంబుగ భీష్మపంచకముం జేయంగడంగిరి, నాఁటంగోలె నియ్యాది ధరణీతలం
బున బ్రహ్మకుండంబు నా, బ్రసిద్ధిగాంచినది, యే బ్రాహ్మణుఁ డందు సర్వదా స్నా
తుండగు నతండు జన్మజన్మంబునను బ్రాహ్మణుండయి జన్మించెడి, ౧౮౧

—* గోముఖ తీర్థ మాహాత్మ్యము *—

క॥ మఱియొక తీర్థంబును నప్పురమున గోముఖాఖ్యసంగఁ బొలుపారెడు, ముఖ్య
వర గోముఖమునుండియు ధర నేర్పడె నిది యఘౌఘదళనచణంబై, ౧౮౨

వ॥ తొల్లి యొక గొల్లవాఁ డచటఁ గుస్తామయంబునం గ్రీడియించుచుండఁ
బెద్దకాలంబునకు రోహిణీ కార్తెం జిత్తానక్షత్రయుక్తైకాదశీతిథి మధ్యాహ్నవేళ
నమార్గంబునఁ జనుదెంచు నావులమందలో నొకటి నల్లని పచ్చిక నంటంబోడ
గాంచి సంతసించుచు దంతంబులం బట్టి లాగుటయుఁ దన్మూలంబునుండి యొక
జలధార బయలువెడలె, నంత నాతృణంబును మేసి తృషార్తయగుట మెల్లమెల్లగం
గదలకుండఁ బాలవంటి తియ్యనినీరంబులం ద్రావుటయుఁ దత్పానవేగంబున జలనిర్గ
మమార్గంబు విస్తృతంబై కనుపట్టె, నంతదప్పిగొనియున్న యితరధేనువులును నాఱు
లకొలందిగం జనుదెంచి తత్తోయంబును ద్రావ మొదలిడుటయు వక్త్రసంస్పర్శనం
బున నాగర్తం బతివిశాలంబయ్యె, నట్లు గోకులంబంతయు దగడీర్చుకొనుచు దప్పి
గొనియున్న గోపాలకుండును జనుదెంచి యాజలంబుల సంగంబు గడిగికొని తనివి

దీరఁ గ్రోలి యినలకువచ్చి చూచుకొని యాత్మీయశరీరం బాదిత్యప్రభం బైయుం
డుట కచ్చెరువడి నిజనివాసంబునకరిగి పురజనుల కందఱకు నీసమాచారంబంతయుం
దెలియఁజెప్పిన వారలెల్లరు నందు విశేషించి వ్యాధిగ్రస్తులు నచ్చోటికింబోయి సు
స్నాతులై తత్క్షణంబ కలుషవ్యాధివినిర్ముక్తులై పదపడి త్రిదశాలయంబునకు నేగం
గలిగిరి, నాఁటఁగోలె నాతీర్థంబు గోముఖసంజ్ఞం బ్రఖ్యాతంబయ్యె, నంత నయ్యది
కనుంగొని సహస్రతుండు పాంసుపూరితంబు గావించె,, నని చెప్పుటయు ముని
లప్పౌరాణికుతో నిట్లనిరి, ౨౮౩

ఆ॥ "తత్స్థలంబునుండి తాదృశజలధార బయలువెడలుటకును బోధితమైన
హేతువుండవలయు. నయ్యది యేమంచునిశ్చయించి తో విపశ్చిదింద్ర!,, ౨౮౪

వ॥ అనియిట్లు ప్రశ్నించిన సూతుండిట్లనియె, ౨౮౫

ఆ॥ "అచట నంబరీషుఁడను రేఁడు పుత్రశోకాభిభూతుఁడగుచు నధికతపము
నాచరించి పూర్వ మరవిందనాభుని దనిపియున్నవాఁడు తపసులార! ౨౮౬

వ॥ అతని కతిప్రియాసంబుపై వృద్ధత్వంబున సువర్చసుండను నొకతన
యుండుగలిగి పూర్వకర్మవిపాకంబుచేఁ జిన్నతనంబునన కుష్ఠరుజాపీడితుండగుట
యుఁ దద్రోగనాశార్థ మీక్షేత్రంబునకువచ్చి దామోదరుంగూర్చి తపంబాచరింప
నతండు ప్రత్యక్షుండై ౨౮౭

తే॥ "మేఘవాహనుఁడను పేరి మేదినీశుఁ డొకఁడు పూర్వము, బ్రహ్మణ్యుఁ, డిద్ధమూర్తి,
యట్టులయ్యును విప్రుఁ బ్రహారములకుఁ బాత్రుఁగంజేసె నొకనాఁటి రాత్రి
యందు, ౨౮౮

ఉ॥ అంతిపురంబుఁజొచ్చి తన యంగనతోడనొ కాంతుతోడనో
కంతునికేళిఁ దేలుటను గన్గొని యాతనిఁ బట్టి కొట్టె భూ
కాంతుఁడు రాత్రియంతయును గట్టి యటం బడవైచుచుం ద్రియా
మాంతమునందుఁ గానఁబడె నాతని కాతని విప్రచిహ్నముల్, ౨౮౯

ఆ॥ మనసుకరఁగి నీరసుయయ్యె, దుఃఖంబు పొంగివచ్చె నంత భూమివిభున
కాతఁడును విరాగియై రాజ్యమును బట్టికప్పగించి కాశికరిగె సరిగ, ౨౯౦

తే॥ అరిగి తైర్థ్యము చరియించు నధికనిష్ఠ నటఁద పంబుండి కొన్నాళ్లకసువువెడల
యమపురంబునకరిగె నేయఘమెఱుంగఁబట్టెఁడయ్యె ద్విజార్భకుఁ గొట్టుకతన,

మ॥ ఎవరీపుట్టువునందుఁ గుష్ఠరుజచే హీనాంగులై యుండు ర
య్యావివేక ప్రాలిపుట్టువందు ద్విజు "లయ్యానొర్యా", యటం చేద్వఁగా
నవమానించుచుఁ గొట్టినట్టిరే, ద్విజనామ్రఘాతముల్సేయుకి
బ్బువి నెవ్వండును గుష్ఠిగాఁడు వినుమో భూపాలచూడామణీ!, ౨౯౨

వ॥ అనినవిని యంబరీషుండు ౨౯౩

ఆ॥ "ఇందుకొఱకుఁగానె యే నిన్నుఁ బూజించియున్నవాఁడ భక్తి నోసురేశ!
యీ వనుగ్రహింప నిల సాధ్యపడనట్టి కర్జ మేది యుండఁగలదొ యెఱుఁగ,,

వ॥ అనియగ్గింప విష్ణుండు పాతాళజాహ్నవీతోయంబును స్మరించుటయుం దక్షిణంబ యాది సూక్ష్మంబగు రంధ్రంబుఁ జేసికొని పైకివచ్చె, నంతఁ జతుర్భుజుఁ డంబరీషుం గనుంగొని ౨౯౪

ఆ॥ "మునుఁగుమనుము నీదుతనయుని సురసరిదుదకపూరమం దహో నరేశ!
దానఁ గుష్ఠ మడలుఁ, దక్కుటి బ్రహ్మవధాదిపాతకములు నంత మొందు,,

వ॥ అనిపలుక నయ్యేకవీరుఁడు కొడుకు నన్నిట బహువారంబులు ముంచి యెత్తుటయు నాక్షణంబ యతండు కుష్ఠవ్యాధివినిర్ముక్తుండై యెంతయు సంతసంబునఁ గంతుజనకుననుం గయిమోడ్చి జనకుంగూడి స్వసదనంబునకుఁ జనియె, నంత హరి యన్యులెఱుంగకుండ నారంధ్రంబుం బూడ్చివైచె, నవ్వారి పాపహారియగుటకిదియె కారణంబు, గని వృషభరాశిని శశి చిత్రానక్షత్రంబున నుండిన హరివాసరంబున విష్ణుండు గంగ నచటికి రప్పింటంజేసి తత్సమయంబునఁ జేయంబడు తద్గంగాజలస్నానంబునకుఁ దాదృఙ్మహిమంబు గలిగినది. ౨౯౮

—లోహయష్టిమాహాత్మ్యము—

ఆ॥ పరశురాముఁడచటఁ బరశువుఖండించి యినుపకఱ్ఱ పూర్వ మునిచియుండె,
నిరశనముగ దాని దరిశించుమాత్రన జనుల పాతకములు క్షయముగాంచు,,

వ॥ అనియిట్లువచియించిన శౌనకాదులప్పౌరాణికుదిక్కు మొగంబై ౨౯౯

ఆ॥ ఏల పరశురాముఁ డెంతయు రౌద్రమౌ పరశువును వృథాగ భంగపఱచె?
నెందుకనిసృజించె నినుపశలాకఁ దానేమిపనికివిడిచె నిచట దాని,, ౩౦౦

వ॥ అనిప్రశ్నించిన సూతుండిట్లనియె,

ఆ॥ రాముఁడు నెత్తుటన్ స్వపితృరాజికిఁ దర్పణమాచరించి భూ
స్వామిత విప్రరాజికిడి సత్కంధమునన్ ధరియించి గొడ్డలిన్
దామసముం ద్యజించి ప్రమదంబున నంబుధికిం బ్రయాణమై
పో మరలించుకొంచు హితబోధయొర్చిరి భూసురోత్తముల్, ౩౦౧

పృథ్వి॥ ప్రతిజ్ఞ నెఱవేర్చియీయుం బరశురామ! యింకేటికో
ధృతాయుధుఁడవైతివి, విది యయుక్త మెబ్భంగినేన్,
క్షితారియగు నీ భవత్కుఠారము సాస్త్రమై యుండగాఁ
బ్రతిక్షణవిజృంభమౌ ప్రతిఘ మెట్లు నిర్వ్యేడెదున్, ౩౦౩

వ॥ అనియిట్లు బోధించిన విని రాముండు నవ్వి వినయోపేతుండుగాఁ
కృతాంజలియై

ఉ॥ క్షాత్రముగల్గియుండియును స్కంధమునందుఁ గుఠారమూనఁ కే
యాత్రికుభంగి నెవ్విధి దిగంతగను ల్బరియింతుఁ జెప్పఁడో
మిత్రము! లిద్ది పూర్వమున మేరుశరాసనపీఠ్యజాతమై
ధాత్రి నెలర్చు లోహమునఁ ద్వష్ట యొనర్చిన దెంచిచూచినన్, ౩౦౪

శా॥ నే దీనింద్విజయింతుమీఁద నెవఁడేనిన్ వచ్చి పేరాసమైఁ
దాఁ దాల్పంగలఁ, డప్డు వాని మరలన్ దండింపఁగం బోవలెన్,
భూదేవుండు ధరించినం జని యానిం బోకార్ప వాఞ్ఛన్ నే
నేదురాత్మగ్నుఁడొ పట్టి దీనిఁ గనుగొం చెబ్భంగి సైరించుదున్, ౩౦౫

తే॥ శాంతికుదరదు మాకుకి స్వాంతమునకు విడిచినను గాల్చినను నేలవేల్పులార!
కాన వైచెద దాని నిక్కడనె, మీరు పరులుగకొనకుండఁ గాపాడుఁడయ్య॥

వ॥ అనినవిని బ్రాహ్మణులిట్లనిరి. ౩౦౬

శా॥ మాసంరక్షణలోన నుంకుటయ యీయుష్మద్గ్రామం ఛితం బైనచో
వాసింగాంచిన త్వత్కుఠారమునకున్ వైరూప్యముంగూర్చు దు
ర్థీసంయుక్తత నెవ్వ రెన్నడును సర్థిం దాల్పకుఁడంగ నీ
వే సామర్థ్యముమీఱఁ బిండమునుగా నిద్దానిఁ గావింపుమా,, ౩౦౭

వ॥ అనియిట్లు వాక్రుచ్చిన రాముండు నిజకుఠారముం జెడఁగొట్టి దండా
కృతి నాడఁగూర్చి సమర్పించి వినయావనతుండై యుండ వెండియు వారలిట్లనిరి,

కం॥ ఈలోహయష్టి నిఁక నెక్కాలముఁ గాపాడుచుండఁగల మతిభక్తిన్,
బూలం బూజింపంగల, మేలోపముగలుగ దేగు మీ వంబుధికిన్, ౩౦౮

ఆ॥ శక్తిరూపమైన మద్మహత్కుఠారమ్ము యెటు ప్రతిష్ఠితంబొ యీస్థలమున
నటు త్వదీయ లోహయష్ట్యాత్మకోరుకీర్తియును గాఁగలదు ప్రతిష్ఠితంబు,

సీ॥ అధిగతసామ్రాజ్యుఁడై గమించును దీని రమణఁగొల్చిన భ్రష్టరాజ్యుఁడేని,
విద్వద్వరిష్ఠుఁడై వెలయఁగల్గును దీనిఁ బూజించుచో శుద్ధమూర్ఖుఁడేని,
తామరలంపరాఁ దద్వంశ మిది గొల్వ, నష్టసంతానుఁడౌనరుఁ డేని,

కదు పెద్దబిడ్డలం గాంచి మించును దీని వచ్చి యర్చించుచో వంధ్యయేని
యుపవసించి యాశ్వయుజమాసబహుళచతుర్దశిని సుభక్తితోడ దీని
పూజనంబు సేయుపురుషుండు మదినుండు ఘనమనోరథములఁ గాంచఁగల్గు ॥

వ॥ అనినవిని భృగుదాసుండు భూసురులకుం గేలుమోడ్చి సముద్రస్నానం
బునకుఁ జనుటయు వారలొక్క యాలయంబుగట్టించి లోహయష్టి నందుఁ బ్రతి
ష్ఠించి శ్రద్ధాభక్తులం బూజించుచున్నవారు, త్రిదశులకును బొందరాని యభీష్టం
బులం బొందుచున్నవారు, మఱియును ౩౧౪

—అజాపాలేశ్వరీమాహాత్మ్యము—

కం॥ పాపనివారిణి కామద దీపించెడు నింక నొక్క దేవియు నచటన్
భూపాలాగ్రణియైన యజాపాలునిచేతఁ దొల్లి సంస్థాపితయై, ౩౧౫

వ॥ ఆ యజాపాలేశ్వరిని శుక్లచతుర్దశీదినంబున ధూపాదీపాదుల నెవండు
పూజించువాఁ డయ్యమ్మవారియనుగ్రహంబున ననన్యదుర్లభములగు వాంఛితంబు
లం బొందఁగలిగెడుఁ, బూర్వ మజాపాలమహీపాలుండను సత్సమ్మతుండై పితృ
పైతామహంబగు రాజ్యంబున సర్వజనంబునకును హితంబుగావించుచు నాత్మగ
తంబున ౩౧౬

తే॥ పోయినమహీశులెవ్వరుం జేయనిదియు రాఁగలమహీశులకుఁ జేయరానియదియు
నైనపని చేయవలయునే, నవనిపతికిఁ బరము ధర్మము చల్లగం బ్రజల బ్రోపు

కం॥ ధనలోలుపవ్యసనఁ బతి, జనులీఁదగుపన్ను హెచ్చుసల్పినకొలఁదిన్
ఘనమైనసనక్షోభను జనియించును, రాజభక్తి సరగున విరియున్, ౩౧౭

ఆ॥ ప్రభులు ప్రజలవలనఁ బన్నులుగొనకుండ సైన్యములను మనుపఁజాల రెపుడు,
సైన్యరహితు నీచజనుఁడును నెదిరించుఁ, గనుక జనులు పన్నుగొనఁగవలసె,

తే॥ కరులు రథములు తురగము లాల్బలములు నెవియు లేకె తపశ్శక్తినేని ప్రజల
లీల రంజింపవలయుఁ దొల్లింటి మేటియధిపతులకన్నఁ బైచేయియగుచు నింక,

వ॥ అనినిశ్చయించుకొని వసిష్ఠునాహ్వానించి యిట్లనియె, ౩౨౧

ఉ॥ ఇమ్మహిలోపలం గల ననేకము తీర్థము, లందులోన శ్రే
ష్ఠమ్మెద్ది యల్పకాలమున శంకరుఁడో హరియో విరించియో
సమ్మద మెందుఁ జెందుదురొ క్ష్మాసురవర్య! వచింపుమయ్య లో
కమ్ము హితమ్ముఁగోరి యొసకమ్మున నందుఁ దపమ్మొనర్చెదన్,

తే॥ ఇది పరార్థకార్యమే యయ్యెడింగాని కాదు స్వార్థమైనకార్యమరయ,
నిజముచెప్పుచుంటి నీతోడ నాతోడు సంయమీశ! కీర్తిసంవృతాశ! ౩౨౨

వ॥ అనినవిని వసిష్ఠుండిట్లనియె, ౩౨౬

తే॥ ధన్య సార్ధత్రికోటితీర్థమహితంబు నష్టషష్టిశుభక్షేత్రవేష్టితంబు
హాటకేశ్వరమను పేర నలరుచుండు నాకమహాక్షేత్రమిద్ధాత్రి నోనృపాల!
తే॥ వానియన్నింటి చేరుక వర్తిలుదురు బ్రహ్మవిష్ణుమహేశ్వరప్రభృతిసురులు,
నిక్కతంబున నాహాటకేశ్వరంబు శీఘ్రసిద్ధిప్రదంబయ్యె క్షితిని ప్రజకు ౩౨౭
శా॥ శ్రద్ధాభక్తులతోడఁ గొల్వఁబడుచోఁ జండీమహాదేవి స
ర్వేద్ధామర్త్యులకంటె శీఘ్రముగ నెంతే సంతసంబొందు, భూ
భృద్ధీరా! యటకేగి మాయమును సంప్రీతాత్మతం గొల్వ వే
సిద్ధించున్ భవదీప్సితార్థములు తత్సేవావిశేషమ్మునన్,, ౩౨౮

వ॥ అనియిట్లువచియించినఁ దక్షేత్రంబునకుంజని యాదేవిం బ్రతిష్ఠించి
బ్రహ్మచర్యపరుండై బహుభక్తిం బూజించుటయు నద్దేవి పరితుష్టయై ౩౨౯

తే॥ సంతసించితివత్స! నీజరుపుపూజ, కడుగుమిచ్చెద భవదీప్సితార్థములను,
నమరులకుఁగూడ దుష్ప్రాపమైనవాని నిచ్చుబలుశక్తిగలదు నాకేలశంక,,

వ॥ అనివకాంక్షించుటయు నజాపాలమహీపాలుండిట్లనియె, ౩౩౦

ఉ॥ లోకులు సౌఖ్యమందుటకు లోనఁదలంచి జగద్ధితంబుగా
నీకు సమర్చఁజేసితిని నేను మహేశ్వరి! యట్లుగావునన్
నాకిదు మెందు స్వర్గగమనంబున జ్ఞానసమేతమౌచు న
స్తోకమహత్త్వవర్తిలెడి తోరపుటస్త్రములం గృపాంగతిన్, ౩౩౧

ఆ॥ మత్సమీపమంద మననీ మహోక్కచో నుండనీ జనంబు, దుండగముల
నరనీ తగినశిక్ష యప్పడవిధియించునదిగ నుండవలెఁ బెదస్త్రసమితి, ౩౩౨

క॥ పరదారాగమనాదికపరమరహస్యంపుఁగ్రియలఁ బాల్పడియెడి దు
ష్పురుషులకు నష్టబుద్ధినిగలిగెడియస్త్రములు నాకుఁ గావలెజననీ! 333

క॥ మందులమ్రాఁకులయవసర మెందునులేకుండ వ్యాధులెల్లను బోకా
ర్పం దగియుండెడి మంత్రములం దయసేయంగవలయు లలితా! నాకున్,

సీ॥ తన్మంత్రమహిమచేతన మామకప్రజ ల్ఘనసౌఖ్యవారాశి మునుఁగవలయుఁ,
దన్మంత్రమహిమచేతన నేనుమనిచెడి యుర్వి నిర్వ్యాధియై యుండవలయుఁ,
దన్మంత్రమహిమచేతన నాదుదేశంబు పుష్టిసంపన్నమై పొదలవలయుఁ,
దన్మంత్రమహిమచేతన నాదురాజ్యంబు భయశోకరహితమై పరఁగవలయు,
దంతితురగరథపదాతుల సేనొల్ల, వానిపుష్టిఁగోరను వలయుధనము,
దానిఁగోరుఁ బ్రజలపైనఁ బన్నులువేయవలయుఁ గాన నవ్వి వలదునాకు,,33౪

వ. అనినవిని చండియిట్లనియె, ౩౩౬

ఆ. అతివిచిత్రకార్య మాచరింపఁగడంగి తహహా! యెంతవాఁడవయ్య నీవు,
ఎవ్వరుం బొనర్ప రింతటికష్టముం బూర్వ, మింకఁ జేయఁబోవ రెవరు, ౩౩౭

క. అవుఁగాక యొసంగెదఁ గొను భవదీప్సితమైన యస్త్రపటలము నీకో
యవనీశ! యటులె యిచ్చెద వివిధములగు మంత్రములను వేగైకొనుమా, ౩౩౮

తే. తీక్ష్ణతరమైన యాయాయితెగుళులెల్ల మంత్రములచేతఁ బరిగృహ్యమానమగును,
మనుపుచుండంగవలయు నమ్మంత్రసమితితోడిపాటుగ నవ్వానిఁగూడ ఱేఁడ!

తే. ఎన్నఁడైనను దాపకదృష్టిపథమునకు విదూరంబుగం బోయినయెడల నటఁ
జాలకాలానకబ్బుట జనులఁబట్టి పిట్టుపీడించు నయ్యవి పృథివిపాల! ౩౪౦

ఆ. నీవు పుడమినుండి నిర్జరనగరికిం జనెడివేళ నస్త్రసముదయమును
మంత్రములనుగూడ మత్సమీపస్థమౌ తోయమందు నునుచు మోయిలేళ! ౩౪౧

క. ఊర్వీనాయక నమ్రుచితసర్వవ్యవహార మాయజాపాల నృపా!
పూర్వవిధంబునఁ గ్రమ్మఱఁ బర్వంగల దందువలనఁ బ్రజపట్ల నాగిన్,, ౩౪౨

వ. అనియిట్లు వచింప నతండు "వల్లె" యనుటయుఁ దక్షిణంబ జ్ఞానయుక్తంబులగు బహుదివ్యాస్త్రంబులును వ్యాధినివర్తకంబులగు మంత్రంబులును బ్రాదుర్భవించె, మంత్రంబులు రోగంబుల గ్రహించుచును పరల విడుచుచును జల్లగం బాలించుచును దృష్టిగోచరంబులైయుండె, నట్లు చండీప్రసాదంబుం బొంది యాయొడయండు రథగజాదులన్నియుం బృథివీదేవతల కర్పించి తనయుండగు దశరథుని దరుణిని మాత్ర ముంచుకొని యజారూపంబులగు సకలవ్యాధులను మంత్రవశవర్తులం జేసికొని యష్టిమాత్రధరుండై వర్తించుటయు రహస్యంబుగనైనను నపరాధంబొనర్పుటకుఁ బ్రజ కశక్యంబయ్యె, నిఁకఁ బ్రచురాపరాధం బెట్లు జరిగెడుఁ? బ్రమాదంబున నెవఁడేని యొకపాపంబొనరించిన వెంటనే తగినశిక్ష విధింపఁబడియెడి, శత్రువులవలని క్లేశంబుగాని వధంబుగాని బంధంబుగాని సంభవించినఁ గనంబడకుండనే యస్త్రంబులు వానిఁ జక్కఁజేసెడు, నన్యరాజ్యంబులందగు నపరాధంబు లవగతంబుఁ జేసికొని యముండు శిక్షించెడు, శస్త్రభయంబునఁ బ్రత్యక్షంబుగఁగాని గుప్తంబుగఁగాని జనంబు పాపంబొనరింప, దంతఁ బాపవినిర్ముక్తంబగు లోకంబు శుద్ధగాత్రంబై సుఖంబుగా మనఁగలిగె, రోగంబులు నిగ్రహీతంబులగుచుండ నిఁక నేమిగలిగెడు? మృత్యుభయంబు లేకయు నరకావాసం బెఱుంగకయుఁ బ్రతిమనుజుండును నట్లువర్తింప యమాలయంబు నిర్జనంబై త్రేతాయుగంబైనను కృతయుగంబు భాతిం దనరారె, మృత్యువర్జితులగు ప్రాణులమూలమున స్వ

లోకవ్యవహారంబంతయు నుపశమింపఁ బడుటయు వైవస్వతుం డుమ్మలికంబున
బమ్మయింటికింజని ప్రణామమాచరించి ౩౪౩

క॥ మనుజుల ధర్మాధర్మములను గనుగొని యర్హమైనఫలము వారలపై
ననవరతంబును నిగ్రహ మనుగ్రహము సేయుచుందుమని నీచేతన్ ౩౪౪

క॥ నియమింపంబడి యట్టులె స్వయముగ వర్తించుచుంటి, సకలము విఫలం
బయిపోయిన దేశమునను నయవిదుఁడగు నొక్క భూమినాథుని చెయిదిన్, ౩౪౫

భుజంగప్రయాతము॥ అజాపాలభూపాలుఁ డంబాక్రపన్ భూ
ప్రజన్ నీరుజంజేసి పాపానిలోద్య
ద్విజిహ్వుండునానుండఁ ద్రేతాయుగం బో
యజా! ప్రాగ్యుగంబయ్యె నన్నింటఁగాఁడన్, ౩౪౬

క॥ కావున నెప్పటియట్టులఁ గాపింపఁగదయ్య మగుడఁ గమలభవ! మదీ
యావాసంబునవయ్యెడి యావద్వ్యవహార మల్లె యగుఁగాక వెసన్ ౩౪౭

వ॥ అనివాక్రుచ్చినఁ బితామహుండు సమీపోపవిష్టుఁడగు శంకరునాననం
బవలోకించుటయు నమ్మహేశ్వరుండు పరమాద్భుతమంది పకపకనవ్వుచు బ్రహ్మ
కిట్లనియె, ౩౪౮

తే॥ "ధర్మమార్గప్రవృత్తుండు ధరణినతఁడు, మఱి సదాచారసంపన్నుఁ డరసిచూడ,
నెట్టువారింపవలయునిం కట్టివాని, నేమినిగ్రహ మొనరింత, మీరె చెపుడు, ౩౪౯

క॥ నూతనధర్మపథం బా క్ష్మాతలపతి చూపినాఁడు గావున నేనున్
నూతనమైనప్రసాదమె యాతనియెడఁ జూపవలయు నంభోజభవా!", ౩౫౦

వ॥ అనియిట్లు పలికి చతుర్వక్త్రుండు వైవస్వతుదిక్కు మొగంబై ౩౫౧

తే॥ "చెపుము జాబాలు నాయువు శేష మింక నెంతయున్నదొ యోజించి యీవు శమన!
సరిగఁదత్కాలమున నా ధరణిపాలు నాదులోకంబునకుఁ గొనిపోదు నేను."

వ॥ అనివాకృచ్చుటయు యముం డిట్లనియె, ౩౫౩

ఆ॥ "అయిదువేల యేబదైదువత్సరముల యాయువున్నదితని కంతకూడ,
వీనిలోన నైదు వేలేండ్లుగడచిన, నింక గడపవలయు నేఁబదైదు, ౩౫౪

ఆ॥ అందువలన నతని యాయుస్సమాప్తికై యింక నెంతకాల మెదురుచూతు,
వసుధీయమైన యాశ్రయంబంతయు శూన్యమగుట యెట్లు చూచియోర్తు ౩౫౫

క॥ కావున నతనివినాశముకై వెదకుము దేవ! వేగ నన్యోపాయం,
బీవిధమునఁజేయనిచో నావిధియంతయును వే వినాశముచెందున్, ౩౫౬

వ॥ అనియిట్లువక్కాణించిన వ్యాఘ్రరూపధరుండై యాదేవుండు మేఘగంభీరనిర్ఘోషంబున గర్జించుచుఁ బ్రజాపాలనతత్పరుండగు తన్మహీపతిచెంగట కుం జనుటయు నయ్యాజంబులు భయపడి యాతని శరణుఁజొచ్చి ప్రయత్నపూర్వకంబుగం బరిరక్షింపఁబడియు భక్షింపఁబడియె, నంత నయ్యేలిక తనచేత నున్నదండంబును వదలి చండిక పరితుష్టయై మున్నొసంగిన చండార్చిస్సంకాశనిశిత శస్త్రంబును దద్దత్తంబులవైన యితరాయుధంబులును ధరియించి బెబ్బులి కెదురు నడచుటయు నయ్యది నోరుతెఱచి మెలమెల్ల వానిసన్నిటినిం గబళించె, నంత నాఁడు "వలదు వల,, దనిభార్యచే నివారింపఁబడుచుండియు నప్పులితో ద్వంద్వయుద్ధంబునకుఁ దలపడినఁ దదంగసంస్పర్శనంబున శంకరుండు శార్దూలరూపంబుపసంహరించి

సీ॥ అపాదమస్తకం బలఁదంగఁబడి కరుం బొలుపారు నుసనంపుబూదితోడ
నాజానులంబియై యందంబుదెచ్చెడి తలకాయపుప్టెల దండతోడ
నీటుగులెక్కడిమాద్రి నిద్దంపునెలరేక నెట్టి చుట్టిన జడచుట్టతోడఁ
గంకణగ్రైవేయకములకు బదులుగాఁ గైసేయఁబడు భుజంగములతోడ
నిడుద ఖట్వాంగములతోడ నిరుపమానమై చెలంగెడి దివ్యగేహంబుదాల్ప
క్షితితలేశుండు కనుగొని సతియుఁ దాను బాదములపైన సాష్టాంగపడి చిరంబు

వ॥ వినయావనతుండై లేచినిల్వఁబడి బహువిధంబులం బ్రస్తుతించి కనుదమ్ములవెంట నానందబాష్పంబులు జాలువాఱ గద్గదస్వరంబుతో నిట్లనియె,

ఆ॥ "ఎఱుఁగ కీనునిన్ను నెంతయుం గొట్టితిఁ, దిట్టితిని, గరంబు తిరుగఁబడితి,
మదినిబెట్టకవ్వి మన్నింపవలయునన్ బార్వతీశ! ఘోరపాపనాశ!" ౩౬౦

వ॥ అనియిట్లు వాక్రుచ్చుటయు మహాదేవుం డిట్లనిగాు, ౩౬౧

కం॥ "మన్నించితి నీతప్పులనన్నింటిని గొడుక! చూడ నతిమానుషమై
యున్నది యుష్మత్కృత్యము, నన్నుఁ బ్రమోదాబ్ధి ముంచినది నిక్కముగన్,

మ॥ ప్రజలన్ మిక్కిలి సౌఖ్యమెట్టుచును నీరాజ్యంబు ము న్నేమహీ
భుజుఁడున్ నీవలె సల్పఁ, డింక సలుపంబోవండు, కాఁబట్టి నో
యజభూపాల! రసాతలంబునకు నీయంగంబుతో నే రహిన్
నిజభార్యాసహితంబుగాఁగ నిపుడే నేనిన్నుఁ గొంపోయెదన్, ౩౬౩

ఆ॥ ఇంక నెంతమాత్ర మీలోకమందున నుండఁదగదునీకు నోనృపాల!
యసురులందఱికిని నత్యంతము విరుద్ధమయ్యె నీవొనర్చునట్టిచేఁత" ౩౬౪

వ॥ అనియిట్లానతిచ్చుటయు నమ్మహీనాథుండు ౩౬౫

కం॥ "దేవ! యయోధ్యానగరికిఁ బోవలయును బ్రథమ, మచటఁ బుత్రు స్వరాజ్య
శ్రీవృతుఁ జేసి యమాత్యుల కైవసమొనరింపవలయుఁ గడుశీఘ్రముగన్, ౩౬౬

ఉ॥ ఈపనిదీరిన పిమ్మటఁ ద్వదీరితభంగిఁ జరింతుఁగాని దు
గ్గాపతి! నాదుశస్త్రములఁ గ్రమ్మఱ నాకిడు, మవ్వి యిచ్చిన
ట్లే పరలోకమేఁగునపు డీప్సితకుండములోన నుంచుసం
తాపకమేశి చెప్పినది యగ్గలపుం బ్రముదంబుతోడుతన్, ౩౬౭

కం॥ భవదీయకృపాదృక్కుల నవలోకనచేసి నాకు నానృణ్యంబున్
శివయొసలఁ గలుగఁజేయుము భవ! కైకొని నేనుజేయు ప్రణతిశతంబుల్,,

వ॥ అనియిట్లువేఁడుకొనిన భగవంతుండగు త్రిపురాంతకుండు తదస్త్రమం
త్రంబుల దయచేసి ద్రుతంబ యయోధ్యకరిగి ౩౬౯

తే॥ "శౌర్య మౌదార్యముం గల్గి తేజరిలుచు నిజకులం బుద్ధరించెడి నేర్పుగలుగు
యుష్మదాత్మజుఁ డొడయఁడైయుండఁగలఁడయోధ్యకింక నజాపాల! యోనృపాల!

కం॥ నీవరుదెంచుము నాతో భూవర! కైలాసమునకుఁ బోవుద, మేత
ద్దేవీకుండ సముద్భవ పావనజీవనముఁజొచ్చి పదిలుఁడవగుమా, ౩౭౧

చం॥ మఱియొకఁ డెవ్వఁడేనియును మాఘపు శుక్లచతుర్దశిం బరా
త్పరను భజించి భక్తిమెయిఁ బావనమైన యిదం జలంబులన్
బరుగునవచ్చి చొచ్చి యటఁ బ్రాణములం ద్యజియింప హాటకే
శ్వరుఁడగు నాదుసన్నిధికిఁ జయ్యనవచ్చు మహీపురందరా! ౩౭౨

తే॥ స్నానమేయగుఁగాక యీజలములందు నేజనుండాచరించు మహీతలేశ!
నూటయొనిమిదివిధముల మేటిరుజలుగూడ నాతని మూడగూడ వెఱచు,,

వ॥ అనిపలికి పరమేశ్వరుండు భార్యాసహితంబుగం దన్నృపాలకుం గొం
పోయి యయ్యాజంబులతోడను నాయస్త్రంబులతోడను దేవీకుండసముద్భవంబులగు
తజ్జలంబులం బ్రవేశించి నరదేహంబుతోడన స్వమందిరంబునం జేర్చె, జరామరణ
వర్జితుండై పాతాళంబున నాహాటకేశ్వరదేవుం బూజించుచు నేఁటికిని నాతం డం
దుండుచున్నవాఁడు, పరమేశ్వరియగు నాదేవి తన్మహీశునిచే శ్రద్ధాపూతచిత్తం
బున స్థాపింపఁబడి యివ్విధంబున నుద్భవిల్లినది. ౩౭౪

దశరథశనైశ్చరసంవాదము

సీ॥ తలఁచినయపుడెల్ల బలువిమానంబుపై సురలోకమున కేగువాఁ డమరఁగలిగె
బంధుమిత్రులతోడ బలభిదౌజునితోడ సల్లాపముల సల్పఁజాలె నెవఁడు
రోహిణి భేదించు సాహసికల శనైశ్చరు నోర్చి యెవ్వాఁడు జయముగాంచె
రావణు దునుము నారాయణుం డెవనికిఁ దాఁ జతుర్వ్యూహముల ధరజనించె
నట్టిదశరథుఁడు తదాత్మజుఁ డోడయుఁడై యేలుచును స్వరాజ్య మోలివచ్చి
హాటకేశ్వరమున హరి కొక్క ప్రాసాద మేర్పఱచి యధిక మెలమిగూర్చి

వ॥ ప్రతిష్ఠించి యొక వాపిం ద్రవ్వించె, ఆ రాజవాపియనం బరమఖ్యాతి గాంచిన దానితీరమందుఁ బంచమీదినంబునను విశేషించి పితృపక్షంబునను శ్రాద్ధమాచరించు ద్విజుండు సత్సమ్మతుండయ్యెడు॥ నని యిట్లు సూతుండు వచించుటయు శౌనకాదు లిట్లనిరి.

తే॥ "రోహిణీరూపశకటంబు సాహసమున భేదమొనరించు సౌరి నామేదినీశుఁ
డెగతి జయించె? శౌరికి నెవ్విధమునఁ బ్రమదము జనింపఁజేసె? చెప్పవె మహాత్మ!"

వ॥ అనియిట్లుపలికిన నప్పౌరాణికుండు

సీ॥ పరిక్రాఁ బండిన నాకపంటకై దుక్షీరంబు లిచ్చుచు గోగణం బెలమిగాలిపెఁ
గంకెకొట్టిన మానికలకొలందిగ రాలెఁ బండి ధాన్యంబులు పైరుగముల
నెదఁదలంచిన వచ్చి యిష్టప్రకారంబు వర్షించెఁ బొలమ్ముల వారిదములు
రహిఁ బెరింగిన చెట్లమ్రాఁకులు ఫలియించె నిత్యకాలమున కన్నిఋతువులందు
లేశమును గొఱంత లేక లోకము సదా యనుభవించె సౌఖ్య మగ్గలముగ
ధర్మవేత్తయైన దశరథసమ్రాట్టు తా స్వధర్మమునను ధాత్రి నేల,

వ॥ అంతఁ గొంతకాలమున్నన నమ్మహీపతికి దైవజ్ఞులచే

కం॥ "రోహిణి భేదింపంగలఁ డీహాయనమునను శని మహీశ్వర! యటుపై
బాహుళ్యమైన క్షుత్తున నాహతమయి సర్వలోక మలపటపడెడిన్,

తే॥ పదియు రెండుశరత్తులు భయదమగను వర్షములు లేకయుండు నిన్వసుధమీఁద,
భూతలంబంతయును నంత భూమిపాల! విగతమానవమైపోవు వేయునేల"

వ॥ అని వచింపఁబడుటయు నయ్యొకిమీఁకు కుపితుండై తొల్లి సంతుష్టుండగు శక్రునిచే నీయఁబడిన కామగవిమానంబు నధిరోహించి సూర్యచంద్రపథంబులు దాటి నక్షత్రసారథియగు శనైశ్చరు నొద్దకేగి ధనుస్సును సజ్యంబుచేసి బాణమారోపించి యధోముఖుండగు నతని యెదుట నిలువంబడి

తే॥ "వదలిపెట్టుము రోహిణీపథము మంద! వదలకుండిన నానతపర్వ మస్త్ర
మంత్రసహితము నిశితాగ్రమానితంబు నైన శరమున యమునింటికనుతు నిన్ను"

వ॥ అని పలికిన నతండు వెఱఁగందుచు నిట్లనియె,

తే॥ "సురలు కనుఁగొనలేనియుఁ జోర నశక్య మస్మదీయాస్త్రము నోర్వంప, నట్టిదాని
నడ్డగించుచునున్నాఁడవు కటకట! వచ్చి యెవ్వఁడవో నీవు చెప్పవయ్య యుద్ధతేజ!"

వ॥ అనియిట్లు ప్రశ్నించిన దశరథుం డిట్లనియె,

కం॥ "నేను రఘువంశజాతుఁడ, నా నామము దశరథుండు నాఁ జెప్పఁబడు నో
భానుసుత! యజమహీశుని సూనుఁడ, నిన్నడ్డగింపఁ జూచుచు నుంటిన్,"

వ॥ అనియిట్లు పలికినవిని మందుండు

తే॥ "లేదు సంబంధ మరయుచో లేశమేని నాకు నీతోడ దశరథనరవరేణ్య!
యేల కోపంబు వహియించి యిట్లు నీవు మార్గమరికట్టితో కాని మదికి రాదు"

వ॥ అని ప్రశ్నించిన రాజిట్లనియె,

తే॥ "రోహిణీసంభవంబగు తారహించు శకటమును భేదింపఁగలవని జ్యౌతిషికులు
చెప్పియున్నార లిప్పుడు, చిందుపడప పర్జి వర్షింపఁడనికూడ వారలనిరి,

ఉ॥ వృష్టినిరోధమాటయును వెంటనె యన్నము లేక భూప్రజల్
నష్టిని బొందఁగాఁగలరు, నాశము వాటిలు వెన్క దేవతా
భీష్టముదీరనట్టులుగ నెందు మఖంబులు గావు కాన నీ
దుష్టతకోర్వలేక యిటు క్రోధమునఁ దడ్డమువచ్చితిం జుమీ"

వ॥ అనియిట్లు వచించిన శని యిట్లనియె,

ఆ॥ "ధనము పుత్ర! నీవు దయ్యాన యింటికి, వచ్చె నీదుకడకు నాకుఁగూడ,
యుష్మదీయవీర్య మొసఁగిన సంతోష మన్యదీయ మొసఁగదయ్యె నాకు,

ఆ॥ పలిపియుండఁ జీవు పలిపినపని యెంతవాఁడుగూడ నింతవఱకు వేఁడ!
సులుపఁజాలఁ డింకఁ జను దేవతఁగల్గు మర్త్యులందు మఱి యమర్త్యులందు,

ఆ॥ ఊర్ధ్వదృష్టి వెట్టి నాయకుఁడ! యీవరకుఁ బాత కల్లకిందులైన నేను,
భస్మమగును దగులఁబడి యెటు పెట్టుచో నెదిరియు క్షణమునందె, నేమిగలము,

కం॥ పుట్టియుఁ బుట్టకయును పే మోట్ల మునులు తండ్రి పకరణ లండుదున నే
పెట్టితి మాయకదృష్టులు, నట్టి విదగ్ధంబులయ్యె నయ్యనియంతల్,

ఆ॥ "చూడవలదు నీవుసుత! యెంతమాత్రము మిన్నువిఱిఁగివచ్చి మీఁదఁబడిన,
నిలువవలయు నిట్టినియమంబునందున నంబనుడి ప్రమాణమయ్యె నేని"

తే॥ అని నివారించె నాతల్లి యవనిపాల! యీవొనర్చినపనిచూడ నెవ్వరికిని
సాధ్యపడనిది, నావల్ల సంభవించు నికుము నణియింపకేవచ్చి తింతవఱ్ఱ,
తే॥ కాన గోహిణి భేదింపఁగడఁగ నిఁక యుగశతంబులైనను యుష్మదుక్తరీతి,
వరమువరియించు మిచ్చెదధాత్రీపాల! తగుసు దగసంచు నెంచ కెంతటిదియేని''
వ॥ అనవుడు దశరథమహీవల్లభుండు
ఆ॥ ''నీదువాసరమున నెమ్మి నభ్యంగనమాచరించుకొనెడి భాగ్యజనుల
నురల వాసరంబువలెంచుమనుజుకును బీడచేయకుండఁ బెంపవలయు,
తే॥ తిలలహోమంబొ తనశక్తికొలఁది నీనువాసరంబున నిచ్చుభూప్రజల నెట్టి
కష్టములఁగూడ రక్షింపఁ గార్య మీవు పూనవలె నబ్జమిల్లను భానుతనయ!
తే॥ నీవు గోచారపీడను సమ్ప్రనవుడు యుక్తసమిదతుతెపుఁ దిలహోమకర్మ
ములు భవద్వారమునసల్పు నవగ్రహతినిమును పేడంబ్లయర్థ మోశని! కరుణను''
వ॥ అని కోరుకొనిన శనైశ్చరుండు నల్లెనని నిట్లు,

—* దశరథకృతసముద్యోగము *—

శా॥ నాఁటంగోలెను రోహిణీశకట మేనాఁడున్ విభేదింపఁ దా
ఖేటశ్రేష్ఠుఁడు, గ్రహప్రవృత్తినరుసన్ గర్వాణనాథ శేఖ
పేటింజేయుడు నాఁడెంతయును సంప్రీతాత్మలంబోయి వా
గ్ధాటీనిర్జితఘోటవేగుఁడగుచుం దద్భూపుతో నిట్లనున్,
కం॥ ''కడువింతచైనమియ్యది యొడయఁడ! యెటువంటివాని నొనరించితివీ,
వెడఁదను గోరిచుటకే బెడదఁబగుచెయ్యిచేసి పేర్గాంచి తిలన్,
కం॥ అందుననుండియు యతిముదమందితి నీయెడలనే నిలాధిప! కాన
డెందమునందలికోర్కులు సందియమందకయిచింపు సత్వర మిత్తున్''
వ॥ అనినవని దశరథుండు
కం॥ ''నీతోడమైత్రి నా కత్యంతతమైయుండవలయు నఖిలక్రమలన్,
భ్రాతృసుతాదులకుంబలెఁ బ్రీతిదమైయది క్రమమునఁ బెరుగఁగవలయున్''
వ॥ అనిపలుకుటయు నింద్రుండు వెండియునిట్లనియె,
ఆ॥ ''అట్లెయుండుఁగాక యవనీశ! నాతోడ శాశ్వతముగనీకు సఖ్యభావ,
మరుగుదెంచుచుండునది నాదుసన్నిధి కహరహంబు స్నేహ మగ్గలముగ''
వ॥ అనిపలికి సహస్రాక్షుండు త్రిదివాలయంబున కరుగుటయు దశరథుం
డునుం జని స్వీయాహర్మ్యంబున సంతుష్టాంతరంగుండై వసించుచు శనైశ్చర కృత
భయంబునుండి జగంబును రక్షించి యపారమైనకీర్తి నార్జించి సంస్తూయమానుం

డయ్యె, నాటఁగోలె నాతండు నిత్యంబును సాయమాహ్నికము నిర్వర్తించి దివం
బున కరుగుచును నచ్చటఁ బెద్దయుంబ్రొద్దు వసించుచును దానాదివిహితమైన గం
ధర్వగీతంబును దేవర్షిముఖోచ్చరితంబులగు విచిత్రగీతంబులను వినుచును స్వయం
బుగం గీర్తించుచును హంసబర్హిణాదిశోభితంబును మనోహరపతాకలచే సర్వత్ర
విభూషితంబును నగు విమానం బధిరోహించి నిజమందిరమునకుఁ గ్రమ్మఱుచుం
డువాఁడు, స్వర్గంబునుండి నిజాలయంబున కరుగునప్పుడెల్ల నతఁడు గూర్చుండిన
యాసనంబు మహేంద్రాదేశంబున జలప్రోక్షితంబగుచుండెడిది, యది యాతఁ
డెఱుంగఁడ, యొకానొకదివసంబున నారదముని వాక్రుచ్చిన నాత్మజ్ఞానియగుట
హృదయంబున నధర్మంబూహింపక యథాపూర్వంబుగ స్వలిసంతోషంబున నమ
రాలయంబున కరుగుచు నొకనాఁడు తడవుండి లేచివచ్చునెడ గృహాంతరప్రవిష్టుం
డై తానుగూర్చుండిన యాసనమువంక గనుగొనుచుండఁగనా సేవకుఁడు జలంబుల
సంప్రోక్షించె, నందుల కమ్మహీపతి దేవేంద్రునకడకుం జని

ఆ॥ "భూమిసురులఁ బట్టి పోకార్చియుంటినో, వారి యాజ్ఞమీఱి వర్తించితినొ,
యెందుకనుచు నిట్లు లేచిపోవుచున్న యాసనముపైన నీళ్ళు చల్లఁబడుట,
ఆ॥ దానమిచ్చి పిదపఁ దాపఁబు పడితినో, యాడరానిమాటలాడినానొ,
ధరణిసురులయెడలఁ దప్పు మిగచ్చెనో తెలుపుమయ్య యిట్లు సలుపుటకును,
ఆ॥ బవరమందుఁ జొచ్చి పగరకు వెన్నిచ్చి పాతివచ్చితినొ యధీరుఁడగుచు,
దైన్యభావమూని తచ్ఛత్రువుల కాళ్లపైన వ్రాలినానొ ప్రాణభీతి,
సీ॥ బలియురు దుర్బలప్రజ బాధ నెట్టిరో, దొంగలుపడి యూళ్లు దోచుకొనిరొ,
స్త్రీలను బూరుషు లొల్లుపంగఁ గడఁగిరో, వర్ణసాంకర్యంబు వాటిలినదొ,
దుర్జను లెవ్వరిల దూషించుచుండిరో, చెలరేగి శిక్షింప సిద్ధమయిరొ,
దొరకిన దుష్టతస్కరుల లంచముదిని వదలివైచినవారొ మదధికృతులు,
కనులవెంట నీళ్లు గార్చుచుండిరో యంగలార్చి దీను లన్యహంబు
నస్మదీయరాష్ట్రమందున నిటువంటి యేయకార్యకరణ మేడుపడెనొ,
ఆ॥ సాధ్వసమున వచ్చి శరణన్నమానవుఁ బ్రోవకుండ నవలఁ బుచ్చినానొ,
యొకని దేని వెన్ను నెఱిచి దృష్టిగా మోసపిన్నానొ యుడిమ మేలటంచు,
ఆ॥ నాగృహంబునందునను నిత్యకరణీయమైన దైవపిత్ర్యకాదులందు
నెద్దియేని లోప మేర్పడియుండెనో, యేయఘంబు కృతము యెఱుఁగనైతి,
ఆ॥ చూచిచూడనట్లు క్షోణిజనంబుల వృత్తిమునను పేక వెట్టినానొ,
యేమిచేసినానొ, యేటికిఁగ దిగింతొ యస్మదాసనంబు, నాజ్ఞయిమ్ము."

వ॥ అని ప్రశ్నించిన దేవేంద్రుఁడిట్లనియె,

సీ॥ స్వర్వాసయోగ్య తాపకదివ్యదేహంబు స్పృశియింపఁగలుగు నెవ్వజనరజము,
పూజ్యమైయున్న నీరాజ్యంబునందునఁ గావింపఁబడునట్టి కల్మషంబు,
సాధురాజన్యవిస్తారితంబైన నీయన్వయం బగునాకో యఘవృతంబు,
పండితపదధూళిపావితంబైన నీభవనంబునం దున్నె పాపవార్త,
స్వామిభక్తిఁ గలిగి చరియించు భవదీయభృత్యులందుఁ గొల ప్రవిష్టమగునె,
అయినను ద్వదీయయాసన మపేక్ష్యమగుటకున్న బీజ మవధరింపు,

ఉ॥ పుత్రవిహీనతం బొగులు భూప్రజకుండవు సద్గతు ల్నిజం,
బీత్రిదివం బగమ్యము, పితౄణమునంబడియుందువు, వారితోఁ
బిత్రిమరు ల్విరోధమును బెంచుకొనంగల, రెప్డు తజ్జను
ల్పుత్రులఁ గాంతు రప్పుడది పోయెడు, నేమివచింతు నీకిఁకన్?

కం॥ నీవును బితృఋణముక్తిని గావింపకయుంటివి, వట్లు గావున నిత్యం
బీవిధి నీయాస్తరణము క్ష్మావర! యభ్యక్షితంబు సల్పఁగఁ బడెడిన్,

తే॥ కానఁబున్నామనరకంబుగడచుపొంటెఁ బుత్రకులఁ గాంచుటకుఁ గానుబూనుమీవు
సద్గతిం బొందవలెనందు స్వాంతమందుఁ దలఁచెదేని మహీనాథ! తప్పకుండ"

వ॥ అనిట్లు వాక్రువ్వఁబడుటయు దశరథుండు మహాదుఃఖయుక్తుండై సిగ్గుచేఁ దలవాంచి సహస్రాక్షు వీడ్కొని నిజపురంబగు నయోధ్యకుంజని తత్క్షణమ స్వరాజ్య మమాత్యుల కర్పించి

ఉ॥ "పుత్రులుగల్గుదనకఁ దపముం బొనరించెదఁ బోయి కావునన్
మిత్రము! లేను వెండియును మీసవిధంబునఁ జేరునంత కీ
ధాత్రిఁ గడుం గడంకను యథావిధి నేలుచునుండుఁడయ్య మీ
పుత్రులఁబోలె నెల్లప్రజఁ బూర్ణకృపం గనుగొంచు నిచ్చలున్"

వ॥ అనివక్కాణించిన మంత్రులిట్లనిరి,

తే॥ యుక్తమైనద నీచేయు నుద్యమంబు, పుత్రకులు లేనితర్వాతఁ బూరుషులకుఁ
బ్రాజ్యసామ్రాజ్యములతోడిపనియదేమి, ధనముతోనున్న పనియేమి తలఁచిచూడ

తే॥ మేముపాలింపఁగలము నీమేటిరాష్ట్రి, మీఘు సుఖముగఁ జని భవదీయజనకు,
డిద్ధతపమున సంసిద్ధినెనసినట్టి స్కందనగరిఁ దపోనిష్ఠ సలుపు మనఘ!"

—* రాజవాపీమాహాత్మ్యము *—

వ॥ అనియిట్లు మంత్రులచేఁ బనుపంబడి దశరథుండు హర్షపూర్వకంబుగా హాటకేశ్వరంబునకరిగి పుణ్యోదకంబగు తత్రత్యకుండంబునను నన్యతీర్థంబులను గృ

తావగాహుండై వెనుక జనకుండు ప్రతిష్ఠించిన యమ్మవారి కోవెలకును ముఖ్యంబు
లగు నితరాలయంబులకును జని భక్తియుక్తంబుగం బరిపూజించి దేవదేవుండగు
త్రివిక్రమున కొక దేవళంబు గట్టించి తత్ప్రతిమ నందు స్థాపించి తదగ్రతలంబున
స్వచ్ఛోదకపూరితంబును సోపానపంక్తియుక్తంబును సాధుప్రశంసితంబును నగు నడ
బావిం ద్రవ్వించి తజ్జలంబుల దైవతాభిషేకాదు లొనరించుచు బహుప్రకారంబులc
దీవ్రతపం బాచరించుచుండుటయు వేయియేడులకు విష్ణుండు తుష్టుండై విబుధో
పేతంబు విహంగాధిపు నధిష్ఠించి విచ్చేసి దర్శనమిచ్చి

కం॥ "సంతోషము పెట్టితి వత్యంతము నను వత్స! వరము నడుగు మిడెద నీ
స్వాంతమునం గలగ్రుచ్చు రవంతయు శంకింప కేమొ యంటి నటంచున్"

వ॥ అనినవిని దశరథ మహారాజిట్లనియె,

ఉ॥ "పుత్రులcగూర్చి యీతపము పూనికి యంతయుc గానc బంకరు
ట్పుత్రిసు నేత్రి! చక్రిధర! వంశవివృద్ధిదులైనయట్టి స
త్పుత్రులనిమ్ము, నీదుకృప పూర్తిగనుండుటc దక్క శ్రీకి నే
మాత్రము లోటువాటిలదు సద్గృహమందున వాస్తవంబుగన్"

వ॥ అనినవిని శ్రీమహావిష్ణుండు

ఆ॥ "ఏను నీయింట నవతారమెత్తనుంటి దేవకార్యార్థమై నాల్గుతీరులుగను,
వీటికింజని తాతలనాcటినుండి యుండియుండిన రాజ్యంబు నోముపొమ్ము"

కం॥ నీవు వినిర్మించిన నడబావియు లోకమున రాచబావియనంగన్
దా విఖ్యాతిcగాంచెడు భ్యాపల్లభ! నేcటినుండి స్వచ్ఛజలంబై

కం॥ ఈరాజవాపిc బంచమి నీరాడి సుదర్శ కర్శ నెఱవేర్చి పి
తౄరాధన మర్ధాంతము కోరిక మెయి జరుపువాcడు కొడుకులc బడయున్"

వ॥ అనియావతిచ్చి యంతర్ధానంబునొందిన నారాజును బ్రహృష్టవదనుండై
యింటికరిగె, నంత నల్పకాలంబునకు నాయనకళత్రత్రయంబున లోకవిఖ్యాతం
బగు పుత్రచతుష్టయం బుదయించెc, గౌసల్యయను మంగళాంగి తజ్జ్యేష్ఠభార్య,
యాపెయందు రాముండును గేకయియను కనిష్ఠపత్నియందు భరతుండును సుమి
త్రియను మధ్యమ జాయయందు లక్ష్మణశత్రుఘ్నులును వరవర్ణినియగు మఱియొక
కన్యకయు జన్మించిరి, శతక్రన్యకం బుత్రహీనుండగు లోమపాదునకొసంగి యిట్లు
దశరథుం డానృణ్యంబువడసి పితరుల స్వర్గంబునకనిచి కృతకృత్యుండయ్యె,
నంత రాముండు దేవకంటకుండును దుర్ధర్షుండును నగు రావణుం బరిమార్చి స్వార

భూమపీఠంబలంకరించి యిచట రామేశ్వరుని లక్ష్మణేశ్వరుని సీతాదేవినిం బ్రతిష్ఠించె” ననిసూతుండు వినుచుటయుఁ ఋషులిట్లనిరి,

—* శ్రీరామునిసన్నిధికి దుర్వాసుఁడువచ్చుట *—

తే॥ “ఇచట శ్రీరామునిచేత రామేశ్వరుండు సీత లక్ష్మణుఁడును బ్రతిష్ఠింపబడిరి
యనుచు నీచేత నెయ్యదివినఁబడెనో యయ్యది నుహాకరుద్ధమై యగపడిరెమహా!

శా॥ రాముం డల్ల విదేహరాజతనుజారత్నంబు సౌమిత్రితో
రా మోదంబునఁ గానకేగి యిదె క్షేత్రంబుఁ బ్రవేశించి స
త్ప్రేమాపాదకతం దనర్చెడి గయాశీర్షంబునన్ శ్రాద్ధమున్
నేమం బొప్పఁగఁబెట్టె లక్ష్మణుఁడు తా స్నేహార్ఘ్యతుండౌటకున్

ఆ॥ అలుకఁబూని మగుడనడవికిఁజనెనంచుఁ జెప్పియుంటి పూర్వ, మప్పుడిటఁ బ్ర
తిష్ఠసలిపెనంచుఁ దెలిపెద విపు, డిందు సందియంబుగలిగెఁ జాలమాకు”

వ॥ అనియిట్లు ప్రశ్నించిన రౌమహర్షిణి మఱియు నిట్లనియె

కం॥ “ఇందున నా కించుకయును సందేహము లే, దదేమొ జనియించెనుమీ,
కందున విశేషముగ మీకుం దెలిపెద వినుఁడు శ్రద్ధ క్షోణీదేవుల్!

వ॥ ఈ క్షేత్రం బనాదిసిద్ధం, బెన్నటికిని నశించునదికాదు, రఘునందనునకు సౌమిత్రితో విరోధంబు వాటిల్లిన దొకదినంబును దుఃఖితుండై యత్యంతభక్తి రామేశ్వరుం బ్రతిష్ఠించిన దొకదినంబును నైయున్నయవి” యనవుడు వెండియు నమ్మునీంద్రులు

కం॥ “ఏకాలప్రదినమున నిక్ష్వాకుకులాభరణుఁ డటకుఁ జనుదెంచెనుదా?
లోకారాధ్యుఁడయిన యా జ్యాకాంతున కేమిదుఃఖ మాగతమయ్యెన్?”

వ॥ అనియడిగిన సూతుండు వెండియునిట్లనియె,

కం॥ “లోకాపవాదభయమునఁ గాకుత్స్థుడు సీతవిడిచి క్రతుసిద్ధికిఁగాఁ
బ్రాకటసువర్ణసీతాస్వీకృతి రాజ్యంబుచేసెఁ జిరకాలంబున్,

వ॥ అట్లమ్మహాభాగుండు భార్యాంతరంబుం బరిగ్రహింపక పదునొకండువేలయేండ్లు బ్రహ్మచర్యంబున నిహతకంటకంబుగా రాజ్యంబుసేయుటయుఁ దత్సదనంబునకు దేవదూతచనుదెంచి

ఆ॥ “నిర్జరాధిపుండు నీపాలికనిపెన, న్నట్లుగాన లక్ష్మణాగ్రజన్మ!
మంతనముగవచ్చి మత్సమావేశంబు చేయవలయునిచట శీఘ్రమిపుడు”

వ॥ అని వాక్రుచ్చిన రఘునందనుం డతిరహస్థలంబునంజేరి యాదూతతోడి

సంభాషణ ముపక్రమించఁగాని యచ్చోఁగూడ హితులు పెక్కండ్రు కూడుటం జేసి రహస్యంబు పొసఁగదయ్యె, నంత నాదూత యేకాంతంబునఁగూడ సముపస్థితం బగు జనసంసర్గంబు నాలోకించి కోపావిష్టుండై నవ్వుచు నిట్లనియె,

క॥ కోఁఅలుతీసిన సర్పముతీరునను మదంబుదిగిన ద్విరదముభంగిన్
ధారుణిఁ బరిభూతుండగు సాకెకుఁ బ్రియచేత మాటసాగని ప్రభువున్,

క॥ భవదాజ్ఞ జనులమీఁదను లవమేనియు లేదు, తెలిసె లక్షణమెల్లన్,
దివిషన్నాథాలాపము శ్రీవణింపఁగ లేకపోతి రఘువర! యొంటిన్''

వ॥ అనినవిని రాముండు కోపసంరక్తనయనుండై మొగంబున మూఁడుముడ తలువడ లక్ష్మణుం గనుంగొని

ఆ॥ ''ఇచటఁగూరుచుండి యీయనతోడ నే మాటలాడుచుండ మధ్యమందు
నెట్టివెయ్యుఁడేని యేతెంచఁగూడదు, వచ్చెనేని దుర్గింతు వాని నేన,

ఆ॥ అట్లు వానిశిరము నవనికి బలియీయకుండ నేను మిన్నకుంటినేని
పుణ్యపురుషులేగు పూజ్యంపుగతులకుం దప్పువాఁడ, నిజముచెప్పినాఁడ,

క॥ ఈరీతిఁదెలిసి రాజద్వారంబునయందునీవు వర్తిలవలయున్,
ఘోరంబుగాగ నిపు డెవ్వారికి నాచేతినుండి వధలేకుండన్''

వ॥ అనినవిని శుభలక్షణుండగు లక్ష్మణుండు ''చిత్త'' మని రాజద్వారంబు నిర్జనంబుగావించుటయు దేవేంద్రునియొక్కయు స్వర్గవాసులగు నితర దేవతల యొక్కయు నా దేశంబు రఘూద్వహునకు నివేదింపఁదలఁచి దేవదూత యిట్లనియె

ఉ॥ ''నీవిల రావణాసురు ననిం దెగటార్ప జనించినాఁడ, వా
రావలుఁడుం ద్రిలోకజనకంటకుఁ డింతకుఁ గూల్పఁగాఁబడెన్,
దైవతకార్యమంతయును దృతకృతమయ్యెను, గాన సర్వదే
వావలియున్ సనాథముగనయ్యెనుఁ గాత మికన్ రఘూద్వహా!

ఉ॥ ఈవొనరింపనున్నపని కొంతయు నడ్డొనరింపఁగూడ దో
శ్రీకర! తావకీనమగు చిత్తమునన్ రుచియించెనేని యీ
దేవతలం గృపార్ద్రనవదృక్కులఁజూచి కరంబు నింద్యమా
ష్మాకలయంబుఁ బోవిడిచి స్వర్గముఁజేరఁగరమ్ము చెచ్చెరన్''

వ॥ అనియిట్లు విభక్తంబునంజేరి దేవదూత రామునకు సురసందేశము విన్న వించుచుండ దుర్వాసుండు క్షుధావిష్టుండై చనుదెంచి ''రఘూత్తముం డెక్కడ నెక్కడ'' నని యడుగుటయు లక్ష్మణుండు వినయావనతుండై

ఉ॥ "తన్నరనాథవర్యుఁ డొకదైవతకార్యములోన వ్యగ్రుఁడై
యున్నకతంబునన్ మహిసురోత్తమ యొక్కముహూర్తమాత్ర మీ
విన్నియ విశ్రమింపుఁడు మదీయను విన్నప మాలకించి మా
యన్న సుపర్వదూతకు సమస్తపుటుత్తరమిచ్చి వచ్చెడిన్" ౪౬౩

వ॥ అనివిన్నవించిన దుర్వాసుండిట్లనియె. ౪౬౪

కం॥ "చెచ్చెరవచ్చిరఘూత్తముఁ డిచ్చో మాకనులఁ బడకరేే యుండినచో
నిచ్చెదశాపం బిప్పుడ యచ్చపుఁగులమెల్ల ధ్వంసమయ్యెడిరీతిన్" ౪౬౫

కం॥ ననుదర్శించుటకంటెను ఘనమైనవికావు తక్కఁగలకార్యము లో
యన భిక్షు! వ్యర్థముగ మీపోనరించెడిపనినిగూర్చి భూషింతుకడున్ ౪౬౬

వ॥ అనినవిని లక్ష్మణుండు వంశక్షయంబునకంటె నొక్కండమడియుటయ
మేలని నిశ్చయించి రామసన్నిధంబునకుం బరువెత్తి కృతాంజలియై. ౪౬౭

కం॥ మీదర్శనమొనరింపఁగ నాదుర్వాసుండు ద్వారమందున నున్నాఁ
డో దేవ లోపలికిరాఁ దాఁ గోరపడుచున్నవాఁడు తతనుగు క్షుధచేన్ ౪౬౮

వ॥ అనిమనవిచేయుటయు రఘురాముండును దేవదూతం గనుంగొని యిట్లనియె

కం॥ చనిచెప్ప నాదుమాటగ ననిమిషనాథునకు నిశ్చయంబుగ నీవో
యనఘుఁడ యత్త్రాంతమునకు, ననుచెంచెద నేను నీదుసన్నిధికనుచున్ ౪౭౦

వ॥ అనియిట్లాలింపనిచి వానిని లోనం బ్రవేశపెట్టుమని లక్ష్మణున కాజ్ఞా
పించి యభిముఖంబుగంజని యర్ఘ్యంబొసంగి శిశ్వాదాచరితప్రణాముండై హర్షగద్గద
స్వరంబున నమ్మునికిట్లనియె ౪౭౧

కం॥ స్వాగతమునీకు మునిసుస్వాగత మోమౌనిచంద్ర సద్గుణసాంద్రా!
యీగజగఘతురగాదిక మీగురువిభవంబు నీద యీరాజ్యంబున్ ౪౭౨

శా॥ నాపైనన్దయయుంచి కైకొను మునీంద్రా! వీనినన్నింటి, ని
ష్పాపంబైనది మద్గృహంబు త్రిజగత్సంపూజ్యమానుండవౌ
నీపాదంబులధూళిపాతి, యయితిన్ నేధన్యుఁడన్, సత్తప
శ్శ్రీపూతాత్ములరాకనుండి యెటసంసిద్ధింప దిర్ధారుణిన్ ౪౭౩

వ॥ అనియిట్లుపలుకుటయు నమ్మునిశ్రేష్ఠుండు ౪౭౪

కం॥ చాతుర్మాస్యవ్రతమును నీతాహారముగఁజలిపి విపులబుభుక్షో
పేతలమైఁ జనుదెంచితి సీతాపతి! యశనకాంక్ష శ్రీమద్గృహమున్ ౪౭౫

ఆ॥ కాన భోజనంబు గావలయును నాకు, సిద్ధపరుపుదాని శీఘ్రమీవు,
అన్నివదలుకొన్న సన్యాసివానికి లేదుపని భవద్ధనాదికమున, ౪౭౬

క॥ అనివార్యక్రుచ్చిన రఘునందనుండు బహువిధమ్ముస్తానంబుల భుజియింపఁ జేయుటయు.

—♦ లక్ష్మణు సర్వాగ్నానంతరము రాముఁడు కిష్కింధకరుగుట. ♦—

ఉ॥ ఇమ్మెయి రామభూమిభుజు నింట సమర్పితమైనపుట్టి దా
కమ్మనివంటకమ్ము లనకమ్మనఁబట్టినయంత నిచ్చమై
నెమ్మెనిగం బసాపడి మునిప్రవరుండు శుభానువాదపూ
ర్వమ్ముగ వెళ్లిపోవుటయు వైశ్యమ సంభృతతీక్ష్ణఖడ్గుఁడై ౪౭౮

వ॥ లక్ష్మణుండు రామునితో నిట్లనియె. ౪౭౯

కం॥ ఏనత్తడమ్ము గొని నాతల ఖండించుము మనవినాధ! నడిఁ బ్రతి
జ్ఞాతంబగునీవచనంబేకార్యంబు చేత నీకేతివదా॥ ౪౮౦

వ॥ అనియిట్లు వచియించిన రాముండంతఃప్రవిష్టుండగు పురుషు హతను గావింతునని తామునర్చిన ప్రతిజ్ఞ యెట్లు తీలకుఁ జ్ఞప్తికిఁదెచ్చుకొని వ్యాకులితాంతరంగుండును బాష్పపూరితనేత్రుండును నై పన్నగంబుభంగి బుసకొట్టుచు దీనవదనుండై యుండుటయు సౌమిత్రి వినయావనతుండై యనియె. ౪౮౧

ఆ॥ తనదుమాటఁదాను సత్యంబు సేయుటే పరమధర్మ మెల్లప్రజల కనని, నందు భూమిపాలు సత్యంతమగుశ్రద్ధ దీసికొనఁగవలయు దీనియందు. ౪౮౨

శా॥ ఏనుగా నూరియు మాటలాడకొనుచో నిచ్చోటికే తెంచున
వ్వానిం గూల్చెద నేన, లేనియెడలం బాపుండనై పోదు, నం
చే నాకర్ణన సేయుచుండ ననియుం బేవ్రోవ భూ! కినకఁ మైఁ
గానగా సంయమిశాపభీతి నిట వేగగా వచ్చి నఁద్రుంపవా॥ ౪౮౩

వ॥ అనినవిని రాముండు బ్రాహ్మణులతోడను మంత్రులతోడను బెద్దయుం బ్రొద్దు లాలోచించి నగ్గదస్వరంబున నిట్లనియె. ౪౮౪

తే॥ వినుములక్ష్మణ! శ్రీరఘువంశజులమునుండి, నిన్ను త్యాగంబు సేసితి నేఁటితోడఁ
త్యాగమునరును వధయును దాంతవ్యముండదని సాధువులు చెప్పుచుందురుర్వి

కం॥ నీకునుఖముసాపేఁ జూడను, మాకు కదేశమునఁ బాడ నీన కటకేనిక
నీమనసువచ్చు చోటికిఁ బొమ్మ త్రిప్పయాసుండు కదు స్థిరయ యున్నన్. ౪౮౫

వ॥ అనినవిని లక్ష్మణుం డభివాదమొనర్చి యంగనాపుత్రమాత్రాదుల నేరి నామంత్రింపకయ యూత్మీయంబు యన్నగరంబు వెడలి సరయూనదిని స్నానమాచరించి శుచియగుచుఁ దత్తీరమునందలి వివిక్తప్రదేశంబునం బద్మాసనాసీనుండై యాత్మయం దాత్మనునుచి బ్రహ్మరంధ్రంబునుండి తేజోరూపంబును వినష్టించుటయు

వియద్గతంబగు నమ్మహాతేజంబును రాఘవుండు విలోకించి యాశ్చర్యంబున నేమి కియని యాలోచింపకుండంగ, నట్లు వైష్ణవంబగు తురీయభాగంబు లేచిపోవుటయు గతజీవకంబును గాష్ఠలోష్టసమంబును నై తచ్ఛరీరంబు శరయూపులినంబునం బడి యుండుటవిని విలపించుచు రాఘవుండు ససుహృదమాత్యంబుగం జని కరుణంబుగాఁ

సీ॥ ఎవనినన్వహము నాత్మీయప్రాణముకంటెఁ జొక్కంపుఁ బ్రియునిగా జూచుకొంటొ
యెవని నీవతిభక్తిఁ దవిలి యగ్రజుఁడంచు జనకయుత్పస్థానమం దనిచికొంటొ
యెవనిని భవదీయహృదయంబునందున నెంతె యఘునునిగా నెంచికొంటొ
యెవని సద్గుణగణాకృష్టునిగాఁ జేసి లలి నీదుసత్వమున నిలిపికొంటొ
యట్టినన్ను విడిచి హా వత్స! యొకఁడవ యెట్టులేగితయ్య యింద్రపురికిఁ?
బురము విడిచి కానకరిగెడియెడఁగూడ విడువ, విప్పుడెట్లు విడిచితయ్య? ౪౮౮

సీ॥ నను నాదు పెండ్లమును దినుటకుఁ బ్రయత్నించు ఘోరవిరాధునిం గూల్చినావు,
ఇంతటివాఁడయౌ నింద్రజిత్తునిబట్టి దురమునందునఁ దలసఱకినావు,
అస్మదనుజ్ఞమై నల్లశూర్పణఖకుఁ గొనకొని ముకుచెవు ల్గోసినావు,
క్రూరులౌ రాక్షసవీరులం బరిమార్పలలినాకు బాసటై నిలిచినావు,
తుదకుఁ బ్రాణములను వదలి యనాథవైఖరిని ధరణిమీఁద నొరగినావు,
అకట వత్స! నన్ను నగ్రజు విడనాడి యారుగ నెట్టులిష్ట మయ్యెనోయి? ౪౮౯

వ॥ అని జననీప్రముఖ సకలస్త్రీజనమధ్యంబునం జేరి బహుప్రకారంబులం బలవించుచుండ బ్రెగడలుసమీపించి ౪౯౦

కం॥ "ప్రాకృతజనునివిధంబున శోకింపకు రామచంద్ర! సుగతికిఁబనుపన్
లోకాచారవిధంబును గైకొని తగునౌర్ధ్వదైహికము చేయుమిఁకన్ ౪౯౧

కం॥ మృతనష్టాతీతములకు వితతగా వెతఁ జెందుదురు మ్రుదు విగతవివేకుల్,
మృతసుగు మున్నె మృతుసు సన్మతులకు, నష్టంబు మున్నె నష్టంబరయన్,,

వ॥ అనిపలికి యా లక్ష్మణకళేబరంబునిండం గస్తూరికాకుంకుమమిశ్రంబులగు చందనోశీరకుంకుమసుమ్ములును సుగంధయుతంబులగు మతికొన్నింటినిం జల్లి నూతన వసనంబులుగట్టి కుసుమంబులచే నలంకరించి చందనాగురుకాష్ఠంబులం బేర్చి చితిఁ జేర్పించి దక్షిణముఖంబుగా నందుఁజేర్చి నిప్పుముట్టించుటయుఁ బుష్పవృష్టియు నావెంటనె సకలదిక్కులం బ్రతిధ్వనిసేయుచు నొకశబ్దంబును నద్భుతంబుగా గగనాంగణంబునుండి బయలువెడలె, ౪౯౩

ఆ॥ "రామరామ! నగివరానట్టిపసికిపై వగచెదేలయిట్లు వ్యర్థముగను?
నాత్మవేత్తవైన యనుజునితనువిట్టు లగ్నిదగ్ధ మేలయాచరింతు! ౪౯౪

ఆ॥ బ్రహ్మవేత్తలయును బరమయోగులయును సన్న్యసించినట్టి సజ్జనులయు
దేహములకు నగ్నిదాహంబుగూడదం చనుచు ధర్మశాస్త్రమునను గలదు, ౪౯౫

ఆ॥ అవనిఁ బృథులకీర్తి నార్జించి మించిన యుష్మదవరజుం డనుత్తముండు,
బ్రహ్మరంధ్రమునను బ్రాణము ల్వెడలించి పడసియున్నవాఁడు బ్రహ్మపదము"

వ॥ "అనియిట్లాకాశవాణి వచించుటయు నమాత్యు లాకర్ణించి ౪౯౬

ఆ॥ వందురఁగూడ దిందులకుఁ, ద్వత్సహజన్ముఁడు సిద్ధుఁడైనవాఁ,
డెందులకింక నిందునికి? యేగుద మింటికి రమ్ము, గాచ నేఁ
తం దిలకించికొన్నఁ బెఱి తమ్మునిగూరిచి యూర్ధ్వదైహికం
బుం దలపెట్టు మర్థానిధి భూసురవర్యులనడ్గి చెచ్చెరన్ ౪౯౮

వ॥ అనివ కాకర్ణించిన రాముండిట్లనియె, ౪౯౯

ఆ॥ "లక్ష్మణుండు లేక లలిఁబాసి యింటికి నేమటంచువత్తు నేనుమరల?
నాతఁడెట్లువిడిచె నట్లేను బ్రాణము ల్విడుచువాఁడ, దివికివెడలువాఁడ, ౫౦౦

చం॥ కుశుఁడు మహాత్మజాతుఁ డిడుగో కొనుఁ డిచ్చెద, నాకిక్రియా
కుశలుఁడు, నాదు రాజ్యమునకుం దగువాఁడు, సమస్తలోకముల్
శిశువులఁబోలె మన్పఁగల శేముషివాఁడు, రుచించెనేని యీ
దృశునకు మీరు బానటయి రేలుఁడు పొందు మదీయరాష్ట్రముల్" ౫౦౧

వ॥ అనియిట్లుపలికి స్వర్గంబునకు గంతుకాముండై మిత్రుండగు విభీషణుం
దలంచుకొని ౫౦౨

ఉ॥ భక్తికిమెచ్చి యాఁడిదెఁ బట్టముగట్టితి లంకనేలుమం,
చుక్తవిధిన్ రవీందుభము లుండెడిదన్క నదట్లుకావు నే
యుక్తము కాని యాదృశసురయూథము క్రూరతమంబు, గాన సు
వ్యక్తముగన్ వరంబు సనివర్ధిలువారికి యొంచిచూచినన్, ౫౦౩

ఉ॥ సెంపువహించియుండిన విభీషణుఁ డాసురభావమూని నై
లింపగణంబు రావణునిఁబోలె నరాతులఁగాఁగఁ జూచుచోఁ
ద్రుంపకయూరకుండక సెహో త్రోవను వారలనిన్, మదీయవా
క్యంపద యప్పు వ్యర్థమగు, సత్యవిమూఢుఁడనౌదు నెంతయున్, ౫౦౪

కం॥ కావునఁ దన్నికటమునకు నేవేగంబోయి యెట్లు విబుధులతోడన్
దా వైరుధ్యము పూనఁడో యావిధమున బుద్ధిగఱపి యట నరుదెంతున్, ౫౦౫

సీ॥ అస్మద్విహితప్రాణ నుల హనూమంతుండు, దరిసింపవలయు నాపరమభక్తుఁ,
బ్రాణసఖుండు తద్భానుతనూజుండు సుగ్రీవుఁ, డాతనిం జూడవలయు,

సత్యాదృతికిఁ బాత్రుఁ డాజాంబవంతుండు, కడువృద్ధు నాతని గాంచవలయు,
నత్యంతసహకారి యంగదాభిఖ్యుండు, వీక్షింపవలయు నాయింద్రపౌత్రుఁ,
గుముదతారాదికపులింకఁ గొంతమంది కలరు భృత్యులు, వారలం గనఁగవలయు
నందఱం గనుగొని మాటలాడి ప్రీతి నటుపయిని వేలుపులప్రోలి కరుగవలయు''

వ॥ అని తడవుచింతించి పుష్పకంబు నాహ్వానించి యం దధిరోహించి త్వరి తంబుగఁ గిష్కింధకరుగుటయుఁ బుష్పకప్రకాశంబుం బొడగాంచి వానరులు రాఘవురాకం దెలిసికొని ససంభ్రమంబుగా నెదురేఁగి నగరంబునుండియె మోకాళ్లమీఁదఁ బుడమికొరగి నమస్కరించి జయజయశబ్దంబుల నీపార్శ్వంబునుండి యాపార్శ్వంబునకు నాపార్శ్వంబునుండి యీపార్శ్వంబునకు నురుకులు వెట్టం గడంగిరి, యంత రాముండును సత్వరంబుగా సర్వతోలంకృతంబగు పురంబు ప్రవేశించి కూరుచుండి పథశ్రమదీర్చికొనుచుండుటయు నవ్వానరులు ౫౦౭

ఉ॥ ''తేజముఁ బాసియున్నయది దేవ! త్వదాసన మేమిహేతు, వీ
యోజఁ గృశించియుండుటకు నొండొకకారణ ముండియుండెనొ,
భోజనమాచరింపనొకొ పొత్తుగఁ, జిత్తమియత్తలేని దు
ర్వ్యాజవిచారగమందనగు, వేళ్ళముసం గుశలంబకా ప్రభూ!

చ॥ పడలునఁదాల్పఁబడ్డ తోడవోయనఁ బాయకయుండునట్టి త
మ్ముఁడు కనుపట్టఁ డొద్ద శుభమూర్తి సుమిత్ర యనుంగుబిడ్డఁ, డె
ప్పుడు నిజపార్శ్వమందునను బొల్చెడి ప్రాణసమాన సీత, యా
విడయును గానరాదు, విన వేడుకయయ్యెడుఁ జెప్పఁగంగదే'' ౫౦౯

వ॥ అనియడిగినఁ దడవు నిట్టూర్పువిడిచి రాఘవుండు బాష్పపూర్ణేక్షణుండై యంతయును వక్కాణించెఁ, దదుక్తం బాకర్ణించి సుగ్రీవుం డొట్టి వానరులందఱు రఘూత్తము నాలింగనంబుచేసికొని పెద్దయుంబ్రొద్దు వందురి కడకు హైన్యస్వరంబున నిట్లనిరి. ౫౧౦

క॥ ''నెలవిమ్ము రఘూద్వహా! మావలనం గానున్నపని యావశ్యముచేయం
గల, మీవు చెలిమిమై మాయిలుసొచ్చుట ధన్యులైతి మేమందరముఁ'' ౫౧౧

వ॥ అనినవిని రాముండు సుగ్రీవునితో నిట్లనియె. ౫౧౨

ఆ॥ ''యుష్మదాలయమున నొకరాత్రివసియించి పోదు లంక కేను ప్రొద్దునం, బ్ర
ధానమంత్రితోడఁ దద్విభీషణునింటి కీవు నాదువెంట నేగుదెమ్ము'' ౫౧౩

—♦ సేతుమధ్యంబున శ్రీరాముఁడు రామేశ్వరుం బ్రతిష్ఠించుట ♦—

వ॥ అని యీప్రకారము నారేయి సకలవానరులచేతను భక్తిమై నుపాస్యుండగుచు నివసించి రఘూత్తముండు సూర్యోదయంబునఁ బ్రాభాతికకృత్యంబుల నిర్వర్తించుకొని సుగ్రీవాంగద హనుమజ్జాంబవదాది కపుల పదుండ్రతోడం బుష్పకంబు నధిష్ఠించి తొల్లి సమరంబుజరిగిన యాయాప్రదేశంబులం బలకించుచు మనోవేగంబున నొక్క నిముసంబునక లంకాపురిం జేరుటయు దేదీప్యమానమగు పుష్పకవిమానముం బొడగాంచి విభీషణుండు రాముండు వచ్చువాఁడుగా నెఱింగి ప్రహృష్టుండై ససుతామాత్యభృత్యంబుగా నెదుర్కొని విదూరంబునన దండంబువోలె ధరాస్థలింబడి జయజయశబ్దంబులు సల్పుచు సత్యాదరంబున నాతని నక్కునంజేర్చుకొని రామదేవుండు లంకం బ్రవేశించి విభీషణు వేశ్మంబున విడిసి వానరులెల్లరుం జుట్టుఁ బరివేష్టింప సింహాసనాసీనుండగుటయు నయ్యసురేశ్వరుం డాత్మీయరాజ్యంబును బుత్రమిత్రకళత్రాది సకలస్వంబును సమర్పించి కృతాంజలిపుటుండగుచు నెదుట నిల్చుఁబడి సవినయంబుగా నిట్లనియె. ౫౧౪

ఆ॥ "ఆనతిమ్ము మీరి కాచరితవ్య,మాకస్మికముగ రాను గతము దేమి?
రాదు నీదువెంట రమణి యాజానకి? యేల"లక్ష్మణుండు సేగుఁదేఁడు? ౫౧౫

వ॥ అనియిట్లు ప్రశ్నింప రాఘవుండు బాష్పపూరప్రతిచ్ఛన్నవక్త్రుండై మాటిమాటికిని నిట్టూర్పులుపుచ్చుచు గద్గదస్వరంబున నంతయు నివేదించి యుమ్మలికంబుఁజెందియున్న యవ్విభీషణు సంబోధించి సత్యార్థంబగు హితంబుపదేశించువాఁడై యిట్లనియె, ౫౧౬

ఉ॥ "నేను స్వరాజ్యమున్విడిచి నిర్జరరాజ్యముఁ జేరఁబోదుఁ, ద
త్థానమునందు లక్ష్మణుఁడు తా వసియించుచునున్నవాఁ,డిఁకన్
మానవలోకమందునను మత్ప్రియబంధువులేక వర్తిలన్
లేను ముహూర్తమేని రజనీచరనాయక! పెక్కులేటికిన్, ౫౧౭

ఉ॥ నేనిటకేగుదెంచుటది నీకు విభీషణ! నీతిఁజెప్పఁగన్
గాన మనంబు నిశ్చలముగా నొనరించి వినంగనౌను, న
న్దాని నటు లొప్పనర్పనగు, ధారుణిలోపల రాజ్యలక్ష్మి రా
వ్యానికిఁగూడ మత్తతను వాటిలఁజేయును మద్యపట్టులన్, ౫౧౮

కం॥ కావునఁ దన్మదమునకుం దావలమవుగాకుమీవు దైతేయవిభూ!
దేవతలు నీకుఁబూజ్యులు, సేవించుము రాజ్యలక్ష్మి స్థిరమైయుండున్, ౫౧౯

ఆ॥ అస్మదుక్తి సత్యమగు, నందులకుఁగాని యేగుదెంచినాఁడ నింతదవ్వు,
బలియుఁడయ్యు నీదుభ్రాత దేవతలతో నిగ్రహించి తుదను నీల్గఁడొక్కొ?

ఆ॥ ఎవ్వఁడేనిమనుజుఁ డేపాట్లుపడియొ యిచ్చటికి వచ్చుచో నిశాచరేంద్ర!
మచ్ఛరీరమటుల మనుజాదులందఱుం జూడవలయుఁ, దాఁక నోడవలయు,
క౦॥ సేతువునుదాటి యావల కేతెంచంగూడదనుచు నీవు నిలింపా
రాతులకుఁ జెప్పియుంచుము, జాతిం గ్రవ్యాశనములగుట సమయింత్రు ప్రజన్"
వ॥ అని యిట్లువచియించుటయు విభీషణుఁడు ౫౨3
తే॥ "ఇట్ల భవదాజ్ఞ శిరసావహింతుఁగాని నీవుచను వెనుక జీవము ల్నిల్పఁజాలఁ
గాన ననుగూడఁ గొనిపొమ్ము కరుణయుంచికూడియుండెదలక్ష్మణుతోడనచట"
వ॥ అనిపలుకుటయు శ్రీరాముండు వెండియునిట్లనియె
ఆ॥ ఏనునీకు రాజ్యమిచ్చెదిపట్టున నక్షయముగ నేలుమంటిఁగాన
నను నతథ్యవచనుఁ బొనరింప కెటులేని యాతుధానవర్య!యనఘచర్య!
తే॥ నేను గీర్త్యర్థ మీ సేతునికటమందు శంకరత్రయము ప్రతిష్ఠ సలుపనుంటి,
గ్రహములుం దార లున్నంతకాలమీవు భక్తిఁ బూజించుచుండుమీ పార్వతీశు
వ॥ అనియిట్లు వాక్రుచ్చి తొల్లి సంగరంబునజరిగిన చిత్రకథలఁ జెప్పుకొను
చును వివిధంబులగు యుద్ధస్థానంబుల వీక్షించుచును నత్యంత బలశాలురై
యాయోధనంబున కభిముఖులైవచ్చిన కుంభకర్ణేంద్రజిత్ప్రముఖ ఘోరరాక్షసులఁ
బ్రశంశించుచును రఘుశ్రేష్ఠుండు కపిశ్రేష్ఠులతో లంకాపురంబున దశరాత్రములు
వసించి యేకాదశదివసంబున విభీషణపురస్సరంబుగాఁ బుష్పకంబుపైఁ బోయి
శ్రద్ధాపూతచిత్తంబున సేతువు నాదిమధ్యాంతంబుల మూఁడింటను మూడు రామే
శ్వరమూర్తులం బ్రతిష్ఠించి యయోధ్యఁకు బయనమగుటయు విభీషణుండు సుహృ
రాచరిత్రప్రణాముండై ౫౨౮
శా॥ ఏతత్సేతుపథంబునన్ జనులు రామేశుం బ్రదర్శింపఁగా
నేతెంచంగలవారు, రాక్షసులు తా రెన్నన్ మహాక్రూరు,లా
యాతుంబట్టి భుజింపఁజూచు నెడ నాజ్ఞాతిక్రమాగస్సమ
న్వీతుండయ్యెడు నీదుభక్తుఁడు ప్రభూ!నీవిందు కేమందునో, ౫౨౯
వ॥ అనినవిని రఘుసత్తముండు విల్లునెక్కువెట్టి నిశితశరంబులం గీర్తిరూపం
బగు తత్సేతువును మధ్యభాగంబునఁ బదియామడపర్యాగతముం బడఁగొట్టుటయుఁ
దత్స్థాపిత శంకరలింగంబు సశిఖరంబుగా సముద్రంబునం గూలవలసివచ్చె, నిట్లు
సేతుమార్గంబునఁ బో రామిగలిగించి కపిరాక్షసులతోడం గదలి స్వగృహంబున కరు
గుచుండుటయు ౫30

-శ్రీరాముఁడు హాటకేశ్వరంబున సీతాలక్ష్మణాదులఁ బ్రతిష్ఠించుట-

కం॥ ఆకస్మికముగఁ బుష్పక మాకసమున నిల్వఁబడియె నదియేమందుర్,
గాకుత్స్థుఁ డబ్రమంది వివేకనిధిని హనుమఁ గాంచి వెస నిట్లనియెన్, ౫౩౧

తే॥ "ఈవు పుడమికి దిగి శీఘ్రమే మికత మెం యరసి చను దెమ్ము పొమ్మయ్య యాంజనేయ
దేవతా జ్యేష్ఠు కంటెనా నీవిమాన మెవరు వారించియుండిరో పెచ్చి వేసి." ౫౩౨

వ॥ అనినవిని హనుమంతుండు ధరణీతలంబునకు దిగిపోయి వేగంబ క్రమ్మఱి రఘూత్తమునకుం బ్రణమిల్లి. ౫౩౩

ఆ॥ "దీనిక్రిందఁగలదు దివ్యమౌ క్షేత్రంబు, హాటకేశ్వరంబటంద్రు దాని,
బ్రహ్మఁదొట్టి సకలబహిర్ముఖులుగూడ నటవసించుచుందు రన్వహంబు ౫౩౪

కం॥ కావున నీ క్షేత్రము సీతావర! మనపుష్పకంబు దాటఁగలే కీ
తోవం గదలకయున్నది, యీవిధమంతయును సత్య మేమందునికన్" ౫౩౫

వ॥ అనివిన్నవించిన రాఘవుండు కౌతూహలసమన్వితముగాఁ బుష్పకంబు నుండి రాక్షసవానరులతోడఁ దక్షేత్రంబున నవతరించి తత్రత్య దేవాలయంబులును దీర్థంబులును విలోకించి పితామహప్రతిష్ఠితంబగు చాముండను గామదాయకమగు కుండంబును భిత్రప్రతిష్ఠితుండగు చతుర్భుజుని రాజవాపిని దరిసించి కుండవాపులం గృతావగాహుండై పితృతర్పణంబులు విడిచి ౫౩౬

కం॥ బలుపుణ్యంబుల నీయంగల దీ క్షేత్రంబు ప్రజకుఁ గావున నిచటన్
నిలిపెద లింగంబులనే, నల పవిత్ర విష్ణునిలిపినట్టుల భక్తిన్, ౫౩౭

ఆ॥ అట్ల యస్మదనుజుఁ డల లక్ష్మణుండు తా స్వర్గలోకమునకుఁ జన్నవాఁడు,
వానిపేర నొక్క వరలింగ మిచ్చోట నిలుపువాఁడఁ, బ్రీతి నిలుపువాఁడ, ౫౩౮

కం॥ సీతారూపంబిచటం బ్రీతిని స్థాపించి నాదు పేరటఁగూడన్
జేతును లింగస్థాపన ఖ్యాతంబైయుండ నీజగంబున నెపుడున్" ౫౩౯

వ॥ అనినిశ్చయించి యన్నింటికి నన్నియాలయంబులు గట్టించి యందుఁ బ్రతిష్ఠించుటయు వానరులును దానవులును దమపేర లింగంబుల స్థాపించిరి, యంద అును నట్లు లింగప్రతిష్ఠలొనరించి కొన్నిదినంబులటవసించి యయోధ్యకుంబోయిరి, రామేశ్వర లక్ష్మణేశ్వర సీతాప్రతిష్ఠాపనవృత్తాంతంబియ్యదిమీకు సక్రమంబుగా వినిపించితి"నని యట్లు సూతుండు వక్కాణించుటయు ఋషులిట్లనిరి ౫౪౦

అనర్తక తీర్థకూపికా మాహాత్మ్యము.

ఉ॥ "రక్కసులుం గపీశ్వరులు రంతులుమాని యటఁ స్వలింగముల్
పెక్కులు నిల్పినారలన విస్మయమయ్యెడి సూత! కాన, వా
రెక్కడనెక్కడఁ మఱియు నెట్టెటు నిల్పినవారొ లింగముల్
చక్క వచింపుమయ్య, యది స్వాంతము రంజిలఁజేయు నెంతయున్॥" ౫౪౧

వ॥ అనియిట్లు ప్రశ్నించిన సూతుండిట్లనియె, ౫౪౨

క౦॥ "సుగ్రీవుఁడు మొద లామూలాగ్రముఁ దక్షేత్రరాజమందునఁ దిరిగన్,
దా గ్రహియించెను నటఁ దీర్థాగ్రిమమని బాలమండనాఖ్యము సరిగన్, ౫౪౩

వ॥ పదపడి యా బాలమండనతీర్థంబున స్నాతుండై సదాశివు ముఖలింగం బచ్చటఁ బ్రతిష్ఠించె, నట్లితరవానరు లందఱును దమతమ పేర్ల ముఖలింగంబుల సంస్థాపించిరి. పకరమాసంబున నెవఁడాలింగంబులఁ గంబశాలంకృతంబులం జేయు వాఁడు శివలోకంబుఁ జెంద-గలుగు, నంత నాక్షేత్రంబునకుఁ బశ్చిమదిగ్భాగంబున రాక్షసులు చతుర్వక్త్రలింగంబుల స్థాపించిరి, భక్తియుక్త చిత్తంబున రాముండు రామేశ్వరాదులఁ బ్రతిష్ఠించినది పూర్వదిగ్భాగంబున, నట్లారామునిచే దక్షిణదిగ్భాగంబున నానర్తీయతటాకంబునకుఁ జేరువగాఁ బాపనాశినియగు కూపిక యొకటి త్రవ్వింపఁబడియె. దక్షిణాయనంబున నెవఁడిద్దాన శ్రాద్ధంబు బెట్టు వాఁ డశ్వమేధఫలంబునొంది పితృలోకంబున సర్వోత్కృష్టుండై వర్తిల్లెడు, నెవఁ డచటఁ గార్తికమాసంబున దీపారాధనముచేయు వాఁడు రౌద్రంబులగు నేకవింశ తినరకంబులంగనుంగొనఁడు మఱియు నెక్కడెక్కడ జనించునో యక్కడక్కడ నొక్కడనేని యంధుండుకాఁడు" నావుడు శౌనకాదులు ౫౪౪

క౦॥ "ఆనర్తీయతటాకము తానచ్చట నెవనిచేతఁ ద్రవ్వింపఁబడెన్?
దాని ప్రభావంబెట్టిది? దీని సకృత్స్నంబుగాఁగఁ దెలుపఁగదయ్యా॥" ౫౪౫

వ॥ అనియడిగిన సూతుండిట్లనియె, ౫౪౬

క౦॥ "ఆనర్తీయతటాకానూనమహత్త్వంబు నొక్కనోట వచింపన్
బూనిన వర్షశతంబులకేనియు సాధ్యంబుగాదు ఋషివరులారా! ౫౪౭

వ॥ ఆశ్వయుజశుద్ధచతుర్దశీదినంబున సమాహితుండై యందు నీరాడి విధిపూర్వకంబుగా దేవపితృతర్పణంబు లొనర్చునది, యంత దీపోత్సవదినంబున శ్రాద్ధమొనర్చి గంధపుష్పానులేపనంబుల భక్తిమై దామోదరదండధరులఁ బూజించునది, గోవిందుండు గూర్చుఁగాకయని మినుములును నువ్వులును బ్రాహ్మణున కొసంగు

నది, తిలమాషప్రదానంబునను దేవపితృతర్పణంబునను యమసహితంబుగాఁ బురుషోత్తమదేవుండు ప్రీతుండయ్యెడు, నానర్తతీర్థంబున నెవఁడిట్లు సల్పువాఁ డశ్వమేధఫలంబును బొంది బ్రహ్మలోకంబునం బ్రకాశించు, సంప్రీతిని రాముం డవటి కరిగిన సాదరంబుగా ద్విజోత్తములెల్లరుం జనుదెంచి. ౫౪౮

కం॥ ''ఇచట నగస్త్యమునీంద్రుఁడు రచితాశ్రముఁడై యెసంగు రఘునందన!, యా
సుచరితు నుర్వీసురవరు నచిరంబుగఁ బోయి చూడు, మదె కనుపట్టెన్, ౫౪౯

వ॥ అనివారు చెప్పుటయు నారాజీవలోచనుండు ప్రహృష్టుండై వానరదానవులతోడం దూర్ణంబుగఁ జని సాష్టాంగనమస్కారంబు సలిపి యమ్మహాత్మునిచే సానందంబుగం గౌఁగలించుకొనఁబడి వినయసహితంబుగాఁ దన్నాతిథ్యార్హధరాపృష్ఠంబునం గూరుచుండి కృతాంజలిపుటుండయి మునియడిగినమీఁద స్వర్గ్యానవాంఛయు సీతాపరిత్యాగంబును దనచే విసర్జింపఁబడి మహాత్ముండగు సౌమిత్రి చేసిన ప్రాణపరిత్యాగంబును సుగ్రీవవిభీషణులకడకరిగి సంభాషించివచ్చుటయుఁ బుష్పకంబు నడవమి మున్నుగాఁగల యాత్మీయవృత్తాంతం బంతయు విస్తరించి వక్కాణించె, నంత నగస్త్యుండు తదాశ్రమతలంబున బహుదృష్టాంతపురస్సరంబుగం బురాణరాజర్షుల చిత్రచరిత్రలం జెప్పి కథావసానంబునఁ జలచిత్తుండగు రఘూత్తము విలోకించి నరసురోరగయక్షసిద్ధవిద్యాధరులకును నలభ్యంబయి వజ్రసహస్రంబులకుం బురుపుగాక కృష్ణపక్షరాత్రియందును సూర్యకాంతులీను సత్తమరత్నాభరణం బొసంగుటయు రాముండు గ్రహించి కౌతుకావిష్టుండై విస్మయోత్ఫుల్లలోచనంబుల వీక్షించుచు. ౫౫౦

తే॥ ''ఒసఁగితివి నాకుఁ గరుణమై నో మునీంద్ర! కనకమువెలుఁగొందు రతనపుంగంఠమాల
చిమ్మచీఁకట్లఁ గా నెగఁజిమ్మకొనుచు నక్కజమొనర్చు నెక్కడిదయ్య యిద్ది?,,

వ॥ అనినవిని యగస్త్యుం డిట్లనిరి, ౫౫౧

ఆ॥ ''అస్మదాశ్రమమున కతిసమీపస్థలి నీక్ష్యమాణమైన యీతటాక
మమరఖాత, యచట నాశ్చర్య మొకటేను గనినవాఁడ, దాని విను వచింతు,

ఆ॥ ఒక్కనాఁటి రాత్రి వ్యోమంబువంకకుం జూచుచుండ నేను సూర్యదీప్త
మప్సరోవృతంబునగు విమానము దానిలోన నొక్కయువయుఁ గానఁబడిరి,

శా॥ అంధుండాతఁడు, గాని స్వచ్ఛమగు నీ హారంబు గ్రీవన్ జగ
ద్బంధుంబోలె ధరించి కిన్నరులచేఁ బ్రస్తూయమానుండు, స్వ
స్కంధంబందునఁ జేర్చి దింపె నొకఁ డాకంటగ్గపుం గాశు, నీ
సింధుప్రాయతటాకతీరమునకుం జేర్చెం గడున్ మెల్లగన్, ౫౫౨

చ॥ అటు తరువాత నప్పురుషుఁ డప్పులనుండి డిగ్గి కొంకక పీనుఁగున్
దటుకున వద్దకీడ్చుకొని దంతముఖంబులఁ బట్టి చీల్చుచున్
బెటబెటమన్ రవంబు గడుఁ బెల్లుగఁ దన్నగమాంసభక్షణం
బెటులొనరించె నట్లు మరియేర్పడె దానికిఁ దొంటిరూ పహో! ౫౫౬

ఉ॥ అంతటఁ గొంతసేపటికి నాతఁడు తృప్తినిబొంది శుద్ధుఁడై
యెంతయుఁ బ్రీతి నీరముల నావలకుం బఱతెంచి దేవయా
నాంతరధిష్ఠితుం డగుడు నంతటిలోనన యేనుబోయి స
త్ప్రాంతము కిన్నరాదిపరివేష్టితమైనను నంటి నిట్టులన్, ౫౫౭

ఆ॥ "ఉండుముండు మొకముహూర్తమాత్రంబు వైమానికాగ్రగణ్య! నానిమిత్త,
మాత్మజుఁడవు మునుల కల్లమిత్రావరుణుల, కగస్త్యుఁడందు రిలను నన్ను," ౫౫౮

ఆ॥ అనివచించుటయును నభిముఖుండై యతండల సమానచారులైనయట్టి సకలకిన్న
రాదిసంఘంబుతోడను నరుగుదెంచి భక్తి నెరఁగె నాకు, ౫౫౯

చ॥ నతియొనరించి భక్తిమెయి నాకుఁ బుణ్యగతుండైన యామహీ
పతినిగుఱించి నేను నిటు ప్రశ్నమొనర్చితి, "వ్యోమయాన సం
స్థితుఁడవు, శ్రీసమేతుఁడవు, దివ్యసుపుష్పవిభూష, నప్సర
స్తుతియును గిన్నరాదులును దద్ద భజింపుచునున్నవారు నిన్, ౫౬౦

ఆ॥ ఇట్టి నీవెవండ? వీచెయ్యనను మహామాంసభక్షణమున మనుటదేల?
యేలయేరుపడియె నీదృష్టివైకల్య? మంతయును వచింపుమయ్య నాకు," ౫౬౧

చ॥ అనవిని యాతఁ డిట్టులనె, "సత్యనుకూలము నీదు వాక్య మో
మునివర! సాధుదర్శనము పుణ్యము, వారలు తీర్థభూతు, ల
ల్లనఫలమిచ్చుఁ దీర్థము లిలాంతలమందునఁ జూడ, సాధుద
ర్శన మపుడే ఫలప్రదము, సాధుసమాగము మెన్నఁ జిన్నదే, ౫౬౨

ఉ॥ కాన వచించెదన్ విను మగస్త్యమునీశ్వర! నింద్యమైన యీ
మానవమాంసభోజన మమానుషవైభవ మాదియౌ మదా
ఖ్యానము నానుపూర్వ్యముగ నంతయు నీకట, శ్వేతనామభూ
జానిని నేను మున్ను, కలుషంబుల కాలయమున్ నితాంతమున్, ౫౬౩

సీ॥ చిల్లిగవ్వైనియుఁ జేతఁబెట్టియెఱుంగ దీనాంధపంగుభూదేవతలకు,
విధిహీనమున నేని వ్రేల్చియెఱుంగని హవిరాదికము చేస నగ్నిలోనఁ,
గార్యసాధనకేని గాచియెఱుంగ స్వరాజ్యస్థమౌ ప్రజానీకముఁ గరుణ,[యమున,
యశము గూరిచియేని యభయమిచ్చియెఱుంగ శరణుఁ జొచ్చిన యార్తసముద

మట్లు సకలలోక మలజడిగుడుపుచుఁ గానవచ్చు దేహి కడఁగలట్టి
రత్నమెల్లఁగొనుచు రమణమై నానర్తవిషయమునకుఁ బతిగ వెలసియుంటి ౫౬౪
ఆ॥ పిదప మునిబిడౌజ! పెద్దకాలమునకు ముసలితనమువచ్చి ముసలి నేను
నాదుకొడుకువచ్చి నన్ను బలాత్కృతి నవలనెట్టి రాజ్య మపహరించె, ౫౬౫
క॥ అంత జరాగ్రస్తతమైఁ జింతిలు చుండుందుఁదిరిగి చివరకు నెటులో
గొంతంతయు నెండఁగ నీప్రాంతమునకు వచ్చితిం బిపాసావశతన్, ౫౬౬
క॥ పిమ్మట శుభదమ్మగు నీర మ్మట నగుపడుఁ జొచ్చి రయమున నవగా
హమ్మొనరించితిఁగానీ హుమ్మని యూఁకంటిమంట యుద్ధృతమయ్యెన్, ౫౬౭
ఆ॥ ఆఁగలేకయుంత నాకంటిమంటకుం జావసిద్ధమగుచుఁ జదికిలఁబడి [౫౬౮
యుండుటయును నెపుడొ యూపిరిపోయె నీజలమునందుఁ బుణ్యానిలయమందు
ఆ॥ అంతఁ దత్క్షణంబ యమరదూతాకాంతమై విమానమొకటి యరుగుదెంచె,
నవ్యదేహధారినగు నన్ను దానిపైఁ గూరుచుండఁబెట్టుకొనిరి వారు, ౫౬౯
సీ॥ స్వర్గీయమైన యా సనసన్నపుట్టము లట్టఁబెట్టిరి నాకు మొట్టమొదలు,
తత్తన్మహా సుగంధద్రవ్యపంకంబు లలఁది యూర్ధ్వశరీరమంత నంతఁ,
బారిజాతాది పుష్పములలోఁగ్రుచ్చిన సరులువైచిరి గళస్థలినిబి దవఁ,
గటిశిరఃకంఠాస్యకరకర్ణయుగళుల వెలలేనిభూషలు వెట్టి రవలఁ,
బ్రీతి శోభనంపుఁ బెండ్లికుమారునివగిది నివ్విధమున సొగసుచేసి
యమరయూతలభ్రయానంబుపై నన్ను క్షణములోన బ్రహ్మసభకుఁ జేర్చి, ౫౭౦
ఆ॥ గ్రుడ్డివానిఁజేరి కూర్చుండఁబెట్టిరి యిట్టినన్ను వారు తుట్టతుదకు,
నబ్రమంది సభికు లన్యోన్య మీక్షించుకొని, కిసీమటంచుఁ గొందఱనిరి, ౫౭౧
ఉ॥ కింకరులంత నన్నుఁగని కృత్యము వాకొని రీవిధంబునన్,
'పంకజయోని యీయన, సుపర్వసమన్వితమైనయట్టి యీ
పొంకపుటోలగంబు విను భూతలనాథ! తదీయ, మీవు ని
శ్శంకగఁబోయి యాయనకు సాగిలిమ్రొక్కుము, లెమ్మ చెచ్చెరన్,, ౫౭౨
క॥ అనవుడు నే నుచ్చైస్స్వరమున "నోహో దేవ! నాదుమ్రొక్కులఁగొను, మం
చని యొనరిచి సాష్టాంగప్రణతిని నొకమూలఁ గూలఁబడితిని ప్రీడన్, ౫౭౩
ఉ॥ అంతసభాసదు ల్నరనరాధిపభూసురపుణ్యగాథ ల
త్యంతముఁ జెప్పకోఁదొడఁగి, రయ్యవి విన్నకొలంది నాకు నిం
తంతని చెప్పరాని వ్యథ యాటయు రాఘులో అప్పలో తినన్
జింతిలి యంతరంగమునఁ జేరువ నెవ్వయు లేమి బ్రహ్మకున్, ౫౭౪

తే॥ మరలఁ బూర్వోక్తవిధముగా నెరఁగి నేను సిగ్గువిడచియిట్లంటిని, "జెపుము దేవ!
యాఁకఁజాలకయున్నాఁడ నాఁకటికిని, నెదియునుం గానఁబడదు నాకిట భుజింప,

ఉ॥ ఏభుజియింపఁదగ్గ దెదియే నిట నుండిన నిమ్ము దేవ! యా
హా! భవదీయలోకమున నాఁకలిదప్పికలుండవంట, యా
ప్రాభవ మేమిరైనయది ప్రస్తుతమందున? కెందుకోస మీ
క్షోభము పాలుచేసి నను శోషిలఁజేయుచునుంటి వీగతిన్" ౫౭౬

చ॥ అనుటయు బ్రహ్మయిట్టులను, "నన్నముఁబెట్ట వొకప్పుడేనియున్
జనులకు నీవు ధాత్రిపయి, సత్పథమూరఁడవౌచు నెంతయున్
గనఁబడు రత్నమెల్లఁ గడఁకన్ హరియించితి కొట్టి లోకమున్
గనుక నె యీ క్షుధార్తియును గన్నులు లేమియు నీకు నేర్పడెన్, ౫౭౭

శా॥ మల్లోకంబున కేగుదెంచియును నీమాడిక్రం గృశింపంగ నే
తల్లోపంబ ప్రధానకారణము, తథ్యంబిద్ది, యోజింపఁగా
మల్లోకంబున కేగుదెంచుటయు సామాన్యంబుగా, దందు నే
పల్లన్ము న్నదియాచరింపఁబడెనో వాక్రుత్తు విన్మంతయున్, ౫౭౮

క॥ పాపాత్ముకుండవగు నీ పేపానీయముల విడిచి తిరుగు నసువుల్
భూపాల! యచట శ్వేతద్వీపేశుఁడు కలిభయమున స్థిరుఁడైయుండెన్, ౫౭౯

క॥ కావునఁ దత్స్వర్గమున నీవహముల విడుపఁగలిగి యెంతయు నపుడే
యేవానికన్న మొసఁగక పోవుట క్షుద్బాధ విడిచిపోవదు నిన్నున్, ౫౮౦

ఆ॥ అట్లు రత్నసమితి హరియించుటంజేసి గ్రుడ్డివాఁడవగుచుఁ గుములుచుంటి,
వింతకన్న లేదు హేతువు మఱియొండు, నిజము చెప్పినాఁడ నీకు నేను" ౫౮౧

క॥ అనవుడుఁ బ్రహ్మకు నిట్లంటిని నే "నరకమునుమించె నీలోకము, గా
వున నన్నచటికె పనుపుము, పనియేమిఁక నిచటనునికి పంకజజననా!" ౫౮౨

ఉ॥ నావుడు నావిధాతయును నవ్వుచయించి "యవశ్య మట్టులే
యీనటకేగు, మేమిపని యిచ్చట, నారకమందఁబోదునీ
కేవిధిచేతఁగూడ నవనీశ్వర! యాతెలిదీవిసత్త్ నా
శావహమౌనె యెన్నటికి? నయ్యెడ శాస్త్రమబద్ధమట్టిచోన్, ౫౮౩

ఉ॥ కావున నీవు ప్రత్యహముఁ గామగమైన విమానమెక్కి మున్
జీవముఁబాసినట్టి నెదచెర్వున జీర్ణముగాకయున్న యా
తావకదేహమును దినుము, తత్తను వస్మదనుజ్ఞ నక్షయం
బెవిలసిల్లు నీరముల, నయ్యెడఁ గన్నులు గానవచ్చెడిన్," ౫౮౪

క॥ అనవుడుఁ దదుక్తరీతిం బనివడ దీపోత్సవదినంబు నిశీథిన్
జనుదెంచియిటకు మామకతనువును దినుచుండు నేను దనిపి సవంగన్, ౫౮౫

ఆ॥ అమరమానమునను నయ్యేడిదివసంబ యనని జనుల కొక్క యబ్దమగును,
గాన నాదు నాక దైనందనంబయ్యు వార్షికంబు గాఁగ వరలెనిచట, ౫౮౬

ఉ॥ సంభ్రమమున్ నమించి యిల శాశ్వతకీర్తిగడించినట్టి యో
గీంద్రుఁడవీవు, నీకు సదిరేని యసాధ్యము లేదు కావునన్
సాంద్రకృపావిలోకములఁ జయ్యనఁ జూచి ననుం బ్రధాననే
త్రేంద్రియపాటవంబునకు నెంతయుఁ బాత్రుని జేసి ప్రోవుమా, ౫౮౭

ఆ॥ అటులె గర్హ్యమైన యాత్మీయ కాయభక్షణము నింక నేను సలుపఁజాల,
యోకృపాసముద్ర! నీకన్న గతి లేదు నాకట ప్రచురించెదు నాకొనుటయు ౫౮౮

క॥ నీరయిపోయిను నానది శ్రీరామా! యేమటంచుఁ జెప్పుదు నీతో,
నారీతి సగుటయు విమానారూఢునితోడ నిట్టులంటిని దుదకున్, ౫౮౯

క॥ నీయాఁకలి శమియించెదు, నోయవనీనాథ! యస్మదుక్తము పృథగం
జేయక యన్నక్రియమున నీయందల పెట్టుము త్యుయాగశోభావహన్, ౫౯౦

ఆ॥ అట్లు నేఁటినుండి హరికిఁ గస్తూరయునను రత్నదీపములను బెట్టు,
మందువలన నుమ్మవక్షులు కనుపించు నస్మదుక్తరీతి నష్టశేక,, ౫౯౧

చ॥ అనవిని యోగిపెంఁ డెందులకు హర్షముఁ జెంది 'దయామతుండవై
యనఘ! వస్త్రగ్రహింపవలె నత్మణిభూషణ మీవ,, దుంపము నన్
వినయవినమ్రకాయుఁడయి వేడ వితృష్ణుఁడనయ్యు నేను న
వ్వని నురరీకరించితిని, బట్టితిఁ దద్గళహారదానమున్, ౫౯౨

క॥ చరణములు గడిగి నా కవ్వురుషుం డన్నక్రమమున భూషణమిచ్చుడున్
సాగున యుధ శమియించెను, బరితృప్తియుఁ గలిగె నవ్వుతనాయుకిఁ బోలెన్,

ఆ॥ ఆతటాకతోయమందు దక్షిణంపుదెస నుండియున్న యలనిగొడలుకూడ
నష్టమయ్యె, నంత నలినాక్షునచటఁ బ్రతిష్ఠించె నతఁడు గుడికట్టించి యందు,

తే॥ అటు ప్రతిష్ఠించి యా దేవునగ్రమునఁదుఁ బ్రీతి రత్నప్రదీపము పెట్టుకొలఁది
స్వస్వరుచివృష్టి గేహ్వదే జనకేశ! యప్పుమాంసున కది యేమియద్భుతంబో,

ఆ॥ అట్టి లోకహితానకు నమ్మహానాథునందు దివ్యదృష్టి నగుచుఁ దేజరిల్లెఁ,
బెద్ద విస్తసంగులఁ దద్యయు స్పృహాతిశాయుఁడయ్యె సాధువినోతి వెంతటిదకని,

ఆ॥ అంత సంతసించి యామమ్మహాకంతుండు పొంత వెట్టినాడు ఇష్టశక్తి
గద్గదస్వరమున ఘటితాంజలిపుటుండై యామఁ నిలిచి మెల్ల నిట్టులనియె,

ఆ॥ "భవదనుగ్రహమున బ్రాహ్మణాగ్రేసర! మద్బుభుక్ష యుపశమంబుఁ జెందె,
దివ్యదృష్టిగలిగె, దేవరయాజ్ఞగాఁ జనుదు నింక బ్రహ్మసభకు నేను," ౫౯౮

చం॥ అనియిటు లస్మదాజ్ఞఁగొని యాతఁడు క్రమ్మఱఁ బక్షివారముల్,
ప్రణతులొనర్చినారుఁ జనె బ్రహ్మసభాస్థలి. కీవిభూషణాం
బనఘ! మదీయహస్తగతమౌటకుఁ గారణమిద్ది, యద్ది నీ
తెనువునఁ దాల్పదగ్గదని తద్దయుఁ బ్రీతి నొసంగితిం బ్రభూ! ౫౯౯

ఆ॥ నాఁటఁగోలె నిట్టు నరులు కార్తికమున నేగుదెంచి క్రుంకి యీజలముల,
రత్నదీపములను రహిమీఱఁ బెట్టుచు జనుచునున్నవారు కొనకు దివికి, ౬౦౦

కం॥ ఎవరు సమాహితులై యిటు వినశెఁ దమ పాపములను విడుతురొ వారల్
దివిజజ్యేష్ఠహిరణ్యగర్భభవనాతిథులగుదు రతులపాతకులయ్యున్, ౬౦౧

తే॥ అంత సేతుప్రభావ మాయసురనాథుఁ డీక్షణముచేసి పూడ్పించె నేమనందు,
నట్టిపుణ్యంపు దీర్ఘనాహమిద్ది, మాయి[illegible]ంబు మిట నాదునుడిగణించి, ౬౦౨

తే॥ దాన స్నాతుఁడవై పితృతర్పణంబుజరిపి యీ దేవునెదుట భాసురములైన
రత్నదీపంబులిడవేని రామ! మనుజకాయమునఁబోదు బ్రహ్మలోకమునకీవు ౬౦౩

వ॥ అనియిట్లగస్త్యుండు వాక్రుచ్చుటయు రాఘవాదేశంబున రాక్షసవానరు లందఱును దక్షిణదేశంబున విమలోదకంబగు కూపికం ద్రవ్వి యందు స్నాతులై పితృతర్పణంబులువిడిచి రత్నదీపంబులు వెట్టి కార్తికమాసంబంతయు నటవసించి యయోధ్యకుంబోయిరి, యాంతఁ దత్తీర్థప్రభావంబున విభీషణ హనుమంతులుదప్పఁ దక్కినవారలందఱును బ్రహ్మలోకంబు వడసిరి. యిప్పటికిని నెవ్వఁడదప్పటఁ గార్తికమాసంబునఁ దజ్జలంబుల స్నాతుండై దీపదానంబొనరించు వాఁడు సర్వపాతకములనుండివాసి విముక్తుండై బ్రహ్మలోకంబును బొందంగలఁడు, నాఁడత్రియాదటాకంబటయుద్భవించిన దివ్యస్థలంబున, కృష్ణనాసికయను నట్లు యేర్పడియె నని సూతుండు వచించుటయు ఋషులిట్లనిరి, ౬౦౪

కుశేశ్వర లవేశ్వర ప్రతిష్ఠ

కం॥ "రాక్షసు లేలింగంబుల నక్షీణశ్రద్ధతోడ నట నిల్పినవా?
రక్షయతన్మాహాత్మ్యఫలక్షణ మెటువంటిది? లోకలాపిద! చెప్పుమా" ౬౦౫

వ॥ అనవుడు సూతుండిట్లనియె, ౬౦౬

తే॥ "స్వప్రతిష్ఠితలింగపూజనసుసల్ప బలియుడగు రాక్షసులు చాలభక్తిదముగను
లలిని జనుదెంచ సాగిరి లంకనుండి వేలకొలఁదిగఁ బూర్వంబు విప్రవర్య! ౬౦౭

వ॥ ఇట్లా క్షేత్రంబునకు వచ్చుచుం బోవుచు మధ్యేమార్గంబున మానవులను విశే
షించి బాలవృద్ధులను బట్టి వధింపంగడంగుటయు వారలు ప్రాణరక్షణతత్పరులై
సర్వతోముఖంబుగం బరువెత్తి యందుం గొందఱ యయోధ్యకుం జని యచట మూర్ధాభి
షిక్తుండగు కుశుం బొడగాంచి మొఱవెట్టుచు ౬౦౮

ఉ॥ "నీపితతోడఁ దొల్లి రజనీచరులైన విభీషణాదు లే
దోపని హాటకేశ్వరునొద్దకువచ్చి చతుర్ముఖంబులన్
దీపితమైన లింగములు నిల్పిరి తద్వరుణాళిఁ, దత్సము
ర్చాపరులౌచు నిత్యమును సన్నిధిసేయుచునుండి రిచ్చటన్, ౬౦౯

ఆ॥ అట్లు జనులఁబట్టి యుదయులై భక్షించుచున్నవారు వార లోమహీశ!
యన్యుఁ డెవ్వఁడేని యాలింగపూజకుం జనినఁ దక్షణంబ చంపినాఁడె, ౬౧౦

కం॥ ఇట్టిమహానర్థంబులు పుట్టెడునెడ రక్షకీవు పూనవయేనిన్
గట్టిగ నీజగమంతయు నట్టేటమునింగిపోవు, నమ్ముము దీనిన్, ౬౧౧

ఆ॥ క్రూరులైన యసురవీరులు నరమాంసభక్షణాశ నెప్పుడుం బరుగులెత్త
నేవిధముగనింక నీక్షేత్రరాజంబు పేరుమాసకుండఁ బృథివినుండు?,, ౬౧౨

వ॥ అనినవిని యాకుశమహీపాలుండు సత్వరంబుగా రాజ్యభారం బమా
త్యులపైనునిచి ససైన్యంబుగం దత్క్షేత్రంబునకుఁ జనుటయు హతశేషులగు ద్విజో త్త
ములనుదెంచి పరుషాక్షరంబులగు వచనంబుల నాతని భర్త్సించుచు ౬౧౩

ఉ॥ "ఏమి యొనర్పఁగాఁ బడెను? నీవు నృపాధముపోల్కి నేలుచుం
టేమహి, లేకయున్న నెటు లీగతిఁ గూల్తురు రాక్షసు ల్ద్విజన్?
రామునకున్ జనింప, వల రావణువీర్యమునుండి పుట్టితీ,
వీమెయి దైత్యపీడితుల నీక్షణచేసెదె కాకయుండినన్, ౬౧౪

చం॥ నిజము స్వవర్ణజాతుఁ డవనీపతియైన సుఖంబుగల్గు భూ
ప్రజకని నీతిపారగులు పల్కెడిప, ల్కటుగాన నీవు త
ద్రజనిచరాత్మజాతుఁడవ, దానఁ దదాశరభక్ష్యమాణులౌ
ద్విజులను దక్కవారల నుపేక్షయొనర్చుచునుంటి వీగతిన్, ౬౧౫

ఆ॥ ఎచట నార్తజనుల యీక్షణములనుండి యశ్రుబిందువితతి యవనిఁబడెడు
నచటనుండునోడయాఁ డత్యంతదుష్టాత్ముఁ, డతనిదోషమునన యట్టులగుట,,

వ॥ అని నక్కాణించుటయుఁ గుశుండిట్లనియె, ౬౧౬

పంచచామరము॥ అనుగ్రహింపుఁడీ ద్విజాతులాసురవ్రజంబు మీ
కొనర్చుచున్న యయ్యవజ్ఞ యొక్కయింతయే నెఱుం
గనేను గాన నేఁటినుండి క్ష్మాసురుండో యన్యుఁడో
వినాశమొందుచో నఘంబు వేయుఁడింక నాపయిన్, ౬౧౭

వ॥ అనియిట్లు ప్రాకుచ్చి విభీషణునిపాలి కొకదూతం బయనంబుసేసి యాతనితో

ఉ॥ "ఏగుము దాశరథీపుత్రిముగ, సేగి విభీషణుతో నిటన్మనా
తోఁ గను మైత్రిచేసితివి తొల్లి రఘూద్వహుతోడఁ బోలెనీ
వీగతి విశ్వసించితివి యెంతయు నుప్తతనస్త్రి దుష్వ గ
త్రోగణసంయుతంబుగను జొచ్చి యనర్థము సేయఁబూనితే ౨౨౦

ఆ॥ మంచితనముతోన మామకభూమికిం । జేటుగూర్చ నీకుఁ జెట్టచేత
మన్నఁ జేయిరాకయున్నది యేమందుఁ బిత్ప్రతిష్ఠితంబు విశతయొనర్ప ౨౨౧

కం॥ భవదగ్రజాతువలెనిను । నవనికి బలియిచ్చు టర్హమగుఁగాని విమ
ద్రుపుకుఁడఁ దునమఁదగనిద । స్వవర్తితంబైనయపుడు సజ్జనతతికిన్ ౨౨౨

ఉ॥ కావున నేటినుండి యొకకర్బుఁ జేసినియు దాటి సాగరం
బీకలకేఁగుదెంచు నెడ నే సబలంబుగవచ్చి లంక న
ప్పావకు పాలొనర్చెదను, బట్టివధించెద నెల్లదైత్యులన్
జీవముతో బలాత్కృతిని నిం జెఱసాల నిబద్ధుజేసెదన్ ౨౨౩

వ॥ అనివచించుటయు నామాట సేతువునకుం బోయి రామేశ్వరుదర్శించి తదగ్రితలంబు
ననుంటఁ గొందఱుజను లవ్వేటికేతెంచి ౨౨౪

కం॥ "ఎవడవునీ, విచటికి రా । నవసర మేమేరుపడిను నర్భక! నీకున్,
వివరింపు, మనుజు లిచటికి । నెవరును రా, రిచటనుండి యింవరుదెంతో" ౨౨౫

వ॥ అనివాకుచ్చిన దూతయిట్లనియె. ౨౨౬

కం॥ "నే నసురకులభూపాలుని । చే ననుపఁగఁబడితి నొక్కచేఁతకుఁగాన్
దానవనాథు విభీషణు । స్థానముగవ్యం, బిటందుఁ జనఁగలుగుదు నే" ౨౨౭

వ॥ అనియిట్లు చెప్పుటయు నమ్మనుజులు ౨౨౮

ఉ॥ "అరుగఁదరంబుగాదుదధియావలి కేరికిఁగూడ, సేతువున్
సలికినవాఁడు, తొల్లి రఘునాథుఁడు మధ్యమునందు, నా నఁ నా
శరపతియే విభీషణుఁడు సల్పగనుండిన కార్యమిందు చే
కుఱెడి నసింపు మాఁకుఁ జిటుకుం జను బంచఁగలాఁడు నామునిన్ ౨౨౯

శా॥ బల్తిన్ లఁక కుఱంగటన్ జెలఁగు నాశాలాంతుఁ గల్యంబునం
దత్తోయస్థుని సేతుమధ్యగతు మధ్యాహ్నంబునం దీక్షిదీ
ప్తోత్తుంగధ్వజు నర్థగాత్రమున నీరాజన్ సమర్పించెదన్
నిత్యంబాతఁడు దాఁ ద్రికాలములలో నిష్ఠం ద్రిరామేశులన్ ౨౩౦

తే॥ తథ్య మిదియంతెయుండగ నద్దివిభీష
ణుండు దనుదెంచునపుడు నీ వుండు మిటన
యతని దర్శించి భాషించి యరుగవచ్చుఁ
దద్గృహంబునకో లేక త్వద్గృహంబొ" ౬౩౧

వ॥ అని వక్కాణించిన విని యాదూత హర్ష సంయుతుండై మంచిదని యందు వసించుటయు నర్ధరాత్రంబున నా రామేశ్వరాలయంబునకు రాక్షసపరివారితుండై విమానంబుపైన వందిరూపులగు కొందఱు రక్కసులచే స్తుతింపఁబడుచును గొందఱిచే గానము చేయఁబడుచును విభీషణుండు చనుదెంచి విమానంబునుండి దిగి రామేశ్వరునకు మూఁడుమార్లు వలగొని నమస్కరించి యుచ్చైస్స్వరంబున స్తుతించి యథావిధి లింగంబున కభిషేకించి పూజగావించి లంకకుఁ బ్రయాణంబగుటయు నాదూత ముందునకు వచ్చి కుశుండు కనుసైగఁజేసి యతికోపంబునఁ దనతో మున్ను చెప్పిన వాక్యంబు లన్నియుం జెప్ప నవ్విభీషణుం డయ్యవి యాకర్ణించి నమస్కరించి కృతాంజలిపుటుండును, వినయావనతుండును నై ౬౩౨

ఉ॥ 'రామతనూజు రాజ్యమున రాక్షసు లివ్విధ మాచరించుచో
నేమగునంక, నంతయును నేనాచరించిన సూక్తి కాదె నా
ధీమహితుండు నాకు నిది తెల్పఁగఁ బంచని, నిన్నుఁ బంచు నైం
తో మహనీయుండైనవని, యోగ్యుఁడైన నిటుల్ ప్రసంగునే ౬౩౩

వ॥ అని పలికి భూతలంబునకరిగి సర్వదా మనుజుల నెవరు సహించుచున్నవారో యారాక్షసుల శోధించుటకై యాదూత సాన్నిధ్యంబునను నిద్దఱను రావించి క్రోధంబునం గన్నుల నిప్పులు రాల్చుచు నొక్కొక్కరితో నిట్లనియె ౬౩౪

తే॥ ఏడు రాత్రులు పోయి నాయేలికయగు కుశుని రాజ్యమ్మునం బ్రజలం గూల్చుచుండి
రా దురాత్మకులెల్లను నగ్గలంపు ఘుమ్మలికమునఁ గృశియించు నుద్ధ్రుమతియు

సీ॥ క్షుధకుం బిపాసకుం జలియుచు లుమని లేచు
కడుపుమంట శరీర ముడుకఁ జేయ
స్రక్చందనాదిక సర్వభోగములును
కలలోనివార్తలై కానుపింపఁ
జలికి నెండకుఁ గూడ సహియింపవలసిన
యటువంటి దుస్థితి యారుగు జేర
చెడుకంపు కొట్టెడి శ్లేష్మమూత్రంబులే
యాత్మయ భక్షణీయములు గాఁగ

గీ॥ దమ్ముగను గోను వార లందరును గూడఁ
దుతు తుథూయంచు నమియుచుం దొలఁగిపోవఁ
నగ్ని భయంకరమైన లంకాపురంబు
ద్వారమునఁ బడియుండుర్రి సంగతము వారు" ౬3౬

వ॥ అని యిట్లు చెప్పి యా రాక్షససత్తముండు కృతాంజలియై మరల నా దూతం గనుంగొని ౬3౭

క॥ "నేఁటిసుత యెవఁడు నంబుధి। దాఁటి యటేతెంచఁడనుచుఁ దశకంఠుసకు నా
మాట చెప్పుము, తెలియమి। పాపించి క్షమించుమనుము వడి నాతప్పున్

ఆ॥ చెడ్డజాతిఁ బుట్టి సీయన నరమాంస। మునకుఁ దిరుగుచుండు మొరటుదనుజు
లటుగాఁ జిక్కినార, లవ్వారి సంపదల। నిగ్రహించినాఁడ నీవుచూడ ౬3౯

క॥ దైవికమో మానుషమో। యై వేలోకకృత్యములు నయ్యనిగూడన్
దానక భృత్యునిగాఁ జేచి। నే నక్షమించుమనుము, నెనచను మటకున్' ౬౪౦

వ॥ అనినవిని దూతయిట్లనియె; ౬౪౧

ఉ॥ రాక్షసనిర్మితంబులయి రాణ నటంగల లింగరాజి నీ
వీక్షణమందయేని యెటు లేనియు విగ్రహములు సేయుమయ్య నా
హో! క్షణదాచరేంద్ర! పరికల్పితమిత్యపి, సర్వలోకసం
రక్షకమైనచేతను విరామము చేయకు, పొమ్ము చెచ్చెరన్ ౬౪౨

క॥ రాక్షసమంత్రంబులచే। నక్షీణమహాత్మను జలురానలింగాల్
నిక్షేపింపంబడి యట। సక్షేత్రియమానపూజ రాజిలుచుండెన్ ౬౪3

క॥ ఎఱుఁగకె నరు డెవఁడేనియు, గుఱుతెఱిఁగి తల్లింగములను గొలిచినయెడలన్
సరగున మరణ యుఁ జెందును। సురసంపత్రికలుగను జూచితి దీనిన్ ౬౪౪

క॥ ఈకారణంబువలనన। నీకిటు నచియింపనలసె, నిశ్చయమిది, త
త్ప్రాకటలింగములుండిన। దాఁకను నటవచ్చుచుండు దానవగణముల్' ౬౪౫

వ॥ అనియిట్లు వాకుచ్చుటయు విభీషణుండిట్లనియె. ౬౪౬

క॥ రామేశ్వరంబు నాపలి। భూమికిఁ జనుదెంచననుచుఁ బూర్వము నే నా
రామునిసాన్నిధ్యమునన। వేమాఱులుఁ జెప్పి యెట్లు వేలుగ వచ్చితున్ ౬౪౭

గీ॥ ఇదియునుంగాక శివలింగ మెట్టిదేని। దానిఁ గదలుపఁదగదండ్రు తజ్జ్ఞజనులు
పరిబలమాహేశ్వరుండనై పరిగినవట్టి। యెట్లు పగులంగఁ గొట్టుదు నేగి యటకు

ఆ॥ కాన నన్మరుక్తిగాఁ జెప్పి కుశధరి। తీర్థ్వరుని ననుగ్రహింపఁజేయు,
మట్లుకాకయుక్తమాడినచో నీవ। శిక్షనొందు మిది నిద్ధముంటి ౬౪౯

వ॥ అనియిట్లు వకాణించి యవ్విభీషణుండు సాగరసంభవంబులగు ప్రభూతర త్నంబులచే నాదూత నలంకరింపఁజేసి కుశునిమోక్షకంబుగాఁ బె, నాయనచే శపింపఁబ డిన రాక్షసులు వందురుచు శాపమోక్షంబు ప్రసాదింపుమని వేడుకొనుటయు న య్యసురేశ్వరుండు ౬౫౦

క॥ శపియింపఁబడితి, రందును । విపులాజనవందనమున విఖ్యాతులరీ
రిపుడిట్టు లట్టిగారయుడఁ । గృపఁజేయుదుఁ,బొండు వదర కింకర్తవ్యధనుల్!

ఆ॥ కానఁ గుశమహీశు కారణంబుగ మీకు । శాపమోక్షణంబు సంఘటిల్లు'
సందియంబు లేదు, చని కొంతనడి నిరీ । క్షణముచేయుఁడీ విచార ముడిగి ౬౫౨

వ॥ అనివచియించి రాక్షసేంద్రుండు దేవపూజకుండగు నొక్క మనుజుని గుశమహీ శుకడకు దౌత్యంబు నెఱవేర్పఁ బయనంబు గావించి యాతనితో, ౬౫౩

చ॥ చనివచియింపుమయ్య కుశుసన్నిధియందున నాదుమాటగన్,
దనుజులు మత్ప్రశప్తులయి తా రతిదీనత గూరియున్నవా,
రనఘ! మహాదురాత్ములయు నాదరువా, రయినన్ క్షమించి కా
దనక యనుగ్రహింపు మశనార్థము నందనకుండ వారలన్" ౬౫౪

వ॥ అనిపలుక నవ్విభీషణభృత్యుండు కుశభృత్యునితోడం గలసికొనుటయు సత్వరం బుగ నతం డతనిఁ దోడ్కొనిపోయి యథాన్యాయంబుగ సభావాదనమొనర్చి వినయ వినమితగాత్రుండై నిల్వఁబడి రఘువంశ్యునితో నిట్లనియె, ౬౫౫

క॥ "పలుమంది రాక్షసులతోఁ । గలసి విభీషణుఁడు పూజఁగావించుచుఁ దా
లలి రాఁగనుగొంటిని నే । నలనామేశ్వర పనం దలాధిప! మహా! ౬౫౬

శా॥ నీవారు త్రిచ్చిన యెల్లసంగతుల నేనింగూడఁబోనీక యా
దేవారాతికిఁ జెప్పితిన్, విని యతం డిట్టిన్ శ్రద్ధనాతండు, దు
ర్భావంబూని మహాఘమంబు మొనసన్ రక్షోగణుల్ భూప్రజా
జీవంబుల్ గొను టింతెఱుంగఁడు ప్రభూ! శిష్టుండవంచు న్నారయున్ ౬౫౭

కం॥ మన్ముఖమున వినియంతయుఁ దన్మతి సంప్రేష్ఠుఁ డంతఁ ద్వామ్యా ప్రపలన్
దున్మేడి యనుచుల శాసించె న్మహినాథా! యికేమి చెప్పుదు నీకున్ ౬౫౮

కం॥ పాపాహారవిహారులు చాపల్యసమేతులగుచు సర్వ్యఃసహపై
నేప్రొద్దు క్షుత్పిపాసల వేపంబడుచుం జరింప వెస శపియించెన్ ౬౫౯

కం॥ వారంద ఱాతనికిఁ బలుసారులు కేలోడ్చి దేవ! శాపం బిడి మ
మ్మీరీతి విడుటనర్హము కారుణ్యముఁజూపుమనుచుఁ గడు వేడుకొనన్ ౬౬౦

మ॥ "కరుణింపన్, నరమాంసభుక్తిం గరుపం గానాజ్ఞయిచ్చెదం,గుశా
ఖ్య రసాధీశ్వరు శాసనంబు మెయిఁ బాపాచారులై మిమ్ము నం

దఱి నిబ్బంగి శపించినాఁడఁ? దదిలానాథుండు తాఁ గ్రమ్మఱన్
గరుణించుం జనుఁడంచుఁ జెప్పి యిటు రక్షశ్శ్రేష్ఠుఁ డీగ్రపృష్యునిన్ ౬౫౬

ఉ॥ అందునిమిత్త మిచ్చటికి నంపినవాఁడు కుశావనీశ!యిం
కిం జెదియుక్తమైన నది యీవొనరింపుము, నెక్కు లేల, ము
న్నెండజబోధకస్తుతులుఁ డెరిల, నిన్నిధి మీయెడ భక్తి శక్తి యు
క్తిందనరన్ విభీషణునికిన్ సరిగారు తలంప నెవ్వరున్ ౬౫౭

ఉ॥ ఆయనయాన దైత్యులిటు సాదిగ నుర్విఁ జరింపమానినా
రో యవనీశ!కాన నిఁక నుండు సుఖంబుగ, హాటకేశ్వర
స్థాయతలింగము ల్చెతిచి యావలవైచుటఁ గూర్చి భక్తనా
ధీయుతుఁ డీగతిన్ మనవి దేవరసన్నిధిఁ జేయుమంచనెన్, ౬౫౮

కం॥ జంబూద్వీపంబునఁ బాదంబుం బెట్టకుమటంచుఁ దద్రఘుపతి పూ
ర్వం బాజ్ఞయిచ్చె నాకు నిజంబుగ నట చెట్లునట్టు ననాథమతీ! ౬౫౯

ఉ॥ ఇక్కడనుండి చేయుటకు నెయ్యదియేని విధింపుమయ్య, పే
రెక్కిన మానుషంపుఁ గ్రియ మే యయినన్ మఱియొక్క దైవస
మ్యక్కృతియైన దుష్కరమయైన వెసన్ నిర్వహించుచున్
దక్కటిచేఁత లట్లునిచి దాని నొనర్తుఁ గుశావనీవిభూ!" ౬౬౦

వ॥ అనియిట్లా దూత విభీషణవిజ్ఞప్తంబును కుశునకు నివేదించుటయు విభీషణప్రేషి
తుండగు రామేశ్వరపూజకుండు కుశునకుఁ బ్రదక్షిణప్రణామంబు లాచరించిరి. ౬౬౧

కం॥ "ఆ రక్షఃపతియస్మద్ద్వారమునం గేలుమోడ్చి తనదు నుదంతం
బీరీతిని విజ్ఞాపన మారంభింపంగఁ బూనె నవధారు విభూ! ౬౬౨

కం॥ మీ తండ్రి యక్కటికమున నాతఁడమరు నాదు రాజ్యమందు శుభంబుల్,
మీతండ్రి ప్రతిష్ఠించిన భూతేశునె కొలుచు చేను బుష్టిగ నుంటిన్ ౬౬౩

ఉత్సాహము॥ నాకుఁ దెలియకుండ వచ్చినార లటకు రక్కసుల్,
నీ కనిష్ఠ మెుక్కయింత నెఱపినారు దుష్టులై,
రాకుమార!వారి నందఱన్ శపించినాఁడ నే
భీకరాకృతిన్ భజించి బిట్టు కుందుచుండఁగన్ ౬౬౪

కం॥ ప్రేతలగుచుఁ బడియుండెడి దైతేయతతిని క్షమించి రఘునాహారం
బేతీరున దయసేసెదో యేతద్భారంబు నీపయిం గల దరయన్ ౬౬౫

వ॥ అనివిన్నవించినఁ గుశుండిట్లనియె, ౬౬౬

ఆ॥ "అస్మదాజ్ఞ వచ్చి యసురాళి ధూళిచే నిఖిలలింగములను నింపుఁగాక,
యటులొనర్చుపిదప నవ్వాని కాహార విధము నిర్ణయించియుంతు, ౬౬౭

మ॥ రవి కన్యాగతుఁడైనకాలమున నా రక్షస్సు లేతెంచి యి
బ్భువిపై నుండుచు నట్టిపట్ల రహిఁ బృథ్వీదేవతల్ శ్రాద్ధసం
భవమాకృష్ట పితాళ్లఁగూరిచి యొనర్పంజూడరే వారు తి
న్న వ న్నంబు జ్వరాకృతిం గుడువనౌ నాయాజ్ఞ మాసాంతముల్ ౬౬౮

ఉ॥ తత్పితృపక్షమందు తిథిదాతకి యెవం డల శ్రాద్ధపుంగ్రియన్
దత్పరుడై భుజించు నటు ధాత్ర్యమరాళి కొసంగు నెద్దియేన్
దత్పురుషుండు తాపడెడు దండిపదార్థములున్ జ్వరాకృతిన్
క్షుత్పరపీడ్యమాన దితిసూతిగణంబు భుజించుఁగాపుడున్ ౬౬౯

క॥ ప్రేతాకృతినుండెడి యాదైతేయుల కే మనూక్తి దగఁ జెప్పు మహో
ద్భూత! యరుదెంచి యవ్వానికి తీరునఁ బ్రేతపక్ష మిట నసియింపన్ ౬౭౦

ఆ॥ వక్ష్యమాణరీతి వచియించు మల విభీషణునితోడ నీవు గుణివరేణ్య
నిన్నుఁగూర్చి మున్ను నే ప్రమాదంబునఁ బలికినాఁడఁ బరుషభాషణముల ౬౭౧

తే॥ వీనినెల్లను నీమది వికృతిఁ జెందవని యెఱుంగుదు నేను రక్షోధినాథ!
జనవినాశంబు గనినపై జనమందు కినుక నక్లేను బరుషోక్తు లనగవలసె ౬౭౨

క॥ రక్షఃపతి! గునీవు సురక్షితముగ నుండువఱకు రహిఁ మజ్జనకుం
డక్షీణబలుఁడు రాముఁడు నీక్షితి మనియుండెననుచు నే నెదఁ దలఁతున్' ౬౭౩

వ॥ అనియిట్లువ్రాసిచ్చి రాఘవుఁడను దూతం బూజించి విభీషణుని కొఱకుఁగా బహువిధంబులగు వసనంబులును నదీసంభవంబులగు నానావిధరత్నంబులును మఱియు నక్కుశుండు ననేకోపాయనంబులును నిచ్చి పచ్చి తత్క్షేత్రగతులగు బ్రాహ్మణజనులకు సుఖంబొదగూర్చి లంకాద్వీపంబునుండి విభీషణుండుపంపిన కానుకలును నాత్మీయంబులగు గజాశ్వాదులను నగ్రహారంబులను మఱియు నెవ్వరెయ్యది వాంఛించిన నయ్యది యెల్ల నాభూసురుల కర్పించి కుశేశ్వర లవేశ్వరనామంబుల లింగద్వయంబును బ్రతిష్ఠించి స్వాత్మనివేదనపూర్వకంబుగా నవ్వారి వీడ్కొని కృతకృత్యుండై యనుజుండగు లవుండు గూడరా నక్కుశమహీపతి యయోధ్యా పట్టణంబునకరుగనని యిట్లు సూతుండు శౌనకాదులకుం జెప్పి మఱియును ౬౭౪

— ♦ నాకేసలింగచ్ఛేదనము ♦ —

క॥ రవి కన్యాగతులల మునఁ వేశమును సలుపుటయును బఱతెంచిరి య
బ్భువికిం బ్రేతాకృతి దానవులందఱు నొక్కపెట్టునను ద్విజులారా! ౬౭౫

వ॥ అట్లు పఱతెంచి లింగంబులం బ్రదేశం బంతయుం బాంసుపూరితంబు సేయుటయుఁ దల్లింగభంగంబునఁ జేసి యాక్షేత్రస్థులకే కాక సకలలోకులకును క్షేమంబు

సమకూరె, నంతఁ గొంతకాలంబున కొక్కరోగంబున సౌవీరదేశంబునుండి బృహదశ్వుండను మహీపతి సనుదెంచి దేవాలయవిహీనంబగు నాప్రదేశంబుం దిలకించి ఘనశిల్పనిర్మాణంబు సేయదలంచినవాఁడై వేలకొలంది శిల్పిజనుల రాపించి విస్తృతంబగు నయ్యధోభాగంబుఁ ద్రవ్వించుటయుఁ దత్రత్య చతుర్వక్త్రాక్ష లింగదర్శనమాత్రంబున సహశిల్పిజనంబుగా నమ్మహీపతి మృతుఁడయ్యె, నాఁట గోలె నటనెవ్వండును నాలయంబుగాని తటాకంబుగాని కూపంబుగాని నిర్మింపం దలంపఁడని సూతుఁడు వచింపుటయు ఋషులిట్లనిరి.

ఉత్పత్తిమాహాత్మ్యము.

క॥ ఆ పేతలచేతను దద్భూప్రష్ఠ మ్మట్లు పాంసుపూరితమయిపో
రూపతిన లింగతీర్థము లేపేల్లం జెలఁగునవియు యోతిఁగింపఁగదే ౬౩౭

వ॥ అనియిట్లు ప్రశ్నించిన సూతుండిట్లనియె,

ఉ॥ "లెక్కకుమించుతీర్థను లు లింగములుం ఖిలమైన వందు, నిం
కెక్కణిక వచింపుదు మునీశ్వరులార వినుండు చాలఁ జే
తెక్కనవాని నేని వచియింపఁదు, విష్ణుఁడు చక్రముచె ము
న్నక్కడఁ, జక్రతీర్థమన నయ్యది యీయెడ మాయఁగాఁబడెన్, ౬౩౮

వ॥ కార్తికేయ ప్రతిష్ఠితంబులగు నుత్తమదేవతల నివాసంబై మనుష్యులకు సర్వదా కామప్రదంబగు మాతృతీర్థంబును ముచికుందుండను రాజర్షి చేఁ బ్రతిష్ఠితంబగు శివలింగంబును విస్తృతంబులైన నామతీర్థము సగర సుషేణల చంద్రదేవ కాశీరాజులు ప్రతిష్ఠించిన లింగంబులును రూపమాసినయవి, గార్గ్య దేశ రైభ్య చ్యవన భృగు యాజ్ఞవల్క్య హారీత హయగ్రీవ కుత్సవసిష్ఠ నారదప్రతిమహర్షుల యాశ్రమంబు లందుండెడు నయ్యవి గూడ నాయంశ శిష్టంబులయ్యె.నట్లు కాత్యాయిని శాండిలి మైత్రేయి మున్నగు మునిపత్నులు సర్వదా పూజించుచు నసంఖ్యాకంబులగు లింగంబులును భంగంబుగాంచిన యవి, ప్రేతలగుదైతేయులచే నపహృతలంబుపాంసు పూర్ణమాణంబగ పట్ల నాకయద్భుతంబు జరిగియుండె, నయ్యది మీకుఁ జెప్పెద సావధానమనస్కులరై యాలకింపుఁడు, ప్రేతలు నర్తించు పాంసు సమూహంబగు సృష్టిం దిలకించి మాతృవర్గంబు ప్రసన్నగానిలంబును సృష్టించుటయు దాన సర్వసృష్టి పటావంచలై యొక్కెడనుపునేని నాధామునిఁ బడనీయుఁడు ప్రేతలు వ్యంతరులును ఖిన్నులును దత్పూరణంబున నిరాశులునై కుశమహీపతి యొద్దకరిగి ౬౪౦

క॥ "ధరణీశా! మాచేతను గురియఁగఁబడు పాంసువృష్టి ప్రాణాంతకమై
వరమాతృగణము కతనఁ బరఁగఁగఁ జేసెను, ప్రపంచబలువాతనులన్ ౬౪౧

క॥ వానివిఘాతముకొఱ కేదేని యుపాయంబుఁ బన్ను మీవు మహీశా
దానంచేసి వెనం దత్పావముఁ బూరించెదము రజపటలముచే" ౬౪౨

వ॥ అని యాక్రోశించుటయుఁ గుశమహీవల్లభుండా క్షేత్రంబునకరిగి రుద్రునా
రాధించి తద్దేవుండు తుష్టుండై పార్శ్వాంతంబునవచ్చి త్వన్మనోభీష్టంబు ప్రార్థింపు
మన ౬౦౩

మ॥ "ఎటు లీభూతవిముక్తరేణువులచే నీనేలఁ బూతింపనో
నటు నీపాదుకటికంబుఁ జూపవలె నాగ్యానాథ! నాచేత నీ
పటుకృత్యంబు నుదీర్ప వీరలిట నుంపంబడ్డహా, రద్ది యు
త్కటమాతృవ్రజమెంతమాత్రమయినం దాసాగనీ దేవునన్ ౬౦౪

మ॥ ఇచటన్ రాక్షసఘోరమంత్రముల నయ్యెన్ లింగసంస్థాపనం
బదలేశ్వాస! గతాసువయ్యెడి జనం బవ్వాని సంస్పృష్టిచే
నచలంబుల్ సెకలించివైచుటను నెల్లైనన్ దనుచ్ఛేదమున్
రచియింపన్ మతి శాస్త్రమెప్పుడు సమర్థత్వంబుఁ కేల్లేర్పడున్ ౬౦౫

క॥ కావున లింగంబులచే భూపబుధుల కేపిపత్తు పొసఁగనిరీతిన్
నీవ విధింపుము నీతిని భావజమదహరణ! పాపవారిధితరణా! ౬౦౬

వ॥ అని వేడుకొనుటయు భగవంతుండగు రుద్రుండు తన్మాతృకలం బిలిచి ౬౦౭

ఆ॥ "విడువుఁడు మీరలుండు విడిదిని మాతృకల్! కుశునను జ్ఞఁ బ్రేతకోటియచట
బొంనుస్పృష్టిఁ గురియఁ బ్రయతించుచున్నారు లోకహితముకొఱకలోలురగుచు

వ॥ అనినవిని మాతృలిట్లనిరి. ౬౦౮

ఆ॥ "విడుతుమీ స్థలంబు విశ్వేశ! భవదాజ్ఞ నిట్టిపోటుచూపు మింకనొకటి
ఏము సుఖమునికొఱకు నీ క్షేత్రరాజంబునందఁ ఛాయకుండ నుండవలెను ౬౦౯

క॥ ఆతఁడు సంస్థాపించెను బ్రీతినిమముఁ బూర్వమిచటఁ, బ్రియవచనములన్
స్థాతవ్యలిట సహాయుని మాతో వాక్రుచ్చి చనె స్వమందిరమునకున్ ౬౧౦

వ॥ అనియిట్లువక్కాణించిన నమ్మాతృకలంగాంచి భగవంతుండిట్లనియె! ౬౧౧

ఆ॥ ఆస్థలంబుకంటె నధికమైనస్థలంబ యిత్తు వేఱువేఱ నేనుమీకు
నరయ మేవసించు నష్టషష్టి క్షేత్రములు శుభావహములు గలవు తలఁప, ౬౧౨

క॥ అరువదియెనిమిదివిధముల నరతనువులుదాల్చి నేను వర్తింతునటన్,
స్థిరవసతి సేయుఁ డేరును బరిపూజించెదరు వచ్చి ప్రజలందఱిమున్, ౬౧౩

వ॥ అనియిట్లు వాక్రుచ్చుటయుఁ బ్రహృష్టలై యమ్మాతృదేవతలాస్థానంబునువిడిచి
యష్టషష్టివిభాగంబున వేఱువేఱురూపంబుల సర్వదా యరువదియెనిమిది క్షేత్రంబుల
నివసించిరి, పదపడి దత్పరిత్యక్తభూమండలంబును రేయింబగళ్లును జాగరూకులై
ప్రేతలు పాంసుపూరితంబుం గావించిరి, భగవంతుండగు వృషవాహనుం డక్కుశు
నకు వరంబొసంగి సర్వగణంబులతో నంతర్ధానంబుసేయఁ, నాతండును, దాపసు
లగు సకలమహీసురులచేతం బ్రశంసితుండై యాశీస్సులుగొని యటనుండి యయో
ధ్యానగరంబునకరిగె"నని యిట్లు సూతుండు వచించుటయు ఋషులిట్లనిరి- ౬౧౪

చిత్రశర్మయును నితరబ్రాహ్మణులును లింగంబుల స్థాపించుట

తే॥ "అఱువదెనిమిది క్షేత్రము ల్ధరణిమీఁదఁ గలవటంటివి సూత! సత్కులప్రసూత!
కింవిధంబుగనుండె నీక్షేత్రసమితి చెప్పవయ్య కుతూహల ముప్పతిల్లె" ౨౦౧

వ॥ అనినవిని రోమహర్షణియిట్లనియె ౨౦౨

కం॥ "మీరడిగినప్రశ్నం బతిభారంబైనప్పటికిని బరమేష్ఠినమ
స్కారాధారుఁడనై వినఁ బూరించెదవినుఁడు దాని భూసురముఖ్యుల్ ౨౦౩

వ॥ ఈచమత్కారపురంబున వత్సవంశసంజనితుండగు చిత్రశర్మాభిధాన బ్రాహ్మణుండు పాతాళగతుండగు హాటకేశ్వరు నచటికిఁ దీసికొనివచ్చి పూజింప వలయునని నిశ్చయించుకొని తపంబుండుటయుఁ బెద్దకాలంబునకు శంభుండు సంతుష్టుండై ౨౦౪

తే॥ "నరులకేకాక సురలకైనను దురాపమగును త్రిలోకాధిపత్యంబునైనఁగాని
యిచ్చెదను నేను గాన నీకిష్టమైనవరము ప్రార్థింపు భూసురవర్య వేగ ౨౦౫

వ॥ అనిసెలవిచ్చుటయుఁ జిత్రశర్మయిట్లనియె ౨౦౬

ఆ॥ తుష్టిఁజెంది యస్మదిష్టంబు నీడేని విధి రసాతలమున విధియుతముగ
మును ప్రతిష్ఠసలిపియుంచిన హాటకలింగ మిచటఁ దా నెసంగఁగాక ౨౦౭

వ॥ అనినవిని భగవంతుండు ౨౦౮

ఉ॥ ఎక్కడిలింగమేని యును నించుకయుం గదలింపరాదు, పే
రెక్కు నజప్రతిష్ఠితము నింకడుగం బనియేమి? కాన నీ
వక్కజమైన యొక్క వరహాటకలింగము సక్రమంబుగా
నిక్కడనిల్పు, ఖ్యాతమగు నిద్దియు హాటకనాథసంజ్ఞచేఁ ౨౦౯

వ॥ అనియిట్లు వాక్రుచ్చి యంతర్ధానంబు నొందుటయు హేమమయంబగు లింగంబును స్థాపించి పూజించె, నంతనాలింగంబు త్రైలోక్యవిఖ్యాతంబగుటయు లోకులు దూరదూరంబునుండి యరుదెంచి పూజించిరి, పదపడి యందుండు బ్రాహ్మణులు చిత్రశర్మచేష్టితంబుం జూడగాంచి గుణశాలులయ్యు నేకస్థానప్రసూతులగుటచే ౨౧౦

ఆ॥ "వీఁడు పరమశంభు విభవింప, నట్లయ్యె ముజ్జగములఁ బేరు మోఁగినాఁడు
మనముగూడ నట్ల యొనరించి శివపూజ వీనిసామ్యమొంది వెలయవలయు

ఆ॥ అష్టషష్టిసంఖ్య నలరారుచున్నవి క్షేత్రములు ధరిత్రి శివుని పేర
నమ్మహానుభావుఁ డన్నింటిలోపల వెలసియుండు నన్ని వేళలందు ౨౧౨

తే॥ సంగమాహాత్మ్యఁగు చిత్రశర్మతోడఁ గలిసి మనగోత్రములనెల్ల గణనసేయ
నల శివక్షేత్రములవలె నఱువదెనిమిదై విరాజిల్లుచున్న వేమనఁగవలయు ౨౧౩

తే॥ కాన భగవంతుఁడైన ముక్కంటిఁగొలిచి వీఁడు పాతాళలింగ మిచ్చెఁదుఁడేర్చి
రహిఁ దపశ్శక్తిమన మెల్లరమును నిటకు క్షేత్రలింగంబు లన్నిటిం జేర్త మట్లు

కం॥ ఏగోత్రం బేక్షేత్రము బాగుగఁ గలిగినను సమాఖ్యాబహు భక్తిని దా
నాగోత్రజుఁ డాక్షేత్రము రాగోరి భజింపవలయు రాజశిఖస్థున్ ౭౧౫

వ॥ అనియిట్లొండొరు లాలోచించి చిత్రశర్మం గలిపికొనియ వేయువేయి
విధంబుల ద్విజేశ్వ రాఖ్యశివలింగంబుల సంస్థాపించి పూజించుచు ననన్యదుష్కరంబ
గు తపఃక్రియం గావించినను బరమేశ్వరుండు సంతుష్టుండుగాఁడయ్యె, నట్లు వేయి
వత్సరంబు లారాధించి యించుకయును ఫలంబును గాంచనేరక క్రుద్ధులై ౭౧౬

తే॥ "అజ్ఞుఁడీచిత్రశర్మ,యల్లైనగాని వడిఁ బ్రసన్నుండవైతి వీవుడు శక్తిను
ప్రాజ్ఞులము వృద్ధులమునైన బాల్యమాది నిన్నుఁగొలిచెడి మా కప్రసన్నుడైతి

కం॥ కావున మేమందరమును పావకసాన్నిధ్యమునన తప్పక యిప్పుడే
పావకమందుఁ బ్రవేశముగావింతుము నీడు గరళగళ! మాకడఁకన్ ౭౧౮

వ॥ అనియిబ్బంగి సాహసించి వేలు వేలుఁ జితులు పేర్చుకుని సప్రవక్రికంబుగా
సుసమిద్ధహుతాశనంబునం బ్రవేశించుటయు సంతుష్టుండై భగవంతుండు తద్బ్రా
హ్మణశ్రేష్ఠులకు దర్శనంబిచ్చి పకపకనవ్వుచుఁ జచ్చినవారలఁ బ్రతికించుచున్న
వాఁడుంబోలె మేఘగంభీరస్వనంబున నిట్లనియె ౭౧౯

కం॥ "ఓ మహా బ్రాహ్మణులారా! యింతటి సాహసమునకుఁ, జాలసంతుష్టుఁడనో
నా హితవచనము విని మీరు [illegible] లఁజెప్పఁ, డిచ్చెదనే గెద మగలన్" ౭౨౦

వ॥ అనినవిని బ్రాహ్మణులిట్లనిరి ౭౨౧

కం॥ "ఏతత్క్షేత్రములోపల నేలత్పుర్రిప్రాల నరునదెనిమిది లోక
ఖ్యాత క్షేత్రంబులుగల, వేతక్షేత్రములలోన । హితవగురీతిన్ ౭౨౨

చం॥ సతతము నీ లింగములు । సన్నిధిసేయఁగనౌను, దాన పుం
కుతుకము దీరు నెంతయును, గోపము వోవు, నుదాన నేతుఁడో
నితఁడు త్వదీయలింగమహిమోద్ధితగర్వమునం గరం బహం
కృతివహియించి మమ్ములను గేరడమాడుచునుండు నిచ్చలున్" ౭౨౩

వ॥ అనియిట్లు ప్రార్థించుటయు స్మరహరుండు వరదుండైయుండుట చూచి యోగి
చిత్రశర్మ స్పర్ధతోఁగూడుకొన్నవాడై హరుంగూర్చియిట్లనియె, ౭౨౪

తే॥ "పండితంమన్యులగుచు నీ బ్రహ్మబంధువులు మహాతప మొనరించి ఫలము లేక
ప్రాణములు పాపికొనుటకుఁ బాలుపడిరి, మెచ్చి వరమిచ్చుటకు నుగా వచ్చితీవు

క॥ నాతోడ స్పర్థ చేయుచు నీ తిరునఁగో రుపీరి కీప్పితమిడుచో
నేతత్పుణ్యకళత్రాన్వితంబుగ నగ్నిలోఁ బ్రవిష్టుఁడనగుదు౯" ౭౨౬

వ॥ అనిన విని భగవంతుండగు శశిశేఖరుండు ౭౨౭

ఉ॥ "ఏమియొనర్చువాఁడ నిఁక నీద్విజమన్యులు పన్నినుత్తమై
తాము వినాశమందఁ జితిదాపొక్రాని యుండిరి, తద్దురాప ముం
గీ మహితుండు సిద్ధపడె నిందునిమిత్త, మీరలందఱు౯
క్షేమమునంతుగా ముని పవిత్రముఁ దుర్వసింపఁజేయనా" ౭౨౮

క॥ భూసురులు, విశేషించి నివాసం బిచ్చుట, వట్టివాని నవిందం
జేసిన మోసము గాన్పున వసనపాయంగా పన్ని హితి నానరింతు౯ ౭౨౯

తే॥ ఎక్కడెక్కడి తీర్థంబు లెక్కఁబోటఁ జేర్పనైతనంచు సర్వదా చిత్తమందు
నేను నెనోజించుచున్నాఁడ, దానికిఁదగు నవసరంబు తటస్థించె నయ్యె నిపుడు ౭౩౦

క॥ రానున్నది కలికాలము, పోనున్నది తీర్థమహిమ భూరిగ ధరణి౯,
గానున్న దఖిలతీర్థస్థానం బీక్షేత్రమొకటె తప్పక యింకన్, ౭౩౧

ఆ॥ కలిభయంబువలన నిలఁగలతీర్థంబులెల్ల నేగుదెంచి యుండుఁజేరఁ
గాన నఖిలదివ్యమైన నా క్షేత్రము త్ర్యంబకాఁడ నను కీర్తిమిటకు ౭౩౨

వ॥ అని యాలోచించి యమ్మహేశ్వరుండు చిత్రశర్మం బాచ్చి యిట్లనియె,

చం॥ "వినుము మనుక్తి మంతమును, విన్నదనంతర మట్లొనర్పు, మీ
యనఘతరస్థలంబునక యున్నియు వచ్చెడి క్షేత్రముల్, ముదం
బెనయును బ్రాహ్మణాళియును. నీవును వీరలమీఁదనున్న స్ప
ర్ధను విడి నాయెడి౯ వినిన దగ్గసమగ్రత నిచ్చి ప్రోవుచద౯ ౭౩౪

కం॥ వేదోక్తంపుఁ గ్రమంబున నీవకుగోత్రంబు చివర నెగయును గా, కీ
భూదేవతంబు లిదిమొదలాదిని కీర్తించువారలు నస్మద్వచన౯, ౭౩౫

ఆ॥ కూపక్రిగారమునగ నెయుత్తరసన్నామంబు నిత్యనికుండు జూడు సద్భ్రాతృ
పుత్రపౌత్రముఖరిభూరిసంపదయును నొసఁగుదురు రవీందునందనుఁడకు ౭౩౬

ఆ॥ శ్రాద్ధకృత్యమునను స్వపితృతర్పణమున నాద్యుఁడైన యట్టి యల్లనత్ను
గోత్రజుంపుట్రాఖ్య గోర్కమైఁ గీర్తించి పిదప నాముమల చేరుకొందురు ౭౩౭

క॥ తరువాతఁ బితృపితామహగురుబాంధవమిత్రజనులఁ బూర్వక్రమము౯
బరితృప్తింబొందింతురు ధరణీసురవర్య; భక్తిఁ ద్వత్కులజనితుల్, ౭౩౮

ఆ॥ యుష్మదన్వయమున నురుమోహమగ్నులై యుష్మదీయనామ ముచ్చరింప
కేరు పితలఁ దృప్తి నెనయింపఁ జూతురో వారికృత్యమెల్ల వ్యర్థమగును ౭౩౯

ఆ॥ యుష్మదుద్భవంపు పురుశాస్త్ర దానతర్పణములెల్ల నిట్టిరపి నివదలి
జరుపకున్న యెడల జన్మదేవతార్చక! ఫలమెంకింతయేని గలుగఁబోదు ౭౪౦

తే॥ కాన నహమిక విడనాడి భూనిలింప! యర్చనము సేయు నీవు నా కధికభక్తి,
దాన సిద్ధుండవయ్యెదు దానికన్న నెక్కుడగు సిద్ధిఁ బొందెద వింకమీఁద ౭౪౧

వ॥ అనియిట్లు బోధించి చివరవాఁడైనను దద్విప్రుని మొదటివానిం జేసి యంత
నాబ్రాహ్మణులం గూర్చి యిట్లనియె ౭౪౨

తే॥ "గుళ్ళు కట్టించి యంటనొక్క గోత్రమునకు నొక్క లింగంబు చొప్పనను౦చుఁడయ్య
వానియన్నింటియందున వచ్చి నేను దగఁ బ్రవేశంబు జేసెద ధన్యులార!" ౭౪౩

వ॥ అనియిట్లు నకార్క్షించుటయు నాబ్రాహ్మణులచట మనోహరంబులగు
భూభాగంబులం జూచి చూచి హర్మ్య సంయుతంబుగా సప్తషష్టిమితంబులును నద్రి
సంకాశంబులును నగు నాలయంబులు నిర్మింపించి వానియందు వివిధలింగంబులం
బ్రతిష్ఠించి క్షేత్ర క్షేత్రంబులకుం దునామంబుల వ్యవహరించుచుఁ దవన్నక్తిచే నారా
ధించుచుండుటయు నొకానొక సమయంబునఁ ద్రిలోచన దేవుండ ప్రత్యక్షుండై ప్రత్యక్షగోచ
రుండై హృదయమధుర స్వనంబున నిట్లనియె" ౭౪౪

చం॥ "కలిసను దొంచి క్షేత్రములు గౌరవముం జెడగొట్టునన్న నా
కలత నశింప నొక్క యెడఁ బ్రాలఁగఁ జేయుచు క్షేత్రలింగముల్
తలఁచినయట్టి చైత్రము యథావిధిఁ బూర్తి యొనర్చినారలీ
రలఘుయశస్కులార! యటులౌటను మాన్యులరైతి రెంతయున్" ౭౪౫

కం॥ కాదది యొరులకు శక్యము మేదన్యమ రెందు విప్రులార! మీమదిఁ గలగ
చ్ఛేదిమొ తెలుపుఁడొసఁగెదఁ గాదనకది దుష్కరంపుఁ గార్యమయేనిన్ ౭౪౬

వ॥ అని సెలవిచ్చుటయు బ్రాహ్మణులిట్లనిరి ౭౪౭

కం॥ "దేవా! నీవు ప్రసన్నుఁడవై వరములొసంగెదేని యడిగెద మనఘా
రేవాఁడు చివరనుండెనొ యావాఁడే చిత్రశర్మ యాద్యుండయ్యెన్ ౭౪౮

తే॥ అట్టి లా చిత్రశర్మసామ్యము ఘటించ నస్మదీయాన్వయముగూడ నఖిలశాస్త్ర
కృత్యములలోన సర్వదా కీర్తనీయ మంధకాసురవైరి! పాపాపహారి" ౭౪౯

వ॥ అనియిట్లు వేడుకొనుటయు భగవంతుండు ౭౫౦

ఆ॥ "వేదశాస్త్రమర్మవేత్తలాముష్యాయణాఖ్యయువలు మీరు నగుదురు గను,
లేక మీరు వారిని కను వేతొక్కువిరంచు పొందు భూసురప్రవరులు! ౭౫౧

ఆ॥ అఖిలశాస్త్రములను నత్యుచ్చకారకులగుచు వార లందఱనవరతము
నెలమితోడఁ గూడి యీ క్షేత్రమందు నసించఁగలరు విప్రసింహులార!" ౭౫౨

వ॥ అనివాఁడు ప్రీతిచెందియు (?) యంతర్ధానంబు సేయుటయు నవ్విప్రులు సంతసించి యా స్థానంబున వసించిరి యిట్లు గరిష్ఠ సకల క్షేత్రంబులును నాలయంబులును విలిఖితంబులై యచట నక్కాల వర్తిల్లుచున్నయవి, యిట్టి పాప్రాహ్మణులు శాస్త్రార్థంబుల నక్షయ్య కారకులై సకలలోకంబునను బ్రఖ్యాతి గడసి"రని యిట్లు సూతుండు వక్కాణించుట యు శౌనకాదిమహర్షులు ౭౫౩

— అష్టషష్టి క్షేత్ర మాహాత్మ్యము —

ఆ॥ "అష్టషష్టిమితములైన యేక్షేత్రముల్ యుష్మదుక్తము లయి యున్నయవియొ
వాని పేళ్ళు చెప్పి వసుధపైగల యన్యతీర్థములును నట్ల తెలుపుమయ్య" ౭౫౪

వ॥ అనినవిని సూతుండిట్లనియె ౭౫౫

ఆ॥ "అష్టషష్టిమితములైన క్షేత్రములును స్థిరంబరంగు నితరతీర్థములును
నన్నియును రసాతలాంత ప్రవిష్టంబులయ్యెఁ గలిభయమున నార్యులార! ౭౫౬

కం॥ ఎదిప్రశ్నించితిరో మీ రదియే ప్రశ్నించెఁ బార్వ మున్ జాత నవుత్ర
ముదమందించెదనుఁ డమ్మ్యాదియాతము మీకుఁ జెప్ప యనఁ నీదేవుల్! ౭౫౭

వ॥ తొల్లి దేవుండగు మహేశ్వరుండు సకలగణగణంబులతోడం గూడుకొని కైలాసశిఖరంబున వరాసనోపవిష్టుండైయుండునంతటఁ బ్రణామార్థమరుదెంచిన సర్వ గీర్వాణులును స్వర్గంబునకుఁ జన్నయనంతరం బర్ధాసనగతయగు నార్య ౭౫౮

తే॥ "దేవదేవ! మహాదేవ! త్రిదివవాహినీపరిష్కారితోత్తమాంగా! పురారి!
నీకు, బ్రియురాలనయినచో నెమ్మి నాకుఁ దీర్థమాహాత్మ్యమంతయుం దెలుపఁగదవె

తే॥ మూఁడునరకోట్లతీర్థము లిలాతలమున నున్నవనిమాత్రమే మున్ను విన్నదానఁ
గాని వినను దదీయాభిధానములను, దెలుపుమవ్వాని నన్నింటి దేవ! యిపుడు

కం॥ దేహులకు సుగమ్యములును నీహితఫలదములు నగుచు నెసఁగెడి క్షేత్రాదుల్
మోహానికృంతనతీర్థాల్ స్నేహమున సకృత్స్నముగను జెప్పుము నాథా!" ౭౬౧

వ॥ అనియడుగుటయు నీశ్వరుండిట్లనియె ౭౬౨

ఆ॥ "తీర్థశబ్ద మరయ దేవి! ధర్మస్థానములకు ధర్మకార్యములకుఁ గూడఁ
జెల్లుచుండు; వానిఁ దెల్లంబు చేసెద వినుము సావధానమనను డోడ ౭౬౩

సీ॥ కనిపెంచినటువంటి జననియు జనకుండు నలఘుసాధువుల సమాగంబుఁ
దద్దయుం గావించు ధర్మచింతనమును నిత్యాచరిత యమనియమములును
మునులురచించియుంచిన పుణ్యకథలును పావనతమ భూమిభాగములును
దీర్చికట్టించియట్టి దేవాలయములును ననఘమహర్షుల యాశ్రమములు
వరుసఁ దీర్థశబ్దవాచ్యంబులగు, వాని స్మరణదర్శనముల జంతువితతి
శతజనుఃప్రసిద్ధసర్వాఘములనుండి విడువఁబడు నిఁకేమినుడువువాఁడ ౭౬౪

తే॥ బ్రహ్మవధనుండి పొడమిన పాతకంబె తీర్థసంసేవనంబునఁ దీరుచుండఁ
దక్కు చిన్నచిన్న పాపంబు లెక్కు లెక్క భస్మసాత్కృతమై చనఁ బద్మనయన

కం॥ నాకుం జెందగు నొక్కని వ్యాకుల పెట్టంగఁ దొల్లి బ్రహ్మకపాలం
బోకాంత! తీర్థసేవనమే కా యయ్యది వదల్చి హితమొనగూర్చెన్ ౭౬౬

ఆ॥ ఈప్రకారముగను నెల్లతీర్థంబుల నాడి యెల్లదేవతాయతనము
లధికభక్తిఁ జిత్త మన్యత్రచననీక కొలుచుటొప్పు సిద్ధిగోరు ప్రజకు ౭౬౭

ఉ॥ పాపవినాశకంబులును వాంఛితసిద్ధికరంబులౌటచే
నోపతి! కేని చెప్ప కెవ్వరి కోప్యను చేసినవాఁడ వీని, నీ
వా పరమాప్తురాల, వటుగాటనె కాదె మదాశ్రయంబులౌ
నీపృథుతీర్థరూపముల నిప్పుడు నీకు వచించితిన్ సతీ! ౭౬౮

ఆ॥ అస్త్రదాశ్రయములు నస్తనిశ్శ్రేయసములు నఖిలకామదములు నగుచు జగతి
నష్టషష్టిసంఖ్యనలరారు క్షేత్రము లుత్కృష్టముగను సేవ్యములు భవాని! ౭౬౯

శా॥ ఏయేకోర్కులఁ గోరుకొంచుఁ బ్రాగుప్తం బీతీర్థరాజంబులన్
దాసాంబోయి కృతావగాహుఁడగుచు న్సన్నోన్న హృషీకేశునో
స్నాయత్త్వాజలచేరి నగ్గలముగా సంతోషముం బెట్టు వాఁ
డాకాకోర్కులఁ బొందు నిశ్చయముగా నజ్ఞాయతాక్షీ! యమా! ౭౭౦

ఆ॥ అట్టిహరిహరార్చకావళి దర్శనస్పర్శనము లటంచు సతులనయన!
స్మరణమునను గూడ జనులఘంబులు తొలయమంటు నేమిగలదు చెప్ప? ౭౭౧

కం॥ ఈయింద్రాదిసుపర్వులు నాయమరస్సుగు నాకదాదులు నన్నా
యాయాయతనంబులఁ బూజితుఁ జేయంగనకాద దివమునఁ జేకురెఁ దరుణీ! ౭౭౨

ఆ॥ వానిన నములను సరుస వేర్వేరుగా విస్తరించి నీకు విశదపఱతు,
మనము సావధానమొనరించి యిప్పుడు వినుము యనినంతయును సురేశి! ౭౭౩

సీ॥ కాశి గయా ప్రయాగలు నయోధ్యయుఁ గురుజాంగలము నరుకోటి విరజ
నైమిశముఁ బ్రభాసవామేశములుఁ బుష్కరము మహేంద్రము స్థలేశముఁ ద్రిసంధ్య
విశ్వేశ్వగ మహేంద్ర వృషభధ్వజంబులుఁ గృమిజాంగలనుఁ గార్తికేశ్వరంబు
నట్టహాసము సహస్రాక్షు ముజ్జయినియుఁ గోకర్ణమును రుద్రకోటి బదరి
శంఖుకర్ణము మండలేశ్వరము దేవదారువనమును భస్మగాత్రంబు భద్ర
కర్ణ కేదార నేపాల కనఖలములు దండకారణ్య కోటితీర్థములు మఱియు ౭౭౪

సీ॥ హర్షి త్రైకాగ్ర మధ్యమకేశ్వరములును బాతాళ మోంకార భైరవములుఁ
గాశ్మీర మరుకేశ కాళంజరములును ఛాగలకముఁ బూర్వసాగరంబుఁ
గుక్కుటేశ్వర సప్తగోదావరీ వస్త్రమార్గంబులును గంధమాదనంబుఁ
గారోహణముఁ గర్ణికారంబు జలలింగ మర్కటేశ్వరమును వింధ్యాచలంబుఁ
బాండవంబును గైలాసపర్వతంబు దేవకానని జాహ్నవీతీర నిర్మ
లేశ జాతేశ్వరములు లింగేశ్వరంబు హేమకూటము దుష్కర్ణ మిదియుఁగాక

కం॥ రమణీమణి! లంకాద్వారమును హరిశ్చంద్రమును బురశ్చంద్ర న
త్యమల శ్రీగిరినా క్షేత్రము లిరువదియెనిమిదిటికిఁ దగు నామంబుల్ ౪౪౭.

కం॥ ఎయ్యది నను బ్రశ్నించితొ యయ్యఖిలక్షేత్రము మహత్త్వము నీపై
నెయ్యంబున వచియించితిఁ, దియ్యగ సారంబుఁ గ్రోలి తృప్తవు కమ్మా ౪౪౮

తే॥ వినినాన్నిటి యందును వేలువేల నేనువసియింతు నెల్లపుల హితముగోరి
యెవ్వఁడే తీర్థములనాశ్రించుల మిఁదన్నుఁ గాంచుఁ గీర్తించు మోక్షంబు గాంచు నాఁడు"

వ॥ అనియిట్లు వాక్రుచ్చుటయు దేవియిట్లనియె ౪౪౯

కం॥ "ఏయే తీర్థంబులలో నేయే పేళ్లను భజింతు రీవు వసియించెడినో
యోయీశ! యాజ్ఞయీఁగదె పాయని ప్రేముడియె నాదుపయి నుండినచో" ౪౫౦

వ॥ అనినవిని యీశ్వరుండు

సీ॥ "కాశి మహాదేవు గయఁ బ్రపితామహు నల ప్రయాగ మహేశ్వరాభిధాను
శశిశేఖరుని బ్రభాసమునఁ గురుక్షేత్రమున స్థాణు విశ్వేశమునను విశ్వ
హర్షు హర్షితమున నట్టహాసమున మహానాదు భవుని వస్త్రాపథమునఁ
గనఖలమున నుగ్రుఁ గాశ్మీరమున విజయుని గుక్కుటేశ్వరంబునను సౌమ్యుఁ
ద్ర్యంబకు సిద్ధిసంధ్య యమలింగు యమలింగు దుష్కర్ణమున నుత్కర్ణమును శివుని
రుద్రకోటిలోన రుద్రు మహాయోగు గా భజింపవలయుఁ గలికి! నన్ను ౪౫౧

సీ॥ తెలుసు! నైమిశమున దేవదేవాఖ్య యజాగంధిసంజ్ఞ పుష్కరము లోన
నలమహేంద్రమున మహోత్కటుఁడను పేరు వృషభధ్వజంబున వృషభనామ

ముజ్జయినీపురి నొగి మహాకాలాహ్వ దండ్యభిధానంబు దండకమున
విరజఁ ద్రిలోచనవిఖ్యాతి కారోహణమునను నకులీశనామధేయ
మూర్ధ్వరేతుఁడనెడియురుకీర్తి దేవదారువనమునం దయోధ్య రోహణాభి
ధానమును విధించి తజ్జనులున్నన్నుఁ బూజ చేయుచుంద్రు పూవుబోఁడి! ౪౫౨

సీ॥ యామినీమణి! నేను మరుకోటిలోన మహోత్కటుండను పేర నుందుమందు
జవరాల! నేను దచ్ఛంకుకర్ణమున మహాతేజుఁడను పేర నలరుచుందుఁ
గుసుమకోమలి! నేను గోకర్ణమున మహాబలుఁడందుఁ జెప్పంగఁబడుచునుందుఁ
జంద్రముఖీ! స్థలేశ్వరమునందున మహాలింగసంజ్ఞను నేను లీలనుందుఁ
దరుణి యీశానుఁడనఁగఁ గేదారమునను నలసుపర్ణాక్షమున సహస్రాక్షుఁడనఁగ
గార్తికేశ్వరమున సుసూక్ష్మప్రభఁ గృమిజాంగలంబునఁ జండీశసంజ్ఞనుందు

సీ॥ మధ్యమకేశ్వరమధ్యమందున నేను శర్వాఖ్యవర్తింతు జలజగంధి
యేకామ్రమునను నే నెలమిమై వసియింతుఁ గృత్తివాసాభిఖ్యఁ గీరవాణి
ఛాగలకాహ్వయస్థానమందునను నే నుందుఁ గపర్దినా నువిదమిన్న
కాలింజరమున నే లీలమై నివసింతు నీలకంఠాఖ్యతో నీలవేణి
మండలేశ్వరమునను నే సుస్థువాఁడ రమణ శ్రీకంఠసంజ్ఞ మరాళయాన
యల్ల మరుకేశ్వరమున జయంతుఁడన నివాసముం జేయుచుందు నే వాలుగంటి!

సీ॥ దేవికానదినేను దేవి! యుమాపతి, జాలేశ్వరమునఁ ద్రిశూలి బాల
శ్రీశైలమునను నేఁ ద్రిపురాంతకుఁడ గౌరి! యహిలోకమునయందు హాటకేశు
డమరకంటకుఁడ నే నంబ! యోంకారమం, దర్కేశ్వరమున దీప్తాహ్వయుండ,
ముగుద! హరిశ్చంద్రమున నేను హరుఁడను, శంకరుఁడను బురశ్చంద్రమందు !
బడఁతి! నేపాళమునఁ బశుపాలకుండ, జటుని వామేశమున నేను శైలజనయ
వనితరో నేను గరవీరమునఁ గపాలిఁగరిత భూతేశ్వరుఁడ భస్మగాత్రమందు

సీ॥ నిర్మలేశ్వరమున నేస్వయంభువుఁడను భైరవాకారుఁడ భైరవమునఁ
బూర్వసాగరమున బోటిరో! యమరుండఁ గర్ణికారంబున గణవిభుండ,
సప్తగోదావరిం జాన! నే భీముండ, జలలింగమున నేను జలప్రియుండఁ
గైలాసమున నేను గణనాథుఁడను చెలి! యనలుండఁ బాండవంబందు నేను,
బదరికాశ్రమమున నేను బడఁతి! భీముఁడింతి! కోటితీర్థమునఁ గోటీశ్వరుండ,
నలరుబోఁడిరో లంక నరుణకుండ, నెలఁత లింగేశ్వరంబున నేవరదుఁడ, ౭౮౬

ఆ. గంధమాదనమునఁ గామినీ! భూర్భువాహ్వయముతోడ నేను వర్తిలుదును,
హేమకూటమునను భామ విరూపాక్షసంజ్ఞగలిగియుందు సంతతము ౭౮౭

క. గంగాద్వారమునందు శుభాంగి హిమస్థానుఁడనఁగ వానరింతును, విం
ధ్యంబైనేయుచునుండుదు నంగన వారాహుఁడనఁగ నతిహర్షమునన్ ౭౮౮

వ॥ అనినవిని పార్వతీదేవి యిట్లనియె, ౭౮౯

తే॥ "నలువకున్నంతయాయుష్యమొలయుఁగాక, వీనియన్నంటఁ గుంకంగ వేనితరము
నిఖిలసుస్నానఫలదమై నిక్కటిలెడి తీర్థసారంబు వినఁ జాలుఁ దెలుపు మనఘ!" ౭౯౧

వ॥ అనియిట్లు ప్రశ్నించుటయు నీశ్వరుండు ౭౯౨

కం॥ "అన్నింటిలోను మిక్కిలియెన్నికగన్నట్టి వొక్కయోనిమిదితీర్థాల్,
చెన్నలరారెడివానిని దిన్నగ నీయింతునీనుము ప్రస్తుతసనంగన్" ౭౯౨

సీ॥ అంబుజాక్షిగో! నైమిశాభిఖ్యమును మఱి కేదారనామక క్షేత్రవరము
ప్రాంతవాసీయమౌ పుష్కరతీర్థంబు మఱి గళ్ళకర కృమి జాంగలంబు
వారసిగాంచినయట్టి వారణాసిపురి శ్రీమత్కురుక్షేత్రనాయకంబు
భాసమానంబౌ ప్రభాసాభిధాన శాశ్వతమౌ హాటకేశ్వరంబు
నోయిభేంద్రదయాన! యీయొన్మిదింటి తీర్థనామనట్టి జనవరుండు
సర్వతీర్థములను స్నానంబు చేసినవాడగును జూపె వాస్తవముగ" ౭౯౩

వ॥ ఆనినఁ దాక్షిణించినఁ బార్వతి మఱియునిట్లనియె, ౭౯౪

కం॥ "కలికాలమునను నివియును నలుకష్టము గోచరించుఁ బ్రజలకుఁ గానన్
లలి నాయొనిమిదితీర్థమ్ములలోఁగల సారముం బ్రబోధింపఁగదే" ౭౯౫

వ॥ అనియిట్లు వాక్రుచ్చుటయు నీశ్వరుండు వెండియునిట్లనియె, ౭౯౬

కం॥ "యొనిమిది క్షేత్రంబులలో నద్భుతమును హాటకేశ్వరాభిధ, మట నా
యనుమతి సకలక్షేత్రంబులును గలికాలమున నతిగలుం దీర్థములున్, ౭౯౭

తే॥ కాన నల్లకడంకల మానవులను బ్రోవఁ దలఁచియు యున్న నాసక్తితోడ
సెంతయును నేన్వి మీ హాటకేశ్వరంబు, నిశ్చయమువచియించితి నెలఁత! నీకు"

వ॥ అనియిట్లు శివుండు పార్వతికి వచియించె, నదియంతయు నేనువీకుఁ
జెప్పితి "నని యిట్లు సూతుండు వక్కాణించుటయు ఋషులిట్లనిరి, ౭౯౯

దమయంతి విప్రశాపంబున రాయియైనఁ జమత్కారుఁడు శోకించుట.

తే॥ "శివుని క్షేత్రంబులను విప్రసింహులకును దచ్చినానికద మాకుఁ దెలిపినాఁడ
వనఘ! యేగోత్రజులు వేని నభవుకరుణఁ దెచ్చినదియును వివరించి తెలుపవైతి,

కం॥ ఆనతఁ దేశస్థుపతియైన చమత్కారుఁడుమును పవ్వారల చెన్
దా నగరముకట్టించి మహానందముతోడ నిలిసె నటనని యనుచున్ ౮౦౧

తే॥ తెలిసితివి కాని యెంతమందిని వసింపఁజేసినదియును! వివరించి చెప్పవైతి,
వేగ నదియంతయును మాకు విశదముగను నానతీఁగదవయ్య యో యనఘవర్య,

వ॥ అనియిట్లు మునులడుగుటయు నా రోమహర్షణి ౮౦౩

క॥ "కృపచే డెబ్బదియిద్దఱు విపులామరవరులచేత విధిపూర్వముగా
నుపదేశింపంబడుటయు నపుడు చమత్కారనృపతి యతిశీఘ్రముగన్ ౮౦౪

వ॥ శంఖతీర్థంబునకు వచ్చి స్నాతుండగుటయు నావ్యాధి యుపశమించె, న
తండట్లు నీరుజుండై యగ్గలంబగు సంతోషంబునఁ దద్బ్రాహ్మణులకుఁ బలుమాఱుఁ
గేలు మొగిచి ౮౦౫

క॥ "బంగారమొ హయములో యేనుంగులో రాజ్యంబో మీ మనోరథమెదో యీ
యంగను సిద్ధంబుంటి, నెఱుంగం జెప్పుండు భూసురులు, నాతోడన్! ౮౦౬

క॥ ఎదిరి యెవరికి రుచియించునో యదివారికొసఁగువాఁడ, నదయుఁగూడన్
సదయులరు కంటు, దీనుఁడఁ, బదపంకజయుగళములను బడుచున్నాఁడన్,,

వ॥ అనిప్రార్థించిన బ్రాహ్మణులిట్లనిరి. ౮౦౭

క॥ "వానప్రస్థులమేము రసానాథ! ప్రతిగ్రహంబు సలుపము, ప్రాప్తం

బౌనెడలఁ దత్పదార్థము నానిమిషమె వ్యయము చేయ యత్నింతు మెదన్,
కం॥ తాదృక్షధ్రశ్రోత్రియమే దివ్యమకులకు మాకు మిడుకనె యరయన్

నీదగు రాజ్యము గీజ్యము మాదయితు నికరుణయున్న మాకదె చాలున్" ౮౧౦

వ॥ అనియిట్లు వారు చెప్పుటయు మరల నాభూమీశుండు ౮౧౧

క॥ "ఉపకృతుఁడైయెవ్వఁడు ప్రత్యుపకారము సేయఁజూడఁ డొరులకుఁ దానా
విపరీతుఁ గృతఘ్నునిగా విపశ్చిదింద్రులు వచింత్రు విపులాస్థలిలో, ౮౧౨

సీ॥ బలిమి బ్రాహ్మణుపైనఁబడి యేవిధముననో ప్రాణమ్ముహరియించు పాపునకును
సారాయిత్రావి దుర్జనులసంగతితోడ నాడకెఱుంగక ప్రేలు చెడుగనికిని
గడుఁగష్టపడి యొరుల్గడియించుకొనినలిబ్బిని మ్రుచ్చిలించు పాపిష్ఠునకును
గోరిపట్టిననోము కొనవెళ్లజరుపకే యొలమిమైఁ జరియించు నలసునకును
గూఢముగను బరులకొఱకు నప్రియముల నాచరించుచుండు నల్పునకును
గలదు శాంతి లేఁక నిలను ప్రాయశ్చిత్తమల కృతఘ్నజనుని కనుచితంబు, ౮౧౩

ఆ। కాన ఋణవిముక్తిఁ గలిగెడుభంగిని జీవితంబు సఫలమౌవిధమున
నెద్దియేనుపాయ మీక్షించిచెప్పఁడో యోగులార! కరుణయుంచి నాకు,, ౪౧౪

వ। అనినవిని మునులిట్లనిరి, ౪౧౫

ఆ। "సత్యమిది, కృతఘ్నజనునకు నిష్కృతిచెప్పఁబడదు బుధులచేత నెచటఁ
గాని యిచట నొకటికలదువిశేషంబు, దానినినుము చెప్పెదము నృపాల!
౪౧౬

తే। ప్రతిఫలాపేక్షయగువానివట్లమాత్ర మగుఁగృతఘ్నత యయ్యదియరసిచూడఁ
బ్రతిఫలంబీయఁగొననన్న వానియెడలఁ గాఁడొకింతుకయును దోషకారియతఁడు,

కం। కావున నిహపరములలోఁ భావుకదంబైనరీతిఁ బ్రాచీనంబౌ
తావకరాజ్యము నేలుము భూవల్లభ! పొమ్మికేల పొక్కెద వింకన్" ౪౧౮

వ। అనియిట్లు సహస్రధా నిషేధింపంబడి యెట్టకేలకు వారలకుఁ గేలొగ్గి స్వగృహంబునకుంజని ప్రహృష్టాంతరంగుండై యథాపూర్వంబుగా రాజ్యంబు సేయుచు, ౪౧౯

కం। "ఈనాదుమెయి సురవర్చసమై నెగడ నిదానభూతులగు విప్రులకున్
నే నెట్టులుపకరించుదు, నాన్నృణ్యం బెటుఘటింపనగు నా కింకన్" ౪౨౦

వ। అనిచింతింపుచుండె, ౪౨౧

ఉ। అప్పుడుకవర్యులందఱును నంబరయానములం దిపోవసా
త్వమ్మున నెల్లతీర్థములు తారు చరించుచు వానిలోన స్నా
నమ్ము జపాదికమ్మును ఘనమ్ముగుభక్తి నొనర్చి పాటకే
శమ్మునఁ బ్రాణయాత్రలను సల్పుచునుండిరి వచ్చి క్రమ్మఱన్. ౪౨౨

ఉ। తక్కటిభూమిదేవులును దాపునవత్తిఁలు తీర్థజాతమున్
గ్రక్కునఁ జేరి భక్తి నొకనాఁడొ దినద్వయమో త్రిరాత్రమో
యక్కడనుండుచున్ మరల పాటకనాథునిక్షేత్రభూమికే
చక్కఁగఁ జేరవచ్చి కడుసంతసమొప్ప నసించిరచ్చటన్, ౪౨౩

సీ। వాంఛింపఁ డెడ నొక్కవాఁ డయమీందుర్దిందు వారాణసీపురీవాసమునకు,
నూహింపఁ డెడఁ దఁదా నొకబ్రాహ్మణుండును వల ప్రయాగములోన నధివసింప
నర్థింపఁ డొక్కఁ గేస్తైవను మనమునఁ బుష్కరంబునకేని పోయియుండ,
భావింపఁడట నొక్కబ్రహ్మచారియుఁ దాను నైమిశమున నొక్కనాఁడునిలువఁ

గోరఁడొకఁడుఁ బ్రభాసకేదారములను గొంత కాలము [illegible] సియించి సంతసపడ,
హాటకేశ్వరమునను నా మాహాత్మ్యమే [illegible] తత్రిత్యులేర్యా [illegible] రల్లవారు ౮-౨౪

వ॥ ఓకానొకసమయంబున నా [illegible] గట్టులెల్లరును గాతి [illegible] కమాసమని ప్రస్క
రతిప్రియంబునకుం బోవుటకు నిశ్చయించుకొని, ౮-౨౫

ఆ॥ "పంచరాత్రిమట వసించెద, [illegible] దాఁక నన్ను [illegible] లేన నలయుచుండు [illegible],
గరము శ్రద్ధతోడఁ గాపా [illegible] చుండుఁడీ వా [illegible] జాస్యలార! వానిమీరు,, ౮-౨౬

వ॥ అని భార్యలకు. సమ [illegible] రించి [illegible] టయు నా [illegible] భూపతి యొత్తిం
గి దమయంతి [illegible] బడు తన తరుణిం బిలిచి [illegible] ంతరంబున ౮-౨౭

కం॥ "చని హాట [illegible] శ్వరమునకు ముని [illegible] లఁ గల [illegible] సి ముదమందుదు నీ
యనుపమభూష [illegible] ముల నా [illegible] కిప్పు [illegible] ము [illegible] న [illegible] క్షాక్షీ! ౮-౨౮

కం॥ ఎంత బ్రతిమాలుకొనినను [illegible] యుగ్ర [illegible] యింపకైరి [illegible] తద్భర్తల్,
కాంతలకు నగలపైఁ గల [illegible] యనంతంబు [illegible] యిమి [illegible] లఁగ, ౮-౨౯

సీ॥ మట్టెఁ బెట్టినఁ [illegible] నట్టె [illegible] యగుఁగా [illegible] లుదాల్ప [illegible] కొ,
కడుఁ దీర్పఁబడు పూంపుడక [illegible] యగుఁ [illegible] ముకు చెవులను [illegible] మరియరొకొ
లక్కనింపిన పైడి [illegible] లేఁ [illegible] ఁ [illegible] క [illegible] ధరి [illegible] మే [illegible] రొకో
కేశముసిచంద్రైన గాజులే యగుఁ [illegible] రములు [illegible] సేసి తిరుగ [illegible] కొ
[illegible] ములఁ బేనఁబడుచునే తనరు [illegible] కజ [illegible] లఁ [illegible] వంక [illegible] గడఁ [illegible] కొ
దేని చేతను నిర్మితంబైన [illegible] గయ [illegible] నె [illegible] పాణంబు స్త్రీకి ౮-౩౦

తే॥ ఈయది [illegible] ప్రకృతి [illegible] సదుపా [illegible] మ [illegible] గ [illegible] జాక్షి!
యెంతకష్టంబు పడినఁగాని [illegible] ను [illegible] కేమనందు,, ౮-౩౧

వ॥ అనివా [illegible] టయు నా [illegible] తత్త్రి [illegible] ని పర్వతోప
మంబగు భూ [illegible] కాదశీశుభదినం
బునసందుఁ దీక్షమాడి యుపవ [illegible] చి సమాధిగ [illegible] యుండ [illegible] సమయంబున [illegible] కా [illegible] ప
స స్త్రీలు [illegible] తుకాన్వితలై రాజపత్ని [illegible] తమని [illegible] ౮-౩౨

ఆ॥ "లలిత దేహ [illegible] సర్వలక్షణలక్షి [illegible] భూరిభూష [illegible] తాంగి
రాజపత్నియగు [illegible] జిలు [illegible] ంతి తలఁచిచూడ మిగుల ధన్యురాలు,, ౮-౩౩

వ॥ అని [illegible] తించుచు [illegible] మ్మహిషియు సమీప [illegible] ంబున వారి విలోకించి
యందఱకును [illegible] హారు [illegible] జలియగుచు [illegible] వచనంబుల నిట్లనియె, ౮-౩౪

కం॥ "సూనవానస [illegible] గుట [illegible] రసితసుస్న [illegible] నగుచు [illegible] భార్యముగా
జ [illegible] ను [illegible] నుచే [illegible] చి [illegible] ౮-౩౫

ఆ॥ కాన [illegible] భూష [illegible] హానికాంతలార!
ననుఁ గృపాద్రిదృష్టిఁ గను [illegible] ధన్యగంజేయ [illegible] ననున్ను చేయుదాన,, ౮-౩౬

వ॥ అనియిట్లు [illegible] చుటయు నందొకర్తుక

కం। "ఈముక్తాదామము పై నామది దగిలినది గాన నా కదియొకహా-
రామను జేశ్వరభామిని! ప్రేమను నొసంగంగదమ్మ ప్రియపడుదానన్" ౧౩౮

వ। అనివారుప్రిచ్చిన నమ్మౌక్తికహారం బర్పించె, నంతమతియొకతె హారంబును యాచించుటయు నా పెకయ్యది యర్పింప నన్యనారొక్కతె యపరంబగుహారంబు నందుకొనియె, నంత నవశిష్టతాపసకామినులును సముత్సుకలై యత్యంతస్పర్ధ నాకు నాకని స్వయంబుగనే గ్రహించిరి, పదపడి యొకరినొకరు ధర్షించుకొనుచు నొకరి చేతిలోనిది యొకరు బలాత్కారంబుగా గుంజుకొనమొదలిడిరి, యట్లు తాపసస్త్రీలు భూషణభూషితలైనకొలంది దమయంతి తా సంతోషపడుచుం దన్నంబాధంబున కాcగలేక మిగిలినభూషణంబుల సహస్రధా పై కెగcజల్లెc గాని యప్పటికిని సంతృప్తకాదయ్యె, నట్లు భూపాలపత్ని భూషణాభావయై, ౧౩౯

తే॥ "సంతసింపుcడు తాపసకాంతలార! పొద్దునందెత్తు మాలకభూషణముల,
నెవరి కెయ్యవి ప్రియమైన నవికొనుcడు వానినెల్ల, శంకింపనలవ దందు"

వ। అనిచని యంతఃపురాటవిప్రభాతంబున భూషణాంబరంబులం బట్టించుకొనివచ్చి వారల కర్పించుటయు యథాపూర్వంబుగ వారును బరిగ్రహించిరి, యిట్లు క్రమంబుగాc బంచరాత్రంబులు గడచుటయు ఋషిభార్యలెల్లరును బరితృప్తలైరికాని దమయంతిమాత్రము మిగుల సంతృప్తకాదయ్యె, నొక్క తాపసీచతుష్టయము వల్కలాజినంబులనే ధరించుచుం దక్కుటిస్త్రీలపై నిర్భాగ్యగాని భూషణంబులపైc గోర్కిగాని లేకతనసమీపంబునకు రాకుండుటపెని యానృపాంగన పంచమదినంబున వారిమోలికరిగి ననుcగటాక్షించుcడని వేడుకొనుటయు వారలిట్లనిరి,

తే। "లేదుపనిమాకు నగలతో లేశమేని, నారచీరలుగట్టెడివారమేము,
కాన గేహంబునకుcజని దీనులైన యర్థిజనముల కర్పింపవమ్మ వాని", ౧౪౨

వ। అనియిట్లు రాజాంగనతో మునిపత్నీచతుష్టయము చెప్పుచుండc దద్భర్తలగు శునశ్శేప శాక్తేయ బౌద్ధ గంతులు నలువురు నాకాశమార్గంబునం జనుదెంచి వికృతాకారభూషణంబగు స్వాశ్రమంబును వీక్షించి, ౧౪౩

కం। "ఏమిది యీజనమంతయు నీమెయి నున్నయది, యెవ్వcడిడె నీతొడవుల్?
తా మోసపుచ్చె నెవ్వcడొ కామినులను మేముఁలేమి కనఁబెట్టి కటా!" ౧౪౪

వ। అనినవిని తత్పత్నులిట్లనిరి, ౧౪౫

భుజంగప్రయాతము। చమత్కారభూనాథు చార్వంగి యీయా
శ్రమమ్మున్ బ్రవేశించి శ్యామాళికిన్ వ
స్త్రము ల్సొమ్ము లర్పింప సర్వంబు మేమె
ల్లమున్నం దదభ్యాస్య లజ్జించి యేగెన్,, ౧౪౬

వ। అనియిట్లు చెప్పుటయు నమ్మునులు కోపమూర్ఛితులై రాజభార్యనుద్దేశించి

ఆ। "కార్తికమని వాయుగతి నభఃపథమునc బుష్కరమునcగ్రుంకc బోయియుంటి,
మింతలోనవచ్చి యిడి నగల్ నెమ్మెల్ మోసపుచ్చెస్త్రీల ముండ యొకతొ,

తే॥ అష్టదబలలునల్వురు నవ్విగోనమి క్షేమముగ నిచ్చటికిమేము చేరినాము,
తక్కుగల యర్వదెననంద్రుతాపసులును వడి గతిభ్రంశముం జెందిపుడమిఁబడిరి.

కం॥ ఇప్పుగిదిఁ దాపసాశ్రమ మప్పాపిని మోసపుచ్చె,నాహేతువునఁ
గొప్ప శిలాకృతిదాలిచి యెప్పుడుఁ బడియుండుఁగాక యిప్పుడమిని దాఁ"

వ॥ అనిశపించుటయు నారాజపత్ని తత్క్షణంబ చేష్టలుడిగి శిలారూపయయ్యె, నంతఁ బరిజనము నిజపురంబునకరిగి సమాచారమంతయుం జెప్పుటయు నేలిక యాలకించి విప్రప్రసాదనమునకై వనంబునకుఁ జనియె,నదపడి తన్మునులు నల్వురు నాతెండు వచ్చుటయెఱిఁగి సాగ్నిహోత్రకళత్రంబుగా నాకాశమార్గంబునం గురుక్షేత్రంబున కరిగిరి,భూపతి వారల నన్వేషించికానక శిలారూపంబునఁబడియున్న భార్యకడకరిగి హాహాకారంబొనరించుచు మూర్ఛితుండై పుడమిం బడిపోయి తో యసముత్థితుడై యెట్టకేలకు మఱదిఁ దెలివొంది తత్సుగుణంబుల స్మరించి ౧౫౧

తే॥ "హాప్రియా!మృగశాబాక్షి! యస్మదీయప్రాణహారిణి! ప్రియకాంతుఁడైననన్ను వదలి యెటకేగి తేశుభవదన!నీవు,ఎట్లుబ్రతుకుదునినువీడి యింక నేను,

తే॥ కుడిచియెఱుఁగ వొకప్పు నేఁగుడుసకుండ,నిద్రింపకమును నెప్డు నిద్దురింప,
వధికసౌభాగ్యవతినన్ను హాహాముతోడ నాజ్ఞ జవదాటియెఱుఁగ వీవకట! యెపుడు,

కం॥ ఏకాంతమందునను నీవాడున వికృతంపుటుక్తి నలుకంబున నే
నాకర్ణించియెఱుంగ,న నేకులలోసంగతి యిఁక నేమనవలఁయుఁ" ౧౫౪

వ॥ అని విలపించుచుండ మంత్రులువచ్చి రాజదార్చుటయు నతం డతినునో హరంబగు నాలయంబుగట్టించి పాషాణరూపంబునఁ బ్రవర్తిలుచున్నను భార్యను గర్పూరాగరుధూపాదులతోడను వస్త్రకుంకుమచందనంబులతోడను గూడుకొనం జేసి ౧౫౫

ఊషరక్షేత్రముల యుత్పత్తి

ఉ॥ అంతటఁ గొన్నినాళులకు నా పరివారసమేతుఁడైన భూ
కాంతుఁడు వీటికిం జనుఁడుఁ గాలినడం గడుఁ జిక్కిపోయి య
త్యంతము శ్రాంతులౌచు ద్విజులర్వదియెన్మిదిమంది యాశ్రమో
పాంతముఁ జేరవచ్చిరి సమావృతభూరజ ఆననంబులన్, ౧౫౬

వ॥ అట్లువచ్చి స్వదారలను వీక్షించి విస్మయావిష్టులై, ౧౫౭

ఉ॥ "ఏమిది జెప్పలార! వపు విట్లు విరుద్ధము చేసినారొ? మీ
క్షేమము లెట్లువచ్చినవి? స్వర్ణవిభూషల నెవ్వరిచ్చినా?
రేము ఖవీధినుండియిటు లెంతయు భ్రష్టులమౌట కంత కీ
బూనిలె కారణంబు, పడిపోదుమె యెందువిధిన్ వసుంధరన్" ౧౫౮

వ॥ అని నిందించుటయు నాతాపసస్త్రీలు సర్వవృత్తాంతంబును నివేదించిరి, యంత సమ్మునులు కుపితులై రాజపరిగ్రహము తపస్వులకు విశేషించి నింద్యంబగుట రాజును రాష్ట్రంబును వినాశంబునొందింప జలంబులను గ్రహియించి ౧౫౯

క॥ "కల్లయుఁ గపటము నెఱుఁగని వల్లభుల లోభపెట్టి మా యధర్మగతిన్
దుల్లఁగఁజేసెను దుర్నృపవల్లభుఁడే మగ్గలముగ వ్యసనపడఁగన్" ౧౬౦

వ॥ అని శపింపఁబోవుటయుఁ గినుకఁబూని తద్భార్యలిట్లనిరి, ౧౬౧

తే॥ "భూసురోత్తములార! యాభూమిపతికి శాపమీకుఁడు, మామాటసరిగ వినుఁడు,
అన్నరేందుని భార్య మమ్ముఁ దయను నలంకరించెను భక్తిఁ జేలముల నగల,

ఉ॥ మేము దరిద్రదోషమున మీ సదనంబులనుండి సర్వదా
బాధలఁ బొందుచుంటిమి, ప్రపంచసుఖంబు నెఱుంగ మించుకే,
నేమహితుల్ తపోరతి నెప్డు వసింతురో పారలౌకిక
క్షేమమె వారు గాంచెదరిది, చేకుర దైహికసౌఖ్య మింతయున్, ౧౬౨

తే॥ దుర్విషయములలోపల దూర్చి మనము నన్వహము భోగపారతంత్ర్యమై చరించు
ఖలజనంబున కిలలోన వలసినంత సౌఖ్య మొనగూడుచుండు నిశ్చయముగాను,

క॥ తమధర్మంబులఁ దా మనయముఁ జక్కగ నడపుకొను గృహస్థులకో స
త్క్రియముగ నిహముం బరమును సమకూరును, వలవదిందు సందియ మందన్, ౧౬౫

క॥ మనమును గార్హస్థ్యంబున ననుత్తమములైన యైహికాముష్మికముల్
కొనకొని సాధింతము, యోజన సేయుఁడు మంచియిండ్లు సంపాదింపన్, ౧౬౬

ఆ॥ భూమిపాలువలనఁ బడసి మిగడించి కల్పింపఁడెకఁ దగినవృత్తి మీరు,
పుత్రపౌత్రబంధుమిత్రకళత్రసౌఖ్యమును జూడుఁడీ మహాత్ములార! ౧౬౭

శా॥ మామాటల్విని మీరలందఱును దన్మార్గంబునం బోవరేన్
మే మేతత్క్షణమందె ప్రాణముల బల్మిం గోలుపోనుంటిమి, మా
పై మి మ్మొందును స్త్రీవధాఘము మట్టుపైఁ బ్రాప్తించెడిన్ దుర్గతుల్,
మోమోటంబు గొఁక నేల చెప్పితిమి మున్ముందే నిజంబంతయున్" ౧౬౮

వ॥ అనియిట్లువక్కాణించుటయు సమ్మునులు శాపార్థమై గ్రహియించిన జలంబు భూపృష్ఠంబున విడిచిరి-యంత నప్పుడమి యూషరత్వంబు భజియించె, నందుఁ బచ్చికయేని మొలుచదు, పులుగుగాని పురుగుగాని మృగంబుగాని యుదయింప, దిఁక నన్నగతప్రాణులగు ప్రజ సంగతియాడఁగనేల, ౧౬౯

క॥ అంతట బ్రాహ్మణులెల్లరు సంతతవిదంబగు గృహస్థసద్ధర్మమునన్
స్వాంతము ప్రవేశపెట్టిరి, యింతులనుండి విసకపోవ నెవ్వరివశమౌ, ౧౭౦

వ॥ ఇంతలో రాజా తత్సన్నిధికరిగి ప్రణామం బాచరించి నిల్చఁబడి ౧౭౧

ఆ॥ "భవదనుగ్రహమున బలు తెగులు శమియించె, సఫలమయ్యె నాదు జన్మమిపుడు,
కాన నానతింపు కార్యంబదేదేనియు, సిద్ధమున్నవార మేము చేయ నిదియె," ౧౭౨

వ॥ అనిన విని బ్రాహ్మణు లిట్లనిరి, ౧౭౩

తే॥ "యుష్మదంగన గర్భంబులో నగి పెక్కు మనుజు లనృతార్థులఁ జేసె నో మనుజనాథ!
కాన గార్హస్థ్యమును సుఖంబుగ నగడపఁ బరగు నిర్మింపు మీ క్షేత్రమున నమాకు,

కం॥ కొల్లగ దక్షిణ లొసఁగుచు నెల్ల సుఖంబులను గూడ నిట నొసరిచి మే
ముల్లంబులు రంజిల్లఁగ జల్లగ నివాసముం బంచు సాధింతు మికన్" ౧౭౪

వ॥ అనియిట్లు వక్కాణించుటయు నా పార్థివుండు పురంబు నిర్మింపించి నమ్మహాస్థానంబున నలువదెనిమిది గోత్రంబుల నెట్టించి యలువదెనిమండ్రు గురుశ్రేష్ఠులకు నర్పించి యలువదెనిమిది గ్రామంబులొసఁగి తన తనయుల మనుమలం బిలిచి

మ॥ "వినుఁడీ విప్రుల కగ్రహారములతో నీడొందఁగా గట్టించి యి
చ్చినవాఁడన్ శ్రమముం బరాభవము నేచేటొప్పటు లేకుండఁగా
మనుపుం డీరలు వత్సలార! మిటు సన్మానింపు నవ్వాఁడు వృ
ద్ధిని బొందంగలఁ డెవ్వఁడైనను, ముదిన్ దవ్వారి నుపేక్షచేసినన్, ౧౭౬

శా॥ అపరాధంబులు సేసినార లని యాయా సత్యసంధుల్ నిజా
మస్త్రప్రౌఢిమ వందురజేయఁ జెక్కు విధులం గ్లేశంబు నొందించు నా
మృపుఁ డుగ్రాయుధులచే జయింపఁబడు నంతే నిక్ దుర్గ్రహుండై
విపులం బొంది వియోగముల్ తుదకుఁ గుంభీపాకమందుండుగన్," ౧౭౭

వ॥ అని వారలకుఁ గర్తవ్యం బుపదేశించి దివారాత్రంబులు తాన తద్రక్షణం బొనరించుచుండుటయుఁ దన్విప్రభార్యలు స్నేహవతులై దమయంతి కాలయంబు గట్టించి తదర్చం బూజింపం దొడంగిరి, యారాజును బ్రత్యహంబు నట్లయాచరించె, నంత నా తాపసస్త్రీలు భూపతికి సంతోషము గలిగించుచు నొకరితో నొకరు ౧౭౯

కం॥ "మన లోగిండ్ల వివాహోపనయనములు జరిగినపుడు ప్రప్రథమమునం
దునఁ జివరఁ గూడ దమయంతినిఁ బూజించుద మికన్ సతీమణులారా!" ౧౮౦

కం॥ ఈయమదర్చన మొనరిచి పాయనిభక్తి మెయిఁ బెండ్లిపందిరి డాయం
బోయిన పెండ్లికొమారిత నాయకునకుఁ బ్రాణతుల్యనాఁ బడి యుండున్, ౧౮౧

తే॥ అక్కాలంబున విశ్వప్రయత్నముల వివాహ కార్యంబు డాయంగ వచ్చినపుడు
దర్శనము చేసి దమయంతిఁ దగిన భూలభక్తిఁ బూజించుచుండ నొప్పఁ బడఁతులార!,,

వ॥ అని యనుకొనిరి, యిట్లమ్మహానీయుండగు భూభుజుం డా పురంబున నలువదెనిమిది గోత్రాలవారిని వసింపఁజేసి సుఖంబొందఁగూర్చె, నందు నాలుగు గోత్రములవారు మాత్రము సర్వభయంబునఁ బూర్వస్థలంబునకుఁ జనిరి తక్కిన యలువదినలుగురు నందుండుచున్నవారు,, అని యిట్లు వచించుటయు బుషు లిట్లనిరి,

——♦ అగ్నికుండ మాహాత్మ్యముచే ద్విజాతుఁడు శుద్ధుఁడగుట ♦——

కం॥ "వారికిఁగలిగినయహిభయ మేరీతిది? యచటినుండి యెక్కాలమున మఱి
దారున్నయెడకె మరలంజేరిరి? వివరించి మాకుఁ జెప్పు మహాత్మా!" ౨౨౪

వ॥ అనినవిని సూతుం డిట్లనియె, ౨౨౫

కం॥ ఆనర్తాఖ్యవిషయభూజాని ప్రభంజనుఁడను ధర్మశాస్త్రవిదుఁడు స్వా
నూనప్రతాపమున రిపుభూనాథులఁ గాలుపురికిఁ బుచ్చుచు మిగులన్ ౨౨౬

వ॥ పేరుగాంచియుండుటయు వార్ధక్యంబున నమ్మహీపతి కఖిలగ్రహంబు
లు నష్టస్థానస్థంబులగుచుండ నొకసుతుం డుదయించె, నంతనతండు దైవజ్ఞులఁ
బిల్వంబంచి దుర్భరకాలంబు నివేదించుటయు వారలిట్లనిరి, ౨౨౭

శా॥ "శ్రీంద్రం బప్రియకారియున్ మఱియు జ్యోతిశ్శాస్త్రగ్రంథంబునై
గండాంతత్రితయోద్భవంబయిన దుష్కాలంబునన్ బుట్టె, నీ
కుండం జేసుకుఁ, దుండెబో, నగరదేశోపద్రవప్రాప్తికిన్
దండే కారణమౌఁ బ్రభంజనమహీంద్రా! నిక్కమింకేటికిన్" ౨౨౮

వ॥ అనియిట్లు వాచ్చుటయు నమ్మహీపతి ౨౨౯

కం॥ "యెల్లందును దేశంబును జల్లగ నుండగల యట్టి సదుపాయము మా
యుల్లమ్ములలోఁ దనుగాని తెల్లముఁ జేయుండు మనుజదిశాజకృతములన్" ౨౩౦

వ॥ అనినవిని బ్రాహ్మణులు వెండియు నిట్లనిరి, ౨౩౧

తే॥ "యంత్రమునను నెట్లు యంత్రంబుశిక్షమూ బలుశరప్రహారములకుఁ గవచ
మొటుల వాగకంబో యటుల శాంతికము వాటకంబుచూపె గ్రహవికారములకు, ౨౩౨

కం॥ దుష్టస్థానస్థితులయి కష్టంబులు పెట్టుచున్న గ్రహములె యత్యం
తేష్టదులగుదురు కాపున నష్టవినాశుండవై యొనర్పుము శాంతిన్,, ౨౩౩

వ॥ అనియిట్లు వాకొనుటయు నమ్మహీపతి సమత్కారపురంబునకరిగి యం
ఖిలబ్రాహ్మణులం గలసికొని ౨౩౪

ఉ॥ "ఏము భవత్పరిసాటిమున నిమ్మహిం నేలుచున్నవార మో
భూమిసురేంద్రులార! మిను పోయినవారును వచ్చువారునౌ
మామకవంశజాతులు క్రమంబుగ యుష్మదధీను, లీరెగ
క్కేమముఁగ వారికందఱకు నుర్విని వైరుల కక్షభమట్టులన్, ౨౩౫

కం॥ గ్రహములు దుస్థానంబుల నహితప్రదులగుచునుండ నాత్మజుఁడొకఁడీ
యహమున నా కుదయించెను, విహితంబగు శాంతి, కాలవిదు లని రిటులన్,

కం॥ కావునఁ బుత్రుఁడు రాజ్యం బీవిధమున వృద్ధిఁజెంద నీరలు కరుణన్
గావింపుఁడు శాంతిక్రియ వే విప్రవరేణ్యులార! విధిపూర్వముగన్" ౨౩౬

వ॥ అనిపలుకుటయు నాబ్రాహ్మణులెల్లఁ డొరలాలోచించుకొని ౮౯౯

తే॥ "భూధవా! నీదు క్షేమంబుఁ బొంటుపేము పదియు నాల్గునబ్ద్వాబ్దములు వ్రయతులమయి శాంతికముచేయుదము సదా శాంతిఁ గలిగి, భక్తిమెయి నుపహారముల్ పనుపుమీవు,

చం॥ నెల కొకమాఱు చేయవలె నిష్టను రుద్రఘటాభిషేకముల్,
సలుపఁగనిట్లు కొంతవడిఁ జక్కఁగ వర్తిలు యుష్మదాత్మజుం,
డలఘుతరంబుగన్ నృప! త్వదర్థము, రాష్ట్రము వృద్ధిఁ జెందు, మం
టలువిడియేల సర్వమును దంబువహించెదము, చింతయేటికిన్" ౯౦౦

వ॥ అనిపచించుటయుఁ జని సంభారంబులం బంపించె, నా బ్రాహ్మణశ్రేష్ఠులు శాంతి జరుపంగడంగిరి, రాజును మాసాంతంబున వచ్చి యభిషేకముం జరపించి స్వస్థానంబునకుఁ జనుచుండె, నిట్లు శాంతికము ప్రవర్తమానమగుటయు క్షేమారోగ్యధనాగమంబులతోఁ బెద్దకాలంబు చనియె, నొకసమయంబున శాంతికము ప్రారంభమగు మాసారంభముననే భూపాలునకును విశేషించి యత్తు పుత్రునకును నంతఃపురగణంబునకును రాష్ట్రంబునకును మహావ్యాధి యేర్పడియె, నంత నయ్యేలిక విశేషించి సంభారంబులను బంపుటయు బ్రాహ్మణులు వాని వైశ్వానరంబున వేల్చిన కొలంది రోగంబులు వృద్ధిఁ జెందె, గుల్మంబులును గండంబులును మరణించె, నంత దెసలనంతట పగతురు పఱతెంచిరి, యంత నమ్మహీపతి సకలభూసురులం బిలిచి ౯౦౧

సీ॥ "స్వాములు మీరలుండఁగనె సర్వజీవులు సంభవించెనో,
యేమిది యయ్యలార! యిటు లేలయిటు సంక్షయమొందె సంపదల్,
వేమఱు శత్రుసంఘములు వేపఁదొడంగను, నెచ్చరోగముల్,
హోమ మొనర్పఁదయ్య యయయో మహనీయులు! యిన్నిపృత్తికిన్, ౯౦౨

క॥ ఈసమకూరినగాసిని బాసిసఁ జాలు నడనాఁడు చనవే లెన్నఁగన్
భూసురవరులకు దానముఁ జేసెదఁ దీనినొనుఁ గన్న సిరియంతయు నన్! ౯౦౩

వ॥ అని మొఱపెట్టుటయు బ్రాహ్మణులందఱును దత్పుణ్యమునే శాంతికం బొనరించుటయును భూపతికి రోగంబు ప్రవృద్ధంబయ్యె, నంత నాద్విజసత్తములెల్లరుం గ్రుద్ధులై ౯౦౪

ఆ॥ "విధి యొకింతయేని విడువక భక్తిమైఁ గొలువఁబడు మాసంసకూడ గ్రహము లేఁచఁదొడఁగెఁ బురము నెంతయును నుత్రబంధుపశుసమేతముగఁ బ్రపంద్యజించి"

వ॥ అని శాపంబొసంగ సంసిద్ధులగుటయు నగ్నిమూర్తి నవించి

క॥ "ఈయకుడు శాప మిరో యూయుక మీ గ్రహగణంబు, మాటనినుండ
న్యాయంబింతయు నిజమునమీయందే కలదు, వినుము మీ కది వినుతున్

క॥ నెలనెల నాలో హోమము సలిపెడి పదునాల్గురైన శ్రేష్ఠదేవులలోఁ
గలఁడొక్కండు దత్కులము కులుఁడు త్రిజాతుండనంగ, గనుగొనుఁ డింకన్,

శా॥ దానన్ దూష్యము గాఁగనయ్యె హవనద్రవ్యంబు సర్వంబు,త
ద్ధ్యానుండొట్టి గ్రహంబులన్నియును మద్ద్వేషంబుఁ దాఁబొల్లె కే
భూనాథుం గర మేఁచఁజొచ్చి, కతనిం బోనాడి వ్రేల్వ్యాఁడికా
స్వ్యాసప్రీతి ననామయంబు దయసేయన్ ఘటముల్ క్రమ్మఱన్, ౨౦౯

క॥ ఎకిమీఁ దికఁ దాఁకఁదటఁ గడు సుకరుం బడయంగలండు సుతయుతముగఁదా,
సకలాభిమతార్థగణములు వికలులగుచు నురలఁగలరు వెడుకకుఁ ద్వరగన్ ౨౦౯

వ॥ అనిపలికి యదృశ్యనంబుఁ జెందుటయు విప్రులు పావకు నుతించుచు ౨౧౦

క॥ వదాన్యశీలు ప్రజాతుం డెకడు డనున్నాఁడో, వాని నీక్షణమున నే
అక్కలుపటి లేమిని మ ... క్షి నీక్షను,శాంతి నొనరింతు మటన్ ౨౧౧

క॥ మహనీయుఁ జైనరయేతన్మహీపతి దోషంబు లెల్లమునుమాయముగా
... హీనాంకంతుము శాంతిని,వహనా! యవ్వాని ... దయఁజూపఁగదే''

వ॥ అని వారలు చెప్పుటయు వహ్నియుల్లసిల్లుచు, ౨౧౩

క॥ ''చెప్పను విప్రులెప్పుల చెప్పని నేను ... తెలుకయియున్నన్
గొప్పగఁ జూచుచునుండుదు, చెప్పుడమిది నాకు వన్యా యంతియు వారల్ ౨౧౪

వ॥ అనినవిని పుడమి వేల్పులు ౨౧౫

క॥ ''ఓకర్మసాక్షి! యావ్వ ... మాకుం గీర్తింపవేని మున్నుంచ కికన్
నీవెన్ శాపమునంగే, మాకారణమున వచింపు మవ్వాని నవన్ ౨౧౬

వ॥ అనివారలమ్ముడియు నగ్నిభయము సమన్వితుండై ౨౧౭

చం॥ ''ఇతనొనఁగూడి ... పని సుమి ... మునికి, నితఁడె
పతిసుఁడొంటను వాకొనిఁ బాపము వచ్చునతంతు తిట్టు, నం
చితుఁడనువాని వీరలకుఁ జెప్పకయున్న ... తెంచు, నందుకున్
గతియునరింప నోయి నెఱకంఠన నూయి తటస్థమయ్యెఁబో'' ౨౧౮

వ॥ అని సిద్ధయోయిన్దు చింతింనుచుండుటయుఁ దన్గాత్రంబునుండి యగ్గ
లంబగు స్వేదం బుద్భవిల్లి ... మకుండంబుం బూరింప దానినుండి బహిర్నిర్గతుండై

తే॥ ''ఏను నానోటివినాఁడు గా నంతమాత్ర మునిసురుతిష్ప వచియింప నక్షమతింపఁ
గాన నీభూమిదైవతాగ్రణులు! వినుఁడు ... కింపుఁడు నత్యమానాస్మదుక్తి,

సీ॥ చెమ్మటనీటిలోనదిగి ... ము యోగాక్షుడన్నై సు...
త్తమ్ముగుకీర్తి వీరు పదునాల్గుతు సాన్ననును సేయుఁ ... , ష్టవ
ళ్యమ్ము ప్రజాతుఁ డీరలకు నాగతుఁడయ్యెడు, సోషకమ్ము లం
గమ్మునఁ జెలుదేరి యధికమ్ముగ వాని నెఱుంగఁజేసెదన్,, ౨౨౧

వ॥ అని పలుకుటయు నందు మునింగి త్రిజాతుం డప్పుడ దక్కటివారు శుద్ధులైరి, యంత నాశ్చర్యభూతం బగు నతనిం గాంచి జనులు కోలాహలం బొనరించిరి, యతండును స్వగృహంబులకుం జనియె, నప్పుడా పితృగోత్రుండు ౨౨

ఉ॥ "ఈ భవదీయకార్య మెటులేని సుసాధిత మాయెఁ గావునన్
నా భర మెల్లఁ దీరినది, నైజనివాసముఁ జేరఁబోదు, నే
లాభము లేక నన్ను టిలం గలనేని ఘటింపకుంట నే
దో భవదీయచిత్తమున నుండు నభీష్టముఁ గోరుఁ డిచ్చెదన్" ౨౩

వ॥ అనియనుటయు బ్రాహ్మణు లిట్లనిరి, ౨౪

కం॥ "ఈ యుష్మద్ఘోరోగ్రదక మోయనఘా! యనయ మిందె యుండఁగవలయున్
బాయని భక్తిని స్నానముఁ జేయంగ నెవ్వరలు శుద్ధిఁ జెందెద రీతిన్, ౨౫

ఆ॥ అన్యజాతుఁడైన యట్టి నరుం డెవ్వఁడైన సంచితప్రీతి నిందుఁ గ్రుంకు
వాని యంగ మెల్ల వ్రణచిహ్నయుతముగా సలుపవలయు నీవు జ్వలన! యిపుడు,,

వ॥ అని యిట్లు పలుకుటయు నప్పావకుం డవ్వట్లె, యని యంతర్ధానంబు నొందె, నంత బ్రాహ్మణు లిట్లనిరు ౨౬

తే॥ "నేఁటినుండి యెల్లధారుణీనిర్జరులును శుద్ధులయ్యును మార్గంబుఁ జూడవలయుఁ,
దొల్లి పితృమాతృకృతములౌ దోషములకు వెలిగ నుండెడి విధమున సలుపవలయు,

తే॥ ఈ చమత్కారపురిఁ బుట్టి యున్నవాఁడు బ్రాహ్మణుం డుగ గణియింపఁబడెడినో పుడమిలోన
వాఁ డవశ్య మిచ్చటం బ్రకటింపఁగవలయు నువచ్చి, యట్లు ప్రకటించనివాఁడె శుద్ధాత్ముఁ డగు

కం॥ కులపుత్రకుఁ డతఁ, డతనిక మొలమి నొయించి లిచి కన్య నీయఁగవలయున్,
దలపంగ శ్రాద్ధములం దవల భోక్తృత్వమున నతఁడె పాత్రుండు మిగులన్, ౩౦

తే॥ ఆ జున నీనిమిషనిగోత్రాలయువనితారులు బాహుగానందుల కృచోదితుండు
దత్ప్రమతింబునందు శుద్ధాగమించువాఁడె పరిశుద్ధుఁడుం బంక్తిపావనుండు,

శా॥ మోయుంగాక నపవాదము ల్పలు, కడున్ మాహాత్మ్యముంబూని తా!
జేయుంగాకిల బ్రహ్మహత్యలు, మఱిన్ శిష్టేతరప్రోక్త దు
ర్వ్యాప్తి రూఢ సంశయకారకంబులగుచున్ రంజిల్లుఁగా, నట్టివాఁ
డే యైనన్ గులపుత్రుఁ డనుచు నిగా నెన్నందగున్ భూజనుల్, ౩౧

కం॥ అపవాదంబులు నిత్యము లపుడే నాశంబు జెందుఁ నవ్వానికి, న
ట్టి పవిత్రుండె చమత్కారపురి నఖిలధర్మకృత్తుల రక్షింపఁ జాలఁడే కన్,

కం॥ ఎందాఁక సకలపిత్రుల ముందర నిచ్చోట స్నానము జరుపఁబడదో
యందాఁకవాని బ్రాహ్మణబృందంబునఁ జేర్పఁగూడ దెల్లకాలంబున్,, ౩౪

వ॥ అని యన్యోన్యము సమయంబుఁ జేసికొని శాంతికం బొనరించి, యం
త నవశిష్టబ్రాహ్మణులును శుద్ధినిమిత్త మాకుండంబున స్నానం బాచరించిరి, తత్

ణంబ యొనరించు నీకొకండయ్యె, నిప్పటికిని గార్తికమాసంబున నెవండచట స్నా
తుండగు వాండు పరనారీసంభోగపాతకంబులచే ముక్తుండయ్యెడు, జన్నిగట్టు లిట్టు
వ్యవహారంబు చేయుటం జేసి నేంటికిని దత్కుండంబున స్నాతుండగు ద్విజాతుం డగ్నిచే
దహింపఁబడియెడి, ౯౩౫

నగరసంజ్ఞోత్పత్తి

శా॥ ఆ పాపుండును స్ఫోటకాభివృతుండై యత్యంతమౌ లజ్జ భా
ర్యాపుత్రాదుల వీడిపోయి యతిఘోరంబైన కానన్ పురా
గోపేతం బోనిశీలపట్టుకడ నా యుష్మంగుం బ్రతిష్ఠించి ప
త్రాహారముఁ జేయుచున్ నియమసంయుక్తిం దపంబుండుచున్ ౯౩౬

వ॥ పెదకాలంబునకు మహేశ్వరుండు దర్శనం బొసంగి "వరంబడుగు" మనుట
యుం ద్విజాతుం డిట్లనియె, ౯౩౭

మ॥ "జననీదోషముచేత భూమిసురరాట్సాన్నిధ్యమందేను ది
రని వైలక్ష్యముఁ బొందినాఁడను, సుధీరత్నంబునయ్యుం ద్విజా
తునిగా నేనను గుర్తులుంగకను నెందుం బోవంగాంజాల, నె
వ్వనికిం జూపంగఁజాల నా మొగము దేవా! భక్తకల్పద్రుమా! ౯౩౮

ఆ॥ కాన స్వామి దేవ ణముగాంచ సద్వృత్తయుత్వమొంద యలరునాడ్కగాను
నీతి యొసగి విధించి నెవ్వఁగ దీర్చి శ్రేయముగాను, నొందువరము లెల, ౯౩౯

వ॥ అనియిట్లు ప్రార్థించిన భగవానుండు ౯౪౦

తే॥ అత్యద్భుతమహాగ్రహపురీజాని ధరణిసురుల కల్లయనీవు మేటివయ్యెదవు విప్ర!
కానన కలొంతపడి నిరీక్షణము మొనర్చు, సమాయుమరుడంచినప్పుడు చనుదమటకును,

వ॥ అనిపలికి యదృశ్యుంబు జెందెను. ద్విజాతుం డట్లు తపంబొనర్చుచుండె,
నంతఁ గొంతకాలంబునకుఁ జమత్కారంబున మౌద్గల్యవంశజుండగు దేవరాతు
కొడుకు శ్రీకృష్ణుండను వాఁడు శ్రావణబహుళపంచమీదినంబున నాగతీర్థంబునకుం జని
జననీసహితంబుగా నందుండు నాగరాజతనూజ రుద్రమాలుండను వానిలగు దంబున
బ్రవేశించుటయుం దజ్జనని కుమారుం జూచి ౯౪౨

క॥ "హా కుమార! పునర్జన్మకై పైతమౌ నెచటికి రగినాఁడ విప్రుఁడు నీవు"
నను బరిత్యజించి చనితివి, నా హృదయలయా పేర్మి యట్లుచనియెం జెప్పుము,

శా॥ ఏపాపంబు నెఱుంగకుండిననుఁ దా నెవ్వాఁడుదున్మార్గుడేరా,
హా పుత్రా! నిను, బంచమీదినమునం దక్షించ పక్షింగి దం
డాకీనాసును జేసిపోవ సకుటుంబాగారుఁడై వేనిపైఁ
గోపంబూనెఁ బరేతరాట్టు చెప్పుమా కుంఠీనసాధీట్సుతా! ౯౪౪

తే॥ మట్టితో నాటలాడి యెట్టెట్టో వచ్చి నా మతోడపైనఁగూర్చుండి నవ్వుపుట్ట
వచ్చి రాని మృదూక్తులు వలుకుకొనుచఁ బుట్టమును మాపవైతివి పట్టి! నేఁడు

తే॥ తండ్రి తొడమీఁదఁ గూర్చుండి తద్దప్రీతి మిగులఁ బెరిఁగిన గడ్డము మీసములను
బట్టి గుంజుచు సంతోషపెట్టుటకును నిను వినా యెవ్వఁడున్నాఁడు తనయ! యింక,

క॥ తుంటరి భూలోకమునకు వెంటంబడి వచ్చినపుడు వేమఱు వలదం
చంటిని నినుఁ దండ్రి! వినకుంటం గద యిట్టిమరణ మొలసెను నీకున్ ౯౪౬

వ॥ అని విలపించి మృతసుతుం గైకొని యనంతుపాలికేగి బాలకుం దదగ్రతలంబున డించి విలపించుచుండుటయు నాగరాజును శోకపీడితుండై మూర్ఛిల్లి శీతజలసిక్తుండై యెట్టకేలకుఁ దెప్పిరిల్లి ప్రాకృతపురుషుండునుంబోలె విలాపంబులొనరించుచునంతలో నాగులందఱుం బఱతెంచి పుత్రశోకాభితప్తుఁడగు పన్నగాధిపు ననేకదృష్టాంతంబులచే సంబోధించిరి. యంతఁ బెద్దయుం బ్రొద్దున నా పవనాశనుండు పుత్రునకగ్నిదాహ్యంబు గావించి జలదానకాలంబున సర్పంబు లన్నియుం బిలిచి ౯౪౭

ఉ॥ ఈరును దక్కు బంధుగులు సెంపిరి యేనిఁ జింత్రు గాక, యా
క్రూరుఁడు మత్కుమారకుని గూల్చిన పాపి సుతాంగనాపరీ
వారసమన్వితంబు సమవర్తిపురంబుఁ గను దాఁక నీ
దారకుఁ గూర్చి నేను జలదానమొసర్పను నిశ్చయంబుగన్ ౯౪౮

వ॥ అని పలికి క్రోధించుచు నప్పన్నగాధిపుండు పవనాశనంబుల విలోకించి

తే॥ హాటకేశ్వరమునకు మీ రరిగి తొరగఁ బుత్రఘాతకు సకళత్రపుత్రమిత్ర
మున వధించి చమత్కారపురము నంతయును గ్రసింపుఁడని చాటనేయుండుఁడింక

వ॥ అని పలుకుటయుం దక్షణంబ పోయి దేవరాతిసుతుం జమయించి యాతనిపైనఁ దత్కుటుంబమునంతయుం గబళించి బాలవృద్ధకుమారకులం బట్టి భక్షించిరి. యింతలోపలఁ బాములు పాములని యగ్గలంబగు నాక్రందనంబు బయలువెడలె నెచటఁ జూచినను గృష్ణసర్పంబులు వ్యాపించిపోయె. మృతిఁ జెందినవారును విషము తలకెక్కి పడిపోయినవారును గృహక్షేత్రపుత్రమిత్రాదులం బరిత్యజించి వనంబునకుఁ బాఱిపోవువారును మంత్రోచ్చాటనఁ జేయువారును నౌషధులకు వెదకువారును నై యానగరంబున బ్రాహ్మణుఁ డొక్కరుండును లేకుండఁబోయిరి. యిట్లు పురమంతయు శూన్యంబై సర్పపన్నగోత్తము లాత్రిగంబులందును దేవస్థానంబులందును యథేచ్ఛావిహారంబులయ్యె. దక్షేత్రంబునుండి వెలుపలికిఁ బోయెడి పన్నగంబును ప్రవేశించు మానవుండును గనంబడఁడు. సర్పంబులును మనుష్యులును బాహ్యాభ్యంతరంబుల నొకరినొకరు పిలువు మార్చుకొనుటకు వ్యవస్థఁ జేసికొనిరి. యదియంతయును వీక్షించి శేషుండు పుత్రదుఃఖంబును వీడి స్వజాతిసహితంబుగా నకుమారునకు జలాంజలి విడిచె. నంత సర్పభయంబున దిగంతంబులఁ బట్టిన బ్రాహ్మణులెల్లఁ గలసికొని సంతోషంబునఁ ద్రిజాతుండు వసించు నడవికిం జనుటయు నతండు వారి విలోకించి తానును దుఃఖసమాయుక్తుండై ౯౫౨

చం॥ "వినుఁడు మదుక్తిలు బాహ్యపురము వెల్వడిపోయి మహేశుఁగూర్చి నే
ఘనతపమాచరింప నెసకంబెసఁగంగ వరంబొసంగె నా
ధనపతిమిత్రుఁ, డప్పుడది దాఁచితి, యిప్పుడు తీసికొందు, నీ
మనపురి పాడొనర్చిన సమస్తభుజంగుల రూపుమాపుదున్ ౯౫౩

వ॥ అని వాక్రుచ్చి పరమేశ్వరుఁ బ్రార్థించుటయు నతం డస్వాభీష్టంబును జెప్పుమనియె నంత నాత్రిజాతుండు ౯౫౪

ఉ॥ నాగము లస్మదీయపురి నాగవిహీనముఁ జేసెఁగాన నా
భోగికులంబు నాశమును బొందును గాక పురంబు వెండియున్
బాగుగ ప్రాప్తియుక్తమయి భాసిల స్వీయపురీసమున్నతిన్
వేగమె నాదుకోరిక ధ్రువిం బ్రకటింపుఁగాక యంతటన్ ౯౫౫

వ॥ అనిన విని భగవానుఁ డిట్లనియె ౯౫౬

మ॥ మహనీయాత్ములు వేసినట్టి పని యేమాత్రంబు యుక్తంబుగా
దు, హతుండయ్యెను దోషవర్తితుఁ డహో తాఁ దోఁచినందు మీచేత నో
మహిబర్హిర్ముఖ! యందుఁ బంచమి నభోమాసంబునన్, భూజనుల్
రహిఁ బూజించు జనంబు వీరి కఁ బరమార్గంబు లేము కన్పట్టెఁగా ౯౫౭

ఉ॥ కావున సిద్ధమంత్రము నెకానొక యయ్యెడ నీకుఁ జెప్పెదన్,
భూవిబుధాళి నీవు నటుపోయి మహోచ్చరవంబుతోడ నా
పావనమంత్రముం జదువు పాములు తోడనె నిర్విషంబులై
పోవు రసాతలంబునకు భూప్రజ యంతయుఁ బ్రీతినొందఁగన్,, ౯౫౮

వ॥ అని యిట్లు వచియించి నత్రిజాతుండు వెండియు నిట్లనియె, ౯౫౯

తే॥ "అఖిలభీతివినాశకమైనయట్టి యన్మహామంత్రంబును నాకు దయ వచింపు,
మద్ది జపియించు నస్మదీయపురిని పడగదారికులంబును బాడొనర్తు,, ౯౬౦

వ॥ అనియిట్లు వక్కాణించుటయుఁ గ్రమ్మఱ నా భగవానుండు ౯౬౧

కం॥ "గరమన విషు, మన్వ్యాది య ద్వరమంత్రోచ్చారణమున వర్తింప దెటన్
ధరణీసురవర! దాని నగరమని వచియింత్రు మాంత్రికప్రవరు లిలన్, ౯౬౨

కం॥ నగరము నగరంబనుచుం డగునని జపియించు చదువఁ దత్స్థానస్థో
రగములు సుగముగ వశ్యములగు, నగరంబనఁగఁ జెల్లు నానెల వింకన్,

ఆ॥ అట్లు శుద్ధసంశ్యుఁడగు నన్య నాగరజనుఁడుగూడ నగరమనువుతో వి
మలజలంబు నిష్ఠ మంత్రించి మొగముపై జల్లి సర్వదష్టు నరవి మనువు, ౯౬౮

చం॥ మఱియొకచోట వర్తిలెడి మానవుఁడున్ నగరాఖ్యమంత్ర సం
స్మరణమొనర్చి పండుకొన సర్వభయంబు దొలంగువానికిన్,
గిరమెటువంటిదే యగును గాక కనన్, నగరాఖ్యమైన యీ
వరమను వుచ్చరింపఁబడ వైళమ తా నమృతాయితంబగున్, ౯౬౯

ఆ॥ జఠరజంబులైన సర్వరోగములు నజీర్ణజంబులైన చెడుతెగులులు
నన్నియును వినాశమందు నీత్వ్రితుమంత్రి నహిమవలన మహీసురేంద్ర!''

వ॥ అనిపలికి చమురులేని దీపంబుభంగి నదర్శనంబుఁజెందుటయుఁ ద్రిజాతుం
డును నఖిలభూసురులతోడం గూడుకొని 'నగరంబు, రా'మని యుచ్చైస్వరంబున
నుచ్చరించుచు హాటకేశ్వరంబున కరుగ నప్పన్నగంబు లన్నియు నిర్విషంబులై
యటునిటుఁ బరువులిడియొఁగొన్ని వల్మీకంబు లాశ్రయించెఁ గొన్ని పాతాళంబుఁ
బ్రవేశించెఁ,బరువులిడఁజాలనివి బ్రాహ్మణులచేఁ బ్రహరింపఁ డినెను,నిట్లు వానిన
న్నింటినిం బొలియించి బ్రాహ్మణులు గతవ్యధులగుచుఁ ద్రిజాతుం బురస్కరించు
కొని స్థానకృత్యంబుల నెఱవేర్చిరి దేవదేవు ననుగ్రహంబునఁ దన్నగరం బిట్లుంగి
నేర్పడినది.యిన్నగరోపాఖ్యానం బెవ్వండు పఠించు వానికెన్నఁటికిని సర్వభయం
బు గలుగనేరదని ౯౭౦

కం॥ ధికకృతకులవాస! మనోవాసా! యాచరిత పుణ్యభాగుపకారా!
కొకోకకంస్త్రసముదిత ఫకృకృతానన్యజాజి బహుసంచారా! ౯౭౧

గద్య॥ ఇది శ్రీమజ్జగద్గురు గురుకరుణాకటాక్షసంప్రాప్తకవితాసాహిత్యని
ధాన హారితసగోత్రోద్భవ లక్ష్మీనారాయణ పేరమాంబికా
గర్భశుక్తిముక్తాయమాన విద్వత్సభావిష్కృతావధాన
విధాన జానపాటి పట్టాభిరామాభిధాన సమాంధ్రీ
కృతంబగు శ్రీస్కాందమహాపురాణాంత
గత నాగరఖండంబునందుఁ
జతుర్థాశ్వాసము

నాగరఖండము.

పంచమాశ్వాసము.

కం॥ శ్రీయాజ్ఞవల్క్యఋషిశాఖీయ! కవిశ్వరనికాయగేయ! ఘనోట
న్కాయ! బహిష్కృతయమాజ్ఞాన్యాయ! మహోదాయ! శ్రీపరాంకుశరాయా! ౧

—• గోత్రసంఖ్యానకము. •—

ఆ॥ అవధరింపు మట్లు శివిషపురాణాఖ్య వేత్తయనసూతుఁ డత్తపస్వి
వర్యులనుగురించి వచియించుటయు వారలలముఁ జెంది యడిగి రిట్టులనుచు, ౨

ఆ॥ అత్రిబాహుఁ డేన యవనీసురశ్రేష్ఠ నాను మేము గోత్రనామ మేము
యవనివలనఁ బుట్టి యేమేము సంఖ్యల వర్తిలన వచింపు వాస్తవముగ? ౩

వ॥ అనియిట్లు ప్రశ్నించుటయు సూతుండు [వాఁడు,] ౪

తే॥ అతఁడు సాంఖ్యాయనుఁడనుముని యన్వయమున నిమికి సుతుఁడు పరిభావ్యాఖ్యనెగడు
ఉద్ధరించి నిజస్థాన మొసఁగి సదట లలిఁ ద్రిజాతేశ్వరాఖ్యుని నిలిపె శివుని, ౫

వ॥ అట్లునిలిపి దివానక్తంబు లారాధనను నారాధించి యనేకంబులుగా స్వర్గంబు
నకుఁ జనియెనని యనుటయును శౌనకాదులు సూతున కిట్లనిరి, ౬

కం॥ "ఈకాలలోననుండిన యేవారలగోత్రములు ప్రవృద్ధిని గనెనన?
స్నేవారివి నష్టంబులుకా సంపంబడియెఁ? జెప్పఁగదవె మహాత్మా!" ౭

వ॥ అనినవిని సూతుండు, ౮

కం॥ [illegible] కాలంబున గోత్రజాతులు [illegible] గోత్రమండనులౌ భూ
సురులును [illegible] దేవర్షియును, ౯

వ॥ [illegible] గోత్రములవారును
వరల నప్పురంబున కరుదేరరు, వీరని [illegible] నాగరేయులందు సప్తంబగు [illegible]
దుల గోత్రంబులను విడచి యవశిష్టగోత్రసంభవుల [illegible] వినుండు, కౌశికా
న్వయసంభూతు లిరువదియేడ్గురును గర్గ్యాపాన్వయసంభూతులెనుబదియేడ్గురును లక్ష్మణా
న్వయసంభూతు లిరువదియొక్కరును వచ్చి [illegible] దుఃఖితులై యందు వసించిరి,
భారద్వాజ కౌండిన్య దాశార్హ కాత్యాయనాత్రేయులు ముప్పదియు ముప్పదియును [illegible]
లు పదునల్గురును [illegible] కాలంభాయన మౌద్గల్యు లిరువది [illegible] యును [illegible]

శర్య్య లెనమండ్రుగురును గర్గు లిరువదియిద్దరును హారీత గౌతమ బహ్వృచ మాండవ్య లిరువదిముగ్గు రిరువదిముగ్గురును సౌర్వ భార్గవు లిరువదియైదుగు రిరువదియైదుగురును గౌతము లిరువదియార్గురును విశిష్ట సాంక్య ఆత్రేయ శుక్లాత్రేయ జైమినేయులు పదుండ్రు పదుండ్రును వాత్స్య భార్గ వాంగిరస గోభిల కాణ్వ కృష్ణాత్రేయ దత్తాత్రేయు లైదుగురైదుగురును గౌత్సులు పదునార్గురును శాండిల్య లేర్గురును బోధాయన కౌశిల యాజుషులు ముప్పదిమంది ముప్పదిమందియును నథర్వ నైనృతు లేబదియైదుగు రేబదియైదుగురును మౌనస కాపిష్ఠ శార్కరాద త్రాజ్యులు డెబ్బదియేర్గురు డెబ్బదియేర్గురును జ్యావను లిరువదియేర్గురును నాగస్త్యులు ముప్పదిముగ్గురును బాశీనులు డెబ్బదిమందియును లౌకాక్షు లనేకమందియును నైణికులు డెబ్బదియిద్దరును శార్కవ నారాయణ శౌనకేయ జాబాలులు నూర్గురు నూర్గురును మతియు గోపాల జామదగ్న్య శాలిహోత్రి కర్ణిక భాగురాయణ మాణ్డూక త్రైణవులును నందు వసింపఁ గలిగిరి, వీరి యందఱికి సంస్కారములకు ముప్పదియిద్దరు బ్రాహ్మణులు బ్రహ్మచే నిర్దిష్టులయిరి. సంధ్యాతర్పణ వైశ్వదేవ శ్రాద్ధ పశుకృత్య పిణ్డపిండ మౌంజీ శిఖలు వీరి కందఱకు భిన్నంబులు. వీరలందఱిలోపలం బ్రియులు, త్రిజాతుండు పితామహు నారాధించి యిట్లోనర్చె"నని వచించుటయు నమ్మహర్షులు ౧౦

ఆ॥ "తమ్మిచూలి సెటులఁ దా నీత్రిజాతుండు సంతసింపఁజేయఁ జాలినాఁడు?
కర్మకాండ మెల్లఁ గరము మహాత్ముఁడో నాతఁ డెటుల ఛిన్నమాచరించె?" ౧౧

వ॥ అనియడుగుటయు సూతుండిట్లనియె, ౧౨

ఉ॥ "ఆతనిఁ గూర్చి భూమిసురులందఱు ధాతఁ బ్రసన్నుఁ జేసి "యో
తాత! యితండు మామకము స్థానము నంపయు నుద్ధరించె సం
ప్రీతిని గాన నందఱికిఁ బెద్దగనుండెడు రీతి నేఁడెయో
నీతివిధింపు మాపయిన నీకు ననుగ్రహ ముండయున్నచో, ౧౩

కం॥ వేదజ్ఞాన సముత్తమ సోదేవజ్యేష్ఠ! యితని కొసఁగుము, దీనన్
భూదివిజుల కర్మములును బ్రాదుర్భావంబు గాంచుఁ బట్టణమందున్" ౧౪

వ॥ అని ప్రార్థించుటయుఁ జతుర్ముఖుండు వేదార్థంబు సర్వంబును యజ్ఞకర్మంబును విదితమగునట్లు మంత్రిగా త్రిపురం బతనికి దయచేసి యాబ్రాహ్మణులం జూచి ౧౫

తే॥ "ఇతఁడు వేదార్థసంపత్తి నెనసి చాల యశము నార్జింపఁగలుగు నియ్యవనియందు,
యజ్ఞకర్మనిపుణుఁ డగుచు మఱియు యజ్ఞదత్తుండనా ఖ్యాతి నందఁగలఁడు, ౧౬

సీ॥ ఎది వచియించు మీకు నిఁకఁ దెంపయుఁ బ్రాజ్ఞతఁ గర్మకాండ మ
య్యాది విచికిత్సవీడి వీఁక నాదరితవ్యము, నాదుబోధలన్

హృదయములందుఁ జొన్పి తమి నిట్టు లుపాస్తియుఁ జేయఁగల్గువోఁ
బరఁపడి స్వర్గమోక్షములు ప్రాప్తములయ్యెడి మీకు రూఢిగన్, ౧౭

కం॥ వేదార్థంబుల నీతఁడు భూదేవతలార! మీకు బోధింపఁగలం,
డేదేశమునను మననిం, డాదేశముఁబోయి నుడువు నట యందఱుకున్, ౧౮

తే॥ బుద్ధియోజించి యేకర్మములఁ బ్రీతి మునకుఁ దెచ్చునో యవి వేదమూలకములు,
నుకుఁ డీపఁ డబద్ధ మెయ్యెడఁ బలుకఁడు, పాపపుంగ్రియ సేయఁడసఁ బాలుపడఁడు"॥

వ॥ అని వాక్రుచ్చి పరిష్వంచుటయు యజ్ఞదత్తుఁ డయ్యజ్ఞక్రియలన్నియు నెఱవేర్చి బ్రాహ్మణహితార్థము క్షేత్రముం బదిపదంబులుగా భాగించి యరువదినాలుగు గోత్రంబులవారి నచ్చట నివసింపఁజేసెఁ, దద్గోత్రంబుల నిందుమించు పదియేనునూఱుల మంది యియనయమఁడుటయు వారల కందఱికిని సమానభోగమోక్షంబులు నిర్దేశించి యష్టషష్టివిభాగంబు చేసున్న తొల్లింటి యాయవ్యయంబుల సంస్కరించె, నాటఁగోలె నందఱును సమానభోగభాగ్యంబులనుండిరి, త్రిజాతు నాజ్ఞానుసారము దూరస్థితులుగూడ నమవెంచిరి, యంతఁ నప్పురంబు పుత్రపౌత్రప్రపౌత్రులతోడను భాగినేయదౌహిత్రుల తోడను బూరింపఁబడి యభివృద్ధికివచ్చె,

—— అంబ రేవతీతీర్థమాహాత్మ్యము ——

తే॥ అట్లు మఱియొక్క దేవర యచటనుండి సంబరేవతియను ఖ్యాతి నందుకొనుచు,
భార్యలకును సుఖప్రద, పురుషులకుఁ గాఁగరాయిని, యిఁక నేమిగలదు చెప్ప,

కం॥ ఎప్పుడు నిలుకలరాయం 'డిప్పరమముం బాడుసేయుఁడీ' యని కినుకన్
నప్పములకుఁ దాఁజెప్పెనో యప్పుడు సుశోకపీడితాంతరయగుచున్ ౨౨

వ॥ తదంగన తాన ముందుగాఁజని స్వసుతప్రాణాపహారియగు ద్విజు సకుటుంబంబుగాఁ గబళించుటకుఁ బదపోయుక్తయు బ్రహ్మచర్యకృతక్షణయు భట్టికాఖ్యయు బాలవిధవయు నగు నతని చెలియ లయ్యది వీక్షించి హస్తంబున జలంబు గ్రహియించి

ఉ॥ "కూల్చితి నీకుటుంబమును, గూల్చితి మామక బంధుజాతమున్,
బెల్చన దుఃఖభారమును బెట్టితి నా తలపైనఁ, గావునన్
దాల్చి మనుష్యదేహమును దప్పక మానవధర్మపత్నివై
కొల్చుచు సంతుగాంచి తుద గొప్ప కుటుంబినిరాలవై యటన్ ౨౪

ఆ॥ అకుటుంబమెల్ల హతముగా నత్యంతదుఃఖవనధిలోన ముంచు దీవు,
భుజగరూపమునను బొడకట్టునీకిదే శాపమొసఁగినాను చను కుశీల!" ౨౫

వ॥ అనిశపించిన రేవతి మహాక్రోధంబున భట్టికంబట్టి కఱచి చర్మంబుగూడ భేదింపఁజాలక స్వరక్తస్రావితాననంబున విషణ్ణయై ధరాతలంబునఁ గూలఁబడుడుఁ దక్కుటినాగంబు లరుదెంచి ౨౬

తే॥ ఏమిటిదియంబ ! నీ మొగం బివ్విధమున రోగభూయిష్ఠమయ్యె నశోచకముగఁ?
గాకయుండినయెడల నిక్కురణి నెత్తు రొలుక నెవనిప్రాస్యమై యుండెనమ్మ?" ౨౭

వ॥ అనినవిని రేవతియిట్లనియె, ౨౮

ఉ॥ "నాదుసుతుఁ బలాత్కృతి వినాశము సేసిన దుష్టమునికిన్
సోదరి దుష్టతాపసి ననుం దన శాపమువాతఁ ద్రోసి యీ
మాదిరిఁ జేసియున్నదని, మానకపోయి వెసం దినుండు ప
ద్మాదివిజాంగనన్ భుజగపుంగవు ! లేమికఁ జింతు మీకిఁకన్" ౨౯

వ॥ అనియిట్లు వాక్రుచ్చుటయుఁ బన్నగంబులు క్రుద్ధంబులై యత్తపస్వినింబట్టి కఱవ వానికిని ముఖంబులనుండి కోఱ లూడిపడియె, శేషశక్తి కింబోలె నగ్నికణంబును ప్రసరించెనంత నా పెపరిభావంబుం దిలకించి యక్కుటినాగంబులు భీతచిత్తలై దశదిశలకుం బఱచుటయు నాసాధ్వి తీర్థయాత్రలాచరింప వెడలిపోయెను. నిట్లాస్థానంబు నుద్వాసితం బగుడు భట్టికాశాపంబును దలంచుకొని రేవతి కర మ్ముస్త్రలికమ్మై ౩౦

తే॥ "ఎటులమానుషగర్భమునందె జనింతు నెటుల మానవు భర్తఁగా నిచ్చగింతు,
మనుజగర్భంబునం బుట్టి మనుజుఁ బతిఁగఁ గనుట కష్టంబు పుత్రిదుఃఖంబుకంటె ౩౧

ఆ॥ అటుల దశనయుక్తనైపూర్వ మిప్పుడు దశనహీనగుచుఁ దగుదునేమొ
భర్త కెవ్విధముఁ బండ్లూడియున్న నా బొక్కినోరు చూపఁబోవుదాన, ౩౨

కం॥ కావున నీక్షేత్రమునన యావాసముచేయుదాన, నాత్మజనుపైన్
నావాసంబున క్షేమనివాసలయును బంధుజనులఁ బోడఁగాంచుటకై" ౩౩

వ॥ అని చింతించి యంబం బ్రతిష్ఠించి యారాధించుటయు నాయమ సంతుష్టయై హృదయస్థితంబుఁ బ్రార్థించుచున్న రేవతి యిట్లనియె, ౩౪

ఉ॥ "ఏను శపింపఁగాఁబడితి నీశ్వరి! విప్రపితంతుచేత, దు
ర్మానుష భావమొంది యట మానవునొక్కనిఁ బెండ్లియాడియున్
సూనులఁగాంచి రమ్యృతులఁ జూచి కృశంబు క్రశింపనౌనఁ, ట
ద్దానినిగూర్చి నాదుమది దద్దయు సుమ్మలికంబుఁ గెందెడిన్, ౩౫

ఉ॥ దంతము లూడిపోయినవి తల్లిరో ! నాకది దుఃఖహేతు వ
త్యంతము, త్వత్ప్రభావమున నయ్యవి యెవ్విధి సంభవించెడిన్?

గాంతిమదాత్మజు ల్గలుగఁగావలె వారిఁ గులాభివృద్ధికై,
యింతినె నేను గోరుచది, యింతకుమిక్కిలి యొల్ల నన్యముల్" ౩౬

వ॥ అనవుడు నంబ యిట్లనియె, ౩౭

చం॥ "కలదుభయంబు నీకు పరవర్ణిని! యీవిషయంబునందునన్,
గలుగును నీదు భర్తకును గట్టిగ మానుషగర్భవాస మి
య్యిలపయి దేవకార్యమునకై త్రిజగన్నుతు, డక్కుటుంబునన్
బలయుతుఁడు స్త్రీశాపము ప్రాప్తముగ నని దైవతాఖ్యతో ౩౮

శా॥ సౌరాష్ట్రంబున దేశమందు నృపుఁడై జన్మింపఁగాఁ గల్గుఁ, ద
న్నారీరత్నము గాఁగ నట్టి రైవతకు పుత్త్రీస్థ జ్ఞాపంబునన్
నా రూపంబున రాజశేఖరుగాఁ దద్వ్యోమకుం బుత్త్రివై
శ్రీరమ్యన్ బలరాముఁ జేసికొనెదు దా శేషావతారున్ ఘనున్ ౩౯

ఉ॥ అందున బుత్త్రయుగ్మము జనింపఁగ నుండెడి వాఁడు నున్
గుండెను మందుఁగొండ్రి సుమకోమలి! నీకుఁ గొందమందునన్,
నొందరలోన యంతఁ గలి యుద్భవమై యది వచ్చుఁగాన ము
న్నందున నీకుటుంబమున ముష్టిహతిల్లుటయున్ హితంబయా, ౪౦

చం॥ అటుపయి పుత్త్రధర్మమయి యానవసంపదయు ధాత్రియొల్ల ని
ట్టటపనుసేయఁజొచ్చుటయు నా భగవానుఁడు దేవకీసుతుం
డటునిఁక నుండనొల్లక నురాలయముం జన నాత్మ నెంచి యీ
భ్రుకుటము గా నాత్మవంశమును దాన హరింపఁగలాఁడు భామినీ! ౪౧

చం॥ యగుడఁ ద్వితీయవక్త్రమున నంటిన దంష్ట్రలు మొల్చుఁగాన నీ
మగఁడు భసించునట్టి బలిమంటిన పుల్లనఁ జేరఁబోమ్మికన్,
వగతనయంబునన్ మతియు వేనినొరలో ప్రోయ వేగ, నీ
యగఁగ నిదె సిద్ధమంటి నిశ్చయోనరో! నీపయిఁ గల్గుకూరిమిన్" ౪౨

వ॥ అనియిట్లువాక్రుచ్చుటయు రేవతి వెండియు నిట్లనియె, ౪౩

కం॥ "సచరాచరమైన జగన్నిచయంబున నాదుకీర్తి నెగడునటుల నీ
విచటన యుండఁగవలయును సుచిరంబు మదాఖ్యతోడ శుభవిగ్రహవై" ౪౪

వ॥ అనవుడు నంబ నట్టియునిట్లనియె, ౪౫

తే॥ "ఈపవిత్రాగము తావంతు, నిటనయుండు, నీదు పేరట సర్వదా నేను బూజ
ములకు శ్రీయమ్మలిచ్చెదఁ గలియఁబోఁడి! యిట మహోన్నత మొదలిన మహిమ"

వ॥ అని యిట్లువచించుటయు రేవతి గృహంబునకుఁ జనియె, నది మొదలుకొని యంబ యాక్షేత్రంబున నా పేరులో వ్యసనకర్శినియుఁ గాక దయయు నగుచు లోకంబున నంబ రేవతియనఁబడుచున్నదని వాక్రుచ్చుటయు శౌనకాదులు వెండియు నిట్లనిరి, ౪౬

—* భట్టికోపాఖ్యానము. *—

ఉ॥ "భట్టికయంచుఁ బూర్వమున బ్రాహ్మణినొక్కతెఁ జేసికొంటి వీ,
వెట్టు భుజంగదంతచయ మీ ద్విజనారికళేబరంబుసం
ఘట్టన కోర్వదయ్యె ? నధికంబగు మంత్రబలంబొ యుగ్రమై
నట్టి తపంబుసత్త్వమొ యథార్థము మాకు నెఱుంగఁజెప్పవే, ౪౭

ఆ॥ నరశరీరమేడ, నురునిష్ఠురోయముతో వ్యాళదంష్ట్ర లేడ? వాస్తవమున,
కట్టి వార్విజాంగనాంగంబుతాఁకున కేటు విశీర్ణమయ్యె నెఱుఁగఁజెపుమ" ౪౮

వ॥ అనియిట్లు ప్రశ్నించుటయు సూతుండిట్లనియె, ౪౯

శా॥ "ఆవివాహంగన తొల్లి తండ్రిసదనంబందుండుచుం జిన్న నాఁ
డే వైధవ్యమునొందెఁ గర్మగతిచే నేమందు, శాస్త్రంబులన్
దా విం చయ్యుయితీర్థరాజముల నిత్యం బాడుచున్ దేవతా
సేవం జేయఁదొడంగెనంత, విధవస్త్రీకార్య మంతేకదా ! ౫౦

వ॥ అట్లు నిత్యంబును బ్రొద్దుపొడుపున లేచి కేదారదేవుగుడిఁజేరి సంగీతంబు పాడుచుండుటయు గీతతాల్యంబున బ్రాహ్మణవేషంబుతోఁ దక్షకుండువచ్చి వినుచుండెఁ, బురవాసులును బ్రాతఃకాలంబున శ్రీకేదారార్థ మచ్చటికి వచ్చుచుండిరి, కొంత కాలంబున నా తక్షకుండు నిజరూపంబు ధరియించి ఫణాగ్రంబునం జుట్టి పాతాళంబు నకుం గొంపోయి కామోద్రేకంబున 'నాకుఁ బత్నివగు' మనుటయు నాయమ ౫౧

ఉ॥ "తక్షక ! శాంతమానసను ధార్త్యమరాన్వయసంభవన్ రతా
పేక్షదొలంగికర్త లెడి పిల్ల నరాకృతి నాశ్రయించిమ
న్నీక్షణసేయ నెల్లప్రజ యందు బలాత్కృతిఁదెచ్చి, తందుచే
నీక్షణమందపోయి భువి నీవు మనుష్యుఁడవై జనింపుమా" ౫౩

వ॥ అనిశపించుడు నాధానీతయగుట సపత్నియగునన్న యీర్ష్య నతనికళత్రం బాయమం గఱచి చంపఁ జనుదెంచె, నగిరయితంగి తక్షకుఁడు శాపవిమోచనంబు ప్రార్థించువాఁడగుట రక్షార్థ మాయమదేహంబు వజ్రవిద్యతో యోజనంబుసేయుటయు భుజంగమి కఱచియు విశీర్ణదంతయై మనుజయోనింబుట్టుమని శపింపఁబడియె, నంత నా బ్రాహ్మణి స్వేష్టప్రకారము తక్షకునిచేఁ గేదారనికేతనంబునకుఁ గొనితేఁబడి ౫౪

కం॥ సౌరాష్ట్రవిషయభూపతివై రైవతకాఖ్య యచట నలకడ భోగ
శ్రీ రాజిలి తుద కీ కేదారాలయమందు విడుతు తనువు ఫణీంద్రా ! ౫౫

ఆ॥ క్షేత్రమహిమఁజేసి స్వీయపదంబుదాఁ బ్రాప్తమగునునీకు, భార్యగూడ
నవనిపయిజనించి యానర్తపతి కూఁతురగుచు నిన్నె పెండ్లియాడఁగలదు, ౫౬

కం॥ క్షేమంకరియనుపేర నసామాన్యపురూపమునను సకలైశ్వర్యం
బీమహి నీతోఁపాటుగ నామహిళయు ననుభవించు నహికులతిలకా! ౫౭

కం॥ భూలోకంబున నీగతిఁ జాలఁగ భోగించి యట రసాతలమునఁ గా
బాల యరుదెంచు, నీకే యాలిం బెండ్లాముగాఁగ నుండును మరలన్" ౫౮

వ॥ అనిప్రసాదించుటయు నతండు స్వస్థలంబునకరిగె, నాయమయు నిశాశే
షంబుగడపి మరల గీతంబు పాడుచుండ భర్త లరుదెంచి యాశ్చర్యంబున ౫౯

ఉ॥ "ఎక్కడిదమ్మ యాభుజగ మింతిరో! బ్రాహ్మణవేషధారియై
యిక్కడికేగుదెంచినది? యేటికిఁదోడ్కొనిపోయెనిన్నుఁదా?
నక్కడ నేమిచేసెఁ? బునరానయనంబున కేమిహేతు? వ
మ్మక్కనిపించుచున్నది, యథార్థమునంతయు విప్పిచెప్పుమా" ౬౦

వ॥ అనియడుగుటయు నాయమ సర్వంబును వక్కాణించె, నింతలోఁ దత్కు
టుంబంబును జనుదెంచె, జననియు సఖులును నాయమనంగాఁగలించుకొని తదుదీర్యమాణ
నాగలోకవృత్తాంతం బాలకించుచు నింటికిం గొనిపోయిరి, యంతఁ బౌరులెల్లరుం
గూడుకొని ౬౧

కం॥ "కూడనిపనియొనరించినవాఁడీబ్రాహ్మణుఁడు పాపవర్తనుఁడగుచున్
జేడె యిలువిడిచి యితరులమేడలఁ బవళించిరా సుమేధ్యత యున్నే?, ౬౨

కం॥ తరుణంగలబ్రాహ్మణులకుఁ జక్కనిమక్కలు మగండు వచ్చినకూతుం
డ్రిక్కాంతలుగూడం దా రిక్కగణిఁ జరింతురి, న్యాయ మిదెయగు నింకన్" ౬౩

వ॥ అనియొండొరులు యోజించి యాభూసురుం బిలిచి ౬౪

ఆ॥ "ఈత్వదాత్మజాత యెంతయు జవ్వని, యట్టిసుందరాంగి నల్వుఁడగుచు
భుజగవరుఁడు నాగభువనంబునకుఁజేర్చ, నేమియనెనొయచట నెవ్వఁడెఱుఁగు? ౬౫

ఉ॥ "దోషవిహీననేను, ననుఁ దోడనె వీడెను వాఁడటంచు నీ
యోష వచించుచున్నయది, యొడ్డది నమ్మఁగఁజాల కేము దు
ర్భాషల నాడఁజొచ్చిరిఁక భామిను లెచ్చటికేగివచ్చినన్
దోషములేదటన్న యొకదుర్ధ్వని గల్గెడు లోకమెల్లెడన్, ౬౬

కం॥ కావున నెదియొ పరీక్షణము గావింపఁగవలయు నీవె, కాకుండినచో
యావత్కామినులుం జెడిపోవుదు, రింకేమినీకు బోధింపవలెన్. ౬౭

వ॥ అనివచించుటయు నాబ్రాహ్మణుండు కుమారి నేకాంతంబునకుఁబిలిచి

కం॥ "అమ్మా! నీకడ నెవియే నెమ్మెలుగలవేని చెప్పుమి, లేకున్నన్
నమ్మకముగలుగఁబ్రజలకు హుమ్మనుచు నెదోపరీక్షణ మొనరింపుమిటన్" ౬౮

వ॥ అని యడుగుటయు నాకెయ్యిట్లనియె, ౭౦

తే॥ "యుక్తము క్తమునీచేత, నువిద తనదు కడపదాటిననే శుద్ధిగాంచకలయుఁ,
గాముకునితోడఁ బరదేశగమనమొనర శుద్ధిగోరుటయం దేమి ప్రయోజనము, ౭౧

ఉ॥ కావున నేను స్నాతనయి కల్యమునందు శుచిం బ్రశస్తనై
పావనభావ మిందుఁగల బ్రాహ్మణకోటికిఁ జూపి వారి దు
ర్భావములన్నియుం దొలఁగుపైననుగాని భుజింప నన్నముల్,
జీవనమని గోరి నివె చేయుచునుంటిఁ బ్రతిజ్ఞ యందుకై" ౭౨

వ॥ అనియిట్లు ప్రత్యుత్తరంచుటయు నాబ్రాహ్మణుండు చేపకవలేని పురబా
హ్యంబున దారువులఁ జేర్పింప ఘట్టిక జలకమాడి శుద్ధాంబరధారియై పరిజనంబులును
స్వకుటుంబంబును చోడరా విష్ణుధ్యానంబు సేయుచుఁ గాష్ఠంబులు పేర్పించిన స్థలంబున
కరిగి తాన యగ్నిం బ్రజ్వలింపఁజేసి ముమ్మాఱు వలగొని కృతాంజలియై ౭౩

ఉ॥ "ఇంచుకయేని నేను మది నింతకుఁబూర్వము కాముకుండు నా
హించితినేన్ బలాత్కృతిమెయిన్ ననుఁ దకుకుఁడో తెవన్యుఁడో
పంచశరాహవంబునకుఁ బాల్పడఁజేసెనయేని ముందు [illegible]
వించెదనేన్ హుతాశనుఁడు వెంటనె నన్ను దహింపఁజేయుతన్" ౭౪

వ॥ అనిపలికి యాసాధ్వి హవ్యవాహనంబులోనఁ బ్రవేశించుటయు వహ్ని జల
మయంబయ్యె, నభస్స్థలంబునుండి పుష్పవృష్టి గురిసె, నంత దేవదూత విమానస్థుండై ౭౫

ఆ॥ "శుద్ధవై పతివ్రత సుందరి! నీకు సమానయైన నారి గానరాదు,
ఉండ దనాసమేకంతయును నిశరీరమందున్న రోగరాజ నొకటసెను. ౭౬

ఉ॥ కాన సమంచుమనిత్రిపుర గ్రీకృష్ణ నింటికిఁబోయి కేశవ
ధ్యానపరాయణత్వమున ధన్యకృతార్థ లోప్పిదంపు, పిరాచిత
స్థానము నీకు పేర నిక ఘోత్రస్థలి నొక్క సుతీర్థమై కృతి
స్నానుల కౌను సిద్ధదము, సత్యముఁజెప్పితినీకుఁ దన్వితా! " ౭౭

వ॥ అనిపలికి వినమించుటయు ఘట్టిక యాకునకు నమస్కరించి ౭౮

ఉ॥ "ఇంటికివచ్చి చేయునది యేమియులేమిని నాదుతీర్థము
దుంటనె నిశ్చయించితి సురోత్తమ! మాధుకరించె వృత్తిగా
నొంటి హరిన్ భజించు చిట నుగ్రతపం బొనరింతుఁ గానఁ బెం
డింటికి పోరలందకును, నేఁ సుఖంబుగ నాంచెఁ దప్పటన్" ౭౯

వ॥ అని వక్కాణించుటయు జనకుండును బౌరవాసులును వేఱువేఱఁ బ్రశం
సించుచు గృహంబులకరిగిరి, యాపె త్రివిక్రమప్రతిమయు మహేశ్వరలింగంబును
బ్రతిష్ఠించి భిక్షాన్నకృతభోజనంబునఁ దపంబుండుచుఁ జమత్కారపురస్థ సర్వజనం
బులచేతం బ్రశంస్యమానయయ్యె" నని యిట్లు సూతుండు వచించుటయు మునులిట్లనిరి.

—• రైవతేశ్వరవర్ణనము, క్షేమంకరీప్రభావము. •—

కం॥ "సౌరాష్ట్రమునకుఁబతియై తా రైవతుఁడన జనించుఁ దక్షకఫణి, త
న్నారియు క్షేమంకరినా ధారుణి నానర్తపతికిఁ దనుజాతయగున్" ౮౦

కం॥ అని మును సంక్షేపంబుగ వినిచితివి, సకృత్స్నముగను వినుటకునై మా
మనములు వేడుకపడియెడు, ననఘా! దయయుంచి చెప్పు మద్దాని వేసన్, ౮౧

కం॥ కేదారము హిమవంతమునాదలఁ గలదనుచు విందు, నయ్యది యెటు త
ద్భూదైవతాగ్రహారములోఁ దనరెడు? సంశయంబులోఁబడె మనముల్" ౮౨

వ॥ అని యిట్లు ప్రశ్నించుటయు రోమహర్షణి మఱియునిట్లనియె, ౮౩

కం॥ "ఇక్కడ మత్పితృముఖమునఁ జక్కఁగ శ్రవణించియున్న సకలంబును నే
వక్కాణించెద వినుఁడు మఱొక్క మనోవృత్తిలేక యోగివరేణ్యుల్! ౮౪

వ॥ తొల్లి భట్టికాశాపంబునఁ దక్షకుండు సౌరాష్ట్రాధిపతి హర్మ్యంబున రైవతుం
డునాఁ బ్రభవించె, నానర్తదేశాధీశునకును నొక్కపుత్రిక గలిగి క్షేమంకరియను
సార్థకనామంబునఁ బ్రఖ్యాతయయ్యెఁ, బూర్వ మానర్తాధిపతియై ప్రభంజనుఁడను నొకఁ
డుండ నాతనికిఁ బెక్కండ్రురాజులతో విరోధంబు సమకూరె, నంత నాశత్రువులు
దేశమును హరించియుఁ బశువులఁ దమదేశములకుఁ దోలించియు రేయుంబవళ్ళు సంగ
రంబునకుఁ దలపడఁ గొన్నిదినంబులకుఁ దద్భార్య ప్రియంవదయనునది ఋతుస్నాతయై
గర్భంబునుధరియించె, నాఁటగోలెఁ బురంబునకును రాష్ట్రంబునకును క్షేమంబు
గలిగె, దుర్జయులయ్యును గొందఱుపగతు రతనిచే జయింపఁబడిరి, కొందఱు చంపఁ
బడిరి, కొందఱు మైత్రిచేసిరి, పదపడి యాప్రియంవదకుఁ బద్మాయతేక్షణయగు నొక్క
కన్యక యుదయించి యంధకారబంధురంబగు సూతికాగృహంబును బ్రకాశింపఁజేయు
టయు నాపార్థివుండు పరమసంతోషంబున గీతవాద్యాది మంగళధ్వనులతోఁ బుత్రి
నకుంబోలె నుత్సవం బొనరించి త్రయోదశదివసంబున బ్రాహ్మణ సన్నిధిని గర్భ
మునఁ బ్రవేశించినదిమొదలు క్షేమాపాదకయగుటంజేసి క్షేమంకరియని నామంబు విధి

యించె, నిట్లు పొగడ్త కెక్కి గగనాంగణంబున శుక్లపక్షీయ చంద్రికలవిధంబున దిన
దినాభివృద్ధిఁ జెంది యౌవనోపేతయగుటయు శుభముహూర్తంబున సౌరాష్ట్రనాథుండగు
సైరవతున కక్కన్నియనిచ్చి వివాహంబు సేయ నాదంపతులకు యశస్వినియగు క్షేమపత్ని
భట్టికాలాపంబున దేవతానాఁ బ్రశంసించి రాజకుమారుండగు నారాజుచేఁ బరిణీతయై
పుత్రపౌత్రవతియు సౌభాగ్యసమగ్రవ్రతయు నయ్యెం గాని మహాభాగకులయ్యు నాయమ
తలిదండ్రులు పుత్రవంతులు గాకునికికిఁ జింతింపఁ జొచ్చినవారలైరి, యంత నాదంపతులు
రాజ్యంబు పెద్దగడల కొప్పఁజెప్పి తపోర్థము హాటకేశ్వరక్షేత్రంబునఁ గాపురంబుండి యా
శ్రమంబు గట్టుకొని వింధ్యాచలంబునఁ గామాక్షి పరిచారిణియై మహిషాసురవధించి
కాత్యాయనిం బ్రతిష్ఠించి తదారాధనతత్పరులగుటయు నాయమ సంతుష్టయై క్షేమ
జిత్తను నొకతనయుని దయసేసె, నంత నారాజు మగల రాజ్యంబుఁ గైకొని సంతో
షంబునఁ గొడుకుం బెంచుకొని ప్రియంబున నతండు యౌవనవంతుండగు నాతని
రాజ్యంబునఁ బట్టాభిషిక్తుం జేసి భార్యతోఁ గూడ మరల నాక్షేత్రంబునఁ గాపురంబుండి శివ
లింగంబును స్థాపించి దేవళంబు గట్టించె, నాలింగంబు సర్వసమృద్ధింబున సకలదేహు
లకును పాపనాశకంబగు భైరవేశ్వరమనఁ బ్రసిద్ధమయ్యె, క్షేమంకరియుఁ దన్ని
తద్భూభుజునిచే స్థాపింపఁబడిన మహిషాసురమర్దనికి శ్రీధామాక్షేత్రంబుతో గుడి కట్టించి
కొలుచుచుండుటయు నదిమొదలాయమకు క్షేమంకరినామ నిర్ణయింపఁబడియెఁ, జైత్రశుక్లా
ష్టమీదినంబున నేఁటఁ దాయమను సేవించు వాని యభీష్టసిద్ధులయ్యెడు" నని యిట్లు
కీర్తించుటయును వెండియు నమ్మహర్షులు

—♦ దేవసేనాపరాజయము ♦—

తే॥ "నీవు చెప్పిన కాత్యాయనీసమాఖ్య తాను మహిషాంతకరి యెట్లు గాఁ గనునయ్యె ?
నెట్టిఁ డామహిషాసురుఁ ? డెందుకొఱకు హతుఁడు గావింపఁబడియె నయ్యంబచేత ? "

వ॥ అనియడిగిన సూతుండు ౮౨

కం॥ "ఈవిషయంబున మీ కో భూవిబుధులు ! శ్రవణమాత్రమున నఘహరమౌ
పావనదేవీమహిమము సేవక్కాణింతు వినుఁడు నిశ్చలమతులై, ౮౩

వ॥ మహిషాసురుండు హిరణ్యాక్షుని సుతుండై మహిషరూపంబున జగత్త్రిత
యంబును ననుభవించె" నని వాక్రుచ్చుటయు నమ్మునీశ్వరులు మఱియు నిట్లనిరి, ౮౪

తే॥ "మొట్టమొదలే లులాయమై పుట్టినాఁడొ, లేక యేదేని శాప మానాకివైరి
కేరుపడియె యటయ్యెనో, యిద్దియంతయును సవిస్తారముగఁ జెప్పు మోమహాత్మ!" ౮౫

వ॥ అని యిట్లు ప్రశ్నింప రోమహర్షణి మతియు నిట్లనియె, ౯౧

సీ॥ "వెడవిల్తునకుఁగూడ వ్రీడాకరంబౌచుఁ గాఢ్యకెంపగు మేనిసొబగుగలిగి
పురుషోత్తమునితోడఁ బోల్పంగ నమరెడుఁ గమలాయతమ్ములైన కనులుగలిగి
మోకాళ్ళపర్యంతమును సాగియుండిన యుచితర దీర్ఘబాహువులుగలిగి
కంబుసమానంబుఁ గమనీయతమమునై కనులకింపగు పెద్ద గళముగలిగి
వీర్యమును దేజమును గూడ వెలయఁగలిగి చిత్రసముఁడన్న పేరఁ బ్రసిద్ధిగలిగి
యఖిలలక్షణలక్షితుండయి తాను మొట్టమొదట లాసురారాతి పుట్టియుండె, ౯౨

వ॥ వాఁడు చిన్నతనమునుండి యశ్వాదివాహనంబుల నన్నిటిం ద్యజించి మహిషంబుల నెక్కి తిరుగుట కలవాటుపడినవాఁడై యొకప్పుడు జాహ్నవీతీరంబున జలపక్షులం బొలియించుచు బుద్ధిశూన్యతమై నున్నతపద్మాసనంబున సమాధిస్థుఁడైన దుర్వాసుండు వేగవశంబున మహిషఖురంబులచే కృష్టుండగుట చూడకుండుటయు కుతజశ్రాంగుండగు నమ్మునిచంద్రుండు ప్రజ్ఞాసురహితుండగు నాదానవుం గనుంగొని కోపపరీతుండై నోయిటుం గాయంబుల గ్రహియించి ౯౩

ఆ॥ "పాపవర్తన! మహిషపదతాడనములచే నా డెలు బ్రద్దలయ్యెఁ జెడె సమాధి,
కానఁ బూర్వమున్న జ్ఞానంబుతోడ మహిషరూపమునను మనుము పొమ్ము" ౯౪

వ॥ అని శపించుటయు సయ్యసురుండు కృష్ణగాత్రశిరంబును నతిదీర్ఘవిషాణంబును నంజనాద్రితులితంబును నగు మహిషరూపంబు "బాల్యభావంబున నెఱుంగక చేసిన యపరాధంబును క్షమింపు"మని సవినయంబుగాఁ బ్రార్థింప నమ్మునివర్యుండు ౯౫

కం॥ "అన్యాతంబుగాదు నానుడి యని యున్నఁ బ్రాణంబులుండుదాఁక నునీవు
ట్లనుముగనే పడియుండుచు మను మేటఁ దక్క పెక్కుమాటలతోడన్" ౯౬

వ॥ అని శపియించి గంగాతీరంబునుండి యొండెడకు నడచుచు వాఁడును సంకృప కడ కరిగి ౯౭

తే॥ "నేను దుర్వాసుఁడను పేరి మౌనిచేత నొక్క కారణమున శాపమునఁగి మహిష
ముగను గావింపఁబడితి నీముప్పుదప్పు నోప్పువిధియింప నిక్కవె సుకర్మ! నాకు" ౯౮

వ॥ అని వాకుప్రిచ్చిన నతండట్లనియె, ౯౯

ఆ॥ "అమ్మునీశు శాప మస్వభావ మొనరింప నీకుఁడోకఁడుదక్క నెవఁడు శక్తుఁ?
డఖిలసిద్ధులొసఁగు హాటకేశ్వరమున కరిగి లింగమునకు నర్చనలుపు, ౧౦౦

క॥ అచ్చటఁ గలియుగముననే చెచ్చెర నఖిలేప్సితములు సిద్ధించు, నిదో
సచ్చరితము ప్రథమయుగంబిచ్చో నీయిష్టమెటుల నీడేరదిఁకన్" ౧౦౧

వ॥ అనియిట్లుపలుకుటయు ద్విరితంబ హాటకేశ్వరక్షేత్రంబున కరిగి యచట శివలింగంబుం బ్రతిష్ఠించి కైలాసశిఖరోపమంబగు దేవళంబుగట్టించి పెద్దకాలంబు తద్దయుఁ దపంబొనరింపఁ బరమేశ్వరుండు ప్రత్యక్షుమై వరంబడుగుమనిన నద్దానవుండు ౧౦౨

క॥ "నేను శివా! దుర్వాసోమౌనీంద్రునిశాపమునను మహిషత్వంబున్
బూని కృశించుచునుంటిని, దాని వినాశనముచేసి దయ నేలఁగదే" ౧౦౩

వ॥ అని ప్రార్థించిన భగవంతుం డిట్లనియె, ౧౦౪

ఉ॥ "అమ్మునివాక్య మెట్లు నయథార్థమొనర్ప నశక్య మేరికిన్,
సమ్మతమౌ నుపాయమును జక్కఁగఁజెప్పెద నాలకింపు, మ
హామ్మగు దేవదైత్యమనుజాదికసౌఖ్యములెల్ల నీ శరీ
రమ్మున నీకు భోగ్యములు రాక్షసరాజ! యిఁకేలచింతిలన్, ౧౦౫

క॥ భోగార్థము సుర లసురులు బాగుగ నరలనువుదాల్పఁ బ్రియతింతురు, త
ద్భోగంబులెల్లఁ గుడుచుచు నీగాత్రముతోన యుండుమిమా దనుజేంద్రా!" ౧౦౬

వ॥ నావుడు నమ్మహిషాసురుండు ౧౦౭

సీ॥ విద్యాధరాదికవిఖ్యాతచారిత్రియుతదశవిధదేవయోనులకును
సర్వసర్వంసహాచక్రనియంతలై యొసఁగుచుండెడి మానవేంద్రులకును
విషవహ్నికీలల విశ్వమంతయుఁ గాల్పఁజాలిన యాశీవిషంబులకును
నాత్మీయబలనిర్జితామరేంద్రుండైన పన్నగాశనుఁదొట్టి పక్షులకును
బదచతుష్టయమునఁ బరఁగు తిర్యగ్జంతులకును జంపరాక లలిఁజెలఁగుత
విా మదీయదేహ మంతయు భోగంబు లోజ ననుభవింప నుండెనేని" ౧౦౮

వ॥ అనవుడు వెండియు భగవానుం డిట్లనియె, ౧౦౯

క॥ "ఒక్కఁడుగూడ ధరాస్థలిఁ జిక్కఁ డవధ్యుండు దైత్యశేఖర! యెపుడున్,
నిక్కమిది, గాన నెవరికొ యొక్కరికిని వధ్యుఁడగుట కొప్పఁగవలయున్" ౧౧౦

వ॥ అని యిట్లుపలుకుటయు నయ్యసురుండు పెద్దయుంబ్రొద్దు యోజించి ౧౧౧

చ॥ "ఒక యబలాజనంబునకు నొక్కఁడ వధ్యుఁడనైన నౌదుఁగా,
కేక నెటువంటివారికిని నెన్నఁ డవధ్యుఁడఁ గావలెం బ్రభూ!

సకలుషుఁడేని శౌద్ధమెయి స్నానము సేసి మదీయతీర్థమం
దొకపరి నిన్నుఁ గాంచ నదినుండినకోరికె తీర్చి ప్రోవనా, ౧౧౨

కం॥ సర్వోపద్రవనాశనపూర్వకముగఁ దేజు వృద్ధిఁ బొందించుచు నీ
గుర్వనుకంప యతనిపైఁ బర్వం జేయంగవలయుఁ బ్రమధగణేశా!" ౧౧౩

వ॥ అనివేఁడుటయు భగవానుండు మఱియునిట్లనియె, ౧౧౪

తే॥ "మార్గశుక్లచతుర్దశి మహితభక్తి నీదుతీర్థంబునం గ్రుంకి నాదులింగ
మీక్షణముచేయఁ గల్గుచో నాక్షణమ శమించు భూతాదికృతమైన మేటివ్యథలు"

వ॥ అనియిట్లుచెప్పి యదర్శనంబుఁ జెందుటయు మహిషుండును స్వస్థలంబున కరిగి
రక్కసుల నందఱి నొక్కెమొగిం బిలిపించి సహోమగ్నంబున నిట్లనియె,

ఉ॥ "మత్పితయుం బితృవ్యుఁడును మత్కులసంభవులైన పెద్దలున్
దత్పురుషోత్తమాది విబుధప్రకరంబులచేతఁ దొల్లి సం
పత్పరినాశపూర్వముగ మన్నిగొనంబడినారు కాన నా
పత్ప్రదతం దదీయమగు భాసురలోకములన్ హరించెదన్" ౧౧౫

వ॥ అని యిట్లుపలుకుటయు సద్దానవులు ౧౧౬

శా॥ "యుక్తంబియ్యది, యస్మదీయమగు నీయుద్యోగమున్ శత్రుఁ డ
వ్యక్తుండై యొనరించుచుండుటను వే యందేగి యాత్మీయ దో
శ్శక్తిన్ సర్వసుపర్వులన్ గెలిచి యా స్వర్లోకసౌఖ్యంబు లా
సక్తంజేసి భుజించుచుండ నుచటన్ సౌఖ్యంబుగా నోప్రభూ! ౧౧౭

వ॥ అని మంత్రినిశ్చయం బొనరించి సభృత్యబలవాహనంబుగా మేరుశృంగంబున
కరుగుటయు శస్త్రాస్త్రసంయుతంబుగా నాకస్మికాగతంబగు సద్దానవబలంబును బొడ
గాంచి యింద్రాదిదేవతలును వసురుద్రవిశ్వేదేవసాధ్యసిద్ధవిద్యాధరాదులును యుద్ధా
ర్థము స్వపురద్వారంబునకు బయలువెడలిరి, పదపడి మృత్యువును ముందరనిడికొని
యొకరినొకరు భర్త్సించుకొనుచు సురాసురులు సమరంబున నుపక్రమించి వర్షత్రయంబు
వఱ కవిచ్ఛిన్నంబుగా సాగించుచు రక్తంబు నదులైపాఱె, నట్టిసంగరంబున నొక్క
నాఁ డైరావణారూఢుండును శ్వేతాతపత్రచ్ఛన్నశిరస్కుండును దివ్యశస్త్రాస్త్ర
పాణులగు దేవతలచేఁ బరివృతుండును నగు దేవేంద్రున కెదురునడచి దనుజాధిపుండగు
మహిషాసురుండు రోషావేశంబునఁ దీక్ష్ణతరంబులగు శృంగంబుల నైరావణంబు
రొమ్ముసఁ గ్రుమ్ముటయు నయ్యది ఘోరంబుగా నఱచి పరాఙ్ముఖంబై యంకుశ

ప్రహారంబులఁ గుంభస్థలం బఱవఱలగునట్లు మావటీనిచే నరికట్టఁబడియు నమరావతీ
పురంబునకుఁ బాఱిపోయె, నంత క్ష్వేళనాస్ఫోటనాదులచే గర్జించుచున్న రక్షోవీరు
లను గర్వితుండగు మహిషునిం దిలకించి సహస్రాక్షుండు ౧౨౦

తే॥ "రాక్షసాధమ! యప్పుడే పురందరుండు మడిసెననుచుఁ దలంపకీ వెడఁదలోన,
నే నధిష్ఠించినటువంటి యిభవతంస మవశమై యుద్ధభువినుండి యరుగుచుండె, ౧౨౧

ఆ॥ కాన నొకముహూర్తకాలంబు నిలునిలు, మిదిగొ రథము నెక్కి యేగుదెంతు,
నిశితబాణములను నీదర్పమెల్ల నడంగఁజేతు, నేల పొంగిపడెదు" ౧౨౨

వ॥ అని వాక్రుచ్చుచుండ సారథియగు మాతలి వాయువేగంబులగు పదివేల
గుఱ్ఱంబులతోఁ దే రాయితంబుచేసి కొనితెచ్చుటయుఁ దత్కశాఘాతంబుల కా
యశ్వంబు లాకాశంబున దుముకుచుం బరువులెత్తె, నంత నయ్యింద్రుండు క్రోధమూర్ఛి
తుండై క్రిమ్మఱ సాహాయంబులఁ దఱిమించుటయు నయ్యసురుండు తన కొమ్ములచే
బలుమాఱు వానింగూడఁ బొడిచి క్షతవక్షఃసంబులుగను రక్తస్రావితసర్వాంగంబులుగను
బొనరించి యైరావణమార్గంబునే పట్టించె, నంత విముఖుండగు నింద్రరథంబుం బొడ
గాంచి వేల్పులెల్లరును భీతులై తన్మార్గంబున ననుసరించిరి, యట్లు భంగపాటొందిన
వారలపై రక్కసులు మేఘంబులుంబోలె గర్జించుచు శరవృష్టిం గురియుటయు నంతలో
పలఁ దమసావృతంబయి రజనియు నేతెంచె, నయ్యెడ నొకవస్తువును దృష్టిగోచరంబు
గాదయ్యె, నంతఁ బూర్వదేవులందఱును రణంబునుండి మరలి మేరుశృంగం బాశ్ర
యించి విజయమూలంబగు నానందంబునం బొంగుచు యుద్ధంబు కనులఁగట్టినట్టు
వార్తలం జెప్పుకొనుచు సుఖంబుండిరి, ప్రహారంబుల క్షతవిక్షతులగు బృహస్పతి
ప్రముఖ దైవతంబులు హతోత్సాహంబున నొండొరులు గలసికొని ౧౨౩

సీ॥ "దనుజహంతకుల పెక్కుదాడి కాఁగఁగలేక వెనుకంజవైచెడి మనదుసేన,
పవిభంగి పడివచ్చి పైఁబడు శరములం జిల్లులుపడియుండె నెల్లయొడలు,
నుత్సాహమనునది యొకయింతయునులేక వెలవెలవోయె నీవేల్పుమూఁక,
రణభూమి నికమీఁద క్షణకాలమేనియు నిలఁజాలకుండుట నిశ్చయంబు,
కాన మనమందఱముగూడఁ గదలి యిపుడు వేగ నమరావతీపురి విడిచిపెట్టి
బ్రహ్మయింటికిఁ జనుద, మప్పుడమునందుఁ గలుగ దెపుడును నసురులవలని భయము"

వ॥ అని నిశ్చయించుకొని సురపురిని శూన్యంబొనరించి బ్రహ్మలోకంబున కరు
గుటయు నారాక్షసులుం పొద్దుపొడుపునలేచి ప్రహర్షితులై సర్వశూన్యంబగు శక్రి

పురిం బ్రవేశించి తదీయంబగు స్థానంబున మహిషాసురు నధిష్ఠింపించి మ్రొక్కులొనర్చి
మహోత్సవంబు నిర్వర్తించి దేవతాభిమతుల వసతులం జొచ్చి తదగ్ర్యంబులగు యజ్ఞ
భాగంబుల గ్రహింప మొదలిడిరి, ౧౨౪

—: కాత్యాయనీ జననము. :—

చ॥ మహిషుఁ డిటు ల్జయించి తనమాటకు రెండవమాట లేకయే
యహీనరవిష్టపంబులును నాక్రమణంబొనరించి మించుచున్
గహిఁ గనుపట్టు వారణతురంగపురోగ మనోజ్ఞవస్తురా
జిని హరియింపఁ జొచ్చె, నిఁకఁ జెప్పెడిదేమి తదీయదౌష్ట్యముల్, ౧౨౫

వ॥ అట్లు తండు పరివర్తించుచుండుటయు నవాసవులగు దేవత లాకచో మిళితులై
తద్వ్యథకై చింతింప మొదలిడిరి, యట్టిచో మునిసత్తముండగు నారదుం డరుదెంచి మహో
త్కూటంబగు తన్మహిషవ్యవహారంబంతయు నాలోకించి లోకత్రయపరిపీడనంబగు
వానిచేష్టితంబంతయు సవిస్తరంబుగా వక్కాణించుడుఁ దత్సురల కోపంబు క్రమ్మఱ
మఱింత పెచ్చు పెరిఁగి వక్త్రద్వారంబులవలన వెలువడి తత్క్షణంబ దెసలన్నింటినిండఁ
గావురుగప్పినట్లయ్యె, నంతలో నచ్చోటికిఁ గార్తికేయుండు చనుదెంచి ౧౨౬

కం॥ "దిక్కుల యన్నిటియందును నెక్కుడు కాలుష్యమొదవె, నేటికి సురలి
ట్లొక్కుమ్మడిఁ గోపంబును ముక్కుల నెక్కించి? యమరమునివర! చెపుమా" ౧౨౭

వ॥ అనిప్రశ్నించిన నారదుం డిట్లనియె, ౧౨౮

కం॥ "దనుజులవృత్తాంతంబును బనివడవచియించినాఁడఁ బ్రస్తుతమునఁ, ద
ద్దనుజుల మదాతిశయమున ననయము ముల్లోకములును నలమటపడెడిన్,

కం॥ స్త్రీరత్నము హయరత్నము వారణరత్నంబుదొట్టి వరవస్తువు లె
వ్వారివి కనఁబడఁగూడదు, వారక విడిపించుకొందు రవిఁ గనఁబడినన్"

వ॥ అని యిట్లు వక్కాణించిన వేలుపులకుంబోలె మహాసేనునకును వక్త్రద్వారం
బులనుండి విశేషించి క్రోధంబు వెలువడుడు నుభయక్రోధమేళనంబున సర్వలక్షణ
సంపన్నయు దివ్యతేజోన్వితయు నగు నొక్క కన్నియ యుద్భవించి కాత్యాయనీనామం
బున విరాజిల్లె, నంత నాయమకు వాసవుండు వజ్రంబును షడాననుండు శక్తిని జనార్ద
నుండు చాపంబును మహాదేవుండు త్రిశూలంబును వరుణుండు పాశంబును సూర్యుండు

బాణంబులను జంద్రుండు తూణీరంబును నిర్‌ఋతి కత్తిని హుతాశనుం డుల్ముకంబును వాయువు ఛురికయుఁ గుబేరుండు పరిఘయు యముండు దండంబును మహిషసంహారార్థ మర్పించుటయుఁ దద్ద్వాదశాయుధంబులను విలోకించి ద్వాదశభుజసమేతయై వానిధరియించి పులకాంకితదేహయగుచు నాదేవి దేవతలం గూర్చి

కం॥ "ఎందులకై సృజియించితి రందఱు గూడి చెప్పుఁ డానవవైర్యుల్ !
సందేహింపకఁ జని మున్ముందుగ నది నిర్వహించి ముద మొనరింతున్" ౧౩౩

వ॥ అనియడిగిన దేవతలిట్లనిరి, ౧౩౪

మ॥ "మహిషుండం చిపు డొక్క రక్కసుఁ డసామాన్యుండు పుట్టెన్ భయా
వహుఁ, డాతం డొకస్త్రీకిఁ దప్ప నెపుడున్ వధ్యుండు గాఁ డొల్ల, క
య్యహితుం గూల్పనె నిన్ సృజించితిమి మే, మట్లౌట వింధ్యాద్రికిన్
రహిమై నేగి తపంబొనర్పుము మహాప్రావీణ్యతో నంతకున్, ౧౩౫

శా॥ తేజస్సంయుత శౌలెత్తింగి నిను మా దివ్యత్వరోభాగమం
దోజం జేరిచి తన్నిశాచరునితో యుద్ధంబుగావించి దు
ర్బీజుం ద్వచ్ఛరవహ్ని వ్రేలిచి మహాస్ఫీతాత్మతం బోయి మా
భ్రాజత్స్వర్గసుఖంబులం గుడుతు మోభద్రాణి ! యత్యంతమున్, ౧౩౬

వ॥ అని యిట్లువారుర్చి యిచ్చిన నప్పరమేశ్వరి నావాహనంబు గోరుకొనుటయుఁ బార్వతి విశ్వతానంబగు సింహంబునొసంగె, నాయమ తదారూఢయై వింధ్యనగంబున కరిగి శ్రీవృదుర్నిమాస్వితంబును ఫలపుష్పసమాకీర్ణంబును లతామండపమండితంబును నగు నొకశిఖరంబునఁ బ్రవేశించి తీవ్రవ్రతపరాయణత్వంబున నింద్రియంబుల నిరోధించి మహేశ్వరుంగూర్చి తపంబొనరించుటయు నెట్టెట్టు లాతపంబు వృద్ధిఁజెందె నట్టట్టు రూపంబును గాంతియు నాయమశరీరంబున వృద్ధిఁజెందె, నింతలోన దైత్యేశకింకరులందరు డెంచి వ్రితో పేతయు నత్యద్భుతవపుర్ధరయు నగు నాదేవిం బొడగాంచి స్వనాథుండగు మహిషునికడ కేగి

తే॥ "ఎన్నడుం గూడఁ జూడని కన్నెయొకతె గానవచ్చెను వింధ్యాద్రిపైన మాకుఁ
బదియు రెండుభుజంబు లాభామ, కవియు దివ్యశస్త్రసమేతముల్ దేవ ! వింటె,

సీ॥ అస్మదీయంబైన యసురసంఘమునందుఁ జూపట్ట దటువంటి సుందరాంగి,
చతుర్విధవస్తుతీసముదయంబునఁగూడఁ గనుపట్ట దటువంటి కలభయాన,
గంధర్వకామినీగణమునందునకేని మనియుండ దటువంటి మధురవాణి,
సుమనఃపయోధరాసమవాయమునను ముక్ వినియుండ దటువంటి వెలఁదిమిన్న
పతినిమిత్తమొ యగ్రసంప్రాప్తికొఱకొ స్వర్గముక్గుఱియించియో స్వాంతమునక,
గోచరముకాని వింధ్యముక్ కొండమీఁదఁ దపముగావించుచున్న దాతలిరుఁబోఁడి॥

వ॥ అనివిన్నవించుటయు మహిషాసురుండు శ్రవణమాత్రంబునఁ గామవశుండై తచ్చారులం బురస్కరించుకొని యతుత్తోభయమై యరణ్యంబున నిద్రించు సింహికడకు సృగాలంబువోలె సైన్యయుతంబుగా సంతోషంబునం జని బలంబుల దూరమందుంచి యాయమతో నిట్లనియె, ౧౪౦

ఉ॥ నీనెఱజవ్వనంబునకు నిక్కముగక్ విపరీత మీవ్రతం
బోనలినాక్షి! కాన విడి యుగ్రతపంబు త్రిలోకరాజ్ఞిక,
మ్మేనసురాధినాయకుఁడ నిందునిగూడ జయించినాఁడ, స్వా
ధీనముఁజేసికొంటి విను దేవభుజంగమనుష్య లోకముల్, ౧౪౧

ఉ॥ కావున వారలెల్లరును గాలికిమ్రొక్కి భజించుచుందు నిన్,
గావకదాసుఁడై మనుదుఁ దప్పక నేనును, నాకు భార్యలై
వేవురుభామినుల్గలరు వీరల కందఱ కీవు రాణివై
భావజకేళిఁ దేల్చుచును బద్మదళేక్షణ! నన్నుఁ బ్రోవుమా' ౧౪౨

వ॥ అనియిట్లువచించుటయు నప్పరమేశ్వరి కోపసంరక్తలోచనయై భర్త్సించుచు

కం॥ "మతిశూన్య! ననుఁ గుమారవ్రతధారిణిఁ గూర్చి యేల వదరద విటులన్,
రతిపతిహతమతివగు నీవ్రృతికయియే సురలు నన్ను పృజియించి రిటుల్, ౧౪౪

కం॥ కావున నినువధియించెదఁ,దావకమనమున నెదేని తలఁపుండినచో
వే వచియింపుము తీర్చెద, నీవిఁక సుఖియింపఁబోవ వీలోకమునక్" ౧౪౫

వ॥ అనినవిని మహిషాసురుండు ౧౪౬

కం॥ "మతిమంచిమాటనుడివితి సరసిజముఖిరో! కుమారి సర్వప్రాణుల్
కరమర్థింతురు కావునఁ బరమప్రియమయ్యె నిటులఁబలుకుట నాకుక్ ౧౪౭

తే॥ తపము ధర్మంబు సలుపుట తలిరుఁబోఁడి! స్వర్గముంగూర్చియేకద సత్యముగను,
దివ్యము ల్మానుషములుగు సవ్యభోగముల ముహుర్ముహు రనుభావ్యములును నచట,
తే॥ కాన నన్నింటిలోనఁ బ్రధానమైనయట్టి గాంధర్వవుక్ వివాహంబుచేత

నాత్మ నొసంగుము నాకు శుభాననాబ్జ! త్వరగ మున్నన్న మాటను దప్పకుండ" ౧౪౯

వ॥ అనివాక్రుచ్చుచుండ నాదేవి క్రోధమూర్ఛితయై వాని మొగంబునకు సూటిగా శరంబునువదలె, నయ్యది పన్నగంబు వల్మీకంబునుంబోలె వక్త్రవివరంబును బ్రవేశింప, నంత నయ్యసురుం డఱచుచుం బర్వతంబు గైరికంబుంబోలె నెత్తురుగ్రక్కు మెల్లమెల్లంగా సవరించుకొని క్రోధపరవశుండై స్వసైన్యంబులకంతకుం దరిగి ౧౫౦

ఉత్సాహము॥ "దుష్టురాలైన యీపడంతి దొడ్డ విశిఖంబులన్
గట్టినెట్టి చంపకుండఁ గట్టిపట్టి తెండు పోం,
డుష్టపఱచుకొని యుతేని యేను బెండ్లియాడి సం
తుష్టినుండువాఁడ దీనితోడఁ బెద్దకాలమున్" ౧౫౧

వ॥ అనిమాటలుచ్చుటయు యుద్ధదుర్మదులైన గర్దానవులు తీక్ష్ణశరంబులవర్షము మునా సేనముఖంబునకుం బుట్టించిరి, యుద్ధమొనర్పఁ గృతనిశ్చయులై యున్న వారికందఱం గాంచి లీలమై నిజనాగాస్త్రంబులఁ బ్రయోగించి సర్వసర్గంబులం బ్రహరింపఁ గొందఱు మరణించిరి, కొందఱు పాఱిపోయిరి, యుక్తిగటంధిక్క బలంబులం బొడఁగాంచి దైత్యుండు కోపావిష్టుండై యనేకసుభటంబుల శిరంబు కొమ్ములం జిమ్ముకొనును శారదాభ్రంబువోలె వెంటవెంట సజ్జనముమం పైకురుకుటయు నద్దేవి త్రైలోక్యభవనంబులఁ బూరించుచును సాట్టహాసక్రాంతస్వనస్తు హుంకరింపఁ దివ్యక్షాత్రంబునుండి ౧౫౨

సీ॥ బల్లెంబు [illegible] యుగ్రశక్తులు తోమరంబులు భిండివాలములును
పిండ్ల సమ్ముల నెక్కు వెట్టి నేయుటకుఁగా నత్యంతచిత్రచాపములును
మొలమిట్టు కోపన సుప్పది [illegible] యుద్ధాళ్లు స్వర్ణనాయకులును
నాగాంగుండ్లగు సాకు [illegible] ఫలతోడ బాణంబు పూర్ణ [illegible] లును
నికను గాజసని తేజఃపూర్ణులును [illegible] మూలకు సగిలి [illegible] లంగు
[illegible] లింకరులు [illegible] నాఁడు బుట్టి [illegible] తోడ [illegible], ౧౫౩

క॥ "దేవి! కలిమాయ్యా [illegible] నాకు సారదే స్వీయింపన్,
మావలసం గాదకుపని [illegible] కమ్ము కమసంబి వేన" ౧౫౪

వ॥ అనియిట్లు పలికె [illegible] ౧౫౫

కం॥ "[illegible] ఖలు [illegible] పానిక ప్రమధులు, సు
బలసుంతయుఁ [illegible] పుచు నిలవన్ బలియుండు పిం నిపుడ యాభేగ్యన్" ౧౫౬

వ॥ అని పలుకుచుండుటయు నానావిధాయుధధరులగు వారు బొబ్బవెట్టుచు వేగంబ రాక్షసబలంబులం బడఁబడసాఁగిరి, యంత నిన మాని, యిది యితులని యను జ్ఞానము గూడ లేకుండ నాంశ్రీమలకు [illegible] సంగ్రామంబు ప్రవృత్తంబయ్యెఁ, బదంపడి రక్కసులందఱుం దేవిబలంబుల ప్రహారంబులచే జర్జరీకృతాంగులై భంగంబు

గాంచుచు నబ్బలంబులం గనుంగొని నగేంద్రుండు కుపితుండై పరుషోక్తులంబులతో
నప్పరమేశ్వరి నుద్దేశించి ౧౫౭

ఆ॥ "ఆఁడుదానవనుచు నాఁగితి నిందాఁకఁ దుర్మిపకుండ నిన్ను దుష్టబాల!
కాఁక మూఁడవది యింకను నపరాధంబు, లేకయున్న నెట్లు నీకుఁ దెలియు" ౧౫౮

వ॥ అనిపలికి మహోగ్రుండై మాటిమాటికిని భర్త్సించుచు నిరీక్షించి కోపమ్ములం జిమ్ముచుండియుఁ గోపంబున నా దేవి యభ్యాశగతుండగు నద్దానవుని పృష్ఠం బడిగొని సంతతనతంబు మహానాదంబు చేసి [illegible] కౌగిలియు నా మహాసురు వీఁపంతయు బిగ్గలుచేయుచుఁ బడి [illegible] నిలువుఁబలెఁ [illegible] యొక్క [illegible] పతులు వేసి నక్రోశసంబున [illegible] వాని కంఠంబు పట్టుటయుఁ [illegible] మొదలిడిరి నప్పుడు [illegible] సంతోషితుండై ౧౫౯

కం॥ "వినితలం బెన్న నే వియుగ యానిశిమహాసిచే సురేశ్వరి! త్వర, దు
ర్దానవుఁ దుఁబోఁ [illegible] కావుమఁ [illegible] నన" ౧౬౦

వ॥ అనివాక్రమమ్ము తయు [illegible] యున్న వాని కంఠం బున్నై ఖడ్గంబునా నరించె, [illegible] బరిస్ఫు రింపఁ గని గిరిముదంబు [illegible] ఖడ్గఘాతంబున [illegible] నట్లు యన్య [illegible] పరిచిత కాలంబున జన్మఖడ్గధారియున్నై ఖడ్గోద్యోగకరములగు నమ్మహాదేవిని భక్తింనముచు బాలార్కసన్నిభ [illegible] ఖడ్గంబు నుంచుమను [illegible] గహనాగ్రం బులంబట్టి ప్రహసింబుబైనమనంబిలో [illegible]

సీ॥ "జయ సర్వదేవేశి! జయ సర్వకామదా! జయ సర్వయోగసంపన్న! యచింత్య!
జయ సర్వగతా! జయ త్రిపురసుందరీ! దేవి! జయ త్రిలోకావనప్రయత్న!
జయ యభక్తవిమోహ! జయ కృపాసంతోష! జయ కృత్తనిజభక్తసకలకష్ట!
జయ యమతోషిణి! జయ దైత్యనాశిని! జయ సర్వదుర్గసంహారదక్ష!
సృష్టివీవు మఱవు శ్రీవి వాగ్దేవివి, తమవు స్మృతివి మతియు స్వాహవగుదు,
కాన బ్రాహ్మణులను గాపాడు కరుణించి, పాదపద్మముల ను గొలుతునంటి, ౧౬౨

కం॥ నేను హింసాత్మకుఁ డైనను, మహాగ్రుఁడనయ్యు, దుర్వారో
మానిపరుశాపవశమునఁ బూనితి మహిషమృగ్య, మీవు పోఁగొట్టి తహో! ౧౬౩

ఆ॥ కాన నసురసహజమైన నా దౌష్ట్యంబు విడిచినాఁడ నేను వేడ్కతోడ,
నేఁటినుండి జననీ! నీ కింకరుండనై యుండువాఁడ, దండమొసఁగువాఁడ" ౧౬౪

వ॥ అని యాగ్గించుటయుఁ గృపణంబగు తద్వచనంబు విని యా సురేశ్వరి కృపావిష్టయై వ్యోమస్థితులగు సురలతో నిట్లనియె, ౧౬౫

ఉ॥ "ఏమియొనర్తు దైన్యమువహించి నుతించుచునున్నవాఁడు వీఁ
డో మరుదగ్రణీ! విముఖు నుజ్ఝితశస్త్రుఁ "ద్వితీయుఁడం గదా
దీనుఁడ" నన్నవానిని వధింపఁగఁ జాల రణంబులోపలన్
నేను బిలన్ వధించిన యనీతిపరుండయినన్ నిజంబుగన్" ౧౬౬

వ॥ అనియిట్లు నాక్రోశించుటయు నవ్వేల్పులు ౧౬౭

ఉ॥ "ఈయసురాధమున్ వడి లయింపఁగఁ జేయక యుంటిరేని దే
వీ! యఖిలప్రపంచమును వెంటనె సంక్షయమొందు రూఢిగన్,
నీయుదయంబు కోసమయి నెట్టన మా పడినట్టి కష్టముల్
బాయని శ్రద్ధఁ దన్మృతికిఁ బడ్డ త్వదీయ శ్రమమ్ము వమ్మగున్" ౧౬౮

వ॥ అనినవిని వెండియు దేవియిట్లనియె, ౧౬౯

కం॥ "అమరవరులార! యేతద్వ్యసనముఁ బొలియింప, నుఱుకి విడువకనుఁ గూడన్,
శ్రీమనసునక యిట్లు కలకాలముఁ గాముం జేఁగ్రహించి బలి వసియింతున్" ౧౭౦

వ॥ అనియిట్లు వచించుటయు నాతియు బృందారకులు ౧౭౧

ఉత్సాహము॥ "బాగుబాగ గహోసురేశ! భవదుదీరితం బిదే
బాగుగఁ గనంబడెను సుపర్వులకునుఁ గూడ, నీ
పోగతిని కృతార్థభవయి యంతయున్ భయంబుగన్
వేగఁ గొల్వఁబడెదు పోతుపీఁఠముపైన నుండుచున్," ౧౭౨

మ॥ ఎవఁడీరూపముతోడ నున్న నినుఁదా నీక్షించి పూజించు విం
ధ్యవనావాసినివయ్యు వాని నవిధంబందే వసింతీవు, వే
యుపచింతం బనిలేదు, విశ్వఖిలలోకేష్టావహంబౌ మదు
క్తి, వరారోహా! భవద్వశంబ యిఁకఁ బృథ్వీభృద్బలంబంతయున్, ౧౭౩

మ॥ నిను ధ్యానించి నమస్కరించి మిగులన్ నిష్ఠన్ సమర్చించి యో
య్యన్యుఁ బ్రస్థానమునో ప్రవేశమునో చేయంగిల్లుచో నెట్టిదు
ర్జనుఁడున్ సిద్ధినిఁ బొందు సర్వవిధులన్ సర్వత్ర, వాక్రువ్వఁగన్
బనియేలేదిఁక సద్భక్తాళి నయమా కుచోఁ బంచాస్యసంచారిణీ! ౧౭౪

సీ॥ కలుగ దెన్నటికి నకాలికమరణంబు మారీమసూచిక భూరిరుజలఁ
బెట్టరావు పదంబు పీడాపిశాచముల్ మహితమా నాత్మీయమందిరమునఁ
బ్రాప్తింపవెపుడు నుపద్రవంబులు దుష్టశార్దూలముఖ సత్త్వచయమువలన
సంభవింపఁగఁ బోదు సాధ్వసం బరిచోరదస్యుపవహ్నిమూలమ్మై యెడఁదలోన

నిమసితాష్టమి నవమి ని న్నెక్కుడైనభక్తితోడను బూజించు పంచజనున
కొక్క యేఁడాదికఱకును నిక్కముగను శ్రీమతీ! మహిషాసురశ్రేష్ఠమథని!" ౧౬౫

వ॥ అనిపలికి తదనుజ్ఞాతులై యమరావతీపురంబున కరిగిరి, పాకశాసనుండు చిర కాలంబునకు మరల స్వారాజ్యంబునుబడసి మహాసంతోషంబున హతకంటకంబుగాఁ ద్రైలోక్యంబుం బాలించె, నంత లోకంబులన్నియు సుఖపూరితంబులయ్యె, దేవతలు ముల్లోకంబులకుం జని యజ్ఞభాగంబులు భుజియించిరి, పదపడి యాదేవి జగన్మాతయై, సర్వతీర్థక్షేత్రంబులయందును విశేషించి దేవస్థానంబులయందును బ్రఖ్యాతయైనిలిచె, నింతలోపల సుగంధుండను నానర్తరాజొకఁ డుద్భవించి పరమభక్తి నీక్షేత్రంబునన యాలయాదులు నిర్మింపించి కొలిచెఁ, జైత్రశుక్లాష్టమిని భక్తిమై నెవ్వఁ డాయమను దర్శించు నప్పుణ్యపురుషుండు సంవత్సరపర్యంతము గృతార్థుఁడయ్యెడు.

కేదారోత్పత్తి

కం॥ నను నీవడిగిన విషయము "దనుజుం డాదేవిచేతఁ దా నెట్లు హతుఁడ
య్యెను" ననునది, వినిపితినది, వినుఁడిఁకఁ గేదారకథను వినిపింతు మునుల్!" ౧౬౭

వ॥ అనియిట్లు సూతుండు వాక్రుచ్చుటయు నమ్మహర్షులు ౧౬౮

కం॥ "హిమనగరి గంగాద్వారమునం గేదారమనుచు శ్రవణించితి, మా
క్రమమున నది యెటనుండెనొ శ్రమమనక వచింపుమయ్య సాగుణగణ్యా!" ౧౬౯

వ॥ అనియడిగిన సూతుండిట్లనియె, ౧౭౦

కం॥ "కేదారేశ్వరుఁ డాహిమభూధరమున నష్టమాసములె యుండుచు నం
మోదమ్మున నీక్షేత్రములోఁ దక్కటినాల్గు నెలలు లోపల నుండున్, ౧౭౧

కం॥ నాల్గునెల లెండకాలున నాల్గునెల లానకాలునను నటనుండున్
గ్రక్కెడిఁగాని చలివడినాల్గునెల త్రప్పకిందునన వసియించున్" ౧౭౨

వ॥ అనియిట్లువచియించుడు నమ్మహామునులు మఱియును ౧౭౩

ఆ॥ "ఏల యమ్మహేశుఁ డీక్షేత్రమున నాల్గునెలలకాల ముండవలసివచ్చెఁ,
గరముసందియంబు గలిగె మామనములఁ, దీర్పవయ్య వేగ ధీమదగ్ర్య!" ౧౭౪

వ॥ అననవిని సూతుండు వెండియునిట్లనియె, ౧౭౫

కం॥ మును వైవస్వతనామకమనుకాలారంభమందు మహిని హిరణ్యా
క్షునిశాపరుండు తేజోఘనుఁడు తపోబలయుతుండు కడఁక జగంబున్ ౧౬౬

వ॥ వ్యాపించి త్రిదశాధిపు నిరసించి వీర్యప్రభావంబువలన దేవతల హవిర్భాగంబులు హరియించుచుండుటయు రాజ్యశ్రీపరివర్జితుండైన శక్రుండు దుఃఖార్తుండై సురలతోఁగూడ గంగాద్వారంబునకరిగి తపంబొనరించె, నంతఁ దత్తీవ్రతపోమయూం

డగు మహాదేవుండు స్వయంబు మహిమరూపంబు వహియించి యింద్రునితో ౧౪౮

తే॥ "ఎల్లయసురులలోపల నెవరినిపుడు దారుణముచేయవలెనొ యీతనువుచేత
సంతసముననాకుఁ జెప్పుమో యసురనాథ! యరిగి శీఘ్రంబ దానిని నాచరింతు"

వ॥ అనిపలుకుటయు నింద్రుండిట్లనియె, ౧౪౯

సీ॥ "అసురవర్యుండైన దారుణాశ్వశీర్షుండు తాపమెక్కినట్టి సర్వ మూర్తి,
నిజబాహుబలమున నిర్జితాఖిలసురుండు దానవభూమి సుబాహునాముఁ,
డురుపీనఘనచక్రకంధరుండగు మందరాగసదృక్షముండు వక్రకంధరుండు,
తనను శృంగములచేతన మానవలోకము పాలియించు మండెడుఁ త్రిశృంగుఁ,
డనయముం బ్రసిద్ధానుశాసనసమన్వితుండై లోకములను బ్రమింగు లోకపాతకుఁ,
డిట్టి యెనుగురని బట్టి విదారింప హేతువై తమ్ముఁ జూచు లబ్బులగుట" ౧౫౦

వ॥ అనినఁ గని భగవంతుండు మహాబలుండగు వీరభద్రాకృతినాసవాహ్యనిర్ఘోషుండును
నెడకు నడచుటయుఁ బార్వతీపతియైన భయంకరంబగు తనతేజము నస్త్రరూపాకృతిని
దారుణంబగు శూలగాంచి కొందఱు త్రాళ్ళతోడను కొందఱు కత్తులతోడను రక్కసులు
నలుదిక్కులం జుట్టుకొని కొట్టుమొదలిడి నలుదిక్కులం బంతులై మిన్నులను భుజములఁ
జఱచుకొనుచున్నను గాదేవుండు వారిశరపంక్తులను నీలమైనఁ బ్రహరించి దాన సంత్రిపరు
ష్టయనహితుండై శస్త్రంబులు గైకొని రుధిరమునడమ దానవేంద్రు శృంగప్రహారంబున
యమునింటికనిచి పిమ్మటఁ బ్రచండులగు నలుకుమార్చి నలువైపులం బలుదైత్యులచేఁ గొట్టఁ
బడుచును సుబాహుప్రముఖుల నందఱం బోరికొనియె, నతికష్టంబున యత్నించి గుఱి
చూచికొట్టిన శస్త్రప్రహారంబులునహిత మొకప్పుడేని తద్దేహంబునకుం దగులక, దారు
ధంబునఁ బ్రధానులగు నారక్కసులను ఖండించి సగలమహేశ్వరుం డింద్రునున్న
యెడకు వచ్చి సంతోషింపఁగా ౧౫౧

శా॥ "నీచేతన్ వధియింపఁబడ్డయసురుల్ నీచాతినీచాత్మకుల్
నాచేతన్ వధియింపఁగాఁబడిరి గౌరీనాథ! నీవింతటన్
బ్రాచీనంపు స్వరాజ్యమేలు, మఱియుం బ్రాలేయశైలస్థలిన్
వేచేరన్ వలెఁగానఁ గోరు వరమున్ వేడ్కం, దా, సారించెదన్" ౧౫౨

వ॥ అనివక్కాణించుటయు నింద్రుండిట్లనియె, ౧౫౩

కం॥ "ఏతద్రూపముతోడన యీతావుననుండవలయు నీశ్వర! యింకన్,
బ్రీతిని లోకత్రయవిఖ్యాతకుశల ధర్మగతుల నాదరమతితోన్" ౧౫౪

వ॥ అనియిట్లువక్కాణించుటయు భగవంతుండు ౧౫౫

ఆ॥ "సకలభూతములకుఁ జంపనశక్యుఁడై వఱలుచున్నయట్టి వానినధను
నిట్టిరూపుతోడ నే జనియించితిఁ, బట్టిచంపితిని విపత్తుఁగొలఁగ, ౧౫౬

ఆ॥ కాన నీదుమాట కాదన కీరూపుతోనె యీస్థలంబులోనె నేను
నిఖిలదేహులకును నిర్వాణమొసఁగుచు నుండువాఁడ నింద్ర! యూఱడిలుము"

వ॥ అని శుద్ధస్ఫటికసంకాశంబును క్షీరనీకాశసుస్వాదుజలపూరితంబును నగు నొక్కకుండంబు నిర్మించి వేలుపులు వినుచుండ విరూపాక్షుండు నగలఁ బురుహూతునితోనిట్లను, ౧౯౮

ఉ॥ "ఎవ్వఁడు శుద్ధుఁడై మనము నిక్షణచేసి కరద్వయంబుచే
నివ్వగకుండతోయముల నెంతయు భక్తిని గ్రోలు వాఁడుతా
నవ్వల స్వత్రివంశముల నత్యఘయుక్తముతోచు దుర్గతిన్
నెవ్వగనొందుచుండినను నెమ్మిఁ దరింపఁగఁ జేయు వాసవా! ౧౯౯

కం॥ కుడిచేతఁ దండ్రివంశ మ్మెడమచెయిం దల్లివంశ మిటుతరియించున్,
గుడియెడమపుపి రెండును దనయెడలం దారకములౌ నవిరతభంగిన్" ౨౦౦

వ॥ అనినవిని యింద్రుండు ౨౦౧

ఆ॥ "ఏను దివమునుండి యేతెంచి యిచ్చోట కహరహంబు నిను [illegible],
నిట్లు స్వచ్ఛమైన యీకుండజలములఁ దమిని గరయుగమునఁ ద్రాపుచుందు, ౨౦౨

కం॥ "కేదారయాత్ర"యనుచు నమందయుతా! యంతటినీవు మహిమపరగుచున్,
కేదారనామమున నిది యాదిగఁ గీర్తింపఁబడెద వాహేతువునన్" ౨౦౩

వ॥ అనినవిని భగవంతుండు వెండియునిట్లనియె, ౨౦౪

కం॥ "ఇటులాచరించవేనిన్ ఘాటియింపదు నిను భయము క్రివ్యాధులచే,
స్ఫుటమగు దేహంబును నిపటుగాలిత్రిమునాచరించు, బలపడు శ్రీయున్" ౨౦౫

వ॥ అనియిట్లునాకుచ్చిచ్చుటయు సహస్రాక్షుండు కేదారునకుఁ బూజసాంపగు నాలయంబుగట్టించి నమస్కరించి తదనుజ్ఞఁ గైకొని మేరుశృంగసంస్థితంబగు నిజావాసంబునకుఁ జనియె, నది మొదలు నిత్యంబును స్వర్గంబునుండి యేతెంచి కేదారుం బూజించి సంత్రోదకంబును మూమ్మాఱు పానంబుచేసి పోవుచుండుటయు నొకానొకసమయంబున నప్పర్వతశిఖరంబును గుండంబును నాలయంబును దేవుండును మంచుచే నావరింపఁబడ దుఃఖితుండై పరమభక్తి నాదిక్కునకు మ్రొక్కి గృహంబునకరిగె, నిట్లు వచ్చిపోవుచుండెడి యింద్రునకుఁ గేదారదర్శనంబు లేకుండనే నాల్గుమాసంబులు గడచుడు గ్రీష్మకాలంబున మగల నాదేవుండు మహిమరూపంబునఁ గనంబడియె, నంత నమ్మాసచతుష్టయంబును శ్రద్ధాభక్తుల గీతవాద్యాదికంబు లాచరించుచుం గొలువ దేవుండు తచ్ఛ్రద్ధం బలకించి ౨౦౬

తే॥ "సంతసించితి నింద్ర! నీచలుపఁబడు ననన్యభక్తిపూర్వస్వరార్చాదికములఁ,
గోరుకొను మెద్దియేనియు మాఱుపలుకి కొసఁగెదను నీదుహృదయమం దున్న దాని"

వ॥ అనిన నింద్రుండు ౨౦౭

చ॥ "త్రిభువనసంస్థితాఖిలము దేవ! భవత్కృప యుండఁబట్టి యే
శుభముగ నాయధీనమయి శోభిలుచున్నది యింటఁ గావునన్
విభవము లేల నాకు నిఁక, విస్తృతమైన యనుగ్రహంబుచే
నభయ మొసంగు దేని విను మంతిమవాంఛితమున్ వచించెదన్, ౨౦౯

ఆ॥ ఈమహీధ్రరాజ మినుఁడు మీనంబున నడుగు వెట్టుటాది యష్టమాస
ములె సుగమ్య, మవల నళిఁ జొచ్చుటాదిగా నడవరాకయుండు నాల్గునెలలు, ౨౧౦

ఉ॥ మంచున నావృతంబగుట మాసచతుష్టయ మేనె యిందుఁదో
తెంచఁగఁ జాలకుంటి, నరుదెంచుట యెట్లిఁక నల్పసత్వముల్
గాంచి యిదంతయున్ దివినొ కాక రసాతలమందొ భూమినో
మంచిగ నుండుచుండు మిఁక మాహిమరూపముతోన ధూర్జటీ!" ౨౧౧

వ॥ అని ప్రార్థించుటయుఁ బెద్దయుం బ్రొద్దు యోజించి పరమసంతోషంబున

తే॥ "ధరణి నానర్తమను పేరఁ బరఁగునట్టి దేశ మొక్కటి యుండెడు దివిజనాథ!
హాటకేశ్వరసంజ్ఞమై యచట నొక్క మామక క్షేత్రమలరారు మహితమగుచు, ౨౧౩

తే॥ అచట వృశ్చికసంక్రమమాదిగాఁగఁ గుంభసంక్రమణాంతముం గూడ నుండుఁ,
గాన ద్రుతమేగి యట గుడిఁ గట్టఁ జేసి నిలుపుమద్దాన నారూపు, సలుపు మర్చ ౨౧౪

ఆ॥ నీనిమిత్తమందు నిజమైన తేజంబుఁ దాల్చియుండఁగలను దావకోక్తి
శ్రమము లేకవచ్చి క్రమముగా నెల్లరుం బూజచేసి యవలఁబోవునటుల" ౨౧౫

వ॥ అని యిట్లు పలికిన సహస్రాక్షుండు చని యంతయు నట్లొనరించి తద్రూపంబగు
కుండంబు గూడఁ ద్రవ్వించి యందాచరింపఁదగునవియు నట్లు గావించె, భగవంతుండు
రమ్యంబగు హిమాచలంబునుండి యిచ్చటికి వచ్చుటకుం గల కారణం బియ్యది, యెవ్వఁడా
కేదారుఁ జలికాలము నాల్గునెలలును బూజించు వానికి శుభంబు గలుగు, నితరకాలమునఁ
బూజించువానికిని బాపక్షయంబగు, నా దేవుసన్నిధిం గావించు గీతనృత్యంబులు ప్రశం
స్యంబులని సర్వశాస్త్రవిశారదులు వాక్రుచ్చెద, రందువిషయమై తొల్లి సురర్షి యగు
నారదుండు ౨౧౬

కం॥ "కేదారజలము గ్రోలిన మేదిని గయఁ బిండమిడిన మిక్కిలి శ్రద్ధన్
వాదుడిగి బ్రహ్మమెఱిఁగిన నాదుపునర్జన్మ మట్టి ప్రజలకు నెపుడున్" ౨౧౭

వ॥ అని గీతంబు పాడియుండె, సర్వపాతకనాశనంబగు నట్టి కేదారాఖ్యానంబు
సర్వంబును మీ కెఱింగించితి, నా దేవు నగ్రంబున నెవ్వఁడియ్యది విను వినిపించుఁ జదువు
వాఁడు తత్క్షణంబ పాపవిముక్తుండగు, ౨౧౮

శుక్లతీర్థ మాహాత్మ్యము.

ఆ॥ అట్టి మహిమలు నొకటి యచ్చోట నుండెడు శుక్లతీర్థమునఁగ శోభిలుచును,
దర్భలస్థ శుక్లదర్భలచే నద్ది యెఱుఁగఁబడెఁ, బ్రజల కిప్పటికిని, ౨౧౯

వ॥ తొల్లి చమత్కారపురంబున శిల్పకారగణ్యుండగు శూద్రకాభిధాన రజకుండు స్వవర్ణంబునం బారిధాన్యంబు సహాయించి యుక్త్యబ్రాహ్మణాలయంబరంబుల శోధించుచుఁ బుత్రపౌత్రసమన్వితంబుగాఁ బాలుసాయుటయుఁ గొంతకాలంబునకు భూసుర శ్రేష్ఠుల వసనంబులు ప్రమాదవశంబున నీలితొట్టినుంచుట సంభవించెఁ, దుదకు మందచిత్తుఁడగు వాఁడది యెఱింగి భయంబున స్వకుటుంబినిం దనయులను రహస్యంబుగ నరుఁజీరి ౨౨౦

ఉత్సాహము॥ భాగ్యవంతులైనయట్టి బాపనయ్య లెందఱో
యోగ్యమైనయట్టివలువ లుతుకవేసియుండ నా
భాగ్యహతత నీలితొట్టెఁ బట్టి పెట్టినాఁడ నే,
స్వాగ్యనయ్యె వేగవారి మోముఁ జెప్ప నింకటన్ ! ౨౨౧

తే॥ తెల్లవారినతోడనే పసిరివారు కట్టి కొట్టుదురు గాక చీరఁ గాలుపురికె
యనుపయత్నంతుఁ దోఁచదే మొ, యందువలనఁ దెల్లవారక మున్న రాత్రి యెటులేని నడవవలయు॥

వ॥ అని నిశ్చయించి యింటఁగల సారంబంతయు మూటలుగట్టించి భయమ్మున సకుటుంబంబుగాఁ బయనమగుటయు వానిరాఁకకు సంభవమగు స్నేహితురాలిని సమీపించి ౨౨౩

సీ॥ "నాకు నీకును జిన్ననాఁటినుండియునున్న సాహచర్యసంపూర్ణ జనవువలనఁ
యుక్తమయ్యునెంతయు నూహింపఁగాలేక యున్నదాన నగు చిన్నతనమువలన
నాటపాటలలోన నాకస్మికంబుగాఁ గలుగుచుండెడి నేరములకతవలన
నేదియో యొక్క క్షుద్రహేతువుచేఁ బుట్టునెనసి వర్ధిల్లెడి యీర్ష్యవలనఁ
దెలిసి తెలియక నేను గలికిరో ! నీతోడ నాడరానిమాటలాడియున్న
మగని బెట్టుకప్వ మన్నింపవమ్మ సంబంధ మింతతోఁడఁ బాసెమనకు" ౨౨౪

వ॥ అనిచెప్పుటయుఁ గనులవెంట నీరు గార్చుచు నావిధ మేలయిట్లుపలికెద వన వెండియు నాచాకలి యిట్లనియె,

తే॥ "అంబుజాక్షిరో ! మాయయ్య యూదమఱచి బాపనయ్యల వెలగల బట్టలెల్ల
నీలితొట్టినిబడవైచి చేలయుగుచు నెదియుఁదోఁపక కూర్చుండె నేమనందు? ౨౨౫

ఆ॥ తెల్లవారనేని తెలిసి యాబ్రాహ్మణుల్ కఠినశిక్ష చేయఁగలరటంచు
సకుటుంబముగను జనుటకు నత్యంత పయనమైనవాఁడు బాల్యసఖిరో ! ౨౨౬

క॥ కావున నే నినుఁ గనుఁగొన వేవేగమ వచ్చియుంటి, వినిచితి నఖిలం,
 బో విశ్వాసనిధానమ ! యీ వానతియిచ్చిపంపు మే గద నింకన్ ౨౨౭

 వ॥ అనియిట్లుపలుకుటయుఁ బల్లెవాండ్రపిల్ల ప్రసన్నవదనయై ౨౨౮

ఆ॥ "ఇట్టులైనయెడల నిందీవరాక్షిరో ! సరగ నేగుమీవు సదనమునకు,
 నేగి నీదుతండ్రి నేఁటికిం జనకుండ బలిమి నాపు, మీ విపత్తు తొలఁగు, ౩౦౨

ఆ॥ ఈప్రదేశమునకు నీశాన్యదిక్కునను౦డు నీటికొంకి కొక్కనాఁడు
 చేత వల గ్రహించి చేఁపలఁబట్టంగఁ జనియె నాదు తండ్రి సంతసమున, ౨౩౧

క॥ చని మెల్ల నల్లవెండ్రుకలను నల్లఁగఁబడుటఁజేసి లలితంబగుచున్
 దనరెడివల నటనిడి యిటు కనుగొనుటయుఁ దెల్లదగుచుఁ గనుపించె సఖీ ! ౨౩౨

ఉ॥ అబ్బురమంది తత్క్షణము యందుఁ గుతూహలియై మునుంగుడున్
 మబ్బుఁ ద్రవీకరింపఁగల మాయయదేహము తెల్లనయ్యెఁబో,
 గుబ్బెత లీసడింతురను కుందొక డుద్భవమందునట్లుగా
 నబ్బినఁబూసినట్లు తెలచాయవహించెను దచ్ఛిరోజముల్, ౨౩౩

శా॥ నాఁటఁగోలె నొకం౦తుగూడ మతి గౌనాళీకపత్రాక్షి ! యా
 చోటం గ్రుంకఁడ, యేరికే మేలుక యాచోద్యంపునీర్లంకి ? నా
 మాటన్ దాటక వేగ నేగి యొకకేమా టట్టె నైకెత్తి యా
 నీటన్ మాటుకుమాటు వేయుమను తన్నిలత్వ మెట్లుండునో" ౨౩౪

 వ॥ అనివాక్రుచ్చుటయు నది ప్రహృష్టవదనయై తత్క్షణంబ చని తండ్రికిట్లనియె

ఉ॥ "నాసఖియోర్తె చెప్పినది నాయన! నాతిసమీపభూమిలో
 భాసిలుచుండెనంట యొకపల్వల మందున నేదిషైచినన్
 బూసినమొల్లపూవువలెఁ బూర్తిగ శ్వేతిమఁదాల్చునంట, యీ
 గాసియిఁకేల ? పోయి యదుకందగుఁ బొగ్గున వల్వలన్నియున్" ౨౩౫

 వ॥ అనవుడు రజకుండు ౨౩౬

తే॥ వలువకంటినయట్టి యానలుపుపోక కలుగ దెన్నటికింగూడ నిలఁ గుమారి !
 పలికియుండిరి పెద్ద లీలలిని దొల్లి, వినుమువాక్రుత్తునిపుడు తద్విధమునీకు, ౨౩౭

సీ॥ వజ్రపుందునక పల్వరుస లరగరుద్ది పూసిన గందపుం బూఁతపట్టు
 యుక్త మయుక్తంబు నూహింపఁగాలేక చరియించుచుండెడి మొఱకుపట్టు
 శిలకుసద్వృత్తువరా చిత్తంబుతోఁగూడి పరుకట్ట మెఱుఁగని పడఁతిపట్టు
 సలిలపూరితమైన బిలమునందువసించు కఱకుకొండుల యెండ్రకాయపట్టు

స్వాపదనుగుర్తెఱుంగని చేఁపపట్టు బుద్ధిహీనవ్రతమను త్రాగుఁబోతుపట్టు
మేలిరకపుదిద్దైన యానీలిపట్టు కొక్కెపట్టు, విడిపింపనోపఁ డెవఁడు" ౨౩౯

వ॥ అనిపలుకుటయుఁ గన్యయిట్లనియె, ౨౪౦

ఉ॥ "పుట్టము లెల్ల మోసికొని పోవుద మచ్చటి, కందులోపలన్
బెట్టి పరీక్ష సేయుదము, పేరియసి చెప్పినచొప్పదప్ప కా
బట్టలు నీలికప్పువిడఁ బర్వినవత్తము వెండి, లేనిచో
నట్టె దిగంతరంబులకు హాయనియేగుద, మేల లెమ్మిఁకన్ ౨౪౧

వ॥ నావుడు సంశయాత్మతం బల్లెవాండ్రపిల్లను ముందిడుకొని రాత్రియంద నిజవిభవంబుతో నందరుగుటయు నాదాశకన్య బహువీరుధసంఛన్నంబును దేహులకు దుష్ప్రవేశంబును నగు జలాశయంబును జూపించె, నంత నాచాఁకలి వసనంబుల నానీట జాడించుటయు స్ఫటికాభంబులయ్యెఁ, బదఁపడి యతండు సంతుష్టచిత్తుండై యంశుకంబుల భూసురులకుఁ దీసికొనిపోయి సమర్పించె, నంత నయ్యగ్రహారికులాయంశుకంబులయు రజకునియు ధావళ్యముం దిలకించి మాఱుపడి ౨౪౨

తే॥ "ఏమియాశ్చర్య మీబట్టలిట్టివిధమున మల్లెపూవులవలెఁ గడుం దెల్లనయ్యె?
నీదు తలవెండ్రుకలుగూడ నిరుపమాన ధవళిమం దాల్చె, నెట్టిఁగియున్న వివరింపు

వ॥ అనియడుగుటయు రజకుండిట్లనియె, ౨౪౩

ఉ॥ "ఈవసనంబులన్నియును నేఁ బొరపాటున నీలికుండలో
నైవఁ దట్స్థమౌటయును వానికి నీలిమ యావహించె 'మా
కోవతు లెట్లుచేసితివి ఘూర్త!' యటంచును గట్టి మీరు నా
పేర్వులుతీతురంచుఁ గడు భీతిలి పాఱఁగ నుద్యమించితిన్, ౨౪౪

ఉ॥ అయ్యెడ నాదుబిడ్డ తః యాలిని దాశతనూభవం దమిన్
బయ్యన రాయఁబోయి "మనస్సుష్యముతీరను నేఁటితోడ" నం
చెయ్యవొ చెప్పిచెప్పి తుద కేడ్చుచుఁ గ్రమ్మఱివచ్చుచుండఁగా
నయ్యదిగూడవచ్చి సలిలాశయ మొక్కటి చూపె మా కటన్ ౨౪౫

ఉ॥ అందవి వైచుమాత్రమున నప్పుడె శుభ్రములౌటయున్ వెఱం
గందుచు నేనుగూడదిగి యట్టె మునింగి బహిర్గతుండఁగా
నిందుసమద్యుతింబొలిచె నెల్లశరీరము, మూర్ధజంబులీ
చందము తెల్లనై నయవి చానలు రోతపడంగ నేలొకో, ౨౪౬

వ॥ నావుడుఁ బుడమివేల్పులు కౌతూహలసమన్వితులై యచ్చటికరిగి పరీక్షార్థమై కేశాది కృష్ణద్రవ్యము లనేకము లందు ముంచుటయు నన్నియు మలీమసవర్ణంబును

వదలి శుక్లత్వంబు వహించె, నంత శ్వేతమూర్ధజులగు వృద్ధులును దరుణులును ధర్మశ్రద్ధమై నందు స్నాతులగుటయుఁ దేజోవీర్యసమన్వితంబుగా శ్వేతసర్వాంగులై తత్ప్రభావంబునఁ బరమపదంబు వడసిరి, తత్ప్రభవంబులగు నవశేదర్భలచే శ్రద్ధమై శ్రాద్ధంబు పెట్టువాఁడు నరకస్థులగు పితరులంగూడఁ దరింపఁజేసెడి" నని యిట్లు సూతుండు చెప్పుటయు ఋషులిట్లనిరి, ౨౪౮

ఆ॥ "శుక్లతీర్థమెట్లు సురుచిర తత్స్థలప్రభవమయ్యెఁ బల్లప్రభావమునను?
విస్తరించిమాకు వినిపింపవయ్య గోమాసూతి! నీసమేత! సుకవిగీత!" ౨౪౯

వ॥ అనియిట్లుప్రశ్నించుటయు సూతుండు ౨౫౦

క॥ "కలిభీతుఁడగుచు విష్ణుం డిలపైఁ దత్క్షేత్రమునకు హితమతితోడన్
బలిమిని శ్వేతద్వీపముఁ దెలుపువిధముగ నుండఁ దాను దెచ్చెను జుండీ, ౨౫౧

క॥ కలిచే స్పృశింపఁబడనను నల శ్వేతద్వీపమునకు శ్యామలవర్ణం
బలవడదు గాన హంయటు నిలిపెను దత్క్షేత్రమందు నెతి నద్దానిన్, ౨౫౨

—♦ వాల్మీకి పూర్వవృత్తాంతము ♦—

వ॥ ముఖారంబను నూతియొకతీర్థం బటనున్నయది, యచట బ్రాహ్మణులగు మునిశ్రేష్ఠుల కొక చోటుండు సంగతుఁడగుటయుఁ దత్ప్రభావంబు నంజేసి యతండు సిద్ధినిబొంది వాల్మీకినాఁ బ్రఖ్యాతుండై రామాయణనిబంధనంబు రచియించెఁ, జమత్కార పురంబునఁ దొల్లి మాండవ్యాశ్వలాయనగోత్రుండై యొకద్విజుండు లోహజంఘుండను పేరఁ బితృమాతృలత్పరతం బ్రవర్తించుచుండెఁ, నతనికిఁ బ్రాణంబులకంటెఁ బ్రియంబైన పత్నియొకతె యుండె పతిప్రాణయును బతివ్రతయునై ప్రవర్తిల్లెను, బ్రహ్మవృత్తిమై నవ్విం డట్లు పెద్దకాలంబు పుచ్చుటయును నొకప్పుడు శక్రుండు వర్షింపమినానర్తదేశంబున ద్వాదశవర్షక్షామంబు సంభవించె, నంత లోహజంఘుండు క్షుధార్దులగు తలిదండ్రులను భార్యను దిలకించి మహాదుఃఖంబునఁ ౨౫౩

క॥ "ఏమిగాకొనరింతునిఁక, నేభూములకుం జనుదుఁ దనుపోషించుకొనన్,
నా మాతాపితరులు ప్రియకామిని క్షుద్బాధనొందఁగా నెటుచూతున్ ౨౫౪

వ॥ అనిచింతించి పండ్లేని యున్ని తెంచితే తమని సింహసంబునకుం జనుడు ప్రాఁకు లన్నియు నెండియున్నకతంబున నొక్కకాటని దొరకదయ్యె, నంత ధాన్యావశిష్టంబగు కొలఁది చొప్పకట్టయొకటి బుజంబునం బెట్టుకొని మహాశ్రమంబునం జను ముసలిది రౌద్రతకనంబడ నిర్దయుండై యా చొప్పకట్టయుఁ దద్వస్త్రంబులును బలిమినపహరించి సంతసించుచు నింటికింజని పితరులకు నివేదించె, లబ్ధలక్షుండయ్యు నిట్లు ప్రత్య

హంబును స్వకుటుంబమును జౌర్యంబునఁ బోషించుకొని సుభిక్షమైనను రెండవపని యొల్లక బ్రాహ్మణవృత్తిమాని దొంగతనంబుచేయుచు నొక్కయెడఁదీర్థయాత్రాప్రసంగంబున నంజను మరీచిప్రముఖ సప్తర్షుల విజనప్రదేశంబునం బొడగాంచి క్రోధాకోపసమన్వితంబుగా దండమెత్తి కొట్టువానివలె "నిలుండు నిలుండని" పరుషవచనంబుల భర్త్సించుచు వెంటఁబడుటయు నమ్మునులు యమకింకరుచాడ్పున యజ్ఞోపవీతసహితంబుగా నరుదెంచు నాతని విలోకించి యనుగ్రహాసమేతులై ౨౫౫

మ॥ "అరరే! బ్రాహ్మణుభంగిఁ గానఁబడెదీ, వట్లయ్యు నిస్సేల త
స్కరవృత్తిం గృత్యమునం దొరంబడితి? వీకర్మంబు మ్లేచ్ఛాది దు
ష్పురుషుల్ సేసెడి, దేము మానులము, మాబోంట్లు భవద్దృష్టికిన్
గురియైనారొకొ మూఢ! మాకడ నివే గోము ల్లభ్యించెడిన్, ౨౫౬

తే॥ గోచిపాతలరాయంసు గోఁచుకొనెడి దొంగలకు మిండఁడనియైనఁ దోఁపలేదె?
నిష్పరిగ్రహులము మేము, నీవు నిటు గొరక కొక్కలంతయును బోర దుర్విచార!"

వ॥ అనివక్కాణించుటయు లోహజంఘుం డట్లనియె, ౨౫౭

తే॥ "నారికేళలు కృష్ణాజినములు కొన్ని గలవు మీకడఁ బావుకోళ్ళు, లవి వాని
నిండు, లేకున్న నీ దృఢదండమునను దలలు బ్రద్దలుగాఁ జంపి బలిమిఁ గొందు" ౨౫౮

వ॥ అనవుడు ఋషులు పుడమియునిట్లనిరి, ౨౬౦

ఉ॥ "అన్నియు నీకొసంగఁగల మట్టులె కాని మలిమ్లుచా! నినుఁ
గొన్నిటి ప్రశ్న చేయవలెఁ, గోపమునొందక చెప్పు, మద్వి యే
మన్నను నీవు బ్రాహ్మణుఁడవయ్యును దొంగతనంబు చేయఁగా
నున్న కతంబ దేమి? కడుదౌర్భాగ్యపుఁబ్రాక్తన మిదంచు నెంచితో? ౨౬౧

కం॥ కలుదాఁ్రిసం గలమొక్కఁగ నలపాటున్యానొకో గారి కడ్డుచని యీ
లలిఁ దలలు ద్రిద్దలొనరుపఁ? గులమునఁ బుట్రిఁడవు కాక కోయవె యగుదో?"

వ॥ అనియిట్లనుగుటయు వెండియు నా లోహజంఘుండు. ౨౬౩

ఆ॥ "కల్లుగ్రోవ, మాంసఖండము భక్షింప, స్త్రీలతోమాడ, మఱియుఁ దొత్తునుంపఁ,
బుణ్యమగు కుటుంబపోషణమునకై యీ దొంగతనము సేయఁదొడఁగినాఁడ,

వ॥ తలిదండ్రుల్ శతవృద్ధు, లాలయుఁ ద్రిమూఁడారేయయున్ సాధ్వియు
గ్మలి, చౌర్యంబున నంతొ యింతొ యిటు సంపాదించికొంపోయి వా
రలకే పెట్టెద దైవసాక్షిగను సర్వంబు, బందుచే మీకడన్,
గలదెల్లన్ మొదలింద్రు, లేచెడిని వేగం గొట్టఁజై మీఁదికిన్, ౨౬౫

వ॥ అనియిట్లు పలుమాటలకుఁ జోటీక తెరువాటుకాఁడు తొందరించుటయు
ఋషులు మఱియు నిట్లనిరి. ౨౬౬

మ॥ "అటులైనం జని నీకుటుంబమును నీయార్జించుచున్నట్టి యు
త్కటపాపంబునఁ "బాలుపంచుకొనెదా ? కాదందువా?" యంచుఁ బ్రి
స్ఫుటవాక్యంబుల నడ్గు, పంచుకొనుచోఁ జోరత్వముం జేయు మె
ప్పటియట్లందుల కొప్పదేని యిఁకనీ పాపంబు భారంబగున్, ౨౬౭

ఆ॥ ఘోరరౌరవమునఁ గూలెదో దుర్మతి ! ద్విజుఁడవనుచుఁ గృపను దెలుపుచుంటి,
మస్మదాదు లూరకగుపడ, గటుగాన నీకుదేని శుభము చేకుఱెడిని, ౨౬౮

క॥ కలుషము చేసెడివాఁడొక్కఁడు, ఫలమును భుజియించువారు పలువు, రటైనన్
గలుగదు దోషము వారికిఁ, గలుషమునకు బాధ్యుఁడొక్క కర్తయు తుదకున్ ౨౬౯

వ॥ నావుడు ముడియబడు పించుక జడిసినవాఁడై ౨౭౦

ఉ॥ "సత్యము యేతదుక్తి యిట సంశయముండదు గాన నేగి యీ
కృత్యమునుండికల్గుఫల మింతయొ యంతయొ మత్కుటుంబమున్
నిత్యముఁ బంచుకోఁగలదొ నేనె భుజింపఁగనౌనొ యడ్గి యీ
వ్రాత్యపుఁజేఁత చేయుటకొ వద్దని మానుటకో యతించెదన్, ౨౭౧

చం॥ ఋషివరులార ! మీరలెటకేని పలాయనమాచరింపరేన్
ఋషితకుటుంబసన్నిధికిఁ బోయి త్వదుక్తము ప్రశ్నసేతుఁ గి
ల్బిషమునఁ బాలుపంచుకొనఁ బ్రీతులుగా భవదీయవస్తువుల్
ముషితములౌను, గాదనినఁ గొందు యథేచ్ఛ స్పృశింప మిమ్మిఁకన్ ౨౭౨

వ॥ అనివార్రుచ్చుటయు నమ్మించుటకుఁగా నొట్లు పెట్టుకొని యక్కటికంబున
నతని గృహంబున కనిచిరి, యాట్లు చని జనకుం గని ౨౭౩

చం॥ "విను జనకా ! మదీరితము, వింమనె యుత్తరమిచ్చి సంశయ
మ్మును మొదలంటగం దునుము, ముష్టతఁ జౌర్యముఖాఘకృత్యముల్
పొనరిచి నిత్యమేను నినుఁ బోషణచేయుచునుంటిఁ గాన నా
యొనరుననఘంబు పంచుకొనెదో వలదందువొ చెప్పుమీ కృపన్" ౨౭౪

వ॥ అనియతండు వక్కాణించుటయుఁ బిత యిట్లనియె, ౨౭౫

ఉ॥ "పిన్నతనంబునందు నినుఁ బ్రేమను గష్టములన్ సహించి యె
న్నెన్నొ శుభాశుభక్రియల నేఁ బొనరించుచుఁ బెంచుకొంటిఁ గా
న న్నను నీవు వార్ధకమునన్ మఱిఁ బోషణసేయుచుంటి, వ
న్నన్న ! త్వదీయపాతకమునం దెటు నాకిఁక భాగముండెడున్ ౨౭౬

తే॥ పుణ్యమో యన్యమో తాను బూనిచేయు కర్మమున కెల్ల బాధ్యుండు కడకుఁ దానె
తెచ్చిపెట్టిన భుజియింపవచ్చువారు పలువు, రవ్వారికీ ఫలభాగమేల? ౨౭౭

సీ॥ స్వకులోచితంబైన సత్ప్రతిగ్రహముచే సన్మానితుఁడవౌచు సంతరింతొ,
యాపదర్థంబైన వ్యవసాయమునదిగి కష్టార్జనమునకే కడఁగినావొ,
క్రయవిక్రియక్రియాకరణధారేయతం బుష్కలద్రవ్యంబు ప్రోగుచేతొ,
బాటసారులతల ప్రబ్బద్దలుగాఁగొట్టి తుందుడుకొప్పంగఁ దోఁచితెత్తొ,
యేమిచేయుచుంటొ, యెవ్విధినార్జింతొ, యీవిచారమెల్ల నేలనాకుఁ,
దెచ్చియిచ్చుదానిఁ దినువారమే కాని ఫలముగుడువమేము పాలుపడము ౨౭౮

కం॥ కావున నిది మదినుంపకు మోవత్సా! విందృకర్మ మొనరించెద నేన్
నీవ తదేనఃఫలమును దేవుఁడయని యనుభవించితీరఁగవలయున్, ౨౭౯

వ॥ అనియిట్లు ప్రత్యుత్తరంబొసంగుటయు నతండు వ్యాకులితాంతరంగుండై తల్లిపాలికిని ధర్మపత్నిపాలికిని జని యదేవిధంబుగం జెప్పంబడి పశ్చాత్తాపంబునఁ దన్నుఁదా నిందించుకొనుచుం బోయి జడదారుల దరిసించి నమస్కరించి ౨౮౦

చం॥ "చనుఁడు చనుండు బ్రాహ్మణులు! సల్పితిఁ దగ్ధసభగ్గన ల్కడున్,
మనమునఁబెట్టుకవ్వి నను మన్ననచేయుఁడు చేయుఁ, డింటికిన్
జని జనయిత్రినిన్ జనకు జాయను ప్రశ్నముసేయ వారు నా
యొనరుచు దుష్క్రియన్ ఫలము నొల్లనుటం బని రించుకేనియున్, ౨౮౧

కం॥ దురపిల్లుచుంటిఁ గావునఁ గరుణను నేఁజేసినట్టి కలుషములెల్లన్
దొఱఁగ నుపదేశమొనరిచి నగవిని రక్షింపుఁడయ్య సాధువరేణ్యుల్! ౨౮౨

సీ॥ పాఱులెందఱొ బిట్టు మూఱంగ నోర్మూసి గుంజికొంటిఁ గొలాయగుడ్డమూటు,
లబలలెందఱొ కరం బఱవంగఁ జెఱఁబట్టి యొలిచికొంటిని బల్మి నొడలినగలు,
మౌనులెందఱొ తాపమూనంగ దయమాలి యపహరించితి వల్కలాజినముల,
బీదలెందఱొ గోలపెట్టఁ గొట్టుచు విడ్చిపెట్టించితిని గట్టుపుట్టములను,
దిరుగఁబడఁ జేతగాని యీతీరువారి నెందఱినొ యేడిపించితి నీవిధమున
మంచిసహవాసమొనగమినుంచి నేను దత్కుటుంబనిమిత్తమై తపసులార! ౨౮౩

తే॥ చదువుకొను బాలకునకు శాస్త్రంబువోలె గట్టిగా నాకుఁ జౌర్యంబు పట్టువడియె,
నిపుడు మీదృష్టిఁబడకున్న నింకనెన్నొ కొలలు నిస్సంశయంబుగా సలుపుచుంటి"

వ॥ అనిపలుకుటయు వారలలో హాస్యశీలుండగు పులహుండు ౨౮౪

ఉ॥ "నేనొక మంచిమంత్రమును నీకుపదేశముచేయువాఁడ న
ద్దాని జపింపుమీవు ద్విజ! తప్పక యుష్మదభీష్టసిద్ధియౌ
మానక జాటఘోటయను మంత్రి మహర్నిశము జపింపఁగన్
బూనెదవేని వేల్పులును బోలరు నిన్నిఁక నేమిచెప్పుదున్ ౨౮౫

వ॥ అని వేశాకోళంబుగానించి విప్రలోకంబు వెడలిపోవుటయు నాతెరవాటుకాఁడు తత్స్థలంబుననె యనన్యమానసంబున జపంబు ప్రారంభించి నిశ్చలకాయుండును నిశ్చలసమాధిగతుండును నైయుండనుండఁ బుట్టపుట్టి చుట్టు నావరించుకొనియెఁ, గొంత

కాలంబున కమ్మార్గంబున సమ్మునులు తీర్థయాత్రనుండి క్రమ్మఱిలి వచ్చుచు వల్మీక మధ్యంబునుండి వినఁబడు జాటుఘోటయను నమ్మహాత్మునిమంత్రస్వనంబును నలుదిక్కుల నుండి వినవచ్చు ప్రతిధ్వనియు నాకర్ణించి పరిహాసమునకుఁగాఁబులహుండుచెప్పిన మంత్రంబు జపించుచు వల్లడి కాఁడు వల్మీకంబునను౦టు యూహించి ౨౮౬

ఆ॥ "అగ్రశూన్యమైన యల్పాక్షరంబులే పఠనఁజేసియిట్టుల పడసెసిద్ధి,
గాన శాస్త్రదృష్టిగలిగిన యాచార్యవరులు మనువునుడులు వాస్తవములు, ౨౮౭

సీ॥ అగ్రశూన్యాక్షరం బగుఁగాక యయ్యది మంత్రరూపంబు జపించఁ గాఁదె సిద్ధి
యపవిత్రపుంగుంట యగుఁగాక యయ్యది తీర్థరూపం బటఁగుంకఁ దీఱునఘము,
మిగులఁ దిష్టమాత్రుఁడగుఁగాక యాలంపు బ్రాహ్మణుండని మొక్కఁబడయునిష్ట,
పగులగొట్టిన రాయియగు గాక యయ్యది దేవుఁడంచని వేఁడఁ దీర్చుఁ గోర్కి
జ్యోస్యుఁడనియగ్గ్రాసంబు సూటిసపడెను, నాఁథంబని భక్షింప నమఁగుఁదెగులు,
గురుఁడటంచును సేవింప గుణముగలుగు, నెట నెటుల భావనముసేయు నటుల సిద్ధి"

వ॥ అని విస్మయాకృష్టులును విశేషించి కృపాకృష్టులును నై పవపడి సమాధి యోగ్యంబులగు తైలములచేతను భేజంబులచేతను సమాధిగతంబగు దేహాగ్రంబును దివ్వ మర్దించుటయు నా లోహజంఘుండు చేతనంబునుబొంది కనువిచ్చి సూటిమాటికిఁ దిలకించి మారినుపడినవాఁడై పరిక్రమలనుకొని యమ్మునుల గుఱించి యిట్లనియె, ౨౮౯

తే॥ "ఏల యింకను జనరుండ నిచటనుంటి, రేఁ గుటుంబముకొఱకుఁగా నింక యమ్మ దజినముఖముల హరియింపననుచు నప్డె వదలితిని గాంచు ద్విజులార! వలయుకదరు"

వ॥ నావుడు మునులిట్లనిరి, ౨౯౧

ఉ॥ "అప్పుడె వెళ్లిపోయితిమి, యందును నందుఁ జరించి వెండి నే
మిప్పుడువచ్చియుండితిమి, యెంతయొ యయ్యెను గాల, మద్ది బ
ల్గొప్ప సమాధినుండుటను గొంచెముగూడ నెఱుంగవైతి, నీ
యప్పరము నమ్మయుం బతియు నంతమునొందిరి లెన్నియున్నవై" ౨౯౨

క॥ నీవుతపస్సిద్ధుఁడవై తోసిపాపి! మాదుకరుణ నుఱువాల్మీక
ప్రావృతిసిద్ధినిగాంచుటచే వాల్మీకియనఁబడెదు క్షితి నికమీఁదన్ ౨౯౩

తే॥ ఇచటనీచేత బలిమిమై నెంతమందొ ముష్టులై యున్న వారలు మున్ను గాన
నిది ముఖారంబునా ఖ్యాతినెనసి జగతిఁ దీర్ఘమగు నీగినంబాగి ద్విజవరేణ్య! ౨౯౪

క॥ ఎవరిట శ్రద్ధను శ్రావణి నవగాహన మాచరింతు రవ్వారలు తా
మపనిని మఱిచ్చిలికొనుసను మవనీలం గడిగివైతు గమనీపబు ధా! ౨౯౫

వ॥ అనియిట్లు వారుచ్చి యప్పపురి ౹లమ్మునిచే౹ నమస్కృతులై యిచ్చవచ్చిన దిక్కుంజనిరి, యావాల్మీకియు నవోత్కట తపంబుండుచు మునిశ్రేష్ఠుండయ్యె ౨౯౬

—* సత్యసంధనృపతివృత్తాంతము. *—

క॥ కర్ణోత్పలయనియెచ్చట వర్ణితమగు మఱియునొక్క వరతీర్థంబున్
స్వర్ణాదిసమమై యుండెడుఁ, బూర్ణశ్రద్ధ నటఁ గ్రుంకి పూతుఁ డెవండౌ,

సీ॥ అధికశ్రమంబుమై నార్జించి యందందు దాఁచియుంచిన భూరిధనముతోడఁ
చేరాపదలలోన బిట్టుక్కటకువచ్చి సాఁకుచుండెడు ప్రాణసఖులతోడఁ
బరువెత్తివచ్చినపట్ల నేనియుఁ దన క్రమమువీడని పరాక్రమముతోడ
వేదశాస్త్రపురాణవిస్పష్టాచారబంధంబు వాయని స్వధర్మంబుతోడ
నగ్నిసాక్షికముగఁ బెండ్లియాడఁగఁబడి కష్టసుఖములఁ బాల్గొను కాంతతోడ
నెక్కుడేటికి నెదియెది యిష్టమగును దానితోనెల్ల నెడఁబాయఁ డానరుండు౹ ౨౯౮

వ॥ తొల్లి యిక్ష్వాకువంశంబున సత్యసంధుండను నొక ఱేఁడు సకలసద్గుణసనాథుండై పేరుమోసియుండుటయు నతనికి మంగళాంగియగు నొక్కకూఁతు రుదయించె, బహుపుత్త్రుండగు నప్పార్థివున కొక్కరితయే బిడ్డ కలుగుటం జేసి భూసురులతోడను భృత్యామాత్యులతోడను బహువారంబులు యోజించి ౨౯౯

క॥ "కర్ణస్థపు టుత్పలమున వర్ణింపఁగ నర్హమౌ సువర్ణముతో నీ
పూర్ణేందువదన గలిగె సువర్ణమునకుఁ దావి యబ్బువైఖరి నాకున్ 300

క॥ బహుపుత్త్రుఁడనగు నాకీదుహిత యొకర్తు యుదయించెఁ, దొయ్యలి రూపున్
బహువర్ణనీయ, మందున రహిఁ గర్ణోత్పలయటంచు వ్రాసెదఁ బేరున్" ౩౦౧

వ॥ అని బారసాల నిర్వర్తించుటయు నాబాల చంద్రమసియగు కలవిధంబున దినదినాభివృద్ధిం గాంచుచు లాలనపరులగు బంధుజనుల కాహ్లాదకారిణియై యొకరిచేతి నుండి యొకరిచేతి కరుగుచుం గ్రమంబుగా యౌవనవతియయ్యె, నంతఁ బృథివీపతి యాయమ నీక్షించి

ఆ॥ 'ఎవరికిత్తునీమె? నిద్దాని కనురూపుఁడైనయట్టివరుఁడు గానరాఁడు,
స్వర్గమునను మఱియుఁ బాతాళమునఁగూడ దొరకఁడింక నర్హకగణ మెద్ది?' 303

వ॥ అని బహుధా చింతించి

క॥ "అడిగాద వేలుపుఁబెద్దను, గడఁగాదఁ దద్వక్ష్యమాణగతి జరుపంగన్
దడవోనరింపక చని యటు కిడుమనియనువాని కెలమి నిచ్చెదఁ బుత్త్రిన్" ౩౦౪

వ॥ అని నిశ్చయించుకొని కూఁతుం దోడ్కొని బ్రహ్మలోకంబున కరుగుసరికి నతనికి సంధ్యాసమయంబగుటను సాయంతనక్రియోత్సుకుండై సమాధినిష్ఠంబూనె,

సత్యసంధుండు తత్సమాప్తిం బ్రతీక్షించుచు నికటంబునఁ గూరుచుండె, నబ్జయోని యష్టదళహృదయపద్మకర్ణికామధ్యంబునఁ బలువర్ణంబులఁ దివంబై విరాజిలు నాత్మీ యం దాత్మ నవలోకించి యానందాశ్రుపరిపూరితనేత్రుండును బులకాంకితతనూరు హుండును నై యానమించి వరణంబులు మడిగికొని నలుదెసలుపరికించి స్వర్లోకవాసు లందఱిచేతను బ్రణుతుండై యుండినాతని నాంగు శుభాననయగు సుతతో సహితంబుగా నోలి నెత్తి

శా॥ 'దేవా! సత్యమునుండి వచ్చితిని, నాదేశంబు నానక్షు, వు
చ్చో విఖ్యాతుఁడ, సత్యసంధుఁడను దత్త్వోత్తీర్ణపుండం, దను
జ్ఞప్తిదర్పితవిక్రమాంకారుగు నీసింగారె నాకిస్త్ర, యీ
పూవుంబోఁడికి నా కన్యకైనదయఁ దీర్చుచుం దటస్థింపుమీ 308

తే॥ అనఘ దంచితి నీవ్రేల, కందుకలనఁ దగిననుగనిని నా పు మీ తలిరుఁబోఁడి,
కవనిఁ బుత్రుని దెచ్చితి యీవు వానికిచ్చి యుద్వాహ మొనరించి యలమిగాంతు'

వ॥ అనవుడు బ్రహ్మదేవుండు 309

ఉ॥ "త్వత్తనుజాతకుం దగిన ధర్మపతిన్ గుతీయించి యద్దిదే
నిత్తఱి నేపుమాంసునకు నిచ్చుటకుం దగదంచుఁదోఁచెనా,
కుత్తముఁ బెద్దవాని స్వకులోద్భవుఁ జూచి కులాభివృద్ధికై
యిత్తునుసందరుని లాత్మ్యనవ నెంతయును సత్కృతిన్ స్వకీర్తికై, 310

ఉ॥ ఈధవవీయపుత్రికి మహింగల యల్లనృపాలసూనులున్
శోభనెకాక యీశునను నవ్యనత గాంతుసు, నన్మ హేతువున్,
నిధవనంబునందు యిటు నీవనుదేఁచు నవంతరంబునన్
భూభుజనంబునందుఁ గనె మానవయుగంబు లిఁకేమిచెప్పుదున్, 311

సీ॥ కడచని నీవు పుట్టినయుగ మన్నియుఁ దొల్లమానవుల్,
పడచని ప్రస్తుతింబడఁ నవపూర్వపుష్పవృష్టి వెలంగనయ్య, నీ
గడచిన నిమదందమును గోత్రమ్యముగామికినుండు హేతు వో
యొడయఁడ! లౌకికంబుచునో స్పృశ నాదుసహిత్త యయ్యెడిన్, 312

ఆ॥ క్లేపత్రయమూర్తిములకు స్థిరతేజస్థానమై గర్హాశిమైన మనుజకాంత సురలు
ఁటని జేసికొనఁగ మతిలోన నేని నా మిష్టపడరు, పెక్కులేల చెప్ప? 313

కం॥ కరతురగాదిక యుష్మత్పరివారముఁ బుత్రముఖర బంధుగణంబున్
మకరిఁచినయవి, యెవియెవి పరిచితములోని కనెల్లఁ బ్రళయముగాంచెన్, 314

ఆ॥ కాన సత్యసంధమానవాధీశ్వర ! యచటికేగి యేమిచూచెదింకొ ?
దిందయుండుమింకనీవు సుఖంబుగా ముద్దుకూఁతుతోడఁ బెద్దప్రొద్దు " ౩౧౫

వ॥ అని పలుకుచుండియు నాతఁ డందు కంగీకరించెఁ గాని తత్తనూజాత దుఃఖా ర్తయై యేడ్చుచు నిట్లనియె,

ఉ॥ " ఉండను బ్రహ్మలోకమున నో పిత ! నేను సతీసముక్తనై,
దండను బుట్టలుండదని సుదంబు పుణింపదు నాకుఁ గన్నకై
నిండిన ప్రేమఁ గాంచు జననిం బెడఁబాయక యుండి నేను ము
న్నుండిన యాస్థలంబున నె యొయ్యఁ జనన్ మది నిశ్చయించెదన్, ౩౧౬

ఆ॥ ఎవరితోడఁ గూడి యే నాటలాడితి నట్టి సఖులు నాకు సఖ్యమనుచు,
కూరకిచటఁ బెండ్లిపేరంటములు లేక యుండఁగ నేల ? తెమ్ము, చనుదమటుకు " ౩౧౭

వ॥ అనియిట్లు వచించుచుండియుఁ బ్రాహ్మణోత్తముండు వ్యగ్రచేతస్కుండై యాయకుం గొనక్కొని స్వదేశంబునకుం జని స్థలస్థానంబులు జలస్థానంబులును జల స్థానంబుల స్థలస్థానంబులును దనదృష్ట్యంబునఁ గ్రొత్తక్రొత్తలోకములును గ్రొత్తక్రొత్త ధర్మంబులను గనుంగొని ప్రశ్నించియు నొకనితో నొకనికిం గల సంబంధంబును దెలిసి కొనంజాలక మానిసిగాలి సోఁకినంతనె యారాగ్రస్తుండయ్యెఁ, గన్యయును నట్లు శ్వేత వర్ణధ్వజయు వలిపూరితయు శీర్ణదంతయు గ్రుత్తోత్తేసనయు నాసనోష్ఠయు వికృతాంగియుఁ జిపిటాక్షియు నై కనుపట్టె, నట్లు మాటిమాటికిని నడుగడుగడంగను నారాజన్యుఁ " డిచ్చటఁ బ్రభు వెవరు ? దేశ మెయ్యది ? పట్టణము పేరేమి ? " యని యడుగుచుండగా భూజనులు. ౩౧౮

క॥ ' దేశము పే రానర్తం, బీశుండు బృహద్బలుండు, నీతిపరజ్ఞుం,
డీ శ్రేష్ఠమైనపురము మహాశయ ! ప్రస్థయను పేర ఖ్యాతము జగతిన్, ౩౨౦

సీ॥ ఎట నంతరింద్రియపటుత నిర్మూలించి యోగంబు నేర్చుచునుండి రార్య
లెచట నుగ్రతపంబు నెంతయు నిష్ఠమైఁ జేయుచుండిరి మునిశ్రేష్ఠు లొకట
బహిరింద్రియంబులపావ నేతరచేష్ట లుపశమింపఁగఁ జేయుచుండి రెచట
స్నానసంధ్యాజపస్వాధ్యాయనిరతిమై నేచోటుఁ బాయకయుండి రిద్ధవిప్రు
లచోటు ధరిమతీసమాహ్వయహ్రదినీవనంబునుండి విస్తృతమై రాణఁగాంచి
యున్న గర్తాభిధానతీర్థోత్తమంబుఁ బావనతమంబుఁ బుణ్యసంప్రాపకంబు ,,

వ॥ అని వాక్రుచ్చుటయు నతం డాత్మజాత నాలింగనంబు చేసికొని పెద్ద పెట్టున నేడ్వందొడంగె, వృద్ధులగు నయ్యిరువురం గని జనులందఱుం జనుదెంచి కృపా ళువులై తాము నుగన్నీళ్ళు గార్చుచు ౩౨౨

ఆ॥ "ఎందుకయ్యతాత! యీయవ్వఁ గౌఁగిటఁగుఱిచ్చి యేడ్చుచుంటి గోడుమనుచు?
బంధు వెవ్వఁడేని పరమపదించెనో, యగ్నవృష్టి యైనయదియొ చెపుము, 323
కం॥ ఎవఁడేని బట్టుకొని నిను నవమానితుఁ జేసినాఁడొ, యాలస్యములే
క వచింపు, శిక్షకుఁడు మాయవనీట్టు బృహద్బలుండు, హతునొనరించున్, 324
ఆ॥ ధర్మవిదుఁడు దుష్టదమనుండు శిష్టసంరక్షకుండు మాదురాజు గాన
నీకుఁగలిగినట్టిశోకంబు పోకార్చి సౌఖ్యమొసఁగఁగలఁడు, సత్యమిద్ది" 325
వ॥ అనివకాౘ్కణించుటయు సత్యసంధుండిట్లనియె,
క॥ "ఆనర్తదేశమునకును క్ష్మానాథుఁడ, సత్యసంధసంజ్ఞుఁడ, నేఁ
న్మానవతి నాదుకూఁతురు,దీనికిఁ గర్ణోత్పలాఖ్య స్థిరపడియుండెన్ 326
ఉ॥ నేనికినిత్తు దీనినని నేడుకతోడ విరించిపాలికిన్
నే నడుగంగఁబోతి,నట నెమ్మి ముహూర్తమునోలె నుండితిన్
గాని యదేమొ వెండియును క్ష్మాస్థలికిం జనుదెంచి చూడఁబో
మానవులార! చిత్రముగ మాఱెఁ బ్రపంచపురీతి యంతయున్ 327
వ॥ అనవుడుఁ దజ్జనులు విస్మయోత్ఫుల్లలోచనులై పోయి యావార్తయు బృహద్బలునకు విన్నవింప నతండు పాదచారిగ నే యతిగారవంబున సత్యసంధునకడ కరుదెంచి కేలుమోడ్చి గోసిలియొగ్గినిలువంబడి 328
క॥ 'స్వాగతము దేవ! మఱి సుస్వాగమె మీభృత్యువలన స్వకరాజ్యంబున్
వేగమకొని పతియేలుము,బాగుగ దానంబు లిమ్ము బ్రాహ్మణతతికిన్ 330
వ॥ అనిపలుకుటయు నతని నాలింగనంబుఁజేసికొని పలుమాఱులు శిరమ్మూర్కొని యశ్రుపరిక్లిన్నవదనుండై గద్గదస్వరంబున నిట్లనియె,
ఉ॥ 'చేయఁగఁజేయరాజ్య మది జీర్ణమయ్యెనది నాదుచేతిలో,
నీయఁగనీయవిత్త మది యెక్కువయయ్యెను యౌవకాలికిన్
నాయన! చేసినాఁడ సవనంబు లనేకము గాన బిడ్డతో
నేను దపంబొనర్తునిఁక నీవెఱుఁగ్రిమ్మల యాదవంబు రాన్' 332
వ॥ నావుడు బృహద్బలుండు 333
ఆ॥ "సత్యసంధనృపతి స్వతనయం దోడ్కొని యెటకో యరిగి మరల నెంతకాల
మునకు రామి మంత్రిజనము తత్సుతుఁడైన సుహయుఁ బ్రభునిజేసె క్షోణికనియు
క॥ తోఁడగునతనికి దెబ్బదియేడవపురుషుండనగుచు నే నుదితుఁడనై
నేఁడు భవదీయవంశపు వాఁడనఁగా నుంటిననియు వారును వారున్ 335
క॥ చెప్పఁగ వంశపరంపర యెప్పుడు వినుచుందుఁ గాన నీ పావనమై

యొప్పెడి సుస్థానము నీ గొప్పతపశ్చర్యకు ననుకూలముగాదే? 336

మ॥ రమణీయంబు శుభకరంబు నగు గర్తాతీర్థ మీస్థాన మో
సుమహీశా! తనుజాతతోడ నిటు సంశుద్ధిం దపంబుండు, ని
త్యము సంధ్యాత్రయమందు నీదు పదపద్మద్వంద్వ మర్చించి ని
వ్యముఁబొందంగలవాఁడదప్ప, కనుకంపంజూడుమీ మొగ్గిదక్" 337

వ॥ అనినవిని సత్యసంధుండు వెండియునిట్లనియె, 338

ఆ॥ "హాటకేశ్వరమున హారలింగమును దొల్లి నిలిపియున్నవాఁడ నేను బుత్రి!
యట్లుగావునం సదారాధనముచేతు, మట కవేగఁబంపుమయ్య మమ్ము" 339

వ॥ ఇట్లాభూపాలకు లిరువురు భాషించుకొనుచుండఁ దచ్చిరకాలాగమనవార్త
విని భూసురులు కౌతుకాన్వితులై గర్తాతీర్థంబునుండి పఱతెంచిరి, యంత నపార్థి
వుండు వారలకు ధనంబులిచ్చి సాంజలియైనిలువంబడి స్వర్గసమాచారంబు సాదరంబు
గా వినుండని యడుగుటయు నాబ్రాహ్మణులందఱు యథాజ్యేష్ఠంబుగను యథా
సుఖంబుగను నరేంద్రు నాలుగుదిక్కులం గూరుచుండి విస్మితులగుచు "నె ట్లెటు
పోయితివి? మరల నెట్లువచ్చితివి? బ్రహ్మతో నేమేమిమాటలాడితివి?" యని బ్రహ్మ
లోకవృత్తాంతం బంతయు నడుగఁ నత్తాంతంబున సత్యసంధుండు బ్రాహ్మణులంగూర్చి

సీ॥ జపతపస్స్వాధ్యాయసంపన్నులై విప్రు లేపట్టణంబున నెలమినుండు
సమిధాజ్యముఖర జాజ్వల్యమానంబులై యింటింటఁ ద్రేతాగ్ను లెచటనలరు
వర్ణాశ్రమాచారవర్తిష్ణు లేపోలి బ్రాహ్మణక్షత్రియవిట్శూద్రజాతు
లిహపరసౌఖ్యంబు లెనయఁగల్గినమేటు లేవీటనుండెడి యెల్లమనుజు
లాచమత్కారపురమున కరిగియొకపు డన్మహైశ్వర్యమీక్షించి యాత్మలోన
"నిట్టినగరంబు నిర్మించియిచ్చినట్టి తచ్చమత్కారుఁ డత్యంతధన్యుఁ"డనియు 340

ఆ॥ "అతనియశము దిశల నక్షయంబైయుండె"ననియుఁ బ్రస్తుతించి"యట్టి యొక్క
పురము నేలుపఱచి భూసురశ్రేష్ఠుల కిచ్చువాఁడ, ఖ్యాతినెనయువాఁడ, 341

చం॥ అనియిటు పెద్దకాలమును నాత్మ విచారము సేయుచుండఁగా
నొనరెను బ్రహ్మలోకమున కోజఁ బ్రయాణ మవాంతరంబుగక్,
గనుక మదీయమానసము గాఱియపెట్టెడు నిద్దిమాత్ర మో
జనవర! లేదు దేనను విచారము సిద్ధుఁడనౌట నన్నిటక్, 343

ఆ॥ కాన నీమహాత్మగణము సంబంధులౌ పుడమివేలుపులను బోయి వేఁడు,
మితు యుష్మదాజ్ఞ నేను సుస్థానముంజేసి వారలకును క్షితితలేంద్ర!" 344

వ॥ అనవుడుఁ దద్భూపాలుండు 345

కం॥ "నాపైఁ గరుణించుచు నోబాపలు ! మాభూపుఁడిచ్చుపట్టణము గొనుం,
డాపదలేకుండఁగ నేఁ గాపాడెద, మత్కులంబు గాపాడుఁ డొగిన్" ౩౪౬

వ॥ అని కొందఱ నెట్టకేలకొప్పించి వీరి కీయవలసినదని సత్యసంధునకు నివే
దించుటయు నాపృథివీపతి యందఱచరణంబులును గడిగి పురనిర్మాణార్థ ముత్తమ
భూమి నర్పించి నీ వీపురంబునకు యోగ్యతసంపాదింపవలయునని బృహద్బలున కొస
గిచ్చి బిడ్డతోడం బయనమై హాటకేశ్వరక్షేత్రంబున కరిగి ప్రీతిమైఁ బెద్దకాలంబు
తపంబుండె, నాకర్ణోత్పలయు నొకపుణ్యజలాశయంబు నాశ్రయించి తత్తీరంబున
గౌరిం బ్రతిష్ఠించి శ్రద్ధమైఁ దపంబొనరించె, నంతఁ గొంతకాలంబునకు బృహద్బ
లుండు సపుత్రకంబుగా హతుండగుటయు గర్తాతీర్థవాసులగు బ్రాహ్మణు లెల్లరుం
గుందుచు సత్యసంధు సమీపించి ౩౪౭

తే॥ "పట్టిదానంబు నీయొద్దఁ బట్టి మేము పొట్టకూటికి గతిలేక పొక్కుచుంటి,
మెద్దియో జీవనోపాయ మీవుమాకు వే విధింపు స్వధర్మాభివృద్ధిపొంటె, ౩౪౮

కం॥ వృత్తిఁ గల్పింపఁగ మా కుత్తముని బృహద్బలాఖ్యు నొప్పించి, తతం
డిత్తఱి రణరంగంబున మిత్తికివశుఁ, డింక నెట్లొ మీఁదటి విధముల్ ౩౪౯

వ॥ అనినవిని సత్యసంధుండిట్లనియె,

తే॥ " సన్యసించిన నాకెట్లు సాధ్యమగును మీకు వృత్తిఁ గల్పించి సాఁకుచుంట,
కస్మదన్వయమున నొక్కయర్భకుఁడును నుండఁ, డుండిన వాఁడేని యోముచుండె,
తే॥ కాన నామీఁద సంపూర్ణకరుణయుంచి యరుఁగుఁ డాత్మీయగృహములకవనిసురులు!
తావకాదృష్టమునన యేతద్బృహద్బలుఁడు రణోర్విం బ్రవేశించి మడిసినాఁడు "

వ॥ అనియిట్లు పలుకుటయు నాబ్రాహ్మణులు నిజంబయని స్వస్థానంబుల కేగిరి,
సత్యసంధుండును దపంబునకుఁ జనియె,

ఆ॥ ఇట్లు బిడ్డతోడ నెంతయుఁ దపముండు సత్యసంధనృపతిసవిధమునకు
మాననీయులౌ చమత్కారపుర విప్రులెల్ల రేగుదెంచి యిట్టులనిరి, ౩౫౪

కం॥ " సందేహంబులుగలుగఁగ డెందములం దొకరినొకరు డీకొనుచును మే
మందఱ మవమానంబులఁ బొందుచునున్నార మరయుభూపతిలేమిన్ " ౩౫౫

వ॥ అనియిట్లు సన్యస్తుండగు సత్యసంధమహీపతి క్ష్మాసురులచేఁ బ్రార్థింపఁబడి
కృతాంజలిపుటుండై. ౩౫౬

ఆ॥ " తగను నేను మీకుఁ దగవులఁ దీర్పంగఁ, దగను మొట్టమొదలె ధరణి నేల,
నస్త్రశస్త్రములను నావలఁబడవైచి ముక్తికొఱకు మౌనమూనికొంటి " ౩౫౭

వ॥ అని విన్నవించుకొనుటయు బ్రాహ్మణులిట్లనిరి ”

ఉ॥ “ దర్పమునం దహంకృతిని దక్కవవారము కాము మేము, బ
ల్పేర్పడియున్న యట్టి పృథివీపతికన్నను మిన్నగానె మా
కేర్పడియుండె జీవనము, లించుక యేని కొఱంతలేక యే
నేర్పున స్థానకృత్యములు నిర్వహణంబొనరింతు మియ్యెడన్ : ౩౫౯

మ॥ ఇటు స్వస్థానమునందయుందుము ప్రభూ ! యే, మేమహారాజో యు
త్కటవరాభక్తి నొసంగియుండెఁ బలుకేదారమ్ములన్ మాకు, మీఁ
దటి మన్నీఁడులు వృద్ధిసేసిరవి, యాతర్వాత నిన్దొట్టి యు
ద్భటరాజన్య బృహద్బలాంతమును మాభాగ్యంబు పెంపొందెడిన్, ౩౬౦

కం॥ ఆనర్తదేశమున కెవఁడూనును సర్వాధిపత్య మోయేలిక ! యా
మానవుఁ డెల్లగృహస్థుల దానంబులచేత మిగులఁ దనుపుచునుండున్ ౩౬౧

కం॥ నీయొద్ద నేమియనఁగల మోయవనీపాల ! యెటులనొసఁగితొ వృత్తుల్
పాయనికృప నెటుసాఁకితొ యీయఖిలము నీదు నెడఁద కెఱుకయె కానన్ ౩౬౨

ఆ॥ భూమిదానకరణపూర్వకత్వద్రచితాగ్రహారవృద్ధి సరయుమయ్య,
మహిసురాళి స్వీయమర్యాద చెడకుండ సౌఖ్యముందువిధము సలుపుమయ్య” ౩౬౩

వ॥ అనివక్కాణించుటయు నతండు పెద్దయుంబ్రొద్దు విచారించి యుపమన్యువంశసంభవులును వేదపారగులును నగు గర్తాతీర్థసముద్భవులఁ బిలువంబంచి నమస్కరించి సాదరంబుగా నిట్లనియె, ౩౬౪

తే॥ “ మామకస్థానమందున మనెడిద్విజుల యఖిలకృత్యంబులును మీర లన్వహంబు
భృత్యులుంబోలెఁ జేయుచు వినయులగుచు మెలఁగవలయును, దద్రక్ష సలుపవలయు”

వ॥ అనిచెప్పి చమత్కారపురభూసురులదిక్కు మొగంబై ౩౬౬

కం॥ “మర్యాదాకారము బుధవర్యశ్లాఘ్యంబునగుచు వర్తించెడి మీ
యార్యోక్తియెల్ల శిరసా ధార్యము వీరలకు స్వార్థధర్మము చెప్పన్, ౩౬౭

ఆ॥ రాజకీయముల నరాజకీయములను సంశయాత్ములగుచు జగడమాడ
యుష్మదుభయవాద మూహించి వీరలు మంచిచెడ్డలను విధించువారు, ౩౬౮

ఆ॥ అస్మదీయకీర్తి యభివృద్ధిఁ జెందింప నెడఁదలందు మీర లీర్ష్యవదలి
పుష్టియుతులుగాఁగఁ బోషించుచుండనౌ వీరినందఱను సుదారులార ! ౩౬౯

ఆ॥ సర్వకృత్యములను సర్వదా భవదీయవర్తనమునకనిదె వాస్తవముగ
నిచ్చుచున్నవాఁడ నేను గర్తాతీర్థజనితులైన యీద్విజాతిజనుల, ౩౭౦

మత్తకోకిల॥ శ్రీతిచతుష్టయసూచితంబగు సుప్రతిష్ఠ ఘటించుమీ
కతులితంబుగ మీరుచెప్పినయట్లు వర్తిలుచుండెడున్
క్షితిసురేంద్రులు ! లక్షమంతివచింతురాగాక భవత్పర
స్థితులవాక్యము లించుకైనను స్వీకరింపరు గాత్మలన్" ౩౨౧

వ॥ అని వచించుటయు నాబ్రాహ్మణులు హృష్టులై వల్లెయని వారలం గొడ్కొని పోయి తదనుమతంబున సర్వదా సర్వకార్యంబులును నిర్వర్తించుచుండిరి, యంత నఖిలజనంబుల యఖిలకృత్యంబులను ధర్మవర్తినియగు మర్యాద యేర్పడి పట్టణంబును వృద్ధికిందెచ్చె, నా గర్తాతీర్థద్విజులును దదనుగ్రహంబున నధికైశ్వర్యవంతులై సుఖంబుండఁ గొంతకాలంబున కమ్మహీపతి యప్పురంబున కరుదెంచి యవనీసురులనందఱం గనుంగొని ౩౨౨

కం॥ "అలఘుతరమైన మీకృపకలిమిని నీక్షేత్రమునందు ఘనతపమును నే
సలిపినవాఁడను గావున నెలమిని స్వర్లోకమునకు నేనేగదనింకన్, ౩౨౩

ఉ॥ పూజలొనర్పఁగన్ మఱియుభోగములం బొనరింపఁజేయఁగన్
భ్రాజితవృత్తులన్నియును బాలనసేయ మదన్వయంబునన్
రా జొకఁడేని లేఁడు భువిఁ బ్రస్తుతమందున, నుండియున్న న
రాజశిరస్కలింగమును రమ్మని చూపుచునుంటి వానికిన్, ౩౨౪

కం॥ కావున నీలింగమునకుఁ గాపింపఁగవలయు మీర ఘనతరపూజల్,
భూవిబుధులు రథయాత్రాసేవన మేకొటు మీరె చేయుఁడు కరుణన్॥" ౩౨౫

వ॥ అనుటయు బ్రాహ్మణులిట్లనిరి. ౩౨౬

తే॥ "ఇటుఁ జమత్కారసూనుల యిరువదేడులింగముల మేము పూజింపఁగం గలిగితి
మినియు నయ్యాడి నిరుపదియొనిమిదవగి, యీవు నిశ్చింతమైయుండుమింక భూప !
కం॥ ప్రతికార్తికమాసమునను గ్రుతమగును రథోత్సవంబు గీతాదులతో,
క్షితినాయక ! బలిపూజలు వితతాహోరాత్రకములు విరచింపఁబడున్" ౩౨౭

వ॥ అనియిట్లు ప్రాఙ్క్ఛ్వుటయు నతండు హృష్టుండై స్వాశ్రమంబునకుం జని యాలింగంబున కభిషేకించి భక్తిమైఁ బూజించె, స్వవంశే నుంతరించి కలంబున నాతఁడిట్లు స్వలింగంబును బ్రాహ్మణులకర్పించెఁ, దల్లింగంబును గార్తికమాసం బంతయు శ్రద్ధాయుతుండై యభిషేకించి పూజించుజనుండు ముక్తింబడసెడి, నొక్కసంవత్సరము ప్రతిసోమవాసరంబునను విధివిధానంబున నభిషేకంబు గావించి పూజించునతండును మోక్షంబు గాంచఁగలఁడని మాతండ్రి చెప్పఁగా వినియుంటి"నని యిట్లు వచించుటయు ఋషులిట్లనిరి, ౩౨౮

కర్ణోత్పల మన్మథుని బెండ్లియాడుట

ఆ॥ "ఒక జలాశయంబునొద్దఁ గర్ణోత్పల తపము నాచరించెఁ దగ నటంచు
నీవు చెప్ప, తాపె యెట్టెట్టి తపము నుండెఁ? దేటతెల్లముగను దెలుపుమయ్య" ౩౮౦

క॥ అనవుడు సూతుం డిట్లనె: ౩౮౧

తే॥ "పార్వతీ పదపద్మమే పదముగాఁగ శ్రద్ధమైఁ దపముండి యాసరసిజాక్షి
తృప్తినొందిన దగుచు నా దేవి వచ్చి "యీప్సితముఁ జెప్పు"మనుటయు నిట్టులనియె,

ఉ॥ "నా కనురూపుఁడైన ప్రియనాథుని గూర్చి యతించి బల్
శోకమునొంద నాదుపిత, చుట్టములం బెడఁబాసె, భాగ్యముల్
లోకుల కొప్పఁ జెప్ప సుఖలోపము వాటిలుఁ గాన రాగిణి
ప్రాకటమౌ తపంబు సలుపంగఁ దొడంగినదాన తల్లిరో!, ౩౮౩

ఉ॥ బాల్యమునందె వార్ధకము పర్వను నాకును గాన రూపసౌ
శీల్యసనాథుఁడైన పతి చేకురునట్టు లనుగ్రహించి చా
పల్యము వాయ రూపమును బ్రాయము నాకు నొసంగి త్యక్తనాం
చల్యత నాపసుందరియు నాదుపితల్ సుఖి జేసి ప్రోవుమా" ౩౮౪

వ॥ అనియిట్లు వేఁడుటయు దేవి యిట్లనియె, ౩౮౫

మత్తకోకిల. మంచివారి వరాన్వయంబున ముఖ్యమున్న ప్రసిద్ధయౌ
దంచిముల్ నేఁటి స్వప్నమందున నాత్మలోనఁ గలంచి ప్ర
సన్నుఁడై బలమున్న వక్త్రరో! యీసరస్సుఁ గుర్తింపు, మా
దంపతిత్వము యౌవనాన్విత, నేఁ యథార్థ మిదంతయున్. ౩౮౬

వ॥ అనియిట్లు పలికి యాదేవి యంతర్ధానంబునొందుటయు నాకర్ణోత్పల సంయుతయగు పూర్వోక్త మాఘశుక్ల తృతీయాతిథి యందు జలంబులం బ్రవేశించి దివ్యగాత్రయు యౌవనాన్వితయునై బహిర్నిర్గతయయ్యె, నంతలో భగవంతుఁడగు కామదేవుండు గౌరీవాక్యప్రబోధితుండై ప్రీతియుతంబుగా నాయువతిం బత్నిగాఁ గైకొనుటకు నరుదెంచి.

తే॥ "భాగ్యవతి! మన్మథుఁడ నేను, పార్వతి ననుఁ బనుప వచ్చితి, నతివగా ననువరింపు,
నన్నుఁ బెండ్లాడఁ బ్రీతిమై నేను వచ్చియుంటి, నికఁ బ్రీతినా ఖ్యాతినొందెదవీవు"

క॥ అని కన్యకం బ్రార్థించుటయుఁ గర్ణోత్పల యిట్లనియె, ౩౮౭

ఉ॥ "మంచిది మన్మథా! యడుగు మత్పితఁ, గన్యక స్వేచ్ఛతో వ
ర్తించుట యెప్పుడుం జనదు, తెల్పెద, విమ్మటకున్ విపాపమం
దంచితమైన మేదగల, పంపుఁ దపంబును జేయుచుండె నన్
గాంచినవాఁడు, రమ్మటకు గ్రక్కున, నే మొనసేసియుండెదన్" ౩౮౮

వ॥ అని యిట్లు పలికి పితృసమీపంబునకుం జని ప్రణమిల్లి ౩౯౧

పృథ్వి॥ "అదృష్టముననఁ దండ్రి! నే నగతనూజ సేవించి స
మ్ముదం బొదవ యౌవనమ్మును గడించితిం గ్రమ్మఱన్,
సదా హృదిని నీవు చింతనము సేయుచుం, దండునన్
మదీయమగు పెండ్లి కిన్నవయొసర్చి హర్షింపుమా, ౩౯౨

తే॥ మన్నిమిత్తమ యతికాంతిమంతుఁడైన సూనబాణుండు దేవిచేఁ జోదితుఁడయి
వచ్చియున్నాఁడు తండ్రి! నీవద్ద కిపుడ, యాలసింపక యుద్వాహ మాచరింపు"

వ॥ అని వాక్రుచ్చుటయు నతండు సంతుష్టుండై ౩౯౪

చం॥ 'అభినవయౌవనాన్వితవు సద్గుసుతాపరచోదితేష్టవ
ల్లభవును నై తపంబు సఫలంబొనరింపఁగఁ బాలితమ్మ, యో
యభివరయాన! యిప్డు కడ యెంతయు మ్యాయక జీవితంబునన్
విభవసమేతమయ్యెఁ బ్రపపిస్థలి నీక్షలమెల్లఁ దీరుటన్'' ౩౯౫

వ॥ అని పలుకు నెడ మన్మథుం డమ్మహీశు సమీపించి ౩౯౬

చం॥ "స్మితముఖియైన నీదుసుత శ్రీసుప్రియయిమ్మ మహీశ! నాకుఁ, బా
ర్వతి యనుపంగ నిచ్చటికి వచ్చితి నీ యనిమిత్తమై, జగ
త్త్రితయముగూడ మోహజలధిం బడఁద్రోయఁగఁ జాలియున్న యను
ద్ధతుఁడను, గామదేవుఁడను నామము నాఁ, దెలుపంగఁ జెప్పితిన్" ౩౯౭

వ॥ అని వచించుటయు నమ్మహీనాథుఁ డగ్నిసాక్షికంబుగా సుత నొసఁగి కల్పించె; "నాసులోచన యతనికి గలితరువాతి ప్రతిష్ఠానంబగుటం జేసి మొదలుకొని ప్రతిష్ఠానాఁ బ్రసిద్ధం బందెను" అని వక్కాణించిన సూతుం గాంచి శౌనకాది మహర్షులు. ౩౯౮

—ఆశ్వాసగోష్ఠి—

భుజంగప్రయాతము. విమలాత్కారభూనాగసద్వాసి మట్టుల్

నసు సుంబు నిర్మాల పంటైన లోకం
బమార్గానఁ బోకుండ నాసత్తమం దే
ప్రమాణుండు రాఁడయ్యె? బోధింపు మాకున్'' ౩౯౯

వ॥ అని యడుగుటయు సూతుండిట్లనియె, ౪౦౦

పృథ్వి॥ "బృహద్బలుండు పోరునన్ ఓలుకుమార్గఁగాఁబడ్డపై
సహాత్మసుతబంధువై జనము సత్యసంధాఖ్య తే
న్మహీట్టు తపముండు హర్మ్యమున కేగి శోకార్తతన్
గహక్షితుని గాంచి యంజలిని యట్టివేయిట్లనున్, ౪౦౧

కం॥ "శిక్షించెద నీకద్వంశము, క్షోణీశా! జ్ఞాతియుఁ జూపడఁ డొకఁడున్,
బ్రాహ్మోత్తరపితయగు సతిరాణ ధరాకాంత యెట్లు రక్షణ గాంచున్ ? ౪౦౨

ఉ॥ రాష్ట్రి పరాజకంబయిన అంతలు సల్పి బలిష్ఠు లల్పులన్
నష్టము సేట్టుచుండ్రు పరకాంతల బల్మినిబట్టి వారు లా
త్మేష్టము తీర్చికొండ్రు పరయిండ్లను జొచ్చి యథేచ్ఛఁ జోరులు
దిష్టను దీసికొండ్రు జనిపతికానగు లేమి దుష్టులన్, ౪౦౩

ఆ॥ రాజ్యనయమునుండి రక్షింత్రు పుత్త్రుల, గాన రాజ్యభరము మాని పరపఁ
బెండ్లికూతురు పరుల బిడ్డలఁ గనుమయ్య, పుయ్యిఁ గరుణతోడ మనుపుమయ్య" ౪౦౪

వ॥ అని యిట్లు వక్కాణించుటయు రాజిట్లనియె. ౪౦౫

ఆ॥ "సన్న్యసించి మగుడ క్షాత్త్రక్రమేలంగ నుత్సహింప నేను వత్సలార!
యూర కెంత కష్టమేనియుఁ బెట్టుండు, పెండ్లియిల్లు నొల్లఁ బిల్లవాండ్ర ౪౦౬

కం॥ పుత్త్రులు గలుగని మిమ్ముఁ బవిత్రాణము చేయఁగలుగు పోఁడు లభింపన్
క్షత్త్రియవంశము నిలుపఁగఁ బుత్త్రుండగు నొక్క వరపు పనుడు గనిరుతున్, ౪౦౭

సీ॥ పరశురాముండను మున్ను కోపహతాత్ముఁడగుచు సర్వస్థలెనట్టి యుర్వ్యకులను
గూడ గొడ్డంట ఖండించి కుంభినీతలంబు నిఃక్షత్త్రమొనరించె దంబుమీఱ; ౪౦౮

చ॥ పదపడి క్షత్త్రియాంగనలు పల్వురు తమ్ముల నాంచు మెచ్చిరి
కాదకున వంశనాశనము నొందునన దద్దునొనంగ నెంచి యా
గదులుగు భోగినీసురుల సంగతిఁ బుత్త్రులఁ గాంచి వారికే
నది కొలఁది తేలఁ జేసి రిలయందు తగయుఁ దొల్లి నరాజకస్థితుల్, ౪౦౯

తే॥ అట్లుగాన బ్రాహ్మలు నరుఁగుసుతులు ఋతుస్నాతలగుచును వలసినట్టి
బ్రాహ్మణులతోడ భోగించి ప్రబలనేలు రాజపుత్త్రులఁ గన నుండె రాజపథము,

తే॥ అదియుఁ గాక శుభంకరమైన కుండ మొందు వాసిష్ఠమును పేర నుండెనందు,
దాన ఋతుకాలమున నారి తానమాడ నప్పుడ తాలుచు గర్భంబు, నడుగనేల ? ౪౧౧

కం॥ అకుండపుచునానుమునన ప్రాకటు తత్క్షత్త్రియాణులకు బాపలవలనన్
శ్రీకరమగు క్షత్త్రియకుల మాకరణి జనించియుండె నవ్వాలమునన్, ౪౧౨

కం॥ ఏయే క్షత్త్రియభామిను లేయేద్విజపూరుషులను నీక్షించిరో యు
ష్ఠాయా బ్రాహ్మణపుంగవు లాయా కామినులతోడ నటుచని భక్తిన్ ౪౧౩

కం॥ శ్రుతిమంత్రోచ్చారపురస్కృతముగ నవగాహనంబుచేసి గొలమిమై
నతులితతీర్థమహత్తను గృతరతి వారలకు సుతులఁ గృపఁజేసి రొగిన్, ౪౧౪

ఉ॥ క్షత్రియ వృద్ధిఁ గోరి ఋషిసత్తముఁడైన వసిష్ఠుఁ డచ్చటన్
బుత్రదమైన మంత్రముల మున్ను ప్రయోగముచేసె, స్నాతులౌ
మాత్రన దంపతు ల్సరవి మానక పుత్రులు గల్గుచుండుటన్
బుత్రదమంచుఁ జెప్పఁబడె భూమిని వర్వరకుండ మన్విధిన్, ౪౧౫

క౦॥ కాన బృహద్బలనామకభూనాయకు భార్యలటకుఁబోయి కడంకన్
స్నానమొనర్తురుగా కిది నానుడు, వారలకు రాదు న్యూనతసరయెదియున్, ౪౧౬

ఉ॥ అప్పులనుండి యగ్నియును నశ్మమునుండియు లోహముం గగం
బొప్పెడి బ్రహ్మవీర్యమునునుండియు క్షత్రియుఁ డొప్పుతిల్లుటల్
తప్పక స్వస్వయోనులనె తద్వరతేజ మడంగుటల్ బుధుల్
చెప్పిరిశ్లోకరూపమునఁ జేయుఁడుపోయి మదుక్తవైఖరిన్" ౪౧౭

వ॥ అనియిట్లు వాక్రుచ్చుటయుఁ దదనుమతంబున రాజభార్యలైనుగురును ఋతుస్నాతలై పుత్రదాఖ్యతీర్థంబున జలమాడి బ్రాహ్మణాదరతంబుగ నక్షత్రంగంబున బుత్రికలుగను గాంచిరి, యక్షన్నరేంద్రునకు నూటయుఱుదుగురు నాడకు బుద్ధ్యి పంచి వంశవృద్ధికరులైరి, యందుఁ బెద్దయైన యతఁడు నాదేశంబునకుఁ బతియై యదీశ్వరుం బ్రతిష్ఠించె"నని యిట్లు సూతుండు వచించుటయు మహర్షు లిట్లనిరి. ౪౧౮

చ౦॥ "ఎవరుపథించి రాజునకె నిట్టి యానామము సూత! తత్కుల
ప్రవరులనామము ల్పనికిరాక త్యజించిరె? యిట్టిముద్దు పే
రవని సురాళి పెట్టినదొ! యక్కట నేడుకయయ్యెనో యమా
త్యవరులచే రుచించినదొ? యంతయుఁ జెప్పుము వింతయయ్యెడున్" ౪౧౯

వ॥ అని యిట్లు ప్రశ్నించుటయుఁ బౌరాణిక శ్రేష్ఠుండగు సూతుండునెండియు

ఆ॥ "తల్లి పెట్టుకొనదు, ధరణీసురు ల్పెట్ట రట్టినాను మతని కార్యులార!
ప్రెగడలేని యట్టిపేర్పెట్టి యట్లింపు, రన్నకథకచింతు నాయనుండు, ౪౨౧

వ॥ దశార్ణదేశాధిపతి తనూజయగు బృహద్బలునిభార్య రూపాఢ్యుండగు బ్రాహ్మణుంగూడుకొని పుత్రతీర్థంబున స్నాతయై యింటికి తెంచుచు నధ్వమధ్యంబున శ్వావాయంబునకు నొరకైన పుత్త్రుంబుగాడిచి పుత్రి గను లేవఁబోవుటయు ౪౨౨

మత్తకోకిల. "ఆటనఁ జేయుచు రాజమార్గమునందు బ్రాహ్మణవర్యుఁ డ
ప్పటికి నప్పుడె కాంచియుండినవాఁడు కావున నీవటం
డటసమాఖ్యమహీపురందరుఁడై చిరాయువునొంది యీ
దృటసపత్నులఁగూల్చితాఁ బునుపత్యముంగను బాలఁకన్" ౪౨౩

వ॥ అని దేవసత్కృతంబగు నాకాశవాణి వచించుటంజేసి యాతం డటాహ్వాయుండును వంశోద్ధారకుండునునై యేతత్క్షేత్రంబున కరుదెంచి తనపేర లింగంబు స్థాపించె,

—— యాజ్ఞవల్క్యాశ్రమ మాహాత్మ్యము ——

తే॥ యాజ్ఞవల్క్యాశ్రమంబన నన్యమునకు సద్గుణులకుఁగూడ సిద్ధిదంబగుచునుండు,
యాజ్ఞవల్క్యుండు తపముండి యచటఁదొల్లి గురుహృతములగు వేదములఁ గ్రలఁగొనియె"
వ॥ అనవుడు మునులిట్లనిరి, ౪౨౮

తే॥ "ఎవ్వ రాయాజ్ఞవల్క్యమునీంద్రు నొజ్జ? వేదములెప్పి మొదట నాతనిద్విజగ్ర్యుఁ
డేలహరియించె? గ్రసన్నుఁ జేసి తాఁబ్రవాని నెట్లుసాధించె? వివరించి యెఱుఁగఁజెపుమ"
వ॥ అని యిట్లడుగుటయు వెండియు సూతుండిట్లనియె, ౪౨౯

సీ॥ "వర్ధమానాహ్వయ నగపురంబున భార్గవాన్వయంబునఁ బుట్టినంది నాఁడు
విడువక తా నాల్గువేదంబులనుగూడ శ్రద్ధమైఁ దుదవెల్లఁ జదివినాఁడు
పాణినీయముదొట్టి బహువిధశాస్త్రముల్ జిహ్వాగ్రవర్తులం జేసినాఁడు
బడిఁబెట్టి భూసురార్భకులకు దయతోడ నిఖిలవిద్యలు చక్క నేర్పినాఁడు
లేఁతలేఁడెందు నీసాటివాఁడనంగ బుధులైనఁ జాలఁబ్రఖ్యాతి వడసినాఁడు
యాజ్ఞవల్క్యుని కాచార్యుఁడైనవాఁడు అనఘమునులార! శాకల్యుఁడనెడివాఁడు,
వ॥ అతండు మహీపతికిఁ బురోహితుండై యుహరహంబును నలెను ధర్మకర్మంబులనుజేయించి యర్చితుండై శిష్యునొక్కని బనుపుంచి హోమాదికధానంబు సప్రమాణంబుగా వక్కాణించి వచ్చుచుండెడివాఁడు, శిష్యుఁడును జాగరూకుండై సకలంబును నిర్వర్తించి యవనిపాలునకు నాశీర్వాదమిచ్చి వచ్చెడివాఁడు, శాకల్యుఁడట్లు పౌరోహిత్యంబు నెరపుచుఁ బార్వతీపరిణయంబునందు బరమనిందిత్యమైనపనియొనరించి పశుపతిచే మనుష్యయోనిం బుట్ట శపింపఁబడిన బ్రహ్మ యవతారమగు యాజ్ఞవల్క్యునొకనాఁటి నృపమందిరగశాంతినిర్వర్తనంబునకై నియోగింప నతండు తారుణ్యగర్వంబున సర్వాంగసంగతంబులగు గణికానఖక్షతంబుల నిర్లజ్జతం బ్రకటించుకొనుచు శాంతికంబు నిర్వర్తించి తదీయోదకంబు నిచ్చుటకుఁగా జనపతిసకాశంబునకుఁజనుటయుఁ దత్పార్థివుండు తాదృగ్రూపుండగువిటుంబోడగాంచి యేదుక్తాశీర్వాదంబు గ్రహింపక ౪౩౦
క౦॥ "మంచముపైఁ గూర్చుండితి, నించుక సందేహిదోమ నింకను, గాన
బంచంగల స్తంభముపై నుంచుము పామ్మ్రజలంబు నో ద్విజవటుకా!" ౪౩౧
వ॥ అని పలుకుటయు యాజ్ఞవల్క్యుఁ డయ్యక్షతసంబు నేపనోపక యామొక్కరంబునుద్దేశించి శాశ్వతంబగు బ్రహ్మంబును ధ్యానించి "ద్యాంత్వామాలింగ్య ఇత్యేవ" యను యాజుషమంత్రంబు నుచ్చరించి దానిపై శాంతికసలిలం బెగఁజల్లుమాత్రంబున నయ్యది పల్లవశోభితంబును ఫలపుష్పవిరాజితంబును నయ్యెఁ దానిం దిలకించి తన్నరపాలుండు ౪౩౨

తే॥ "అయితినిప్పుడు శుద్ధుండ నవనిదేవ! యట్లుగావున వేగంబ యదియొమంత్ర
మునను నామీఁద నభిషేకమునుబొనర్పు, శిరమునందునధరియింప సిద్ధమంటి" ౪౩౩

వ॥ అనుటయు యాజ్ఞవల్క్యుండు ౪౩౪

తే॥ "అస్మదభిషేకమునకు నీ వర్హతముఁడ వెన్నటికిఁగాఁడఁ గావు మహీశపుత్ర!
కాన మద్గురుపర్య సకాశమునకు నరుగుచున్నాఁడ నిప్పుడే, యాజ్ఞయిమ్ము" ౪౩౫

వ॥ అనినవిని వెండియు రాజన్యుండు ౪౩౬

కం॥ "నీకిచ్చెద గుఱ్ఱంబుల, బహుళాకృతిగాఁ బెంతు నేలు, లొసఁగెద ధనముల్,
నా కభిషేకముచేయుము ప్రాకటపు నమ్మంత్రమునను బ్రాహ్మణవర్యా!" ౪౩౭

వ॥ నావుడు యాజ్ఞవల్క్యుండు మఱియునిట్లనియె ౪౩౮

ఆ॥ "హాసనపరివర్హ ప్రియుండనఁ దప్ప నమ్మంత్ర మింకొకప్పుడు నరికిరాదు,
కలసికత్సుదెల్ల కరిమతాని యభిషేకవిధిని జరుప నెట్టివేత్తకైన" ౪౩౯

వ॥ అనియిట్లు వాక్రుచ్చి యాజ్ఞవల్క్యుం డలక్ష్యంబుగా నాచార్యసదనంబు
నకుఁ జనియె, మఱునాఁడు శాకల్యుండు మహీపతియింటికిం బోవ నతండు ౪౪౦

కం॥ "నిన్నటి శాంతిక్రియాగరుప స్వేదవ్యాని నిటకుఁ బంపించితొ పా
సన్నుల శిష్యుని నేఁడును నన్నవకైఁ బంపుమయ్య మహీసురవర్యా!" ౪౪౧

వ॥ అనవుడు శాకల్యుండు సంతసించి సకలం జని యాజ్ఞవల్క్యుం బిల్చి

తే॥ "ఈదినంబును గూడ మహీశునింటి శాంతికంబును గావింపఁ జనుము పుత్ర!
యున్నవారంద ఱుండఁగా నిన్నె యతఁడు పంపుమనె, నైతి వభిమానభాజనమవు"

వ॥ అనినవిని యాజ్ఞవల్క్యుండు ౪౪౪

శా॥ "తచ్ఛుద్ధేతరునింటి కేను జన నో తాతా! యతేనుండుతే
నుచ్ఛిష్టుండటఁ, నేను రాజని యింటికో నెట్టవేఁగన్ మునుల్,
స్వచ్ఛాంబుల్ గాని నేను నిన్న తలపైఁ జల్లన్ సమీపించుచున్
దుష్పుండై యటఁజూచెఁ గంబమును కన్త్రోయంబులం బోయఁగన్, ౪౪౫

కం॥ కానిమ్మం చేనప్పుడె యానీరముతోడ స్తంభ మభిషేకింపన్
బ్రామానయ్యె నయ్య యద్యాని తా నిమిషములోన కొనితల నేలఁబడెన్"

వ॥ అనవుడు శాకల్యుండు కెంజేసియునిట్లనియె, ౪౪౬

చం॥ "కనుకనె నేఁటిసెట్టినిను నట్టిని పంపుకుటంచుఁ జెప్పె నా
జనపతి, కావునం దవవు నల్పకరంబుగ, నవజ్ఞ సేయఁగన్
జనదు నృపాలు, వాని మది వయ్యన నాగ్రహమూను, నాక్రియల్
బొనరుచువారు వారలకుఁ బూర్తిగ నప్రియమౌను గర్భకా! ౪౪౭

ఆ॥ అలుకదీర్పఁగలిగినట్టి సువస్తువుల్ నిత్య మెడఁబడక కృత్యజనులు
చెవులుపిండుచుండు చెడునృపాలురకేని మెల్ల నెత్తికెక్కి మెలఁగఁగలరు, ౪౪౯

సీ॥ మానావమానము లాత్మదిలోన సమముగా భావింపఁగలవాఁడె ప్రభుహితుండు,
సమయానుసారియై సర్వకార్యములును నెఱవేర్పఁగలవాఁడె నృపసఖుండు,
సర్వంబు సహియింపఁజాలినసహిష్ణుతో వర్తించువాఁడె రాజవల్లభుండు,
ఏలికమానసం బెటులుండెడిదని మది ధ్యానింపఁగలవాఁడె తత్ప్రియుండు,
కాన నవమానపఱచెనటం చలుకవదలి భూమిపాలునియింటికిం బోయితమ్మ,
దాటఁదగనిది నేఁజెప్పనాటగాదె, యిది సనాతనధర్మమోయీ కుమార!" ౪౫౦

వ॥ అని సెలవిచ్చుటయు నయ్యాజ్ఞవల్క్యుండు ౪౫౧

కం॥ "శ్రీఅమలినపదములన్నియుఁ బరఁపుర కావింపుచునుముఁ బోరాడెడివోఁ
బరిపాటిం బాటింపమి గురునానతిదాటుటయును గొనకుఁ బోసంగున్ ౪౫౨

కం॥ కాన బలాత్కారంబుగ భూనాథునికడకునన్నుఁ బుచ్చెదవేనిన్
నే నిన్నువిడిచి మఱియొకస్థానమునకుఁ బోవువాఁడఁ దడయక యిచటన్, ౪౫౩

ఆ॥ గర్వభరమునూని కార్య మకార్యంబు నెఱుఁగలేక మీఁది కెగయునట్టి
గురుఁ బరిత్యజించి యరుగ మహాత్ములే యిష్టపడిరి, యింక నేమిగలదు" ౪౫౪

వ॥ అని నిరాకరించుటయును శాకల్యుండు తద్దయుం గోపించి గద్దించుచు ౪౫౫

ఆ॥ "ఒక్కయక్కరంబె యొసఁగిన యవ్వాని యప్పుదీర దెంతయర్థమిడినఁ
గాన నేను నీకుఁ గఱపినచదువెల్ల వెళ్లఁగ్రక్కి యవలవెళ్లు పిదప" ౪౫౬

వ॥ అనిపలికి యాథర్వణంబులగు నాదబిందుమంత్రంబుల నభిమంత్రించి యుదకంబు ద్రావింపుడు నతఁడు వ్యాకులితేంద్రియుండై వేదాంతశాస్త్రంబు దగ్గఱనుండి వెళ్లఁగ్రక్కి పిట్టలుకమై నిట్టనియె, ౪౫౭

తే॥ "నీది యొకయక్షరముగాఁడ లేదు నాదు మనసునందునఁ, గానఁ గావొజ్జవీవు,
నేను శిష్యుండనుంగాను నీకు, నింక నేమిచేసెదవయ్య నేనెటులఁజనిన?" ౪౫౮

వ॥ అనియిట్లు తాఁ కనాఁడే చిరంతనస్థానంబునుండి కదలి సిద్ధిదంబులగు క్షేత్రంబు లెక్కడనని యడుగ నడుగ నందుఁ గొందఱు ౪౫౯

తే॥ "హాటకేశ్వరమను పేర నలరునట్టి క్షేత్ర మేజంతువులకును సిద్ధిదంబు,
కాదు వితరయొంతమాత్ర, మాఁగాకయద్ది, యూరకెటనుండువారికే యొసఁగు సిద్ధి"

వ॥ అని చెప్పుటయును నాక్షేత్రంబునకేగి గాయత్రీన్యాసంబు జపియించుచు

భాస్కరుం బ్రతిష్ఠించి యొకసంవత్సరము తపస్య సేయ నతండు దారుణతేజం బుపసంహరించివచ్చి దర్శనమిచ్చి ౪౬౧

తే॥ "యాజ్ఞవల్క్య! భవన్మతియందు నీవు దేనిఁ గోరి జపించెదో తెలియఁ జెపుము,
సకలము నొసంగెదఁ బోయెద సత్వరముగ, నొసఁగరానిది నీయెడ నుండ దెదియు"

వ॥ అనుటయు యాజ్ఞవల్క్యుం డిట్లనియె, ౪౬౩

కం॥ "గ్రహనాథా! నీకు ననుగ్రహమే యుదయించు నెడలఁ గాదన కిపుడే
రహి నధ్యయనము సేయింపు హితాధ్యాపకుఁడవగుచుఁ బుత్రునకటులన్" ౪౬౪

వ॥ అనినవిని భాస్కరుండు ౪౬౫

తే॥ "నేను నీమీఁదిదయచే ననూనతేజ మెల్ల నుపసంహరించి నీయెదుటఁ బడితిఁ,
గాన చో మామకీనమౌ ఖరకరముల నెంతయును మాడిపోవుచుంటి పుడు నీవు,

తే॥ అట్లుగావున నీకుండమందు స్వయము యోగమోదితసారస్వతాఖ్యమంత్ర
నికరముం జెద, నీవిందు నిలిచియుండి చదువు మొకసారి శ్రుతి కంఠసంస్థమగును,

కం॥ వేదార్థ మెల్ల నీకు సుబోధంబై యుండు నంగిఁ బూర్తరాశి
ర్వాదంబు సేయుచుంటిని, మేదిన్యమరాగ్రగణ్య! మేకొను మింకన్" ౪౬౮

వ॥ అనవుడు యాజ్ఞవల్క్యుండు క్రమ్మఱ నిట్లనియె, ౪౬౯

చం॥ "ఇది యిటులౌనుగాక జగతీశ్వర! యింకొకమాటయున్న, ది
య్యదియును విన్నవింతు విను, మత్యభిమాని మనుష్యధర్ముఁ, డె
య్యది యెటులైన వానికడ నధ్యయనం బొనరించ నొల్ల, నా
మదిఁ గని చెట్టి నీవు దయ మన్ననసేయఁగ నయ్య క్రమ్మఱన్" ౪౭౦

వ॥ అని పట్టుపట్టుటయు రవి లఘిమను మనువిద్య నుపదేశించి ౪౭౧

కం॥ "గుఱ్ఱముల చెవులదగ్గఱఁ గుఱ్ఱఁడవై యుండి చదువుకొను, శ్రుతిరసమున్
జుఱ్ఱుము, చుమ్మఖమునవినఁ జుఱ్ఱుమనుం గాయమెల్ల, శోషిలె దంతన్" ౪౭౨

వ॥ అనిపలుకుటయు నతండు నాశ్వరూపంబున హయకర్ణంబుల నాశ్రయించి సూర్యునివలన వేదాధ్యయనం బొనరించి సకలవేదార్థసంయుతుండగు నుపనిషత్తును గావించి జనకచక్రవర్తికి వ్యాఖ్యానముచేసె వేదసూత్రకారకుండగు కాత్యాయనుఁ బుత్రుఁగాఁ బడసి కళేబరంబు విడిచి స్వసామర్థ్యంబునఁ దత్తేజంబు బ్రహ్మరంధ్రంబు నుండి బ్రహ్మశరీరంబున యోజనంబు చేసె" నని సూతుండు వాక్రుచ్చుటయు ఋషు లిట్లనిరి, ౪౭౩

—* పంచపిండాగోద్యుత్పత్తి *—

తే॥ "యాజ్ఞవల్క్యసుతుండని యన్యకథను నూయటంచని యురకుంటి సూత! మరల
నెవ్వ రాతనిమాత ? యెట్టిట్టిడతఁడు ? నిఖిలమును మాకు వినిపింపు నీవె దయను"
వ॥ నాపుడు సూతుండు ౪౭౮

తే॥ "అతని కిరువురు పెండ్లాలు, పతికి హితలు, జ్యేష్ఠ మైత్రేయి, గుణవతి, చిన్నదియును
నిత్యకల్యాణి కాత్యాయనీసమాఖ్య, యాపెకొడుకుండె చుడీ కాత్యాయనుండు
క॥ వారి కిరువురకును సుస్నాతుల శుభలోకంబులొందఁబంపెడి రెండు
కుండంబులుండెడిని, గాత్యాయనీతీర్థసమీపంబున శాండిలీతీర్థంబని మఱియొకం
డును విరాజిల్లు, సపత్నీదుఃఖదుఃఖితయగు కాత్యాయని శాండిలిచేఁ బ్రతిబోధితయై
శుద్ధవైరాగ్యమానసది తత్తీర్థంబునను, యందు మార్గశిరశుద్ధతృతీయ సుస్నాతయైనవారి
సౌభాగ్యసమేతయయ్యెడి, ౪౭౯

సీ॥ తిన బువ్వయును గట్టుకొన బట్టయును లేక వందురు దౌర్భాగ్యవంతురాలు
నది యీపదార్థమం చెఱింగి యిచ్చఁ జరింప ననువుగాఁ కలిపించు నంధురాలు
నింద్రియపాటవం బిసుమంతయును లేక విషయలోలతఁగుందు వృద్ధురాలుఁ
దన వికారపురూపు గని జను ల్నగుచుంటఁ గూర్చి లోఁ బలవించు కుబ్జురాలు
గూడఁ దత్తీర్థసత్త నందాడుమాత్ర స్వస్వవైకల్యములు పటాపంచలగుచు (బుషులు
భాగ్యభోగ్యంబులం బొంది పరమసుఖముఁ బడయుదు"రటంచుఁ జెప్పుడు బ్రహ్మ
ఆ॥ "ఎట్టిసవతిపోరుపుట్టె కాత్యాయని ? కెట్టిసదుపదేశ మీయఁబడియె,
శాండిలీ తదుభయా సమ్మేళనమునుండి యొకవిశేష ముండకుండ దరయ"
వ॥ అనియడుగుటయు సూతుండిట్లనియె, ౪౮౦

కం॥ "మైత్రేయి యాజ్ఞవల్క్యుని గాత్రము స్పృశియించుటకును గాత్యాయని రొ
మాత్ర మురరీకరింపక రాత్రిందివ మీర్ష్యనూని రంజిల కాత్మక్ ౪౮౧
వ॥ స్నానపానాదికంబు లన్నియు మానుకొని నిట్టూర్పులునిగుడఁ గంటికిఁ
గడవెఁడుగా వలపోయుచు నొకనాఁడు ఫలంబులకై పొలంబునకుఁబోయి వినయావన
తయై దోసిలిపట్టుకొని పెనిమిటిపార్శ్వంబున నిలుచుండియుండు శాండిలియను సతీ
తిలకంబును గుణదోషసంబంధములగు మాట లడుగుచుం జెప్పుచుఁ బ్రసన్నంబులగు
వీక్షణంబుల సానురాగంబుగాఁ దన్ముఖంబును వీక్షించు నాపె ప్రాణనాథుని దర్శించి
సీ॥ అప్పవాల్పక యెల్లయప్పుడుఁ బతిచేత నెవతె ముఖాంబుజం బీక్ష్యమాణ
మెద్దానితో నాథుఁ డేప్రొద్దు లీలమై మంచిచెడ్డలఁగూర్చి మాటలాడుఁ

ప్రేమము స్నేహముం బెనఁగొనునట్లుగా వర్తించు నెద్దానిభర్త సతము
నెవ్వర్తెనిమిటి యేకపత్నీవ్రత నియమంబుఁ దలకే నిలిచియుండుఁ
దద్వ్యధూమణి శాండిలి ధన్యచారిత్రంచుఁ జింతించి పలుమాఱు లాత్మలోనఁ
దన్నుఁదాఁ దిట్టుకొనుచు వ్యధాదులనఁగ నొకానొక నాఁడు తద్విపలనయన
వ॥ ఒకానొక కార్యమువిూఁద శాండిలి నగరంబు వెలుపలికిఁబోయియుండ
నేకాంతంబునఁ గలసి ౪౭౪

చం॥ "పతులు సతంబు స్త్రీయస్య పంకజ వీక్షణ సేయుచుంటకున్
వితగ దురదృష్టలంబలికి శిష్టవమానము సేయకుంటకున్
మతినయినన్ మఱొక్క సులనూనినిపొత్తు దలంపకుంటకున్
సతు లెద్దిచేయఁగావలెనొ శాండిలి! చెప్పఁగదమ్మ సత్కృపన్ ౪౭౫

తే॥ ఎట్టువశుఁడయ్యెఁ బతి నీకు హీనకరాస్య!? యెట్టునీకోరుకోర్కులనెల్లఁ దీర్చు!
నెడఁదలోనైన మఱెవ్వొక్కయింతిమాట తలఁపకుండటకు నీ వేమిసలిపెయుంటి?
వ॥ అనియడిగిన శాండిలియిట్లనియె, ౪౭౬

ఆ॥ "నాథునంగభర్త నాకు వశుండయి కోరుకోర్కులెల్లఁ గొసలుసాగఁ
జేయుటకును నాదు స్మితముఖం జేసొద్దుఁ గాంచుచుండుటకును గతము వినుమ

కం॥ నాజనకుఁడు శాండిల్యుఁడు తా జాయాసహితుఁడగుచుఁ దపమొనరింపం
గాఁ జనియెఁ గురుక్షేత్రము భ్రాజత్పాయంబునందు పంకజముఖిరో! ౪౭౮

ఉ॥ అమ్మునికిం దపోవనమునందున నేను జనించి నిండుప్రే
మమ్మునఁ బెంపఁగాఁబడి క్రమమ్మున దత్పరిచర్య సేయుచున్
బ్రిమ్మలి నొక్కచో నటకు దేవమునీంద్రుఁడు శ్రాంతుఁడౌచు వే
గమ్ముగ నేగుదెంచుటయుఁ గాళ్లకు నీళ్ళిడి తత్క్షణంబునన్ ౪౮౦

ఆ॥ స్నానమునకుఁగూడ జలములం గొనుచుఁ దజ్జలముల నతఁడు తానమాడి
కుడిచికూరుచుండి కొంతసేపటికి మాయమ్మచేత నిట్టు లడుగఁబడియె, ౪౮౧

ఆ॥ "మాకు లేకలేక యీకన్నె యొక్కర్తు పుట్టినది మునీంద్ర! కట్టకడను,
గాన మామకీన ప్రాణంబులన్నియు నాకన్నెపై నె యుండు, నట్లుగాన ౪౮౨

సీ॥ ఆత్మసమ్ములైన యఖిలసద్గుణములన్ గడు సౌమ్యుఁడై యుండఁగలుగువాఁడుఁ
గరము చిరాయువై మెఱయుచు నేనిప్రియంబులు పల్కి వెలయువాఁడు
వరనిమేషము భార్యయాననంబును జూడకుండనుండఁగలేని హాయలువాఁడు
వలచి తాఁ బైఁబడవచ్చినప్పుడుకూడఁ బరనారిరతి కిష్టపడనివాఁడు

భర్తయగుటకుఁగా సుఖోపాయమైన హోమమో నేమమో నోమొ యొకటిచెప్పు"
మనుచు నారదముని చిరంబాత్మలోన నిట్లు యోజించి యోజించి యిట్టులనియె,

ఆ॥ "హాటకేశ్వరమున నా పరమేశ్వరియైనగౌరి గౌరి యధికభక్తిఁ
బంచపిండఁగాఁగ బాగుగా స్థాపించి కొలిచె గంగమీఁదఁగలుగు నీర్ష్య,

ఆ॥ తొల్లి సపత్నిమీఁదఁ గడుఁదొడ్డయసూయవహించి గౌరితాఁ
"దల్లిం బోలె నెల్లపుడుఁ దద్దయుఁ బత్తిని నన్నెకొల్చి యా
యెల్లసురాంగనల్ తమ యభీష్టము పొందుచునుండ నేను నా
వల్లభు నెవ్వరింగొలిచి వశ్యముచేసికొనం గడంగుదున్, ౪౯౫

తే॥ కాన నను నేనె పూజింతుఁ గరముభక్తి" ననుచు యోజించి యోజించిమనమునందు
శివునిపడనాడి కార్యసంసిద్ధిదముని హాటకేశ్వరమునకు వే యరిగి యచట ౪౯౬

ఆ॥ భక్తితోడ నొకటఁ బ్రాణాగ్నిహోత్రమంత్రముల పట్టిముద్ద లమరిపించి
యందుఁ బృథివిఁదొట్టి యయిదుభూతములఁ బ్రతిష్ఠితముల జేసి నిష్ఠతోడ ౪౯౭

తే॥ వానికిం బూజసేయుచు వర్తిలుటయు నథర్వణమంత్రంబు లపుడు శివుని
హృదయమును గుంజివైచె, నయ్యంగుమాళి దేగుదెంచి మృడానితో నిట్టులనియె,

చం॥ "అనిమిషంబు నీదు రుచిరాస్యము గన్గొనకుండ నుండలే
ని రమణు వీడి యిప్పటికి నీ వరుదేరఁ గతంబదేమి? నే
జరిపినదోసమున్న నని సంశయమందక చెప్పు, లేంచోఁ
దొరగ వృషాధిరూఢవగు, తోడ్కొనిపోయెద వెండికొండకున్" ౪౯౯

తే॥ అనుటయును దేవియిట్లను "నబ్జనాభుకాల్గ్రిందనుబడియుండు గంగఁదెచ్చి
నెత్తినెక్కించుకొంటివి నీవు దేవ! యింతకన్నను దోస మింకేమియుండు? ౫౦౦

కం॥ కాన మహాదేవా! విను, మా నా సవతిని ద్యజించునంతాఁక భవ
త్థానమున కెంతమాత్రము నే నరుదేర, నిది నాదు నిశ్చయ మరయన్, ౫౦౧

ఆ॥ నాదుకనులయెదుర నాథ! నిర్లజ్జత సంధ్యమను జోహారు సల్పుచుందు,
విట్టిపట్లు నే నిఁకెట్టుల నీతోడఁ గాఁపురంబుఁ జేయఁగలనొ చెప్పుము" ౫౦౨

ఉ॥ నావుడు దేవుఁ డిట్టులను, "నాతిరో! జ్ఞాతులనుద్ధరించు స
ద్భావనమై భగీరథుఁడు పాదములంబడ మచ్చిరంబునం
దీవిడఁ జేర్చుకోవలసె, నింతియకాని సుఖంబుపొంతేఁ గా,
దీవిటులేల యీర్ష్యవహియింతు వృథాగఁ, బరిశాంతినిమ్మఁకన్, ౫౦౩

తే॥ దివ్యవర్ష సహస్రము ల్దేవి! యతఁడు ఘోరతపమొనర్చి వరమును గోరుకొనుడు
గంగ దివినుండి పాతాళగతము గాకయుండ మస్మూర్ధమందున నుంచవలసె, ౫౦౪
ఆ॥ మింటినుండి పుడమిమీఁదికి దుముకుచో దానివేగ మాఁగ నెవనివశము?
జగతి పగులుచుకొని చనుచుండెఁ బాతాళ మేనె తలనుదాల్పఁ బూనకున్న, ౫౦౫
తే॥ నాదుమూర్ధంబునుండి యానాకలటిని శీతనగమును బ్రిద్దలుచేసికొనుచు
రెండుచీలికలై యం దొకండు సింధువనఁగఁ దొమ్మిదినూఱుల యాపగలను ౫౦౬
క॥ కొనిచని పడమటిసంద్రంబునఁ గలయును, వేఱొకండు భువి గంగయనం
గను మఱితొమ్మిదినూఱుల ధునులంగొని పోయి ప్రాచ్యతోయధిఁ జేరున్ ౫౦౭
క॥ కాన దివానిశములు బడబానలమున శోష్యమాణుఁడగుచుండియుఁ దా
న్యూనత్వమువహియింపక యానీరధి యుండఁగలిగె నంబుజవదనా! ౫౦౮
సీ॥ తత్సముద్రజలంబు దాద్రి పయోదముల్ వర్షంబు గురియు నివ్వసుధమీఁద
వర్షంబు గురియుటవలన సస్యంబులు జనియించి పెంపొంది చక్కఁబండుఁ
బండిన ధాన్యాదిభక్ష్యపదార్థము ల్భక్షించి భూప్రజ బ్రదుకఁగలుగుఁ
బ్రజ యనాపయామౌచుఁ బ్రదుకఁగల్గినమీఁదఁ గావింపఁబడును సత్క్రతువులిలను
క్రతువులొనరించునుండినఁ గ్రతుభుజులకుఁ దృప్తియగుచుండుఁ గావున దేవి! నేను
గంగఁ దలఁదాల్చుచుంటిని, గామవశతఁ గాని స్నేహాతిశయమునఁగాని కాదు, ౫౦౯
చం॥ నినుగుటియించి నాకలటినిం దలనుండి తొలంగద్రోయుచోఁ
జనుమ ధరం బగుల్చుకొని చయ్యన నయ్యది నాగలోక, మా
వెనుక నదీశుఁ డౌర్వమున వేగముగం బరిపీయమానుఁడౌ,
నొనరదు సృష్టి యంత, జగ మొయ్యన నాశమునొందు నందునన్, ౫౧౦
క॥ గంగను నెత్తినిబెట్టుకొనం గల కారణము చెప్పినాఁడను, సంధ్యన్
వంగి నమస్కృతిసేసెడిసంగతి వచియంతు నీవు శ్రీవణింపు సతీ! ౫౧౧

—* ఈశానోత్పత్తి *—

ఉ॥ రాత్రి పిశాచభూతములు రక్కసులుం జరియించుపొంకై ధీ
దాత్రిగ నేరుపడ్డయది, తత్సమయంబున ధర్మకర్మ మే
మాత్రముచేయఁగాఁబడిన మానక తత్ఫలముల్ భుజింపఁగన్
బాత్రులు వారె, యువ్విధము బ్రహ్మ విధించినవాఁడు భామినీ! ౫౧౨
తే॥ సురలు నసురులుఁ గశ్యపు సుతులె యగుట నందఱికిఁగూడ నున్నది యజ్ఞభాగ,
మందు జ్యేష్ఠులు నిశ పవ లమరవరులు స్వీకరింపంగ మర్యాద చేసికొనిరి, ౫౧౩

చ॥ ఇనుఁ డుదయించుమీఁదఁ దిమ రోదులకుం గొఱగాములౌట నా
యినుఁ డుదయింపకుండ నెరపింబడఁ జేవుదు పూర్వదేవతల్
చని యరికట్టుచుండుదురు, సంగరదుర్జయు లెన్న వారలా
ఘనుల జయింపలేక బలు కార్శ్యమునొందెడి నుష్ణరశ్మియున్, ౫౧౪

క॥ సావిత్రంబగుమంత్రముచే వారి సుమంత్రితంబుఁ జేయుచు వదలన్
దేవారుల మూర్ఛితులం గావించుచు నొండుదీవికడఁ బడవైచున్, ౫౧౫

క॥ తెప్పరిలి మరలవచ్చెద రప్పుడు నప్పుడును వారలందులకనియే
ముప్పూట సంధ్యవార్చుట తప్పనిపనియయ్యె నాకుఁ దద్ద్విజతతికిన్ ౫౧౬

తే॥ సంధ్యలను మూటియందును సవితఁ గూర్చి కాని వందనమొనరించు టేను బూని
సంధ్యఁ గూరిచి కాదహో సరసిజాక్షి! యేల యీగ్లానివహియించె దీవు వృధగ,

తే॥ లోకసంగ్రహమున కిటు లొప్పకతప్ప దాప్తకాముండనైకూడ నార్య! నేను,
శ్రేష్ఠుఁ డెయ్యదియొనరించు క్షితితలమున నుత్తరత్రజనంబదే యొనరిచెడిని, ౫౧౭

క॥ కావునఁ బోవుద మింటికి గ్రావాధీశాత్మజాత! గ్రక్కున లెమ్మా,
నీవంటి యుత్తమోత్తమఁ బోవిడిచి మదాత్మ యెటకుఁ బోఁగొడిఁ దలఁపన్

క॥ అనవుడుఁ "నిష్కాముఁడవైనను లేక సకాముఁడవయినను స్త్రీసంజ్ఞన్
మనుసంధ్యకు నీవీగతిఁ బ్రణమిల్లుటఁ జూచి దుఃఖపడ కెటులుందున్!

ఆ॥ కాన నీవు సంధ్య గంగను నెందాఁక వదలకుందొ యంతవఱకు నాకు
సత్యముగను సంతసం బుదయింప"దటంచుఁ బ్రార్థయానుఁడైన మగని ౫౨౧

క॥ అవమానించి మహావ్రత మవలంబించుచు మహేశుఁ "డక్కట! యీశాం
భవి ప్రతిమాలంబడియును నవశయగుట కేమిహేతువైయుండెడినో"

మ॥ అనిచింతించుచు యోగదృష్టిఁ గని మంత్రాకృష్టుఁ డౌటన్ మనం
బున భావించి కరంబు మంచిదని యామూర్తంబునందే యతం
డును దన్మంత్రము న్యాసయుక్తమగునట్టుల్ చేసి యత్యంతని
ష్ఠను గూర్చుండి జపించె లెస్సఁ దనుదా సద్భక్తిఁ బూజించుచున్, ౫౨౩

క॥ పార్వతి పూర్వంబునఁ దా వేర్వేఱుగ నిలిపి పూజవిధియించిన యా
యుర్వీముఖాత్మభూతాల్ సర్వాంతర్యామియయ్యు శర్వుఁడు గూడన్ ౫౨౪

ఆ॥ వేఱువేఱుగాను వెలుపలఁ దా నియోజించి నిష్ఠఁ బూజచేసె వాని
వుండఁ దతనికంటె నొరుఁ డీజగంబునఁ, బూజ్యపూజ్యుఁ డతఁడె పూవుఁబోఁడి!

శా॥ ఈశిత్వంబున సర్వదేవతలకున్ హెచ్చైనవాఁడయ్యు వే
తీశానున్ విరచించి భక్తి మెయి నాయీశానుఁ దర్చింపఁగా
నాశర్వాణి తదర్చ్యమాణ మనుదేవాకృష్టయై వచ్చి యా
యీశుం గూర్చి నమస్కరించి కయిదోయిన్ మోడ్చి వే యిట్లనున్, ౨౬

చం॥ తెలియఁగనయ్యె నంతయును దేవ! భవత్ప్రియ నన్ త్యజింప, కేఁ
జలమున నీవు చెప్పినటు సల్పక యీర్ష్య వహించియుండినం
దులకు క్షమించి వేగనను దోడ్కొనిపొమ్ము, భవత్సమీక్షిత
స్థలమున కేగుదెంచుటకుఁ జాలఁ గుతూహల మందుచుండితిన్, ౨౭

కం॥ అనియిటు వాక్రుచ్చుటయును ఘనతర మోదంబునొంది గంగాధరుఁ డా
వనజోడిఁ గౌఁగిటం గ్రుచ్చినవాఁడై నవ్వుకొనుచు స్నేహము మీఱన్ ౨౮

—* పంచపిండాగౌరీ మాహాత్మ్యము *—

కం॥ నీ వాత్మ స్తుతములచేఁ గావించిన విగ్రహమును గడుభక్తి మెయిన్
సేవల మార్గతృతీయనో యావత్సంవత్సరంబో యర్చించు సతుల్ ౨౯

కం॥ కొడుకుల బిడ్డలఁ గోర్కుల నిడియెడి కడు మంచిమగల నెనసి సుఖముగన్
బుడమిని మనుచుండెద రోసుదంతీ! తత్పంచపిండ మాహాత్మ్యమునన్ ౩౦

ఆ॥ అట్లు మామకీనమైన యీశానాఖ్యమూర్తిఁ గొలుచునరుల ముద్దరాండ్రు
చెడిపెలైనఁగాని కడుమంచివారుగా మాఱుదురు తదీయమహిమవలన, ౩౧

తే॥ కన్నియలఁగోరి యిమ్మూర్తిఁ గడుభజించు పురుషు లా కన్నెమిన్నలం బొందఁగలరు
కోర్కె యెదియును లేకయే కొలుచువారు జరయు మృతి లేని పదమున కరుగఁగలరు

ఆ॥ అని వచించి శంభుఁ డంబాయుతంబుగా వృషభమెక్కి యరిగె వెండికొండ,
కందువలన యుష్మదాత్మజ తత్పంచపిండమయను గౌరి నిండుభక్తి ౩౩

ఆ॥ ఒక్కయేఁడు నందు మిక్కిలిగం ద్రుతీయను భజింపఁజేయు మనఘచరిత!
రూపముఖ్య సుగుణరూఢు ముఖపేరితు మిగులఁ బ్రీతు మంచిమగనిఁ బడయు"

కం॥ అనియిట్లు చెప్పి నారదమునివరుఁ డేగుటయు నతని ముదలను నే నో
వనజానన! కౌమార్యంబుననుండియు మంచిమగనిఁ బొందెడివేడ్కన్ ౩౫

తే॥ మార్గశిరమాసమాది మజ్మసంయుగళి నట విశేషించి తదియయం దమ్మహేశి
గంధమాల్యానులేపముఖ్యములతోడ వివిధవిధములఁ బూజగావించుటయును ౩౬

తే॥ పంచపిండ యనూనపరిభ్రామమునను నీవుపొడ గాంచియుండిన నిరుపమాన
గుణుఁడు జైమినిపేరిబ్రాహ్మణుఁడు నాకుఁబ్రాణనాయకుఁడయ్యె,నన్యములనేమి?

శా॥ కానన్ నీవును బూజచేయుము సఖీ! లోకల్యాణి! మైత్రేయికిన్
దేనం గూడను దీపిపోకవు, వతిం జేకూరు సౌభాగ్య, య
జ్ఞానాధీశత జే యగోత్రవిధి నీకామార్యయుం దీవు త
ద్దీనత్రాత్రి భజింపకుండుట సపత్నీగుణము మి శ్లోక్యడెన్" ౫౩౮

వ॥ అనినని కాత్యాయని గాండిలికిం బ్రణమిల్లి స్వగృహంబునకుం బోయి మార్గశిర తృతీయాదివసంబున మొదలుపెట్టి యొక్కసంవత్సర మా పంచపిండాగౌరిం బూజించి తైలక్షౌరపరిత్యక్తంబులగు పుష్పాన్నంబుల దశవర్షవయస్కలగు కన్నియల భుజింపఁజేయుచును గుంకుమపూర్వకంబులగు గంధరసంబులం బూజించుచును నుండుటయు వత్సరాంతంబున యాజ్ఞవల్క్యుండు తదంతికంబున కేతెంచి ౫౩౯

తే॥ " కామదుండయి నీప్రియకాంతుఁడుండ నేమికష్టంబుచేసెదే యింతి! నీవు,
రమ్ముపోదము మన గృహరాజమునకు, నేల వమ్మొనరించె దీమేలియొడలు" ౫౪౦

వరరుచి గణపతిం బ్రతిష్ఠించుట

వ॥ అని వార్కుచ్చి దక్షిణకరంబునం బట్టి లేవనెత్తి పులకాంచితకళేబరంబున స్వసంతోషంబు వెలువరించు నాయనుం దోడ్కొని హర్షించుచు నాత్మాగారంబునకుం జని మైత్రేయితోడంబోలెఁ బ్రవర్తిల్లుచు గుణాన్వితుండును యజ్ఞకర్మవిచక్షణుండును గాత్యాయనాభిధానుండును నగు కొమరునిం గనియె, గుణసాగరుండును వేద వేదాంగపారగుండును నగు వరరుచి యాకాత్యాయనునకుఁ బుత్రుండై విద్యార్థులకొఱకుఁగాఁ దచ్ఛుభక్షేత్రమందుఁ జతుర్థీ శుక్రవారంబున సర్వవిద్యాప్రదాయకుండగు మహాగణపతిం బ్రతిష్ఠించె, నెవ్వఁ డానినాయకుముందఱ శాంతిపాఠవిధానంబునఁ బుష్పమాలం గ్రహించి శక్తికొలఁదిఁ బఠించు వాఁడు జన్మజన్మంబునను వేదాంతశాస్త్రజ్ఞుండగు, నెవఁడు పఠింప నసమర్థుండై కేవల పుష్పమాలనే గ్రహించు వాఁడు సర్వదా యాజ్ఞికవిద్వద్గృహంబులం బ్రభవించును గాని నిందితులగు మూర్ఖుల సదనంబుల నెంతమాత్రము జన్మింపఁ"డని నుడువుటయు

మ॥ వావారల్ పెరవారలన్న భిద యేనాఁడున్ మదిన్ లేకయే
యావారల్ పొనరించుకృత్యములలో నావంతతప్పుండినన్
సేవాదూరులఁజేసి బిట్టులుకమై శిక్షింపఁగంజూచు స
ద్భావా! యావనరాష్ట్రవర్తిగణపూర్ణబ్రహ్మభూమీధవా! ౧౪౨

గద్య॥ ఇది శ్రీమజ్జగద్గురు గురుకరుణాకటాక్షసంప్రాప్తోభయభాషా పాండిత్య
రసవత్కవిత్వ నిధాన హారితసగోత్రోద్భవ లక్ష్మీనారాయణ పేరమాంబికా
గర్భశుక్తి ముక్తాయమాన విద్వత్సభాసమ్మతావధానవిధాన జానపాటి
పట్టాభిరామాభిధాన సమాంధ్రీకృతంబగు శ్రీస్కాందమహా
పురాణాంతర్గత నాగరఖండంబునందుఁ

పంచమాశ్వాసము



తప్పొప్పులపట్టిక.

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
౩	౬౨	యవ్వసిష్టు	యవ్వసిష్ఠు
	౬౩	కరాంజలిం	కరాంజలిం
౪	౪	జననాథుం	జ్ఞననాథుం
	౬౪	ధర్మనుండగు	ధర్మనసుండు
౫	౩	ఫలము	ఖండి
	౧	వాకెను	వాడును
	౧౨	క్రాతుండు	క్రాంతుండు
	౧౫	కూరుడగు	కూరుండగు
	౬౬	మనసి	మనసి
౭	౫	సుకాలు	సుదాలు
౧౭	౧౩	మార్గంణేయు	మార్గండేయు
	౨౪	క్రాతకపంబో	కాకతపంబో
౧౩	౧౧	జముగ	జముగ
	౬౫	పుడమి	పుడమి
౧౫	౧౭	పరేణ్య	వరేణ్య
	౬౮	పతి	సుపపతి
౧౯	౨౪	భృక్	భృముక్
	౬౫	దిబ్బేలం	దివ్వేలం
౬౭	౧౯	సలదారు	సలదారు
౬౩	౧౮	మన్నవయ్యు	మన్నవయ్యు
౬౫	౪	నిప్పంకుం	ప్పంకుం
౩౭	౬	ఏమేను	ఏమేని
		సద్యశ్శై	సద్వశ్శై
	౨౫	బ్యతిష్ఠిం	ప్రతిష్ఠిం
౪౩	౭	కుటుంగటకుం	కుటుంగట
౪౫	౬౫	అట్ల	అట్లు
౪౬	౭	ధరిత్రిశుభుం	ధరిత్రిరఘుం
౪౮	౨౦	కందుం	కందుం
౪౯	౧౬	భాత్ర	భ్రాత్ర
౫౦	౧౭	వెట్టంచిరి	వెట్టించిరి
౫౭	౧	ప్రకాశముస	ప్రాకటముస
౫౩	౭౭	ద్రోణుండు	ద్రోణుండు
	౬౯	సాపించి	సాపించి
౫౪	౧౨	సుతు	సురు
	౨౫	గాచు	గాంచు
౫౬	౨౩	నష్టంబయ్యె	నష్టంబయ్యె
౫౮	౧౬	మహాత్మ?	మహాత్మ!
౫౭	౭౧	తొంటి	తొంటి
౬౦	౬	యొనర్చితి	యొనర్చితి
	౬౮	కవి	కలి
౬౧	౬౦	ఏమ	ఏను
౬౭	౨౩	బ్రహ	బ్రహ్మ
౬౩	౭	నంతగ	నంతగ
౬౪	౩	విగ్గ	విదగ్గ
౬౭	౧౭	భ్రమునెలర్చు	దంబుగలిగ
	౬౩	వేగము	వేగము
౬౯	౧	బోకార్వ	బోకార్వ
	౬౩	మహాత్మయ	మహాత్మము
౭౦	౧	అంత	అంత
	౬౭	వరిడుచు	వర్తించు
	౬౯	యొతుండ	యొతుండ
౭౫	౨౫	నన్న	నన్న
౭౬	౭	నాక్తి	నాక్తి
	౬౩	మానుమన్న	మానుమన్న
౭౮	౭	నావె	నావె
౭౯	౩	శ్రోణీంద్రు	శ్రోణీంద్రు
	౧౮	మాణుండే	మాణుతై
౭౭	౧౬	అల్లుండ	అల్లుండ
		యంతయు	యంతయు
౮౦	౪	శం	వంశం
	౨౪	మహాత్మ్యం	మాహాత్మ్యం
	౬౮	లిట్టునికి	లిట్టునికి
౮౭	౩	నన్నటుల్	నన్నిటులే

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
౯౨	౧౦	శాపోభ్రయ	శాపోఛ్రయ
౯౫	౯	ప్రత్యహా	ప్రత్యహం
౯౭	౧	వచియింతుఁ	వచింతుఁ
౯౮	౫	తీగ్ఫఁబు	తీగ్ఫంబు
	౯	యోమందు	యొమంచు
౯౯	౧౩	నన్నిట	నన్నీట
	౧౮	రప్పింటం	రప్పించుటం
౧౦౦	౧౦	దృష్ట	ద్వష్ట
		బెంచిమాచిన	దెంచివాంచిన
౧౦౧	౧౧	ఘూపా	ఘూప
	౨౨	నేని	నేటి
	౨౫	న నేకము	ఠ నేకము
౧౦౨	౧౯	జనఁబు	జనంబు
౧౦౩	౧౧	మనుచు	నునుచు
	౧౨	ఊర్క్య	ఊర్క్వ
	౧౪	యిట్ల	యిట్లు
౧౦౪	౧౭	మీఁర	మీఁదె
	౨౫	ంక	వింక
	౨౭	నసదీయ	నస్మదీయ
౧౦౫	౧౩	నీట	నీటు
	౧౫	శేహాంబు	గేహాంబు
౧౦౬	౧౨	తేజరిలు	ంచరిలు
౧౦౭	౧౫	బండిన	బిండిన
	౧౬	గంక	గంకే
౧౦౯	౧౯	బెడిదఁబగు	బెడిదంబగు
	౨౨	వని	ఃని
౧౧౦	౬	సాప్చడిన	హాప్చండిన
౧౧౧	౧౬	అనిట్లు	అనియిట్లు
౧౧౨	౧౮	వినిరించిన	వినిర్మించిన
	౧౯	విఖ్యాతిఁ	విఖ్యాతిం
	౨౯	సా్వ	సార్వ
౧౧౩	౫	నుహా	మహా
౧౧౪	౨౫	దేశతలం	సేవతలం
౧౧౬	౧	ప్రాక్రుచ్చిన	వాక్రుచ్చిన
౧౧౭	౨౨	నష్టఁబ	నష్టంబ
౧౧౮	౬	ఆ॥	ఈ॥
	౧౩	లౌకిక్రియా	లౌకిక క్రియా
౧౨౦	౬	దీప్యమన	దీప్యమాన
	౧౮	కఁబు	కంబు
		నఁబోధించి	సంబోధించి
	౨౪	నెనిటు	నేనిటు
౧౨౨	౩	వెన	వెస
౧౨౫	౧౩	యొవరించి	యొసరించి
	౨౭	యొఱుంగని	యొఱుంగను
౧౨౬	౧	పుట్లు	కట్లు
	౧౬	జేరి	జేసి
౧౨౭	౧	విడచి	విడిచి
౧౨౮	౧౮	యుందు	యుంచు
	౨౨	సరగుః	సరగున
	౨౮	దగ్గయు	దద్దయు
౧౨౯	౨౮	బలియుడగు	బలియురగు
౧౩౧	౧౫	నుంటఁ	నుండ
	౧౯	గాఁ	గాఁగ
	౨౪	పతియో	పతియా
	౨౫	యామిరిఁ	యామినిఁ
	౨౬	లఁక	లంక
౧౩౨	౨	దనుదెంచు	వనుదెంచు
	౩	దశించి	దర్శించి
	౫	నుఁచి	మంచి
	౮	విమానఁ	విమానంబు
	౧౬	బఁచు	ంచు
౧౩౩	౫	శపిచి	శపించి
	౮	మాటఁ	మాటగఁ
	౧౮	మంలంబు	మంత్రంబు
	౨౯	సస్మదుక్తి	నస్మదుక్తి
౧౩౪	౨	నలంకరిప	నలంకరింప
	౩	ప్రసాదిపు	ప్రసాదింపు
	౧౨	శపులయి	శప్తులయి

పుటు.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
౧౩౫	౪	లుండిరిల	లుండిరిల
	౭	సుఖంబుగ	సుఖంబుగ
	౧౭	ష్టంబు	విజష్టంబు
	౧౭	లాచరించిరి	లాచరించి
	౨౧	రాజ్యమదు	రాజ్యమందు
౧౩౬	౫	ధమున	పథమున
	౭	గుదున	గుడున
		మాసాంతి	మాసాంత
		ముల్	ముల్
	౧౭	మదూక్తి	మదుక్తి
	౨౨	పచ్చి	పుచ్చి
	౨౫	లకా	లంకా
		పచిన	పంచిన
	౩౦	తులలదు	తులలందు
		బవేశము	ప్రవేశము
	౩౨	శిగంబు	శింగంబు
		బతయుం	బంతయుం
	౩౫	దల్లిగ	దల్లింగ
		ఘంగంబున	ఘంగంబునం
౧౩౭	౪	బతయు	బంతయు
	౧౭	లిగము	లింగము
	౨౪	పూర్వమాణంబగు	పూర్వ ప్రమాణంబగు
౧౩౯	౨	ప్రార్థింపు	ప్రార్థింపు
	౧౧	దదుచ్ఛేద	దదుచ్ఛేద
	౨౭	విభావంబు	విభాగంబు
		యెదిమి	యెనిమి
౧౩౯	౧౧	మగును	మగు
	౨౨	లిగంబు	లింగంబు
౧౪౦	౧౧	మందరమును	మందరమును
	౧౩	యిబ్బుచి	యిబ్బంగి
		పేర్చుకుని	పేర్చుకొని
	౨౧	వేత క్షేత్రము	వెత క్షేత్రము
	౨౨	న్యాలింగ	నాద్యలింగ
౧౪౧	౩	కీప్పిత	కీప్సిత
౧౪౩	౩	శ్రార్ధంబు	శ్రాద్ధంబు
	౧౧	తలాంత	తలాంతః
	౨౧	క్షేత్రాదుల్	క్షేత్రాల్
	౨౪	ద్రోడ	త్రోడ
౧౪౪	౨	లెక్క	లెక్క
	౧౭	లటంచు	లటుంచు
	౨౨	యుని	దాని
౧౪౫	౪	దేవకానద	దేవికానది
	౭	బురశ్చంద్ర	బురశ్చంద్రము
	౯	క్షేత్రము	క్షేత్రముల
	౨౧	లింగుయామలింగు	లింగు
	౨౪	వృషభ	వృషభ
౧౪౬	౭	మధ్య	మధ్య
	౮	నెలమిపై	నెలమిపై
౧౪౭	౧౯	ము	ముక్తి
౧౫౩	౧	వృతాంతంబు	వృత్తాంతంబు
౧౫౫	౧౪	వ్రాచ్చు	నాక్రుచ్చు
	౨౫	మున	మును
౧౫౬	౧౧	శ్రాంతికంబు	శాంతికంబు
	౨౬	గొుకింత	గొుకింత
౧౫౭	౯	పటి	పట్టి
౧౫౮	౩౨	గొనరించి	గొనరించిరి
౧౫౯	౩	వ్యవధ	వ్యవస్థ
౧౬౦	౧	యిం	యింత
౧౬౬	౨౫	బెండ్లియాడి యును	బెండ్లియాడియున్
౧౬౭	౨౦	యందు	యిందు
౧౬౯	౧౨	గొంగళించుకొని	గొంగిలించుకొని
	౧౩	గొనిపోయిరి	గొనిపోయిరి
౧౭౭	౨౪	వాయుమ	వాయువు
౧౭౯	౪	పటువంటి	మటువంటి
౧౮౦	౩	వత్మీకం	వల్మీకంబు

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
౧౭౪	౨౦	యుక్కడించి	యుక్కడంచి
౧౭౮	౧	శూన్వత	శూత్యత
	౨	కొక్కచే	నొక్కచే
	౨౧	తనూభవం	తనూభవం
౧౮౦	౪	గూడంతరింప	గూడందరింప
౧౮౧	౨౧	బలమెక్కంగ	బొలమెక్కంగ
౧౮౩	౭	మొనరించ దనేన్	మొనరించెద (వేన్
	౧౮	వొడలి	నొడలి
౧౯౪	౧౪	శేజంబుల	శేషంబుల
	౨౩	తద్విముక్తులై	త్వద్విముక్తులై
	౨౪	వాక్రక	వక్రక
	౨౯	మవవీలం	నువశీలం
౧౮౬	౩	తసూరు	తనూరు
౧౮౭	౪	యెద్భుచు	యేద్భుచు
౧౯౫	౨౪	నేనుదపంబొ వరుంక	నీయెడంజేసి దం దపము.
౧౮౮	౨	శుభకరంబు	శుభంకరంబు
౨౦౨	౧౩	వ్రూజ	వ్రూజ
౨౦౬	౨౬	ఆటున	ఆటున
౨౧౧	౬	చుడి	మండి
౨౧౨	౨౬	ష్ఠము యుండం	నిష్ఠము యుండం
౨౧౩	౧౫	ఆ॥	ఈ॥
౨౧౫	౭	తద్విజ	తద్వి [illegible]

ఇవిగాక యరసున్నలు, శకటరేఫలు నుండవలసినచోట నుండకయు నుండంగూడనిచోట నుండియు నున్నవి. ముగాగమ స్థలములం బుగాగమములును [illegible] గాగమ స్థలములం బుగాగమములును బడియున్న యవి. ఇట్టి స్వల్పదోషములు గ్రంథవిస్తర భీతిచే వివరింపంబడియుండవు. ప్రథమ సంపుటము [illegible] పుట ౧౪ వ పంక్తిలోం బ్రమాదవశమునంబడిన " ననంతలక్ష్మి వమునం జినవాండు " ననుచోట "ననంతలక్ష్మిని నటుల్చినవాండు"నని చదువుకొనం బ్రార్థితులు.



అభినవసరస్వతి

పత్రికాధిపతి:— జానపాటి పట్టాభిరామశాస్త్రి.

ఇది యొకమాసపత్రిక. ఇందు వర్ణాశ్రమధర్మబోధక గ్రంథములును విమర్శనములును వ్యాసములును బ్రకటింపబడును. చందా సం॥ 1 కి రు 3-0-0

ఈ కార్యస్థానమున వెలకువారకు పుస్తకములు.

1	అశ్వలాయనాచార్యవిజయము	...	0	4	
2	కదళీకోద్ధారిణి [ప్రూర పీఠపత్రిక]	...	0	4	0
3	వాసంతికాపరిణయ నాటకము	...	0	4	0
4	కంసవధ నాటకము	...	0	8	0
5	[illegible]మంజరి [సింహాద్రి వెంకటాచార్యులు]		0	4	0
6	[illegible]మహాత్మ్యపీఠగురుపరంపర	...	0	2	
7	నీతిగీతలు [సుమతిశతకమునకు సంస్కృతము]	...	0	2	
8	విశ్వబ్రాహ్మణశబ్దఖండనము, బ్రాహ్మణశబ్దవిచారము		0	2	0
9	విగ్రహారాధన ఖండన ఖండనము	...	0	4	0
10	విశాఖపట్టణజిల్లాతీర్పు విమర్శనము [పత్రికాధిపతి]	...	0	4	
11	[illegible]	...	0	3	0
12	[illegible]	...	0	1	0
13	పుళిందరాజవాదము [పత్రికాధిపతి]	...	0	4	0
14	పద్యాలనీతిశతకము	...	0	1	0
15	శివానందలహరి [వెంకట రామకృష్ణకవి]	...	0	4	
16	లక్ష్మీవిలాసము [రామానుజ వెంకటపతి]	...	0	4	
17	[illegible] శతార్థపాఠము [తిరుపతివెంకటేశ్వరులు]		0	3	0
18	[illegible]	...	0	2	
19	[illegible]శబ్దవిచారము	...	0	2	
20	[illegible]	...	0	2	
21	[illegible]	...	0	14	0
22	వర్ణవ్యవస్థ	...	0	4	0
23	[illegible]	...	1	8	
24	[illegible]చరిత్రము	...	0	10	0
25	తిరుపతివెంకటేశ్వర స్తోత్రము	...	0	1	0
26	మానసంహితా-ఆంధ్రము	...	2	0	0
27	స్కాందమహాపురాణాంతర్గత వారాహఖండము (౧, ౨ అ.)		1	0	0
28	[illegible]ప్రబోధము [పిశుపాటి చిదంబరశాస్త్రి]		0	4	0

అభినవసరస్వతీ కార్యస్థానము,
జానపాడు, పిడుగురాళ్ళపోస్టు,
గుంటూరుజిల్లా.